Vol. XI

No. 2

1st August, 1986.

(Friday)

10 Sravan, 1908 S.E.

THE ANDHRA PRADESH
Legislative Assembly Debates
OFFICIAL REPORT

CONTENTS

PAGES

Business of the House. .. 179

Discussion on Muralidhar Rao Commission Report on Backward Classes. .. 179

Announcement :

re : Statistics for the Meeting of the Fifth Session. .. 242

Discussion on Muralidhar Rao Commission Report on Backward Classes. .. 244

PRINTED BY THE DIRECTOR OF PRINTING, GOVERNMENT OF ANDHRA PRADESH
AT LEGISLATIVE ASSEMBLY PRESS, PUBLIC GARDENS, HYDERABAD
1987

THE

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

PRINCIPAL OFFICERS

Speaker :	..	Sri G. Narayana Rao.
Deputy Speaker :	..	Sri A.V. Suryanarayana Raju.
Panel of Chairmen :	..	1. Sri G. Butchaiah Chowdary. 2. Sri C. Ananda Rao. 3. Sri K. Yerran Naidu. 4. Sri M. Rajaiah 5. Sri P. Ramachandra Reddy. 6. Sri R. Ravindranath Reddy.
Secretary :	..	Sri E. Sadasiva Reddy.
Deputy Secretaries :	..	1. Sri A.V.G. Krishna Murthy. 2. Sri C. Venkatesan. 3. Sri N. Pattabhi Rama Rao.
Assistant Secretaries :	..	1. Sri P. Satyanarayana Sastry. 2. Sri P.V.K.L.N.V. Raghava Sarma. 3. Sri V. V. Subrahmanyam. 4. Sri K.R. Gopal. 5. Sri T. Muralidhara Rao. 6. Sri V.V. Bhaskara Rao. 7. Sri S. Suryanarayana Murthy. 8. Sri B. K. Rama Rao. 9. Smt. G. Sumitra Bai. 10. Sri A. Iswara Sastry.
Chief Reporter :	..	Smt. M.V.S. Jayalakshmi.

THE

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

OFFICIAL REPORT

Fifteenth Day of the Fifth Session of the
Andhra Pradesh Legislative Assembly

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Friday, the 1st August 1986

The House met at Half past Eight of the Clock

(Mr Deputy Speaker in the Chair)

Business of the House

శ్రీ ఎన్. రాఘవరెడ్డి (నర్సాపూర్): ఈ పి. ఎల్ పిటిషన్ మీద యింతలో కమిట్మెంట్ లో బిజీగా వున్నది. ఆ కమిట్మెంట్ మీద యింతలో ముఖ్యమంత్రిగారు రెండు, మూడు రోజుల్లోనే ఆ స్టేట్మెంట్ యిచ్చారు.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్: రాఘవరెడ్డిగారు నిన్న మనం ఇలా నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఇవాళ 11 గంటలకు సెషన్ క్లోజ్ చేయగలిగితే అవకాశం వున్నది, ముందు రాత్రి కమిటీ రిపోర్ట్ మీద చాలా మంది సభ్యులు మాట్లాడవలసివుంది. 11 గంటలకు క్లోజ్ చేయడం జరుగుతుంది ముఖ్యమంత్రిగారు కూడా చెప్పడం జరిగింది. లాస్ట్ టైమ్ డిస్కషన్లో బాగా డిస్టర్బెన్స్ కలిగి మాట్లాడారు.

(అంతరాయం)

Discussion on Muralidhar Rao Commission Report on Backward Classes

(శ్రీ) ఎన్. రాజేశ్వర్ రావు (కరీంనగర్): ఉమ్మడి రాష్ట్రంలో, దేశంలో వెనుకబడిన తరగతుల సంక్షేమం గురించి మన రాజ్యాంగంలో ఆర్టికల్ 15 (4), 16 (4) మరియు 38 (2)లో కూడా వెనుకబడిన వర్గాలయొక్క అభ్యున్నతి కొరకు ప్రత్యేకమైన చర్యలు తీసుకోవాలనే సామాజ్ఞాంగబద్ధమైన నిర్ణయం జరిగింది. దానిని అమలుపరచడానికి దేశ వ్యాప్తంగా అనేక రాష్ట్రాల్లో

---

* An asterisk before the name indicates confirmation by the Member.

కమీషన్లు వేసుకొని రిపోర్టు సంపాదించుకొని దానిపైన చర్యలు తీసుకోవడం జరిగింది. ఆంధ్రప్రదేశ్‌లో 1967–68 వ సంవత్సరంలో వేయబడిన కమీషన్‌లో సభ్యుడిగా పనిచేస్తూ, అన్ని రాష్ట్రాలు తిరిగి వెనుకబడినతనం అంటే ఏమిటో, వెనుకబడిన తరగతులయొక్క నిర్వచనం ఎలా చేస్తే బాగుంటుందనే విషయ జ్ఞానాన్ని సంపాదించుకొనే అవకాశం నాకు దొరికింది. ఆ కమీషన్‌లో రెండు సంవత్సరాలు పనిచేసి రిపోర్టులు సమర్పించినప్పుడు కూడా అనంతరాం కమీషన్‌లో వాటి కొంత శాశ్వత వుండాలి మనవిచేస్తున్నాను. వెనుకబడిన తరగతుల సమస్య పరిష్కారం గురించి గౌరవ సభ్యుల ఉపన్యాసంలో, ఇతర్రా పత్రికలలో చూస్తూవుంటే ఒక విషయం స్పష్టం అవుతుంది. వెనుకబడిన తరగతులను కులాలవారిగా హరిజన, గిరిజనుల గురించి మాట్లాడడానికి వీలు లేదని కానిస్టిట్యూషన్‌లో స్పష్టంగా చెప్పారు. ఒక నిబంధన చేశారు కాబట్టి విద్యా విషయంగా, సాంఘికంగా వెనుకబడినవారు ఎవరో నిర్ధారణ చేసుకొని చర్యలు తీసుకోబడాలి. ఆ చర్యలు తీసుకొన్నప్పుడు వీరు ఆర్థికంగా వెనుకబడ్డారు కాబట్టి ఆ చర్యలు తీసుకొన్నప్పుడు వీరు బాగుపడి వెనుకబడినతనం పోతుంది. అందుకని వెనుకబడిన కులాలని వెనుకబడిన తరగతులని మాట్లాడము అశాస్త్రీయమైందని నేను నా అనుభవపూర్వకంగా మనవిచేస్తున్నాను. ఈ వెనుకబడినతనం అనేది కొన్ని తరాల యుగాలనుంచి మన దేశంలో వచ్చింది. అందులో వర్ణవివక్షణ ఏర్పడిన మన దేశంలో మొదలు ఆది వని వంపకంగానే ప్రారంభం అయింది. పని వంపకంగా ప్రారంభమయిన ఈ వర్ణవ్యవస్థలో దరిద్రం ఎక్కువ కావడం వలన వేదరికం పెరిగిపోవడంవలన కొన్ని అగ్రకులాలవారు కొన్ని అవకాశాలను, సాధనాలను తమ చేతులలో పెట్టుకోవడం వలన ఈ దేశంలో వెనుకబడిన కులాలు, బడుగువర్గాలు, బలహీన వర్గాలు పూర్తిగా అట్టడుగున పడివున్నారు. వాళ్ళు ఒక సంవత్సరం కాదు, 10 సంవత్సరాలు కాదు, వంద సంవత్సరాల నుంచి వెనుకబడి వుండడం వలన సహజంగానే వాళ్ళకు చైతన్యస్థాయిలో, ఆలోచనాశక్తిలో ముందడుగు వేయగలిగే సామర్థ్యంలో కొన్ని లోపాలు ప్రస్తుతం ప్రకృతిరీత్యా వాళ్ళలో జీర్ణించుకొని వున్నాయి. వాటిని తొలగి చాలంటే ఆర్థి సంస్కరణ మాత్రమే కాదు. వారందరు కూడా ఆర్థికాభివృద్ధితోపాటు, సాంఘికంగా, విద్యా పైజ్ఞానిక అభివృద్ధితోపాటు పోటీ పడగలిగే సమతూకమైన చైతన్య స్థాయి రావాలంటే ఒకనాటితో, రెండు, మూడు రోజులలో వచ్చేది కాదు. కాబట్టి ప్రభుత్వంకించి ఈ వర్గాలని పరిశీలనచేసి, విశ్లేషణ చేసి, వాళ్ళందరికి ఉద్యోగాలలో, విద్యలో కొన్ని రాయితీలు ఇచ్చి వాళ్లను ప్రోత్సహిస్తే తప్ప మరొక మార్గం లేదు వర్గాలు అంటే హైకోర్టు, సుప్రీంకోర్టు జడ్జిమెంట్ యిచ్చింది. ఏది ఎన్ని చెప్పినప్పటికి వర్గము అనేది ఆర్థికంగా బడుగువర్గం. దోపిడీ వర్గం, బలహీనవర్గం, అన్ని విధాల ఆస్తులు లేని వర్గముగా వున్నవారే ఈ కులాలకు సంబంధించిన వారు. అయితే అగ్రకులాలలో అనగా బ్రాహ్మణులలో, క్షత్రియులలో, రెడ్డి, కమ్మ, వెలమలాంటి కులాలలో బలహీనులు లేరా ? ఆర్థికంగా బలహీనులు అన్ని రంగాలలో వున్నారు, అది తొలగించవలసి వుంది కాని సాంఘికంగా,

వైజ్ఞానికరీత్యా అనేక తరాలనుంచి వాళ్ళు మునుముందు వుండటంవలన కొద్దిగా ఆర్థిక సపోర్టు ఇస్తే ముందుకు ఎగసి అవకాశాలు వారిలో ఎక్కువగా వున్నాయి. వీరిలో ఆ అవకాశాలు చాలా తక్కువగా వున్నాయి. కాబట్టి ప్రత్యేకమైన అవకాశాలు, వెనుకబడిన కులాలు, వెనుకబడిన వర్గాలు నేడు కాదుగదా కొన్ని దశాబ్దాల వరకు ఖాళ్యతగల ఏ ప్రభుత్వమైనా సపోర్టు ఇస్తే తప్ప పైకిరాలేరు. మిగతావర్గాలలోని వారు పోటీపడి సమానస్థాయి సంపాదించుకోలేరు. కాబట్టి వెనుకబడిన వర్గాలు, వెనుకబడిన కులాలు కొన్ని తరతమ భేధాలున్నప్పటికి దాదాపు హోమోజీనస్‌గా వుండడం అనే విషయములో సందేహం లేదు. ఈ వెనుకబడిన కులాలకు, 50 యేళ్ళు, వంద యేళ్ళు పెట్టుకొంటామా? ఇదెక్కడి న్యాయం. అగ్రవర్ణాలవాళ్లకున్న కాస్తా సౌకర్యాలు ఆర్థిక ఇబ్బందులలో వున్న వారిందరికి సమానం కావాలి. కానీ కొందరికే చేస్తే మిగతావారి సపోర్టు వెబ్బ తినవలసివుంటుంది. ఈ వైవిధ్యం, ఈ విచిత్ర పరిస్థితి సమాజంలో వున్నది. శాస్త్రీయమైన పరిష్కార మార్గాలు, ఆర్థికంగా వున్న భూమి వుత్పత్తి సాధన, పరిశ్రమల వుత్పత్తి సాధన, కుటీర పరిశ్రమలు మన దేశంలోని ప్రజలకు అనేక తరాల నుంచి వస్తున్న ప్రధాన జీవనోపాధి. ఈ కుటీర పరిశ్రమలు, వ్యవసాయం పైటిలో ఈ వెనుకబడ్డవర్గాలను బాగా ఇమిడ్చి వాళ్ళలో వాళ్ళు ఉత్పత్తికి సరయిన ఫలితం, వాయి చేసిన కష్టానికి మధ్య దళారీల దోపిడీ లేకుండా ఎగుమతి, దిగుమతి వ్యాపారాల ద్వారా వాళ్లుచేసిన కష్టం అంతా వారికి దక్కే విధంగా ప్రభుత్వాలు గట్టిగా కట్టుదిట్టం చేసినట్లయితే సాంఘిక వ్యవస్థలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకువస్తే తప్పనిసరిగా, ఆర్థికముగా వారు బాగుపడతారు. వారు 80, 40 సంవత్సరాల స్వరాజ్యం తర్వాత కూడా ఆర్థికంగా ఏమీ బాగుపడలేదు. వారు స్వరాజ్యం కంటే పూర్వం బ్రిటిష్ వారి దోపిడీ జరిగిన కాలంలో నైజాం నవాబు దోపిడీ కాలంలో ఎంత దీనావస్థలో వున్నారో అదే విధంగా ఈనాటికి 35 సంవత్సరాల తరువాత అలాగే వుండిపోవలసివచ్చింది. వాళ్ళలో ఆత్మవిశ్వాసము నశించిపోతున్నది. ఈనాటికి కూడా ఇంకా మేము బడుగువర్గాలము, బలహీన వర్గాలము, వెనుకబడిన కులాలవారము, మాకు ఏమీ దొరకదు, ఆస్థి దొరకదు, ఇంక ఇలాగే చచ్చిపోతామనే ఆత్మ వంచనకు గురికావడం అనేది సాగుతున్నది. నిజంగా ఆర్థిక విప్లవం వచ్చినట్లయితే వుత్పత్తి సాధనంలో వాళ్లు కట్టుదిట్టము చేసినట్లయితే వాళ్ళు తమ కష్టంద్వారా బాగుపడే అవకాశము వున్నది. ఈవాళ చేనేత పారిశ్రామికుల నుంచి వచ్చిన వాళ్ళు, హరిజనుల నుంచి వచ్చినవాళ్ళు, ఆర్థికంగా బాగుపడితే వాళ్ళ కొడుకులు బాగుపడుతున్నారు. చదువుకొంటున్నారు, వివాహాలు చేసుకొంటున్నారు. కల్చరల్‌గా, సోషల్‌గా బాగుపడుతున్నారు. వాళ్ళ సంతానాన్ని రక్షించుకొంటున్నారు. విద్యావకాశాలు కల్పించుకొంటున్నారు. ప్రయాణాలు చెస్తున్నారు. సంపాదించుకొంటున్నారు. విదేశాలకు పోతున్నారు. అలాంటి మార్పులు అందరిలో వచ్చినాయి. కాని హరిజనులలో, గిరిజనులలో ఒక్కరికి కూడ రాలేదు. వెనుకబడినతరగతులలో 100 కి ముగ్గురో, నలుగురో, ఐదుగురో వుంటే మహా అరుదు. ఈ 80, 40 సంవత్సరాల పరిణామాల ఫలితంగా

వెనుకబడిన, హరిజనుల, గిరిజనవర్గాలలో కొంతమంది మాత్రమే అభివృద్ధి చెందు తున్నారు. ఈవాళ వారికి ప్రత్యేక రిజర్వేషన్ కావాలని నేను పోరాడడం లేదు. అది సరయినది కాదు. కానీ అత్యధికంగా వెనుకబడివున్నారు కాబట్టి మొదటి విషయం ఆర్థిక ఔన్నత్యం కోరకు, ఆర్థిక అవకాశాలు వారికి అందజేసి రక్షణ కల్పించాలి. ఈవాళ జరుగుతున్నది ఏమిటి? మన ముఖ్యమంత్రిగారు చాలా ఉత్సాహంతో, వుదారంగా రాష్ట్రంలో 20 శాతం సూపర్ న్యూమరరీ అని క్రొత్తగా సీట్లు క్రియేట్ చేసి అందరికి ఇస్తామన్నారు. సంతోషమే. అలాంటి ఆర్థిక ఇబ్బందుల కోసం గాకుండా స్వేచ్ఛగాను, బాగుపరచవచ్చు. వెనుకబడిన తరగతుల విషయం నిన్ననే చర్చించాము. మత్స్యకారుల విషయం మిత్రులు ఇప్పుడే మనవి చేశారు. ఈ మత్స్యకారులు సంపాదించే సంపద నిజంగా చేపలు పట్టుకునే ఈ ప్రక్రియ, ఈవృత్తినే పూర్తిగా వాళ్ళకే కట్టబెట్టి అన్నివిధాలవాళ్లకు సపోర్టు ఇచ్చి, వాళ్ళయొక్క ఆర్థిక సంపద వాళ్ళకు దక్కేటట్లు మధ్యదళారీలకు పోకుండా చేసినట్లయితే తప్పనిసరిగా మత్స్యకారుల పరిస్థితి బాగుపడుతుంది. మత్స్యకారులు చేపల వృత్తితోనే తమ స్వంతకాళ్ల మీద నిలబడతారు. ఆ తరువాత విద్యలో, విజ్ఞానంలో మిగతా వర్గాలతో పోటీపడతారు. అది వేరు. అయితే వారికి చేపలుపట్టినా కానీ డబ్బు మిగలడంలేదు. మధ్యదళారీలకు వారు గురి కావలసివస్తున్నది. వారు సంపాదించిన చేపలను మిగతా అగ్రవర్గాలు, మిగతా మధ్యదళారీలు ఎగుమతి చేసి వ్యాపారాలు చేస్తున్నారు. ఎక్కువ డబ్బు సంపాదిస్తున్నారు. వ్యవసాయం, భూమి సమస్య మండల్ గారు తమ కమిషన్ రిపోర్టులో వ్రాశారు. ప్రధానమైన సమస్య భూ సమస్య అన్నారు. ఈ భూ సమస్య పరిష్కరిస్తే, తద్వారా దున్నేవానికి భూమి యిస్తే, వాడికి కుంటో సెంటో వస్తే, వాడు స్వయంగా కష్టం చేసుకుంటాడు; అప్పుడు దానికి గిట్టుబాటుధరవస్తే వాడు దానిపై బ్రతుకుతాడు, ఆర్థికంగా కొంతవరకు బాగుపడతాడు, ఆ విధంగా కొన్ని తరాలు బాగుపడితే— 80—40 ఏళ్ళు ఆర్థికంగా బాగుపడ్డారంటే, యింక వారిలో తాము వెనుకబడినవారమనే అభిప్రాయం రాదు. రిజర్వేషన్ యివ్వకపోయినా, తొలగించినా, వారిలో పెద్ద ఆందోళన వుండదు. కాబట్టి, యీ రిజర్వేషన్ అన్నది క్రమానుగతంగా తగ్గిపోవాలి. ఇది ఎప్పటికీ, శాశ్వతంగా వుండడం, ఏ సమాజానికి, సంఘానికి న్యాయమైనది కాదు: ఆరోగ్యకరం కాదు. కాని, ఆ పరిస్థితి రాకముందే రిజర్వేషన్సు తగ్గించమని, తొలగించమని అనడం సరికాదు. ఐతే, వారి ఆర్థిక సమస్యలు పరిష్కరించకుండా ఎప్పటికీ రిజర్వేషనుమాత్రమే దీనికి పరిష్కారమార్గమని అనుకోవడంవలన పూర్తిగా అన్యాయం జరుగుతుంది. అప్పుడు యీ వర్గ దోపిడీతో బాటు వర్ణదోపిడీకూడా వచ్చేసి, వారిలో, ఈ దేశంలో మాకు భవిష్యత్తు శూన్యం అనే అవిశ్వాసం కలిగే ప్రమాదం వుంది. కాబట్టి, వారికి వర్గ సమానత కల్పించే పద్ధతిలో ప్రథమ చర్య తీసుకోవాలని, చెబుతున్నాను. ఈవాడు చేనేత పరిశ్రమ ఎలా వుందో చూడండి. నూలు ధరలు చూస్తే, వాటర్ అమ్ముకునే పద్ధతి చూస్తే, మధ్యదళారీల దోపిడీ చూస్తే స్వాతంత్ర్యానికి పూర్వం ఎంత అధోగతిలో వుందో, యీవాడు కూడా అంతే అధోగతి వుంది. చేనేతవాడి

40 a.m.

మత్స్యకారులుగాని, మిగతా వెనుకబడిన వారందరి పరిస్థితి అదేవిధంగా వుంది. దీనికంతటికీ ఆర్థిక దుస్థితి మూలమైనది. పరిస్థితి యిదేవిధంగా కొనసాగుతూ వుంటే, మీరు వారికి ఎన్ని రిజర్వేషన్లు యిచ్చినా వారు బాగుపడరు. కాబట్టి ఆర్థిక సమస్య పరిష్కారం, మౌలిక పరిష్కారం; అది అత్యవసరం. అది పెద్ద పోషకిస్టు వ్యవస్థ నుంచే స్థాపిస్తామని కాదు; కనీసం, వెనుకబడివున్న దేశంలో, వున్న కొన్ని ఆర్థిక వనరులనే సమానంగా పంపకం చేసే పద్ధతిలో విప్లవాత్మకమైన చర్యలు తీసుకుంటేనే, యీ సమస్య పరిష్కారం కాదు. ఈవాడు మన దేశంలో 40-50 వేల కోట్ల నల్లధనం వుంది. ఒక రాష్ట్రంలోనే నాలుగు వేల కోట్లరు. ఆ నల్లధనమువుంది. మన రాష్ట్ర బడ్జెట్‌లో వంద కోట్లు పెట్టుకుందామంటే అనేకవిధాలుగా తబ్బుబ్బిగా వుంది కాని, అటువైపు నల్ల బజారులో నాలుగువేల కోట్లరు. ఆ ఒక్క ఆంధ్ర రాష్ట్రంలోనే చలామణిలో వుంది. సేల్స్‌టాక్సు ఎగగొట్టేవారు. ఇన్‌కం టాక్సు ఎగగొట్టేవారు, మధ్యదళారీ వ్యాపారాలు చేసే వారు, అనేక చీకటి వ్యాపారాలు చేసే వాళ్లు యీ దేశంలో ప్రబలిపోతున్నారు. ఎక్కడనుంచి వస్తున్నది వీరికంత డబ్బు? వీరు కష్టం చేసి సంపాదించారా? కాదు, ప్రధానంగా, నూటికి 70 శాతం వరకు వున్న హరిజన, గిరిజన, బడుగు, బలహీన వర్గాల కష్టజీవులు శ్రమచేసే, ఆ శ్రమ జీవుల రక్తాన్ని పీల్చి పిప్పిచేసే కొంతమంది స్వార్థపరులు యీ విధంగా పెద్ద వారుగా తయారైనారు. ఈ శ్రమజీవులకు వారి శ్రమశక్తి వారికి గిట్టడం లేదు. విశ్వ శ్రమశక్తి పీడించడం లేదు వీళ్ళను యీ పెద్ద వర్గాలు వీధుల్లోకి విడిగా, బాహాటంగా దోపిడీ చేస్తున్నాయి. కాబట్టి, కేంద్రప్రభుత్వంగాని, రాష్ట్రప్రభుత్వంగాని ప్రధానంగా చెయ్యవలసింది-యీ వెనుకబడిన వర్గాల వారి సమస్య పరిష్కారం కావాలంటే, ఆర్థికపరంగా దోపిడీ చేయబడుతున్న యీ వర్గాలను, వారు ఎక్కడ, ఏవిధంగా దోపిడీ చేస్తున్నారు ఆ దోపిడి నుంచి వీరికి ఏవిధంగా రక్షణకల్పి చాలి; ఏవిధంగా అడ్డుకట్టలు కట్టాలి? లేకపోతే, వెనుకబడిన, దోచుకోబడుతున్న వీరికి ఏవిధమైన ప్రోత్సాహం యివ్వాలి, దోపిడీ చేసే వారి వెన్నెముకపై ఏవిధంగా మొట్టికాయలు మొట్టాలి, ఎటువంటి కఠిన చర్యలు తీసుకోవాలి, అనే పద్ధతిలో ఆలోచించడం ప్రప్రథమంగా అవసరం. అది శాస్త్రీయం. అది వదిలిపెట్టి, యీ బడుగువర్గాలను ఆ దోపిడి వర్గాలకు అప్పగించేసి, మనం కేవలం రక్షణ కల్పిస్తామని, లిస్టులు తయారుచేసి, ఆ లిస్టులలో మరో 30-40 పెంచి, సీట్లు పెంచి చెయ్యడం-యిది వుపశమనమేగాని తాత్కాలిక చికిత్సమాత్రమేగాని, శాశ్వతమైన చికిత్స కానేరదు, ఆర్థికపరమైన మార్పులు తీసుకొచ్చే దిశలో కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు యింకా తీవ్రమైన చర్యలు తీసుకోవాలి. కాని, బాధాకరమైన విషయమేమంటే-ఆసామాన్యంగా ఆలోచిస్తున్నారు; వెన్నుదిగా ఆలోచిస్తున్నారు ఆలోచిద్దాం అంటున్నారు.80శాతం దోపిడీచేసే వారి వత్తిడికి లొంగి, వారితో సంబంధాలు వదులుకోలేక, బాంధవ్యాలు వదులుకోలేక, ఎవరి సహాయ సహకారాలతో రాజకీయాలు సాగుతున్నాయో అందులో వారితో యిబ్బందికరమైన పరిస్థితులు రానివ్వకుండా వుండాలని, ఒక విధంగా యీ ప్రభుత్వాలు దోపిడీ వర్గాలలోని కొంతమంది చేతుల్లో కీలు

బొమ్మలుగా తయారయిపోతున్నవి. కాబట్టే, యీ సమస్య ఎక్కడ వేసిన గొంగళి అక్కడనే వున్నదన్నట్లుగా వుంది. ఇటువంటి దానిలో మార్పులు కావాలని నేను ప్రథమంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాను

అధ్యక్షా, తరువాత విషయం, మన రాష్ట్ర ప్రభుత్వం 25 పర్సెంట్ నుంచి 44 పర్సెంట్ వరకు పెంచడం. నిజానికి, కోర్టు వారు ఎమి అన్నప్పటికి, నేను అందులోకి పోవడం లేదు. ఇది నిజమైన చర్య, మంచి చర్య. వెనుకబడినవారి లిస్టులో—మురళీధరరావు కమిషన్ రిపోర్టులో చెప్పిందేగాకుండా మరికొన్ని పెంచడం, వారికి 44 పర్సెంట్ వరకు రాయితీలు పెంచడం, యిది హర్షించ తగినది. ఇది మంచి చర్యేనని మనవిజేసున్నాను ఈ విధంగా, అందరికి కలిపి 70-72 పర్సెంట్ వరకు పోతే, యింక మెరిట్ గలిగిన వారి గతేమిటి? అన్న విషయం వస్తుంది. ఇటీవల యీ విషయమై మేము మాపార్టీలో చర్చించాము. మేము అనుకున్నాం—ముఖ్యమంత్రిగారికి చర్చ వచ్చినప్పుడు మనవిజేసుకోవాలి, వున్నదానికి 20 పర్సెంట్ సీట్లు పెంచి అవి కేవలం మెరిట్ గలిగిన వారికొరకు ప్రత్యేకించి రిజర్వ్ చేయమందాం, ఆ తరువాత కోర్టు వారు ఏమి చెబుతారో, మెరిట్ గలిగిన వారికి యిస్తే కూడా వివక్షత అంటారా, అన్నది తరువాత చూసుకుందాం అని అనుకున్నాం. నేను చదువుకోవలసిన 60 పర్సెంట్ వచ్చిన ఒక అమ్మాయికి సీటు రాలేదు, 50 పర్సెంట్ వచ్చిన ఒక అబ్బాయికి—హరిజనుడు కావడంవల్ల—వచ్చింది. ఇంత తెడా వున్నప్పుడు, దాదాపు 80 పర్సెంట్ ఎక్కువ మార్కులు సంపాదించినా, నా తల్లి దండ్రులు చేసిన పాపానికి, నేను అగ్రకులంలో పుట్టిన పాపానికి నా జీవితం యిట్లా సర్వ నాశనం కావలసిందేనా, అని జీవితంపై విసుగుపుట్టి, తెగించి త్యజించి ఏమైనా చేద్దాం అని యీ రోజున బజార్లో పడిన పరిస్థితి వున్నది. నిజంగా అది వారి తప్పు కాదు, ఇది యీ సంఘం తప్పు, సమాజ సమాజం తప్పు. ఈ వందల సంవత్సరాల వర్ణ వ్యవస్థకు నాశనం అయిపోయిన మన దేశంలో జరిగిన చరిత్రలో వచ్చిన అశాస్త్రీయమైన పరిస్థితులవల్ల, ఇలాంటి పరిణామాలు వచ్చాయి. దీనికి యీ అమ్మాయి, యీ అబ్బాయి తప్పు కాదు. కాబట్టి, వారికి అవకాశాలు కల్పించాలి. వారికి 20 పర్సెంట్ సీట్లు కల్పించితీరాలి. ముఖ్యమంత్రిగారు ప్రకటించినది, అది నిజంగా మా పార్టీ నిర్ణయాన్ని ప్రతిస్పందించింది; మా పార్టీ అభిప్రాయానికి అనుగుణంగా వుంది కాబట్టే నేను మళ్ళీ వారికి అభినందనలు చెప్పకతప్పదు, ఏమైనప్పటికి, కోర్టులు చరిత్ర గమనాన్ని అవలేవు. దానికిగాను, మరొక విధంగా, అవసరమైన సవరణ చేసుకుని, ప్రభుత్వం యీ మెరిట్ ను బట్టియిచ్చే ప్రత్యేక రాయితీల విషయంలో వెనుకబడిన కులాలవారు అందోళన చెందడానికి అస్కారం లేదు. తప్పకుండా వారికి రక్షణ కావాలి. నేను ఇంకొకటి కూడా మనవిజేస్తున్నాను— ఆదాయ పరిమితి 12 వేలు పెట్టారు, అది కూడా శాస్త్రీయమైనది. ఐతే, ఇప్పుడు పే రివిజన్ తరువాత మామూలు వారికి కూడా పన్నెండువేలు ఆదాయం వస్తుంది కాబట్టి, వారికి కూడా సీట్లు లేవు అంటున్నారు, దానిని కూడా కొంతవరకు పెంచితే కూడ మాకు అభ్యంతరం లేదు అలాగే, విద్య విజ్ఞానం విషయాలలోనే ఉద్యోగాలలో

కూడ వారికి సౌకర్యాలు కల్పించాలి. వారికి తగిన వెయిటేజ్ యివ్వాలి. ప్రమోషన్సులో వారికి అవకాశాలు కల్పించాలి, రెండు మూడు సంవత్సరాల లో అన్ని అవకాశాలన్నీ వారికి కల్పించాలి. ఆ తరువాత, ఎ బి సి గ్రూప్సులో ఎ నుంచి బి కి, బి నుంచి సి కి, సి నుంచి డి కి, డి నుంచి ఇ కి మాని ట్రాన్స్ ఫర్ చేసే విధంగా అవకాశాలు కల్పించాలి. ఎన్ని చేస్తే తప్పు లేదు. ఇవ్వ, నేను మొదట చెప్పిన పద్ధతిలో, ఒక క్రమానుసారమైన పద్ధతిలో, వారి వెనుక బడిన తనాన్ని తొలగిస్తూ వెళ్ళాలి; చివరికి వారు, వీరి మాకు యింక అవసరం లేదు, మేము బాగుపడ్డాము, రిజర్వేషన్సు తొలగించవచ్చునని వారు అనే పరిస్థితి రావాలని నేను మనవి చేస్తున్నాను.

8-50 a. m.

ఉద్యోగాలతోపాటు పొలిటికల్ రిప్రజెంటేషన్లో కూడ 20 శాతం రిజర్వేషన్ ముఖ్యమంత్రిగారు పెట్టారు. మండలాలలో, జిల్లా పరిషత్తులలో, మున్సిపాలిటీలలో పెట్టారు. సంతోషమే, రాజకీయాలలో పైకి మెట్ట లక్ష్యాలేకు వారి గ్రామంగురించి చెప్పుకునే స్థితి వుండేది. వీరు వాళ్ళగురించి మాట్లాడే శక్తి వుంటే విద్య లేకపోయినా తన హక్కులకోసం పోరాడుతాడు. ఏ విధంగా విద్యా ఉద్యోగాలలో 44 శాతం రిజర్వేషన్ యిచ్చారో ఆ మేరకు పొలిటికల్ ఫీల్డ్‌లో కూడా యిస్తే వారు తప్పకుండా బాగుపడుతారు. దానిలోనే స్త్రీలకు కూడా పెట్టండి. పొలిటికల్ ప్రతినిధ్యంలో కూడా 44 శాతం పెట్టాలని సవరణ యిచ్చాము కాని వీగిపోయింది. దక్పథం అట్లా వుండాలి ఇటువంటి వెనుకబడిన తరగతుల సమస్య, అడ్వాన్స్‌డ్ కులాల విద్య, వైజ్ఞానిక సమస్య వచ్చినపుడు ఈ సున్నితమైన సుశిక్షితమైన ముఖ్యమంత్రిగారి నిర్ణయంలో అభిప్రాయ భేదం చెప్పడానికి అవకాశాలు బాగానే వున్నాయి. కోర్టుకు యిష్టం లేకపోతే సుప్రీం కోర్టులో చూసుకోవచ్చు. ఇలాంటి సున్నితమైన నిర్ణయాలను చేసేటప్పుడు రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రిగారు తప్పనిసరిగా దీనికి సంబంధించిన సంస్థలను, వివిధ రాజకీయపార్టీలను విశ్వాసంలోకి తీసుకొని ఆలోచన చేసి రాసున్న పరిణామాలు ఎట్లా వుంటాయి, వీటిని స్వార్థ ప్రయోజనాల కోసం ఎట్లా వినియోగించుకుంటారు, మనం ఎట్లా ముందుకు పోవాలుగుతాము అనే ఒక అవగాహనతో పోతే పరిణామాలు బాగా వుంటాయి. అట్లా అవగాహన లేకుండా ముందుకు వెళ్ళారు, మంచి చేశారు కాబట్టి యిబ్బంది లేదు, కొన్ని సందర్భాలలో ఏమాత్రం పొంపాటు జరిగినా యిబ్బంది రావచ్చు. కొందరు కాస్తా రహితంగా ఉపయోగించుకునే పరిస్థితి రావచ్చు వాటికి అస్కారం లేకుండా వెనుకబడిన తరగతులకిచ్చిన రిజర్వేషన్స్ విషయంలో అఖిల పక్ష సమావేశాలు పిలిచి సంప్రతించి, ఒక నిర్ణయానికి వచ్చి వుంటే ఇంతకంటె మంచి పరిణామాలు వచ్చి వుండేవి. ఇంతటి విశ్వాస పాత్రులుగా వుండేవారు. ఈ రాష్ట్రాన్ని ముందుకు తీసుకుపోయే అవకాశాలు వుండేవి. ఈనాడు జరిగిన పరిణామాలను దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం అందరికి వెనుకబడిన తరగతులకు, అడ్వాన్స్‌డ్ కులాల యువతీ యువకులపట్ల ముఖ్యమంత్రిగారు తీసుకొన్న నిర్ణయం సక్రమంగా వుంది, దానిలో మార్పులు, చేర్పులు చేయవలసిన అవసరం లేదు, సరిగా నిర్వహించే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం తీసుకొంటోంది,

ఆచరించడంలో ఎక్కడైనా తప్పు నడక నడిస్తే పొరపాటు జరగవచ్చు. ప్రతిపక్షాలవారం వారి ప్రక్కన వుండి ఒక్కటిగా పని చేసి ఏమాత్రం పొరపాటు జరుగకుండా పోరాడుతాం. వెలికబడిన తరగతులవారిని ముందుకు తీసుకురావడానికి రిజర్వేషన్స్ ఒక్కటే పరిష్కారం కాదు. బడుగువర్గాల వృత్తులను అప్పగించి వారు అభివృద్ధిలోకి వచ్చే విధంగా శాసనసభలో పోరాడుతాం.

శ్రీ కె. వెంకటేశ్వరరావు (మధిర) :— అధ్యక్షా, ఈ రిజర్వేషన్స్ సమస్య చాలా సున్నితమైన సమస్య. అనుకరించలేని తీవ్రమైన పరిస్థితి ఈనాడు ఉంది మనం ఆధునిక యుగంలో వున్నాం. కాని ఈనాడు మన దేశవాస్తవస్థితి చూస్తే ఆర్థిక అంతరానికనం, దోపిడీ విధానం విచ్చలవిడిగా సాగుతున్న పరిస్థితి వుంది ప్రభుత్వ పరంగా ఆలోచించినప్పుడు గవర్నమెంటు ఆఫ్ ఇండియా లెక్కల ప్రకార దారిద్ర్య రేఖకు దిగువన వున్న వారి సంఖ్య రోజురోజుకు పెరుగుతున్న పరిస్థితి కన్పిస్తున్నది. ఈ రిజర్వేషన్స్ సమస్య ఎప్పటికి పరిష్కారం కావాలి. రాజ్యాంగ నిర్మాతలు మొదట హరిజన, గిరిజనులకు 10 సంవత్సరాల పాటు రిజర్వేషన్ సదుపాయం కల్పించాలనుకున్నారు. ఈ సమస్యను 10 సంవత్సరాల తరువాత పునరాలోచన చేసి కొనసాగించాలనుకోవడం జరిగింది. 89 సంవత్సరాల తరువాతనయినా ఈ సమస్య పరిష్కారమయినదా అనేది మనం గమనంలోకి తీసుకోవాలి ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా అన్ని విధాల వెనుకపడి వున్నామని వెనుకపడిన తరగతులవారు ఆడుగుతున్నారు. వాస్తవ పరిస్థితి కూడా అదే. అనేక కులాలవారు ఆందోళన చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం మండల్ కమీషన్‌ని నియమించింది. మండల్ కమీషన్ 3700 గ్రూపులను నిర్ణయించి దానిలో 52 శాతం హరిజనులు, గిరిజనులు కాక వీరు వుంటారనే పద్ధతిలో నిర్ణయం చేశారు. రాష్ట్రప్రభుత్వం నియమించిన మురళీధరరావు కమీషన్ కూడా దానినే బేస్‌గా తీసుకుని దినిలో పొందుపరిచారు దినిలోని 12, 18 పేజీలు చూస్తే రిజర్వేషన్ సమస్యమీద ఒక శాస్త్రీయ పద్ధతిని అనుసరించలేదని తెలుస్తున్నది. అగ్రవర్ణాల వారు, ఇతరులు 18 శాతం, ఎస్. సి: ఎస్. టి., ముస్లిమ్స్, నిక్కులు మొదలైనవారు 30 శాతం వుంటారు. మొత్తం వీరు 48 శాతం, వెనుకబడిన తరగతుల వారు 52 శాతము వుంటారు అన్నారు. దీనికి శాస్త్రీయ పద్ధతి ఏమిటి? ఎస్. సి. లకు ఎస్. టి. లకు కులము ప్రాతిపదిక వుంటుంది కాబట్టి తెలుస్తుంది. బి.సి.లకు ఆ పరిస్థితి లేదు. ఈ సమస్య ఎట్లా పరిష్కారం కావాలి? దీనికి మార్గము ఏమిటి? అనేది పరిశీలిస్తే తోటి శాసన సభ్యులు గౌరవనీయులైన రాజేశ్వరరావుగారు చెప్పినట్లు సమ సమాజము, సోషలిజం పేరుతో గత్తర పెట్టుబడిదారీ విధానం, భూస్వామ్య విధానం కొనసాగుతూ వున్నంత కాలం ఈ సమస్య పరిష్కారం కానేది స్పష్టం. దేశ వ్యాప్తముగా ఎనిమిది కోట్ల మంది నిరుద్యోగులున్నారు. వీరిలో హరిజన, గిరిజనుల పెర్సంటేజి ఎంత ఉంటుంది? పరిశీలన చేయండి. అట్లాగే బి. సి.ల పరిస్థితి పరిశీలన చేయండి. మౌలికంగా ఈ సమస్య పరిష్కారం కావాలంటే కొనసాగుతున్న దోపిడీ విధానం

అంతరించాలి. దున్నేవారికి భూమి రావాలే, గుత్త పెట్టుబడిదారీ విధానం పోవాలే తప్పితే అవకాశాలు ఇవ్వడం వల్ల పరిస్థితి ఎప్పుడూ మారదు. దేశంలో 60 వేల కోట్ల వల్ల కట్టు కొన్నవాళ్ళందరూ రాజీనామా అన్నారు. ఈ డబ్బును బయటకు లాగితే ఎన్నో పాఠశాలలు కట్టవచ్చు. ఈ సంక్షోభాన్ని చేపట్టండని ఎండల్ కమీషన్ చెప్పింది, దాని ప్రాతిపదికగా గురజేపల్లి రాఘవ కమీషన్ చెప్పింది; రిజర్వేషన్స్ ఒక్కటే పరిష్కారం కాదని. దున్నేవారికి భూమి యివ్వాలి. పరిశ్రమలు పెరగాలి. దోపిడీ విధానం పోయే పద్ధతి గురించి ఆలోచించకపోతే సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన వారి సమస్య, అగ్ర వర్ణాల సమస్య కాని, బి.సి, ఎస్.సి, ఎస్.టి ల మౌలిక సమస్య కాని పరిష్కారం కాదని చరిత్ర చెబుతున్నది అని మనవిచేస్తున్నాను. ముఖ్యంగా మౌలికమైన సమస్య పరిష్కారం అయినదే సుస్థిరమైన ఈ సమస్య 9-00 a m
పరిష్కారం కాదు. హరిజన, గిరిజనులకు ఎప్పటికీ కాల పరిమితి లేకుండా రిజర్వేషన్ పద్ధతి కొనసాగిస్తున్నామో అదేవిధంగా ఆర్థికంగా వెనుకబడిన ఇతరులాల వారి సమస్య కూడ పరిష్కారం కావాలి వారికి కొంత సాంఘిక న్యాయం జరగాలి. సోషల్ జస్టిస్ అనేది అవసరం. అగ్రవర్ణాల వారి విషయం కూడా ఆలోచించవలసివుంది. రాష్ట్రాలు గతంలో ఇచ్చిన పద్ధతిలో పరిష్కరించుకోవచ్చునన్నాడు మన ప్రభుత్వం వేణుగోపాలరావు కమిటీ రిపోర్టును ఆధారం చేసుకుని 44 వర్గాలు వెనుకబడిన వారిలాకు రిజర్వేషన్ వుండాలన్నారు. మాకు అందుకు అభ్యంతరం లేదు. కాని ఇది చాలా సున్నితమైన సమస్య. అన్ని పార్టీలు వారిని కూడా కూర్చుకొని పరిష్కరించవలసిన సమస్య. ప్రతిపక్షాలతో సంప్రదించవలసిన సమస్య. వాస్తవంగా చూస్తే ఏ రాజకీయపార్టీ దీనిని వ్యతిరేకించడం లేదు. రిజర్వేషన్స్ గురించి ప్రభుత్వం ప్రకటించగానే అన్ని పార్టీలు తమ తమ అభిప్రాయాలను తెలివాయి. మేమూ మా చిదని చెప్పాము. మిగిలిన అగ్రవర్ణాల వారి ఉద్దేశ్యాలను తెలుసుకొని వారి ఆందోళనను అరికట్టడానికి ముందుగానే అన్ని రాజకీయపార్టీలతో సంప్రదించి వుంటే సముచితంగా వుండేదని మా పార్టీ అభిప్రాయ పడుతున్నది. ఈ రిజర్వేషన్స్‌ను ఆధారం చేసుకుని అగ్రవర్ణాల వారు కాలేజీలలో సీట్లు కొరత వుంది, యూనివర్సిటీల స్థాయిలో సీట కొరత వుంది, ఉద్యోగాలలో కొరత వుంది అనే ఆందోళన రావడం సహజం. ముందే ప్రతి రాజకీయ పార్టీతో చర్చించి, అందరి అభిప్రాయాలు తీసుకుని చేసి వుంటే బాగుండేదని అభిప్రాయ పడుతున్నాను. ఇప్పటికైనా ఈ చర్య తీసుకున్నందుకు ప్రభుత్వ సంకల్పాన్ని వారిస్తున్నాము. అయినా మౌలికమైన పద్ధతి అనుసరింగకపోతే ఈ సమస్య పరిష్కారం కాదని చెప్పటానికి ఉదాహరణ చెబుతాను. మన రాష్ట్రంలో 1984 సంవత్సరంలో 28085 మందికి ఉద్యోగాలు ఇస్తే 1985 లో 15950 కి తగ్గిపోయింది. ఇవి ప్రభుత్వం ఇచ్చిన లెక్కలేనని మనవిచేస్తున్నాను. అంటే దాదాపు 45 వర్సంటు ఉద్యోగ అవకాశాలు లేకుండాపోయాయి, ఏ వర్గం వారికి అయినా కానివ్వండి. మన రాష్ట్రంలో 28 లక్షల మంది నిరుద్యోగులు వున్నారు. అందులో కనీసం ఎంతమంది వెనుకబడిన వర్గాలకు చెందిన వారు

వుండివుంటారు ? కనీసం పది లక్షల మంది అయినా వుండి వుంటారా ? అందుచేత దీనికి రాజకీయంగా పరిష్కారం రాదు. వున్న పరిస్థితులలో సాంఘిక న్యాయం కలిగించాలి. ముఖ్యమంత్రిగారు నిన్న ఒక ప్రకటన చేశారు. ప్రభుత్వ పరంగా వారు తీసుకున్న చర్యను మా పార్టి తరపున హృదయపూర్వకంగా స్వాగతిస్తున్నాము. పై వర్గాల వారి భయాందోళనలను గమనంలోకి తీసుకోవాలనే మేము సూచించదలచుకున్నాము. ముఖ్య మంత్రిగారు సమంతట తానే అటు వంటి నిర్ణయం తీసుకున్నందుకు మా పార్టి తరపున ధన్యవాదాలు తెలుపుతూ ఈ విషయంలో జాగ్రత్తగా చర్యలు తీసుకోవాలని మనవిచేస్తున్నాను. ఆదాయ పరిమితి అనేది పెట్టటం చాలా మంచి నిర్ణయం. అది వర్షించే నిర్ణయం. వేయి రూపాయలనేది పెట్టటం సముచితమైన నిర్ణయం. అలాగే అగ్రవర్ణాల వారికి పెట్టిన 20 పర్సంటులో ఆర్థికంగా వెనుకబడిన వారికి పది పర్సంటు ఇవ్వాలని భారతీయ విద్యార్థి ఫెడరేషన్ చెబుతున్నది దానినే మా పార్టి కూడా బలపరుస్తున్నది. దానిని కూడ గమనంలోకి తీసుకోవాలని మనవిచేస్తున్నాను. ఇన్సెన్టివ్ స్కాలర్‌షిప్స్ అని యూనివర్సిటి స్థాయిలో ఇస్తున్నారు. ఒకటి నుండి పదవ క్యాంక్ వచ్చేవారికి కుల ప్రాతిపదిక వుండకూడదని మా అభిప్రాయం ఖాళీగా వున్న పోస్టులను బర్తి చేయడం, భూసంస్కరణ చట్టంలో వున్న లొసుగులను తొలగించి సమగ్రంగా, సక్రమంగా అమలు చేస్తే ఈ సమస్య కొంత వరకూ పరిష్కారం అవుతుందని కూడా మనవిచేస్తున్నాను. గవర్నమెంటు వారు ప్రకటించిన లెక్కల ప్రకారం 8 లక్షల 80 వేల ఎకరాల మిగులు భూమి వుంది. దేవాలయాలకు సంబంధించింది మరో 3 లక్షల 40 వేల ఎకరాలవరకూ వుంటుంది. కుంట, చెంట చొప్పున ఇచ్చి ఉపాధి కల్పించే అవకాశం కూడా వుంది. ఆ విధమైన కార్యక్రమాలు కూడా చేపట్టాలని మనవిచేస్తున్నాను. నవ సంఘర్షణ సమితి అని సమ సంఘర్షణ అని విద్యార్థులలో పోటీలు వస్తున్నాయి. కోర్టు తీర్పు ఎలా వస్తుందో చెప్పలేము. ముఖ్యమంత్రిగారు నిన్న స్పష్టంగా చెప్పారు. మేము ఇదే రకంగా అమలు చేయటానికి కృతనిశ్చయంతో వున్నామని వారు చెప్పారు. ప్రభుత్వం తీసుకునే ప్రతి చర్యనూ మేము బలపరుస్తామని తెలియచేస్తూ ముఖ్య మంత్రిగారు విద్యార్థుల ఆర్గనైజేషన్స్‌ను పిలిపించి, వారితో సంప్రదింపులు జరిపి వారిలో నమ్మకం కలిగించటానికి చర్యలు తీసుకోవాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

11-10 a.m.

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి (రాజమండ్రి):—అధ్యక్షా, తమ రాజకీయ ఆర్థిక ప్రయోజనాలకోసం ఏ స్వాతంత్ర్యం కోసమైతే తపించారో ఆ బలహీనవర్గాలవారు 30 సంవత్సరాలుగా స్వతంత్ర దేశములో కూడ తమ ఆర్థిక, రాజకీయ పరిస్థితులను అభివృద్ధి చేసుకోలేని పరిస్థితులలో హీనమైన, దీనమైన స్థితిలో ప్రగ్గిపోయారు తమ కోసమే మేము నాయకత్వం వహించామని చెప్పిన వారి చేతుల్లో కీలుబొమ్మలుగా ఆటలాడి తమ బ్రతుకులు బాగు పడకపోగా ఆ నాయకుల వంచనకు గురి అయి దౌర్భాగ్య స్థితికి పెట్టబడిన బలహీనవర్గాల వారి అభివృద్ధి కోరకు యీనాడు రాష్ట్రములో మురళీధర్ రావు కమీషను రిపోర్టు ఆధారముగా ముఖ్యమంత్రి

శ్రీ రామారావుగారు తీసుకున్న చర్యలను ఆంధ్ర దేశమంతా హర్షిస్తున్నదని వినయముగా మనవి చేస్తున్నాను. తమకు తెలుసు, యీనాడు గ్రామాలలో గాని పట్టణాలలో గాని బడుగు వర్గాలవారి పరిస్థితి ఏ విధంగా వుందో–సంచార జాతులుగా వున్నవారు, చేతివృత్తుల మీద అధారపడినవారు ఎలాంటి ఆర్థిక వనరులను సాధించుకోలేక తమ జీవితాలను బాగుచేసుకోలేక ఏ విధంగా క్రమ్గిపోతున్నారో–ఈనాటికి తిండానికి తిండి లేక, కట్టడానికి బట్టలేక వుండడానికి ఇల్లు లేక ఏ విధంగా క్రమ్గిపోతున్నారో గమనించి వారికి కొంత మేలు చేయడం కొరకు యీనాడు ప్రధాన నిర్ణయాలు తీసుకోవలసిన అవసరం వుందని మనవి చేస్తున్నాను. ఏ విధంగా యీ పర్సంటేజ్ నిర్ణయించారని కొందరు అడుగుతున్నారు. మనము గ్రామసీమల నుండి వచ్చినవారముగా మన చుట్టుప్రక్కల వున్న జాతులన్నింటిని గమనించినప్పుడు వారి శాతము యీ రాష్ట్రంలో ఏ విధంగా వుంటుందో మనకు తెలుసు. The Bureau of Economics and Statistics has conducted a sample socio-economic survey in the period 1–6–1981 to 30–5–1982. వారు సర్వే చేసిన లెక్క ప్రకారము యీ రాష్ట్రములో ఎస్.సి.లు 18.64 ఎస్.టి.లు 7.85, బి.సి.లు 44.85 పర్సంటు వున్నారు. 81 వ సంవత్సరములోని భారత ప్రభుత్వ సెన్సస్ ప్రకారము ఎస్.సి.లు 15 పర్సంటు, ఎస్.టి.లు 6 పర్సంటు, బి.సి.లు 52 పర్సంటు వున్నారు. వారు మూడు నాలుగు వేల గ్రామాలను సాంపిల్ సర్వే చేసిన దానికి, దీనికి ఏ కొద్దో వేరియేషను తప్పితే వారు చెప్పింది యథతథంగా వున్నప్పుడు యీనాడు రాష్ట్రములో బలహీనవర్గాలవారు మాటికి దాదాపు 50 పర్సంట్ వున్నారనే దానిలో అవాస్తం లేదని మనవి చేస్తున్నాను. ఆర్థికంగా వారి పరిస్థితి గమనిస్తే బలహీనవర్గాల వారిలో 48.8 పర్సంటు యిల్లు గాని యిళ్ల స్థలం గాని లేనివారు వుంటే ఎస్.సి.లలో 6.6 పర్సంటు, ఎస్.టి.లలో 4.2 పర్సంటు అలాంటి సౌకర్యం లేని వారు వున్నారు. ఈ పరిస్థితులలో మనము తీసుకున్న నిర్ణయాలవల్ల మిగతా వారికి కొంత అయినా మేలు జరుగుతుందని. బలహీనవర్గాలవారికి ఏ మాత్రము కూడ ప్రయోజనం వనకూడదేది గమనించి వారి ప్రయోజనం కొరకు కొన్ని ప్రధాన నిర్ణయాలు తీసుకొని మురళిధర్ కమీషను రిపోర్టు ఆధారముగా యీనాడు రిజర్వేషన్సు పెంచడం ఔచిత్యంగా వుందని, అనౌచిత్యం లేదని మనవి చేస్తున్నాను. స్వాతంత్ర్య ఫలితాలను అనుభవిస్తూ తాము తెలివికలవారమనే భావముతో తమ హక్కులను కాపాడుకుంటూ, ప్రయోజనాలను సాధించుకుంటూ కొంత మంది వున్నప్పుడు, విజ్ఞానం లేక అంధకారములో మగ్గిగిపోతున్నవారికి వెలుగునిచ్చి కొన్ని సౌకర్యాలు కల్పించి వారిని కూడ మన స్థాయికి తీసుకురావలసిన అవసరం వుంది గనుక రిజర్వేషన్సును కొనసాగించవలసిన అవసరం వుందని మనవి చేస్తున్నాను. ఈనాడు ఉన్నవారికి ప్రయోజనాలు యిచ్చేదాని కంటే లేనివారికి యివ్వవలసిన అవసరం వుంది గనుక ఆర్థిక పరిమితిని విధించవలసిన అవసరం వుంది. ఒక జడ్జి అయినా కూడ తన కుమారుడు ఉన్నత విద్యనభ్యసించాలంటే రిజర్వేషను వుపయోగించుకోవాలనుకోవడం ఏమిటి ? లేకపోతే ఒక ఐ.ఎ.ఎస్. అధికారి

నాను ఐ.ఎ.ఎస్ గనుక యీ వున్న రిజర్వేషన్ ఆధారంగా ఓరిగి తన కుమారుడు ఐ.ఎ.ఎస్. అధికారి కావాలని కోరుకోవడం లేకపోతే కోటానుకోట్లు సంపాదించినవాడు కూడా యీ రిజర్వేషను ఫలితాన్ని అనుభవించి తన కుమారుడు తక్కువ మెరిట్‌లో ఎన్నో కూడా ఉన్నత విద్యను అభ్యసించే అవకాశం కల్పించుకునే పరిస్థితి గా ండా, ఏమీ లేకుండా, ఎ ఆధారం లేక ఆర్థికంగా, రాజకీయంగా మరో రకంగా చైతన్యం లేనివారిని యీ విధమైన ఆర్థిక పరిమితిని విధించి మన చేతవకు తీసుకువచ్చే యీ రిజర్వేషను విధానమే జరగిపోయే పరిస్థితులలో అవసరము వుంది గనుక యీనాడు వాని త్వరితగతిని ముందుకు తీసుకురావడానికి రిజర్వేషన్సు ఏర్పాటు చేయవలసిన అవసరమున్నదని మనవి చేస్తున్నాను. ఈనాడు మనం యిండు ట్టిస్తున్నాను, ఎవరికి? ఈ రాష్ట్రములో ఆరు వేల రూపాయల లోపు ఆదాయం వున్నవారికి ఇండ్లు కట్టిస్తున్నాము. అదే విధంగా ఆర్థిక సహాయం అందిస్తున్నాము రెండు రూపాయిలకు కిలో బియ్యం కేవలం ఆరు వేల రూపాయల లోపు ఆదాయం వున్నవారికి అందిస్తున్నాం ఇవాళ మన రాష్ట్రములో కోటి కార్డ్సు డిస్ట్రిబూట్ చేసి ఆరు వేల ఓ పాయల లోపు ఆదాయం వున్నవారికి సహాయం అందిస్తున్నాము. ఒక కార్డుకు నలుగురు చొప్పున లెక్క కడితే వాలుగు కోట్ల మంది బలహీన వర్గాల వారు ఆరు వేల రూపాయల లోపు ఆదాయం గల వారికి — ఆ ప్రయోజనం పొందుతున్నప్పుడు యీ రిజర్వేషను సౌకర్యము 12 వేల రూపాయిల లోపు ఆదాయం గల వారికి అని పెట్టినప్పుడు కనీసం రెండున్నర కోట్ల మంది ప్రజానీకము ఆ సౌకర్యం అనుభవించడానికి హక్కు కలిగి వుంటారని మనవి చేస్తున్నాను. బ్యూరో ఆఫ్ ఎకానమిక్స్ వారు చెప్పారు. నెలకు 12వ రూపాయల కంటే ఆదాయం మించిన వారు లేరని. కేవలము 120 రూపాయల లోపు ఆదాయమున్న వున్న వారు నూటికి 9వ మంది యీ బలహీనవర్గాల వారు వున్నారని చెబుతున్నప్పుడు మనకు ఏమి అనిపిస్తుంది? ఈ రిజర్వేషను ఫలితాలను కేవలం 5 పర్సంటు మంది మాత్రమే అనుభవిస్తున్నప్పుడు యీ ఆర్థిక పరిమితిని ఎందుకు విధించారో చెప్పగలశక్తి యీ దేశానికి వుందా అని ప్రశ్నిస్తున్నాను, కనుక 12 వేల రూపాయల లోపు ఆదాయం వున్న వారినే గమనములోకి తీసుకొని వారికి సహకారం అందిస్తున్నాము. కేవలం 5 పర్సంట్ మంది తమ దోపిడీ విధానముతో యీ రిజర్వేషను హక్కును అనుభవించడానికి వీలు లేదని, 12 వేల రూపాయల లోపు ఆదాయం గలవారికి యీ సౌకర్యం వర్తించేట్లు చూడాలని చెబుతున్నాను. ఆంధ్ర ప్రదేశ్‌లో తెలుగు దేశము ప్రభుత్వం ఏర్పడిన తరువాత బలహీన వర్గాలవారి సంక్షేమం కొరకు తీసుకున్న చర్యలు ఏమిటో తమకు తెలుసు. ఈనాడు 4 లక్షల 40 వేల యిండ్లు బలహీనవర్గాల వారికి కట్టించి భారత దేశములోనే ప్రథమంగా, ఆంధ్ర దేశములో తెలుగు దేశము పార్టీ ప్రగతిని సాధించింది. అదే విధంగా రెండు వందల కోట్ల రూపాయల సబ్సిడిని యిచ్చి బీద వర్గాలవారి కొరకు రెండు రూపాయలకు కేజి బియ్యము పథకమును చేపట్టడం జరిగింది. నగం ధరకే బట్టలను యిప్పించే పథకాన్ని చేపట్టి సక్రమమైన పంపిణి విధానాన్ని ఏర్పాటు చేసింది దానికి కారణం?

చేనేత పారిశ్రామికులకు మగ్గాలపై పని లేకుండాపోయి వీధుల్లో పడిన పరిస్థితులలో కొంత మంది దళారీల విధానాలవల్ల, కోఆపరేటివ్ సంస్థలవారు దోపిడి చేసి నందున – వారి వద్ద నిలువ వున్న ఉత్పత్తులను వేలంచేసి సగము ధరకే పంపిణి చేయించాలనే పథకము చేనేత పారిశ్రామికులను ఆదుకోడానికి కాదా అని ప్రశ్నిస్తున్నాను. అదే విధంగా వేద వారికి సబ్సిడీ రేటుకు బట్టను యివ్వడం కూడ వారిని ఆదుకోడానికే అని మనవి చేస్తున్నాను. అట్లాగే తోళ్ళ పరిశ్రమ విషయంలో లిడ్ క్యాప్ అని పెడితే ఈనాడు అధికారములో వున్నవారు దోపిడి చేసి ఆ కార్మికుల ప్రయోజనాలను ఫణంగా పెడితే యీవాడు దానిని మార్చి వేసి ఆ చర్మకారులను ఆదుకోడానికి ముఖ్య మంత్రి రామారావు గారు తీసుకున్న చర్యలు ఏమిటో తమకు తెలుసు. అదే విధంగా ఫిషరీస్ కార్పొరేషనును సర్వ నాశనం చేసి మత్స్య పారిశ్రామికులను దోపిడి చేసే, ఈనాడు దానిని కూడా ఒక సక్రమమైన పంథాలోకి మార్చి దానివల్ల లాభాలను సంపాదించి, ఆ లాభాలను కార్మికులకే పంచడానికి తీసుకున్న ప్రభుత్వ చర్యలను కూడ విమర్శిస్తే పుంచిది కాదని మనవి చేస్తున్నాను. దళారీలు మధ్యలో సొసైటీలు పెట్టి ఆ సొసైటీల ప్రయోజనాలను వాటిలో భాగస్వాములైన వేద కార్మికులకు దక్కకుండా చేసి వారే అనుభవిస్తూ అయిదు అంతస్తుల భవనాలు కట్టించుకున్న విధానాన్ని తొలగించవలసిన అవసరం వుంది. అందుకని, ఎవరికోసమైతే యీ ఎజ్టేషన్ను గాని ఆర్థిక ప్రయోజనాలు గాని యివ్వాలనుకుంటున్నామో వారికి మాత్రమే అందించవలసిన అవసరము వుంది. ఇవాళ సమిష్టిగా కృషి చేద్దాము, మేము ఏదో ఉన్నత వర్గాల వారమనో ఉన్నత వర్గాలవా ప్రయోజనాలు కాపాడుతా మని చెప్పడం లేదు. వేద వారి సంక్షేమము కొరకు రాజకీయాలకు అతీతంగా వారిని వెలుగులోకి తీసుకురావడానికి యీ విధానం చేయడం జరిగింది. అందరం సమిష్టిగా కృషి చేద్దాము. ఇదే సందర్భములో నిన్న ముఖ్యమంత్రి గారు యిచ్చిన కార్యక్రమం ఏమిటో మీకు తెలుసు. మొట్ట ప్రాతివదికంగా వున్న వారికి నష్టం జరుగుతుందన్న భావముతో వారికి కూడ 20 పర్సెంట్ సీట్లు పెంచి మెరిట్ బేసిస్‌గా యిస్తామని చేసినప్పుడు ఆందోళనలో అర్థం లేదని మనవి చేస్తున్నాను. ఈవాడు ఆందోళన వెనుక రాజకీయ పార్టీలవారు ఎవరి చెప్పినా వారి క్రింద కొన్ని వింగ్స్ వ్యతిరేకంగా పని చేస్తున్నాయని యీ సభా ముఖంగా చెప్పడానికి నేను వెనుకాడడం లేదు. దానిని ఆరికడుదాము. వేద వర్గాల వారి సంక్షేమం కొరకు కృషి చేద్దామనప్పుడు ప్రతి పార్టీవారు ఈనాడు సంక్షేమం కొరకు తీసుకున్న నిర్ణయాన్ని సక్రమంగా అమలు చేయించడములో కృషి చేయవలసిందిగా సవినయముగా మనవి చేస్తున్నాను. ఈవాడు హరిజనుల, గిరిజనుల, బడుగు వర్గాలవారి ఉన్నతి కొరకు తీసుకున్న నిర్ణయాన్ని అందరము సమర్థిద్దాము. దానిని సక్రమంగా అమలు చేసే లాగా చూద్దాము. ఈ ప్రయోజనం ఏ కొద్ది మంది దళారీలకో ఉన్నత స్థాయిలో వున్న కొంత మందికో చేరువుగా గాకుండా అవసరైన బాధితులకు అందేలాగా చేద్దామని మీ ద్వారా సవినయముగా మనవి చేస్తూ యీ అవకాశం యిచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీమతి రజనా రమణి (విశాఖపట్టణం-II):— అధ్యక్షా, ఈనాడు మురళీధర రావు కమిషను నివేదికను అమలు చేయాలని ఒక చారిత్రాత్మకమైన నిర్ణయం తీసుకున్నందుకు ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి. రామారావుగారిని ఎంతైనా అభినందిస్తున్నాను. వారికి వెనుకబడిన వర్గాలవారి పైన ఉండే బాధ, ఆవేదన ఈ నిర్ణయాలకు మూలకారణమని ఈ సభాముఖంగా మనవి చేస్తున్నాను. గత ప్రభుత్వాలవారు ఇటువంటి చారిత్రాత్మకమైనటువంటి నిర్ణయాలు తీసుకోవడానికి ఎందుకు జంకారో అర్థం కావడం లేదు. ఈనాడు ఒక దృఢ సంకల్పంతో సమాజంలోని ఇతర ఉన్నత వర్గాలవారితో వీరిని సమాన స్థాయికి చేర్చాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఈ రిజర్వేషన్లు చాలా అవసరం. రాష్ట్ర జనాభాలో వెనుకబడిన తరగతులవారు అధిక శాతం ఉన్నారు. అటువంటప్పుడు నిజమైన ప్రజాస్వామ్యం కావాలని అనుకుంటే తప్పకుండా రిజర్వేషన్లు అనేవి చాలా అవసరం. ఇది రాజ్యాంగం కూడా గుర్తించింది. కనుక ఇది రాజ్యాంగ వ్యతిరేకమైన చర్య అనుకోవడం పొరపాటు. ఈ నాడు రాజకీయంగా తమ పార్టిలబ్యం కోల్పోతున్నామనే దురుద్దేశంతో కొంతమంది ఈ రిజర్వేషన్లకు వ్యతిరేకంగా విద్యార్థులను రెచ్చగొడుతున్నారు. ఎక్కడైతే అందరూ సమాన స్థాయిలో ఉంటారో అక్కడ ఈక్వాలిటీ ఆఫ్ అపర్చ్యునిటీ ఉంటుంది. సమాజంలో అత్యధిక సంఖ్యలో ఎవరైతే ఉన్నారో వారికి విద్యా సంస్థలలో కాని ఉద్యోగ రంగాలలో కాని రిజర్వేషన్లు అనేవి చాలా అవసరం. ఈ విషయాన్ని వారు గ్రహించకుండా ఎందుకు యాంటీ రిజర్వేషన్లను రెచ్చగొడుతున్నారో అర్థం కావడం లేదు. ఈనాడు మెరిట్‌ను హత్య చేస్తున్నారని కొంతమంది స్వార్థపరులు చెబుతున్నారు. ఈ మధ్య పొగిసెషన్లు కూడా లేవదీసారు. గత పరిభుత్వాలు చేయలేనిది తెలుగు దేశం పరిభుత్వం వచ్చిన తరువాత పాఠశాలల స్థాయినుంచి పొగిసెషనల్ కోర్సుల వరకు మెరిట్‌ను గుర్తించి వారికి పారితోషికం ఇవ్వడం జరుగుతున్నది. ఈ విషయం ఎందుకు మరచిపోయారో అర్థం కావడం లేదు. విద్యలో వివేకవంతులైనవారెవరూ ఈనాడు ముఖ్యమంత్రిగారు పరిచేత పెట్టిన రిజర్వేషన్లను కాదనలేరు. గత పరిభుత్వాలు గుర్తించినటువంటి తొమ్మిది వెనుకబడిన తరగతుల వారిని కూడా వెనుకబడిన తరగతులలో చేర్చారు. రిజర్వేషన్లు అమలుకు అనేకమైనటువంటి స్కీమ్‌లు రూపొందించారు. రిజర్వేషన్లు అనేవి ఇవ్వడం చాలా సమంజసనీయం. గతంలో 25% ఇచ్చారు. కాని అవి ఎక్కడా సంపూర్ణంగా అమలు జరుపలేదు. ఎంతో బాధతో ఈ విషయం చెబుతున్నాను. వారు అమలు జరుపనందుకు విచారిస్తున్నాను. గతంలో కేవలం తన పబ్బం గడుపుకొనడానికి ఏవో పరిచారాలు చేసుకున్నారు. గరీబీ హటావో అంటూ వేదవర్గాలవారిని, బలహీన వర్గాలవారిని ఉద్ధరిస్తామని చెప్పి స్లోగన్లు ఇచ్చారు కాని వారి యొక్క కార్యక్రమాల గురించి, వారి పరిగతి గురించి, వారిని వృద్ధిలోకి తీసుకొని వచ్చుట గురించి ఎటువంటి కార్యకరిమాలు రూపొందించలేదు. దానికి అనేక కారణాలు ఉన్నాయి. వెనుకబడిన వర్గాల వారు వెనుకబడి ఉండుటకు ఎవరు కారణం? అగ్రివర్ణస్తులు తాము పైన ఉన్నామనేడటువంటి ఉద్దేశంతో వెనుకబడిన వర్గాలవారిని అణగతొక్కారు.

పెద్ద చేప చిన్న చేపను తినేసే విధంగా చేసారు. పెద్ద చేప చిన్న చేపను తినివేయకుండా అందరూ సమాన స్థాయిలో ఉండేవిధంగా ఈ రిజర్వేషన్లు కార్యక్రమం తీసుకొనడం జరిగింది. వెనుకబడిన వర్గాలవారు వెనుకబడి ఉండుటకు ముఖ్యమైన కారణం నిరక్షరాస్యత. నిరక్షరాస్యతకు కారణం ఆర్థికంగా వెనుకబడి ఉండడమే. వారిని పైకి తీసుకొని వచ్చుటకు గత ప్రభుత్వాలు ఏమి చేశాయి? గరీబీ హటావో అని చెబుతూ బుక్ డోజర్లు పెట్టి గుడిసెలు కూలదోశారు. అంగుచేత తెలుగు దేశం ప్రభుత్వం పేరు నిలబడాలంటే, గౌరవం నిలబడాలంటే, తరతరాలుగా చరిత్ర నిలబడిపోవాలనుకుంటే వారికి ఆర్థికపరంగా సమానావకాశాలు కల్పించాలి. అవి నిర్ణయించి వెల్ఫేర్ ఎంప్లాయిమెంటు స్కీమ్ద్వారా తమ కాళ్లమీద తాము నిలబడగలమనే ధైర్యాన్ని కలుగజేసే విధంగా ప్రభుత్వం వారు చిత్తశుద్ధితో ఆర్థిక కార్యక్రమాలు చేబట్టాలి. బి.సి. వైపునున్న కార్పొరేషనుకు నిధులు ఎక్కువ చేయవలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను. గతంలో బలహీన వర్గాలవారికి వాహనంగు స్కీమ్ను 45కి ఉంటే కేవలం 10 మాత్రమే కట్టారు. ఇటువంటి పరిస్థితులలో ఉన్నటువంటి దానిలో 50% పెంచాలని మనవి చేస్తున్నాను. ఇవి సక్రమంగా అమలు జరిగేట్లు చూడాలని కూడా మనవి చేస్తున్నాను. రాజకీయ రంగంలో ఇతర వర్గాలతో వారు సమాన స్థాయిలో ఉండాలి; సమానంగా పార్టిసిపేట్ చేయాలనే ఉద్దేశంతో వెనుకబడిన తరగతుల వారికి 20% ఇచ్చారు. ఈ సందర్భంలో ముఖ్యమంత్రిగారిని అభినందిస్తున్నాను. నేను ముఖ్యమంత్రిగారికి ఒక విషయం మనవిచేస్తున్నాను. ఏ విధంగా అయితే విద్య, ఉద్యోగ రంగాలలో 44% ఇచ్చారో అదేవిధంగా ఈనాడు పొలిటికల్ పార్టిసిపేషనుకు కూడా 44% ఇస్తే మేమంతా చాలా సంతోషిస్తాము. ఇన్ని కార్యక్రమాలు ఉన్నప్పటికి వీటన్నింటినీ సక్రమంగా అమలు జరిగేట్లు చూడాలనుకుంటే దానికి ప్రత్యేకమైన ఒక డిపార్టుమెంటు పెట్టి పరిపాలనా యంత్రాంగాన్ని ఏర్పాటు చేస్తే బాగుంటుంది. ఇక్కడున్నటువంటి బి.సి. నాయకులతో తరచుగా మీటింగులు పెట్టి వారి అభిప్రాయాలు తెలుసుకోవాలని మనవిచేస్తున్నాను. అధ్యక్షులవారు నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు అభివందనములు తెలుపుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ కుడువూడి ప్రభాకరరావు (అమలాపురం):—అధ్యక్షా, ఈ రాష్ట్రంలో వెనుకబడిన జాతులు అనేవారు కొన్ని వందల సంవత్సరాలుగా పాంమికంగాను, విజ్ఞానకంగాను, ఆర్థికంగాను వెనుకబడి ఉన్నారు. దానియొక్క ప్రభావంవల్ల సంఘానికి వారు దూరంగా ఉండడం, అనేక అన్యాయాలకు గురి కావడం జరిగింది. ఎత్తులితంగా ఈనాడు వారిని ఆ దుస్థితినుంచి బైటకు తీసుకొని వచ్చుటకు, దేశ స్వాతంత్ర్య ఫలితాన్ని వారికి పాలు పంచాలని అంటే రాజ్యాంగంలో కొన్ని ప్రత్యేకమైన రాయితీలు ఇవ్వడం జరిగింది. తదనుగుణంగా ఆర్టికల్ 15 (4), లో కాని 16 (4) లో కాని ఏ రాష్ట్ర ప్రభుత్వం అయితే వారికి ప్రత్యేక రాయితీలు ఇవ్వాలనుకుంటారో వారు ఇవ్వడానికి అభ్యంతరం లేదని చెప్పడం జరిగింది. ఈ విధంగా వచ్చినప్పుడు, it is very necessary that

remedial measures should be taken and adequate amendments are made in future. అని చెప్పి ఇదివరకు చెప్పడం, రిపీటెడ్‌గా చాలాసార్లు చర్చలు జరిగడం జరిగింది ఈ సందర్భంలో అనేకమంది పాయింట్స్ చెప్పి అభిప్రాయాలు క్లుప్తంగా మనవిచేస్తాను.

9-30 a. m. "India has been engaged in the most massive and far reaching effort ever undertaken by a democratic nation to integrate an oppressed and excluded population for centuries into main stream of national life.

It is that compensatory discrimination which gives them special legislative representation as well as preferential treament in employment, education and Government service.

The preferential policies have had major redistributive effects. To day those who stigmatized as untouchable play a role in public life that would have been unimaginable a few decades ago.

The Indian experience show that a democratic society can pursue a compensatory discrimination for historically disadvantaged groups."

ఈ విధంగా కేంద్రప్రభుత్వం అయితేనేమి, రాష్ట్రప్రభుత్వం అయితేనేమి వెనుకబడిన జాతులను గుర్తించడానికి కమీషన్లు వేయడం—మన రాష్ట్రంలో కూడా 1970 లో అనంతరామన్‌గారి కమిటీ వేయడం అందరికి తెలుసు. డాక్టర్ అంబేడ్కర్ అన్న విషయం గుర్తు చేస్తాను. "Political democracy cannot succeed where there is no social and economic democracy. Social and economic democracy are the issue and fibre of a political democracy. The tougher the tissue and the fibre, the greater the strength of the body politic." ఈ విధంగా పెద్దలు చెప్పిన తరువాత ఈ రాష్ట్రంలో కూడా ఆనాడు ఉన్న బ్రహ్మానందరెడ్డి మంత్రివర్గం అనంతరామన్ కమీషన్ వేయడం జరిగింది వాళ్ళు రాష్ట్రవ్యాప్తంగా తిరిగి ఎవరెవరిని వెనుకబడిన వారుగా తీసుకోవాలో అయిడింటిఫయ్ చేసి 96 కులాలను గుర్తించినట్లు మనకు తెలుసు. ప్రత్యేకంగా రాయితీలు 10 సంవత్సరాలు ఉండాలి అనడం తరువాత రెవ్యూ చేయాలి అనడం తరువాత ఈ మురళీధరరావు కమీషన్ రావడం జరిగింది. ఈ మురళీధరరావు కమీషన్ రిపోర్టు ఇచ్చే ముందు ఆయన కూలంకషంగా రాష్ట్రం అంతా తిరిగి అన్ని విషయాలు అర్థం చేసుకోవడం జరిగింది. నేను ఆయన నెల రోజులకు చనిపోతాడనగా రైలులో కలిసినప్పుడు మాట్లాడటం జరిగింది. ఇంపార్షియల్‌గా, ఇతర రాష్ట్రాలలో కూడా తిరిగి నేను అవగాహన చేసుకున్న తరువాత ఒక రిపోర్టు ఈ వెనుకబడిన వారి విషయంలో ఇవ్వడం జరిగిందని చెప్పారు. ఈ రిపోర్టు వచ్చి మూడు సంవత్సరాలు అయిన తరువాత ఈ వాడు అది వెలుగు చూసింది. నేను విమర్శ చేసేవాణ్ణి కాదు నిర్మాణాత్మకంగా మాట్లాడేవాణ్ణి.

Be true to yourself so that you can be true to others also. ముఖ్యమంత్రి ఈ రోజు తీసుకున్న చర్య—మురళీధరరావు కమిటీ రిపోర్టు అసెంబ్లీలో పెట్టకుండా, చర్చించకుండా, ప్రతిపక్ష నాయకులతో చర్చించకుండా నిర్ణయం తీసుకున్నాము. ఆయన ఏ ప్రయోజనాలు ఆశించి ఈ నివేదిక ఇచ్చారో మనకు అర్థం కావడం లేదు. ఆయన మీద గౌరవం ఉన్నది. ఆయన ఏ విధమైన రాగద్వేషాలకు లోను కాకుండా పూర్తి నిష్పాక్షికంగా ఉండాలి. అలా అయినట్లయితే—గత బడ్జెట్ సమావేశంలో మురళీధరరావు కమిషన్ రిపోర్టు ఎప్పుడు పెడారంటే, పరిశీలనలో ఉంది పెడతారని అన్నారు. అది 1986 మార్చిలో మాట. అందులో ఉన్నది కేవలం 00 పేజీలు మాత్రమే. దీనిని పరిశీలించడానికి ఎన్ని రోజులు పడుతుంది? ఈ సంవత్సరం కూడా ఎప్పుడు ప్రవేశ పెడ్తారు అంటే త్వరలో ప్రవేశపెడతామని అన్నారు. అసెంబ్లీ సమావేశం జరుగుతున్నప్పుడు లో పెట్టిన తరువాత అందరితో పరిపూర్ణంగా చర్చించి చేస్తే బాగుంటుంది—లేదంటే వారికి చిత్తశుద్ధి లేదని ఒక సామాన్య మానవుడిగా చెప్పుతున్నాను. మీకు కొంత చిత్తశుద్ధి ఉంటే—ఇది అసెంబ్లీలో పెట్టకముందే—శాసనంలో పొందుపరిచిన తరగతులు వారితులు సమావేశం జరిపి, అక్కడ అన్ని పక్షాల నాయకులు పరిధిమేర బేధాలు లేకుండా, పొందుపరిచిన తరగతుల సంక్షేమం కోరి, ఈ పొందుపరిచిన వారితుల అభివృద్ధికి కృషిచేయాలి అని ఒక సంఘ నగా ఏర్పాటు అవ్వాలని అనుకొన్నారు. అసెంబ్లీ కొద్ది రోజులలో ఉందనగానే ఆల్ ఆఫ్ ఏ సడన్ ఈ నిర్ణయం తీసుకున్నారు. అందుచేత చిత్తశుద్ధిని ప్రదర్శించవలసి ఉంది. ముళీధర్ రావు కమిషన్‌కు వ్యాయం చేయాలని అనుకుంటే—రు. 12 వేలకు లోబడిన ఆదాయం గల వారికి అని కాకుండా ఏ.సి. పిల్లలం కి హాస్టల్ పిల్లలు ఇవ్వాలి—హాస్టల్స్‌లో లాడ్జింగ్ బోర్డింగ్ ఏ తరగతి కల్పించాలి అనే, అందుకు రు. 100 కోట్లు బడ్జెట్‌లో పెట్టాలని చెప్పారు. మొన్న సప్లిమెంట్ బడ్జెట్‌లో పొందుపరిచిన తరగతుల మీద ప్రేమ ఉంటే ఏమి పోయిన్ ఎందుకు పెట్టలేదు? పొందుపరిచిన తరగతులు కేవలం విద్యాపరంగానే కాకుండా ఆర్థికపరంగా కూడా అభివృద్ధి చేయడానికి పరిశ్రమలు పెట్టడానికి కనీసం రు. 200 కోట్లు కేటాయించాలని చెప్పినప్పుడు ఏమి కేటాయించారు? పిఓ మెన్ సొసైటీలకు చెరువులు ఇవ్వడం జరిగేది. ఫిషర్ మెన్ సొసైటీలో చాలా లోగస్ ఉన్నాయన్నారు. లోగస్ ఉన్నంత మాత్రాన ఇళ్ళు నిర్మించి పెట్టకుంటారా? ఎవరైనా తప్పు చేసినప్పుడు శిక్షించడానికి ప్రయత్నం చేయండి. ఇలా కాకుండా మొత్తం సంఘాలకు అన్యాయం చేయడమంటే—పొందుపరిచిన తరగతులంటే ఆయన సరళిప్రాయం లేదేమో అనిపిస్తున్నది. ఇది ఎప్పుడో పిల్లియాలు కూన్యా హస్తాలు అన్నట్లుగా ఉంది. నేను బి.సి లో పుట్టిన వ్యక్తిగా, ఈ సమాజంలో కొన్ని ఇబ్బందులు చూస్తున్న వ్యక్తిగా నాకు అలా అనిపిస్తున్నది. ఇదివరకు అనంతరామన్ కమిషన్ రిపోర్టు అమలు జరపడానికి ఆనాడు ప్రభుత్వం ప్రయత్నం చేసినప్పటికీ కూడా రాష్ట్రంలో అనుకోకుండా వచ్చిన రెండు పీఠికేషన్లను మూలంగా 1975 వరకు అమలు జరగలేదు ఇంకా అయిదు సంవత్సరాలకు ఇచ్చిన రాయితీలు క్రమంగా

అమలు జరుగుతున్నాయా అని సమీక్షించడానికి అగిశం వీరప్ప కమిటీ వేయడం జరిగింది— వెంగళరావుగారి హయాములో. చెన్నారెడ్డిగారి హైములో జూకంటి వెంకటేశ్వరరావు లెజిస్లేచర్ కమిటీ వేశారు వారు రాష్ట్రం అంతా విసిగి రిపోర్టు ఇవ్వడం జరిగింది. ఈ రిపోర్టు చూస్తే ఏ జిల్లాలో కూడా నూటికి 20 శాతం కూడా అమలు జరగలేదని తెలుస్తుంది. దీనిని అమలుపరచవలసిన జిల్లా అధికారులు, హెడ్స్ ఆఫ్ డిపార్ట్‌మెంట్స్ నందిని పిలిచి, వందిని నందిచేసి, ఐ.సి.ఎస్‌కు రావలసిన పోస్టులు సూటబుల్ కేండిడేట్స్ లేరని x x x x చేయడం జరిగింది. అంజయ్యగారు వచ్చిన తరువాత ఈ పది సంవత్సరాలు అయిన తరువాత ఇంకా ఏమి చేస్తే బాగుంటుంది పరిశీలించడానికి మురళీధరరావు కమీషన్ వేశారు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :—x x x x అనే మాట ఎక్స్‌పంజ్ చేస్తున్నాను.

9-40 a. m. (శ్రీ కుడిపూడి ప్రభాకరరావు :—ఆ పదం మా ప్రాంతంలో తప్పుకాదు. ఇది అన్ పార్లమెంటరీ కాదు. అయినా యిది చిన్నవిషయం.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—నేను రూలింగ్ యిచ్చినాను. ఎక్స్‌పంజ్ చేసినాను.

(శ్రీ కుడిపూడి ప్రభాకరరావు :—మురళీధరరావు కమీషన్ రిపోర్టులో యీ కాలేజ్ సీట్స్ విషయంలో కాని, స్కూల్సులో సీట్స్ విషయంలో కాని, ఉద్యోగాల విషయంలో కాని 44 పర్సంటు రిజర్వేషన్ యివ్వడం జరిగినదే ఉంది. అట్లా యిచ్చినప్పుడు దీనికి ఆర్థికపరమైన అంశాలు పెట్టవలసిన అవసరం ఏమి వచ్చింది? మురళీధరరావు కమీషన్ రిపోర్టులో యీ రకమైన అంశాలు పెట్టాలని యెక్కడా చెప్పలేదు. ఈ నాడు ఎస్.సి ఎస్.టి.లకు అనేకమైన రాయితీలు ఇస్తున్నాము. ఉద్యోగాల విషయంలో రిజర్వేషన్ సక్రమంగా అమలుజరగడం లేదు. ఇది కేవలం కుడి చేతితో యిచ్చి ఎడమచేతితో తీసుకోవడమే అవుతున్నది. ఎందుచేతనంటే యీ నాడు మీరు 52 సెక్షన్స్ పెట్టినప్పుడు యీ నాడు ఆఫీసులో పనిచేసే పూన్ చదువు అ చే విలువ తెలిసిన వాడు కాబట్టి తన కుమారుని కాని కూతురుని కాని బి.ఏ., ఎం.ఏ. లేక ఏ టెక్నికల్ కోర్సు చదివించుకొనే ప్రయత్నం చేస్తున్నాడు. కాని ఆవిధంగా కాకుండా బొలంలో పనిచేసే వ్యక్తి తన కొడుకుకు కాని, కూతురుకు కాని 14, 15 సంవత్సరములు వచ్చేప్పటికి వారు యేదో కొంత సంపాదించి ఆసరాగా ఉంటారనే ఉద్దేశ్యంతో వారిని ఎలిమెంటరీ స్కూలులోనే చదివించి తర్వాత పెద్ద చదువులు మాన్పించి సంపాదనలో పెట్టడం జరుగుతోంది. ఈ విధంగా రూరల్ ఏరియాలో చాలా మంది చదవడం లేదు తర్వాత రిక్రూట్‌మెంటు విషయంలో మీరు యీ 44

---

x x x Expunged as Ordered by the Chair.

పర్సంటు యిచ్చినప్పటికీ, అక్కడసఫిషియంట్ కేండిడేట్స్ లేరని, ఆ పోస్టులను ఓ.సి.కి ట్రాన్స్‌ఫర్ చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయి. దీనికి కాంగ్రెసు పార్టీ తరపునుంచి నిరసన తెలుపుతున్నాను. ఈ రాయితీలు కేవలం పేపరు మీద ఉంటున్నాయి తప్ప అమలు జరగడం లేదు. ఎకనామికల్లీ బేక్‌వర్డు క్లాస్‌లో యింటలెక్చువల్ భాలురు, బాలికలకు ప్రత్యేకమైన రిజర్వేషన్స్ కలుగజెస్తామని ముఖ్యమంత్రిగారు అన్నారు. అటువంటి రాయితీలకు మాకు యెటువంటి అభ్యంతరం లేదు. అట్లాగే యీ బి.పి. కోటాలో ఎ.కి కాని బి.కి కాని సి.కి కాని, డి.కి కాని అభ్యర్థులు దొరకకపోతే అది ఓ.సి.కి వెళ్ళిపోట్లు సూచిస్తున్నారు. అట్లా జరగడానికి వీల్లేదు. ఏ గ్రూపుకు అభ్యర్థి దొరకకపోతే, 3 సంవత్సరములు పైము పెట్టి అప్పుడు కూడా దొరకకపోతే అప్పుడు మొత్తం బి.సి.లో యింకొక గ్రూపుకు అయినా యివ్వండి ఆ బేక్‌లాగ్ అట్లాగే ఉండాలి, కాని ఓ.సి.కి యివ్వడం న్యాయం కాదు. సెంపరసెంట్ రిక్రూట్‌మెంటు జరిగేటప్పుడు సాధారణంగా యేమి జరుగుతున్నదంటే బి.సి.లో అర్హతకల్గిన అభ్యర్థులు దొరకడం లేదని, వేరే వారిని వేసుకొని, యివి సెంపరసెంట్ పోస్టులని చెప్పి, 3 సంవత్సరముల తర్వాత రెగ్యులరైజ్ చేయడం, బి.సి.కి రావలసిన రిజర్వేషన్ కోటా రాండా చేయడం జరుగుతోంది. ఇది ఒక మోడస్ ఆపరేండి. ఈ విధంగా జరగడం మంచిది కాదు. ఆ బి.సి.లకు రిజర్వేషన్ ఖచ్చితంగా అమలుజరపాలి. ఒకవేళ అభ్యర్థులు దొరకకపోతే వేపరు అడ్వర్టైజ్‌మెంటు యిచ్చి తద్వారా బి.సి. వారిని ఆ పోస్టులో వేయండి. కాని బి.సి. రిజర్వేషన్ పోస్టులో ఓ.సి. వారిని ట్రాన్స్‌ఫర్ చేయడం మంచిది కాదు. ఈ విధంగా గవర్నమెంటు ఆఫీసులలో కాని, కార్పొరేషన్స్‌లో కాని, యూనివర్సిటీస్‌లో కాని యీ రిజర్వేషన్ ఖచ్చితంగా అమలుచేయాలని, యెవరయితే యీ ఎస్.సి. ఎస్.టి., బి.సి.కి కాని రిజర్వేషన్ విషయంలో స్వామంగా అమలుజరపకుండా పొరబాటు చేస్తే అటువంటి ఆఫీసర్స్‌ను, ఎర్రింగ్ ఆఫీసర్స్‌ను శిక్షించేదానికి దీనిలో ఒక క్లాజ్‌ను మనము యిన్‌కార్పొరేట్ చేయడం మంచిది. అట్లాగే యీ సర్టిఫికేట్స్ విషయంలో, బి.సి. వారికి రియల్‌గా పనే వాటిలో లాభాలు రాకుండా వేరే వారికి బోగస్ సర్టిఫికేట్స్ లభించడం కొరకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఆ విధంగా జరగకుండా బి.సి. వారికి యిచ్చే సర్టిఫికేట్స్ మండలాధికారి కాని రెవెన్యూ డివిజినల్ ఆఫీసర్స్ కాని అటువంటి వారికి కన్‌ఫైన్ చేస్తే బాగుంటుంది. ఆ విధంగా కాకుండా గెజిటెడ్ ఆఫీసరు యెవరయితే వారు యీ సర్టిఫికేట్స్ యివ్వవచ్చునని అంటే వారు యీ మధ్యన, కొన్ని కొన్ని చోట్ల కాలేజీలలో సీట్లకు ఓ.సి. వారికి కూడా బి.సి. సర్టిఫికేట్స్ బోగస్ సర్టిఫికేట్స్ యివ్వడం జరిగింది. కనుక యీ బి.సి. వారికి సర్టిఫికేట్స్ ఎమ్.ఆర్.ఓ కాని డి.ఆర్.ఓ కాని వీరే యివ్వాలని పెడితే బాగుంటుంది. ఆ విధంగా చేయాలి. అట్లాగే ప్రమోషన్స్ విషయంలో కూడా రిజర్వేషన్ ఉండాలనే అభిప్రాయం ఉందని చెబుతున్నాను. ఒక డిపార్టుమెంటులో ఉద్యోగాలు వస్తే 24 పర్సంటు మాత్రమే డైరెక్ట్ రిక్రూట్‌మెంటుకు అవకాశం ఉంటుంది. మిగతా

24 పర్సంటులో ప్రమోషన్ వచ్చేవటికి యీ బి.సి.కి వచ్చేది 10 పర్సంటు మాత్రమే ఉంటుంది. అందువల్ల ప్రమోషన్‌లో రిజర్వేషన్ యివ్వడం తప్పు కాదని మనవిచేస్తున్నాను. తర్వాత

Supreme Court held in Rangachari's case—

"Reservation contemplated by Art. 16 (4) can be made not merely to initial recruitment but also to posts to which the promotions are to be made." రకూర్‌మెంట్ విషయంలో కూడా
9-50 a. m. Reservations should also be in the promotions అన్నారు. రిజర్వేషన్లు అమలులో ఉండగా ఇంప్లిమెంటు చేసే బాడీ ఉండాలి. ఇంబర్యాలు జరిపేటప్పుడు ఒక తమాషా చేస్తున్నారు. ఒ.సి. లకు అయితే 40 మార్కులు, బి.సి.లకు అయితే 35 మార్కులు, యస్.సి. లకు, యస్.టి. లకు 30 పర్సంటు అని పెట్టారు. యస్.సి. లకు, యస్.టి. లకు 29 మార్కులు వచ్చినా, 28 మార్కులు వచ్చినా ఇంటర్వ్యూకు పిలుస్తారు. అదే బి.సి. లకు ఒక మార్కు తక్కువ వచ్చినా ఇంటర్వ్యూకు పిలవరు. తరువాత డిపార్టుమెంట్సులో ఎపాయింట్‌మెంట్సుకు పిలిచినప్పుడు 1:2 అనో, 1:3 అనో కేండిడేట్స్‌ను పిలుస్తారు. 1:10 అని నిబంధన పెట్టి ఇంటర్వ్యూ పిలవాలి; ఆ విధంగా మేకేటరిగా ఉండాలి. కర్నాటక రాష్ట్రము ఈ విధముగా ఉండాలని లెజిస్లేషను చేసింది. మన రాష్ట్రము కూడా 1:10 ఉండే విధంగా లెజిస్లేషను చేయాలి. డిస్ట్రిక్ట్స్‌లోను, స్టేట్‌లోను కమిటిలు ఏర్పాటు చేయాలను కోరుతున్నాను. 20 పర్సంటు రిజర్వేషను బి.సీస్. గురించి పంచాయతీలలో, మండల ప్రజా పరిషత్తులలో యివ్వాలని నిర్ణయముచేశారు. కాని వీటిలో జిల్లా పరిషత్తులను కలపలేదు జిల్లా పరిషత్తులలో బి.సీ. లకు 20 పర్సంటు అమలు పరచాలని కోరుతున్నాను. ఈ సంస్థలలో రిజర్వేషన్లను 20 పర్సంటు నుంచి 44 పర్సంటు పెంచాలని కోరుతున్నాను. రిజర్వేషన్లు అమలు జరిపేటప్పుడు జిల్లా పరిషత్తుల, మండలలు, పంచాయతీల, మునిసిపాలిటీలలో Unless B.C. population is enumerated who is a B.C. అప్పుడే కోర్టులో స్టేండు అయ్యే అవకాశం ఉంటుంది. హోసింగు బోర్డులో బి.సీ. లకు 14 పర్సంటు కేటాయిస్తున్నారు. జనాభా ప్రాతిపదికమీద చూసినట్లయితే వారికి 44 పర్సంటు ఎలోకేషను కొరకు ప్రయత్నం చేయాలి. 12,000 రూపాయలు ఆదాయం పరిమితి అని కాకుండా బి.సి. హాస్టల్సులో ఉండే విద్యార్థులకు ప్యారెంట్ ఇన్‌కం వసతి కల్పించాలి. బి.సి. సైనాన్స్ కార్పొరేషను 25,000 రూపాయలు లిమిట్ పెట్టినారు. రూపాయి విలువ తగ్గిపడిపోయిన ఈ రోజులలో దానిని ఒక లక్ష రూపాయల వరకు పెంచేటందుకు ప్రయత్నం చేయాలని కోరుతూ అవకాశం యిచ్చినందుకు అధ్యక్షుల వారికి ధన్యవాదాలర్పిస్తూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ వి. శ్రీరాములు (వర్ధన్నపేట):—అధ్యక్షా, యింతవరకు మాట్లాడిన పెద్దలందరూ చాలా రిజర్వ్‌గా మాట్లాడినట్లు కనపడుతున్నది. హిందూ ధర్మ శాస్త్రాలలో కులాలు, మతాలు అనే విషయంలో ప్రాచీన కాలము నుంచి అవే

శ్రీ సిహెచ్. జయరాంబాబు (గుంటూరు-2):— అధ్యక్షా, దేశవ్యాప్తంగా ఉన్నవాడు, లేనివాడు అని చెప్పి రెండు వర్గాలున్నాయి. కానీ ఈ దేశము యొక్క పరిస్థితి ప్రకారం, కులగీర్వాణ్యం అగ్రస్థానంలోవారు, తక్కువ కులంవారు అనే వర్ణవివక్ష మనకు ఉంది. సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా ఎవరు వెనుకబడిఉన్నారో, కులగీర్వాణ్యం అదే రంగం వెనుకబడిఉంది. 35 సంవత్సరముల నుంచీ స్వాతంత్ర్యం వచ్చిన తరువాత, అభివృద్ధి పరచడానికి హరిజనులకు రాజ్యాంగబద్ధమయిన చట్టాలు ఉన్నా కూడా వెనుకబడివర్గంవారికి ప్రత్యేకమయిన చట్టాలు లేకపోయినా కూడా, వాళ్ళను గుర్తించడానికి, ప్రతి రాష్ట్రానికి ఆ రాష్ట్రంలో వెనుకబడిన వర్గాలకు ప్రత్యేకమయిన లిస్టులు తయారుచేసి రిజర్వేషన్లు తయారుచేస్తున్నారు. గత కాంగ్రెసు ప్రభుత్వం కూడా కె. ఆనంత రామన్ కమీషను వేశాటు చేయడం, దాని రిపోర్టు రావడం, ప్రొంతీనుల ఉద్యమాలు రావడం, అనుకొన్నవిధంగా రాకపోవడంవల్ల, ఈ మురళీధరరావు కమీషను వేయడం జరిగింది. ఈ కమీషన్‌లో ఏవరి మెండేమస్సు ఉన్నాయో ప్రత్యేకంగా ప్రభుత్వానికి తెలియవలసినవసరంలేదు కానీ వాళ్ళు ఇచ్చే రిజర్వేషన్సులో మాత్రం స్కాలర్‌షిప్పులకు రూ. 12 వేలు ఆదాయపరిమితి పెట్టమని ఉంది. కాలేజీ స్టూడెంట్ల అడ్మిషన్సులో, ఉద్యోగాల అడ్మిషన్సులో కూడా మీరు రూ. 12 వేలు ఆదాయ పరిమితి పెట్టారు. ఇంతకుముందు వెనుకబడిన తరగతుల వారు 25 శాతం ఆర్థిక పరిమితి లేకుండా ఎంజాయ్ చేస్తుంటే దానిని చివరకు 5 శాతంకు తీసుకువచ్చారు. 45 శాతం చేశాము అన్నారు. ముఖ్యమంత్రిగారు ప్రకటించారు. ముఖ్యమంత్రిగారు 4 జిల్లాలలో పర్యటన చేయడం జరిగింది. కేవలం మండలి ఎలక్షనును దృష్టిలో పెట్టుకొని ప్రయత్నించినట్లు ఉంది కానీ బాక్ వర్డు క్లాసువారికి ఎలాంటి ఉపయోగం లేదు. 44 శాతం రిజర్వేషన్లు మీద రూ.12 వేలు ఆదాయ పరిమితి పెట్టింది. ఉన్న పర్సంటేజ్ కూడా పోయింది. హరిజనులకు, గిరిజనులకు రిజర్వేషన్ సౌకర్యాలున్నాయి. మీకు తెలుసు వారికి ఎటువంటి ఆదాయ పరిమితి లేదు. కలక్టరు కొడుకు కలక్టరు కావచ్చు కానీ

బి సి. ప్యూను కొడుకు ప్యూన్ కాలేదు. కాలేని పరిస్థితులు రాష్ట్రములో తీసుకువచ్చారు. అటువంటి ఆదాయ పరిమితులు రద్దు చేయాలి. పనుకఒడిన తరగతులవారికి సాంఘిక, సోషల్ బాక్‌వర్డ్‌నెస్ దృష్టిలో పెట్టుకొని, మీరు చట్టాలు చేయాలి. బాక్‌వర్డ్ క్లాసుకో పదో కొద్దిమంది రాజకీయవేత్తలుండవచ్చు కోటీశ్వరులుండవచ్చు. అంతమాత్రాన వారిమీద ఆదాయ పరిమితి పెడితే మధ్య తరగతి కుటుంబాలవారు అన్యాయం అవుతారు. రూ. 12 వేల ఆదాయ పరిమితి ఎత్తివేయాలని ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను రాజకీయంగా వచ్చేవారికి 44 శాతం లేకుండా కేవలం 20 శాతం పెట్టారు. ఇప్పటికే చాలామంది సమితి అధ్యక్షులుగా బి. సి. లు ఉన్నారు. శ్రీకాకుళం, విశాఖపట్నం, కొంత తెలంగాణా ప్రాంతాలలో జడ్. పి. చైర్మనులుగా బి సి.లు ఉన్నారు. ఈరోజు 20 శాతం ఇచ్చారంటే, దానిలో 20 శాతానికి మించి ఇప్పటికే బి సి. వర్గాల వారు రాజకీయాలలో ఉన్నారు. కాబట్టి రాజకీయాలకు కూడా 44 శాతము రిజర్వేషను అమలుపరచాలి. మురళీధరరావు కమీషన్ రిపోర్టు ప్రకారం. వారి ఆర్థిక పరిస్థితి మెరుగుపరచడానికి ఇంతకన్నా ఎందుకు కాంగ్రెసు ప్రభుత్వం బాక్‌వర్డ్ క్లాస్ ఫైనాన్షియల్ కోఆపరేటివ్ కార్పొరేషన్లు ఏర్పాటుచేయడం జరిగింది. కానీ దానికి సరయిన ఫండ్సు రావడం లేదు బి. సి. ఫైనాన్షియల్ కో ఆపరేటివ్ కార్పొరేషన్‌లో వేలాది అప్లికేషన్సు పెండింగులో ఉన్నాయి. బ్యాంక్సు రుణాలు ఇచ్చినా సరయిన మార్జిన్ మనీ ఇవ్వక, వాటికి బ్యాంకులు రుణాలు ఇవ్వడం లేదు. ఇటు బి. సి. కార్పొరేషన్ నుంచి అందడంలేదు. ఇంటరిమ్ బడ్జెటులో, సప్లమెంటరీ బడ్జెటు పెట్టుకొని వారుణి వాహినీ చేరుతో దానికి రూ. 40 కోట్లు పెట్టుకొని తీసుకొన్నాము కానీ బి సి. వెల్ ఫేర్ గురించి ఒక్క రూపాయికూడ ఖర్చుపెట్టడానికి ప్రపోజల్ పెట్టలేదు ముఖ్యమంత్రిగారు పర్యటన జరపడంలో ఎంతమంది బాక్‌వర్డు పీపుల్ స్పందించారో తెలియదు కానీ అగ్రవర్ణాల్లో మాత్రం ఒక దూమర్ బయలుదేరింది. ఉన్నదంతా బాక్‌వర్డ్ కాస్టువారికే వెళ్లిపోతుంది మనకు ఏమీమిగలదు అనుకొంటున్నారు. 6 శాతం ఎస్.టి.లకు, 15 శాతం ఎస్.సి. లకు, 30 శాతం మహిళలకు, 44 శాతం బి.సి. లకు ఇస్తాము అనడంలో 95 శాతం రిజర్వేషన్లకే పోయింది 5 శాతం మాత్రం ఓపెన్ కాంపిటీషన్‌లో ఉంది అనుకొంటున్నారు. కనుక 30 శాతం ఒక్కొక్క దానిలో ఒక్కొక్క యూనిట్‌గా తీసుకొని అమలు పరచడం వల్ల కనీసం అగ్రవర్ణాల వారికి కూడా కొంత శాతం వస్తుందని తెలియజేయవలసిన బాధ్యత గవర్నమెంటుకు ఉంది.

(శ్రీ ఎన్. అమరనాథరెడ్డి (వాయిల్పాడు):— లధ్యక్ష మహోదయా, ఈనాడు మనం చర్చించుకొనే విషయం చాలా సున్నితమయిన విషయం. ఇప్పుడు మనం చర్చించుకొనే సందర్భంలో, చర్చనీయాంశాలు కానీ, విషయాలు కానీ, ఏ విషయాలు కూడా బయట మన రాష్ట్రంలో ఇప్పుడు ఆ దోషన పడుతున్న ఏ వర్గాలకు కూడా ఇది ప్రోత్సహించే విధంగా మన చర్చలు జరగకూడదు అన్న విధంగా భావించేవాళ్లలో నేను ఒకడిని. ఈనాడు మురళీధర రావు కమీషన్ రిపోర్టు వచ్చింది. మీకు తెలుసు ఇది ఇంతకు ముందు 1982లో కాంగ్రెసు పార్టీ

అధికారంలో ఉన్నప్పుడు వేసిన కమీషన్ అన్న సంగతి కూడా తెలుసు. ఈ రిక మెండేషన్స్ కూడా అప్పుడే వేశారు. ఇవి వేసిన సందర్భం ఏమిటి? 10 సంవత్స రములకు ఒకసారి మండల్ కమిటీ రిపోర్ట్ చేయాలి కాబట్టి, ఇంతకు ముందు 1972లో ఏ కమిటీ ఆయితే వేశారో అంతరామన్‌తో- దానిని ఈ 10 సంవత్సరాల పురోగమనంలో బాక్‌వర్డ్ క్లాసు వారికి అప్పుడు ఇచ్చిన రిజర్వేషన్లు అమలు జరిగాయా? ఏమి జరుగుతోంది? రిజర్వేషన్లు కేవలం చట్ట మూలకంగా చేసుకొన్నంత మాత్రాన, రాజ్యాంగ పరంగా పెట్టుకొన్నంత మాత్రాన, ఎస్. సి., ఎస్.టి, బి.సి. లకు ఇవి జరుగుతున్నాయా? ప్రభుత్వాలు అమలు జరుపుతున్నాయా? శాసన సభలో జరిగే ప్రసంగాలు వేరు. క్యాబినెట్ తీసుకొన్న నిర్ణయాలు వేరు. నిజంగా ఫీల్డులో ఉద్యోగాలు ఇచ్చి, వారికి ఇవన్నీ అమలు జరుపుతున్నారా, లేదా అనే ఉద్దేశంతో అనంతరామన్ కమిటీ వేశారు. 10 సంవత్సరాలు అయిన తరువాత మురళీధర రావు కమీషన్ వేసి, ఈ నిర్ణయాలు తీసుకొన్నామని చెప్పి ఈ కమీషన్ వేయడ, వాటి పైన రిపోర్టు రావడం జరిగింది. It is very clearly stated in the terms of reference. "....the implementation there of for the purpose of determining the need to continue the existing special provision in their favour under Art. 15(4) and 16(4) of the Constitution of India and to review the existing list of backward classes in the light of social and educational progress achieved by these classes." it is also mentioned: "....examine the social and educational backwardness of minority communities for the purpose of including them....". తరువాత నేను డిక్షెల్స్‌కు పోకుండా మురళీధరరావు కమీషన్ రిపోర్ట్‌కు సంబంధించిన రికమెండేషన్స్ కొన్ని ఫోకస్ చేయదలచుకొన్నాను. మురళీధరరావు కమీషన్ రిపోర్టును ముఖ్యమంత్రిగారు ప్రకటన చేయడం, దానిపైన కొంతమంది అపోహతో, ఆందోళనపడడం ఉరుగుతున్నది. అయితే మా పార్టీపరంగా ఒకటి చెప్పదలచుకొన్నాను. సిద్ధాంతరీత్యా ఈ దేశాన్ని పరిపాలించే ఒక జాతీయపార్టీగా వెనుకబడిన కులాల బలహీన వర్గాల, సంఘేమ జాతుల, ఎస్.సి. మైనారిటీల శ్రేయస్సుకోసం కంకణం కట్టుకొని మా పార్టీ కృషి చేస్తుందని, ఇది మా పార్టీ సిద్ధాంతమని ఒక్కసారి మాకు పునరుద్ఘాటన చేయవలసిన అవసరం వుండదని మనవిచేస్తున్నాను. అందుకే వున్న రిజర్వేషన్స్ గత శాసన సభలో కానీ, అంతకు మునుపు కానీ ఏ పార్టీ రాజకీయాలలో కూడ ముఖ్యంగా వెనుకబడ్డ కులాలకు పెద్ద ప్రాధాన్యం యివ్వాలనేదే మా పార్టీయొక్క ధ్యేయమని ఈ సందర్భంగానే ఎన్నో కమిటీలు వేయడం కూడా జరిగిందని మనవిచేస్తున్నాను. మురళీధరరావు కమీషన్ రిపోర్టులో వారిచ్చిన రికమెండేషన్స్ చాలా వున్నాయి నిన్న స్పీకర్ గారు ఇవ్వ టోటో మురళీధరరావు కమీషన్ రిపోర్టు ఒప్పుకొన్నారు, గవర్నమెంట్ అన్నారు. మురళీధరరావు కమీషన్ రెకమెండేషన్స్‌లో ఏవి ఒప్పుకోవానికి వీలున్నవో అవి ఒప్పుకోవడం జరిగింది. మనం ప్రయత్నం చేస్తే వారి రికమండేషన్స్ అమలు చేయవలసివి ఇంకా వున్నవి. కొన్ని ఆర్థికపరమైన రెకమెండేషన్స్, కొంత వున్న పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని చేయవలసిన అవసరం ఎంతయినా వున్నది. 11-20 a.m.

దీనిలో ముఖ్యంగా రెకమె డేషన్స్ గురించి చెప్పారు. ఈ 44 శాతం మీద రాష్ట్రం వుత్తమ చర్య తీసుకోవడం జరిగింది. ఇదీగాకుండా ఈ ఎస్. సి., ఎస్.టి కి సంబంధించిది పేరా 4 మరియు 5 ఛాప్టర్ లో చెప్పినది ఈ నికండరీ విద్య చదివే వాళ్లకు సంబంధించిన స్కాలర్ షిప్ లు, హాస్టల్స్ పెంచాలనేది ఒకటి. దీనికిగా. 10.5 కోట్లర్స్ పర్ అనమ్ యివ్వాలనేది ఒకటి. తరువాత ఇప్పుడు ఇస్తున్న 4.26 కోట్లర్స్‌ను 7 కోట్లర్స్ చేయాలని, హాస్టల్స్‌కు సంబంధించినది లేదా పెనుకండిన కులాల విద్యార్థులకు సంబంధించిన వాళ్ల స్కాలర్ షిప్స్‌కుగాను మిమారు 5, 16 కోట్ల రూపాయలు పెంచామని చెప్పారు. ఈ రెకమెండేషన్స్ మా ప్రభుత్వం అమలు జరుగలేదు. ఇది పెద్ద కమిట్ మెంట్ కాదు. ఈ 20 కోట్ల రూపాయల కమిట్ మెంట్ పెద్దది కాదు. ఈ నాడు బ్యాక్ వర్డ్ క్లాస్ హాస్టల్స్‌ను దృష్టిలో పెట్టుకొని ఇది జరపాలి. గ్రామాలలో ఎస్. సి. హాస్టల్స్‌లో, ఎస్ టి హాస్టల్స్‌లో సీట్లు ఎక్కువగా దొరుకుతున్నాయి. కానీ ముమ్మరంగా శాసన సభ్యుల దగ్గరకు వచ్చేది బ్యాక్ వర్డ్ క్లాస్ హాస్టల్స్‌లో సీట్లు బ్యాక్ వర్డ్ క్లాసెస్ వారి దొరకడం లేదనేది. ప్రభుత్వం ఈ సంవత్సరం బ్యాక్ వర్డ్ క్లాస్ హాస్టల్స్ సీట్లు, వాళ్ల చదువు సంస్కారం పెంచవలసిన అవసరం ఎంతయినా వున్నది. ఇప్పటికే కాలాతీత మయిపోయింది. పెద్ద ఎత్తున ఈ సంవత్సరం చర్య తీసుకోవాలని ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను కేంద్ర ప్రభుత్వం ఎస్. సి. విద్యార్థులకు, ఎస్. టి విద్యార్థులకు ఏ విధంగా రీ ఎంబర్స్‌మెంట్ ఇస్తున్నారో బ్యాక్ వర్డ్ క్లాస్ విద్యార్థులకు కూడా పెద్ద ఎత్తున కేంద్ర ప్రభుత్వం రీ ఎంబర్స్‌మెంట్ చేయాలని ఒక రెకమెండేషన్ చేశారు. వెనుకబడిన కులాలకు కేంద్ర ప్రభుత్వం ద్వారా వచ్చే సహాయాన్ని గురించి రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడితే మా తరపున కూడా మాట్లాడుతామని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. ఇదేగాకుండా చదువుకొనే దానికి ఆర్థికపరిస్థితి మెసగయితే తప్ప లాభం లేదనే వుద్దేశ్యంతో స్పెసిఫిక్ పేరా 6, 18లో 4,500 కోట్ల రూపాయలు కేటాయించామని పార్థివ భారతి గారు చెబుతున్నారు. రాష్ట్రంలో పెద్ద ఎత్తున బ్యాక్ వర్డ్ క్లాస్ నిరుద్యోగులకు వుద్యోగావకాశాలు కల్పించే దానికి వీలు వుండదనే వుద్దేశ్యంతోనే పరిశ్రమలు, సెల్ఫ్ ఎంప్లాయ్‌మెంట్ స్కీమ్స్ ద్వారా వుపాధి కల్పనా కార్యక్రమాల కోసం 4,500 కోట్ల రూపాయల ఖర్చుతో 10 సంవత్సరాలలో ఒక కార్యక్రమం ఏర్పాటు చేయాలని ఈ రెకమెండేషన్స్‌లో చెప్పారు. దానిలో 2 వందల 25 కోట్ల రూపాయల బడ్జెట్‌లో రీ సపోర్టు చేయాలని 2 వందల 20 కోట్ల రూపాయలు ఇన్‌స్టిట్యూషనల్ ఫైనాన్సింగ్ బ్యాంకుల ద్వారా తీసుకొని సంవత్సరానికి 400 కోట్ల రూపాయలు పెట్టి చదువు కోని వారిందరికి వుద్యోగ వసతులు కలుగజేసేదానికి సెల్ఫ్ ఎంప్లాయ్‌మెంట్ స్కీమ్స్ పెట్టామని చెప్పారు. ఇది మంచి సజషన్. ఒకవేళ 4,500 కోట్ల రూపాయలు సమకూర్చే ఆర్థిక పరిస్థితి మనకు లేకుంటే వారు చెప్పిన రెకమెండేషన్స్ మొదలు పెట్టి ఈ సంవత్సరం ఈ ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్స్ ద్వారా లేదా మన బడ్జెట్ ద్వారా ఈ నిరుద్యోగ సమస్య తీర్చేదానికి ఆ

మ్మాన ఎర్పడుతుంది. ఇదిగాకుండా ఈనాడు గ్రామాలలో చేతివృత్తులకు సంబంధించిన పనిముట్లు తయారుచేసే వారున్నారు. 88 శాతం కార్పెంటర్స్ కానీ, ఆర్టిజాన్ కానీ ఎవరు ఎనుకబడిన కులాలవారున్నారు. వారికి ఆర్టిజాన్ కాంప్లెక్స్ పెట్టాలనే ఆలోచన ఎన్నో సంవత్సరాల నుంచి వున్నది. కొన్ని ప్రదేశాలలో పిటి పెట్టడం జరిగింది. 50 శాతం వెనుకబడిన వారిలు, చేతి వృత్తులలో ప్రతిభ వారిని ప్రధానంగా ఆ కాంప్లెక్స్‌లలో ఎక్కువ భాగ స్వాములుగా చేర్చాలని వారు రెకమండేషన్స్ పేరా 8 మరియు 9లో మురళీధరరావు కమీషన్ రిపోర్టులో చూపడం జరిగింది. ఇవిగాకుండా ఈ వూల్ డెవలప్‌మెంట్ బోర్డులు, ఇలాంటివన్నీ ఈ ఎస్. టి లకు, వెనుకబడిన వర్గాల వారికి పెట్టాలని చెప్పడం జరిగింది. ఎప్పుడు ఈ డెవలప్‌మెంట్ బోర్డు వున్నది.ఇది కూడా ఎఫెక్టివ్‌గా పనిచేసేటట్లు చూడాలి. ఈ ఈనాడు పెద్దవారు, పెద్ద పెద్ద కాంట్రాక్టర్లే ఈ పనులు వీరికు సంబంధించిన కార్యక్రమాలంతా చేసుకోవటున్నారు. ఇంతా వెనుకబడినకులాలకు సంబంధించిన ఈ కార్యక్రమ మంతాకూడా వారికి యివ్వాలని చెప్పి పేరా 8 మరియు 10లో వారు రెకమెండ్ చేశారు. ఆది ప్రభుత్వం యీ సంవత్సరమే పెద్దయెత్తున అమలుచేయడానికి వీలుం 11-30a .m.
టుంది. ఇదేగాకుండా, ఇంకా ఎన్నో కార్యక్రమాలు వారు ఇందులో చెప్పారు "Reservation and other facilities to the backward classes should continue at least for 25 years". అని కూడా చెప్పారు. మురళీధరరావు కమీషన్ రిపోర్టులో ఒక పోర్షన్ మాత్రమే, కొన్ని రికమెండేషన్సు మాత్రమే యీనాడు ప్రభుత్వం అమలుచేయడం జరుగుతున్నది. అది కూడా పార్టీగా. రిపోర్టు వచ్చిన మూడు సంవత్సరాలకు మీరు అమలుచేయడానికి ప్రయత్నం చెయ్యడం జరిగింది. నేను సంతోషిస్తున్నాను, అభినందిస్తున్నాను. అదే, అది అమలుచేసే పద్ధతి సరియైన పద్ధతి కాదు, చేసిన సమయం, సందర్భం కూడా సరియైనవి కాదని నేను మనవిచేస్తున్నాను, రాష్ట్రంలోని అన్ని పొలిటికల్ పార్టీస్‌కుచెందిన ఫ్లోర్ లీడర్సు వున్నారు. వారందరితో, ఒక సమయంలో, సంప్రదించి, సరియైన పంథాలో దీనిని చేసి వుండవలసింది, అదే, దీనిని అమలు చెయ్యడంలో ముందడిలే చెయ్యాలని చెప్పడం కాదు; అందరి అవగాహనతో మీరు చేసి వుంటే, యీ దినం శాంతి భద్రతలు లోపించిన పరిస్థితి వుంది కాబట్టి, అందరి సహకారం కోరడానికి వీలుండేది. మీకు తెలుసు — యీ రిజర్వేషన్సు, యిది యీనాటిది కాదు. కాన్‌స్టిట్యూషన్‌లోని ఆర్టికల్ 15–(4), 16–(4) లలో యిది పెట్టినందువలననే యీనాడు మనం చేయగలుగుతున్నాం, ఎన్నో అష్టకష్టాలూపడి దేశానికి స్వాతంత్ర్యం సంపాదించి యీనాడు కేంద్రంలో పరిపాలన చేసే వారు, గత 36 సంవత్సరాలుగా పరిపాలన చేస్తూ, రాజ్యాంగం తయారుచేసేటప్పుడు కూడా యీ విషయాలు దృష్టిలో పెట్టుకుని, రాజ్యాంగం తయారుచేసిన పెద్దలు, మేధావులు యివి రాజ్యాంగములో పొందుపరిచారు, ఈనాడు యీ రాష్ట్రప్రభుత్వంగాని, ఏ రాష్ట్రప్రభుత్వంగాని, బాక్‌వర్డ్ క్లాసెస్ గురించి గాని, ఖలహీన వర్గాలగురించిగాని, మైనారిటీస్ గురించిగాని ఆలోచించే

శక్తిసామర్థ్యాలు వారానాడు రాజ్యాంగములో ప్రొడీకరించడంవలననే వచ్చాయని మనవిచేస్తున్నాను. ఆనాడు రాజ్యాంగములో యిది పెట్టకపోతే, యీనాడు ఎక్కడా, దేశంలో యిది జరిగేది కాదని యీ సందర్భంలో నేను మనవిచేస్తున్నాను. మొత్తం భారతదేశంలో యీ వెనుకబడిన కులాలకు సంబంధించి యీ ఉద్యమం మొదలైంది 1924 లో; మద్రాసులో పెద్దదయ్యన బాక్వర్డ్ క్లాసెస్‌కు సంబంధించి ఒక ఉద్యమం మొదలైంది రామస్వామి నాయకర్ గారి వాయకత్వాన. ఉద్యమం మొదలు అక్కడనే మొదలు రిజర్వేషన్ను స్టార్టు కావడం మద్రాసు స్టేట్‌లోనే అందువలన, మీకు యీ విషయాలు గుర్తు చేస్తున్నాను. The Communal G.O. in Madras: "A clear-cut reservation procedure was laid down by the order 1927—the following communal reservation posts were provided: Non-Brahmin Hindus 5 out of 12 posts—42%.

Mr Speaker:—I am not interrupting, but at the same time let us not go into the history of it.

Sri N Amarnatha Reddy:—I am referring to the Commissions Report and I am not criticising anybody. Brahmins 17% Muslims 2 out of 12 posts-17% Anglo Indians 2 out of 12 posts—17%. ఇదంతా ఎందుకు చెబుతున్నానంటే—ఏ క్లాసుకు వేశారు, ఎట్లా చేశారు అనే సంగర్భంగా చెబుతున్నాను. స్వాతంత్ర్యం రాకముందే చేసిన జి.ఒ. సంగతి చెబుతున్నాను, తరువాత ఏమి జరిగిందో చెబుతున్నాను.

This Communal G.O. of 1927 prevailed till 1947 when it was revised as follows :

Non-Brahmin Hindus	43%	Backward Hindus	—14%
Brahmins	14%	Scheduled Castes and others.	—18%
Muslims	7%		

ఇది మద్రాసు రాష్ట్రంలో, అంటే అప్పుడు రాయలసీమ, ఆంధ్రప్రాంతం, మేమంతా ఆ రాష్ట్రంలో కలిసివున్నప్పుడు—Reservations for backward Classes.

In the light of the population figures in the Scheduled Castes and as per the 1951 Censue, after seperation of Andhra in 1954, the following reservation scheme--

Open Competition	59%;	Backward Classes	25%
Sceduled Castes and Tribes	16%	Total	100%

నేను ఎందుకు చెబుతున్నానంటే—రిజర్వేషన్లు ఎస్.సి., ఎస్.టి. వర్గాలకు మొదటి నుంచి వున్నాయి; వెనుకబడిన కులాలకై తేనిమి, బలహీనవర్గాల వారికయితే నేమి, పూరర్ సెక్షన్స్ గురించి కూడా ఏవిధంగా ఆలోచించడం జరిగిందో ఎంత

పర్సెంటేజ్ యివ్వడం జరిగిందో ఆ వివరాలు మీకు నేను మండల్ కమిషన్ రిపోర్టును ఆధారం చేసుకుని చెబుతున్నారు. ఎందుకంటే, యీ వాడు యూ రాష్ట్రంలోని సర్వర్ మోటు ముర్ళీధరరావు కమిషన్ రిపోర్టును ఆధారం చేసుకు నిర్ణయం తీసుకోవడం జరిగింది. దీనికి ఆధారం సెన్సస్. ఈవాడు షెడ్యూల్డు కాస్టు, షెడ్యూల్డు ట్రైబ్స్, ముస్లిం లను వదిలి పెట్టి సెన్సస్ మన దగ్గర వున్నాయి. ఇంతకు ముందు చెప్పడం జరిగింది—వీరికి, బాక్వర్డ్ క్లాసెస్ వారికి, పెట్టిన రిజర్వేషన్ విషయంలో మేముదానిని అంగీకరిస్తున్నాం; మేము దానికి స్వాగతంచెబుతున్నాం, అభినందిస్తున్నాం, అయితే, అది సరైన పద్ధతిలో పెట్టలేదు. కోర్టు ఆఫ్ లా ముందు అది విత్‌స్టాండ్ అయ్యేట్లుగా పెట్టలేదు అని చెప్పడం జరిగింది, అలాగే మేము ప్రత్యేకంగా కోరేదేమంటే—యీనాడు షెడ్యూల్డు కాస్టుకు సంబంధించి, పాపులేషన్ ప్రకారంసెన్సస్ వున్నాయి; షెడ్యూల్డు ట్రైబ్స్‌కు సంబంధించి పాపులేషన్ ప్రకారం సెన్సస్ వున్నాయి. సెన్సస్ యాక్టు మొత్తం కేంద్ర ప్రభుత్వం ఆధీనంలో వుంది; చార్ ప్రకారం, మైనార్టీస్, వెనుకబడిన కులాలు, మిగతా అన్ని కులాలకు సంబంధించి ఒకసారి పాపులేషన్ ప్రకారం సెన్సస్ తీయిస్తేతప్ప, అన్ని కులాల వారి సెన్సస్ వివరాలు తీసేందుకు దీనికి యింకొక మార్గం లేదు. నేనెందుకు యిది చెబుతున్నానంటే — ముర్ళీధరరావు కమిషన్ వారు మండల్ కమిషన్ వారి రిపోర్టుపై ఆధారపడి, అందులో తెలియజేసిన పాపులేషన్ ప్రకారం వారి నిర్ణయాలకు వారు ఎరైవ్ అయినారు. మండల్ కమిషన్ వారు మరొక రిపోర్టు ప్రకారం వారు ఎరైవ్ అయినారు, ఇప్పుడు యస్. సి., యస్ టి. వర్గాలకు సెన్సస్ వున్నాయి తప్ప మిగతా వర్గాలకు సంబంధించి మన వద్ద సరిగా లేవు. అందువల్ల, సెన్సస్ యాక్టుకు ఆమెండుమెంటు తీసుకువచ్చి, పాపులేషన్ ప్రకారం అన్ని కులాలకు సంబంధించి సెన్సస్ తీయించి, ఆ ప్రకారం ముందడుగువేసే చెయ్యవలసిన అవసరం వుంది. ఇవన్నీ దృష్టిలో పెట్టుకునే నేనీ విషయాలు చెబుతున్నాను. తరువాత ఎకనమికల్లీ వీకర్ సెక్షన్ పాపులేషన్ వారిని దృష్టిలో పెట్టుకుని వారికి ముఖ్యమంత్రిగారు రిజర్వేషన్స్ ప్రకటించారు. టోటల్ 20 పర్సెంట్ అన్నారు, 'if possible, to increase the number of seats in under-graduate', graduate and post-graduate... ఈ విధంగా మీరు మెరిట్‌కు ప్రకటించారు, చాలా సంతోషం. దీనితో కొంత ఉపశమనం అవుతుందని భావించే వారిలో నేనొకడిని. ఐతే, వెనుకబడిన కులాలకు సంబంధించి మరళీధరరావు కమిషన్ రిపోర్టులో ఎక్కడా ఆదాయపరిమితిని పెట్టాలని చెప్పలేదు. ఇవాళ, మన అసెంబ్లీలో పనిచేసే ఎమెండరుగాని, బ్యాంకులలో పనిచేసే ఎమెండరుగాని, ఇవాళ పేరివిజన్ తరువాత, చిన్న చిన్న ఉద్యోగులకు, కూడా పన్నెండువేల రూపాయలు ఆదాయం వచ్చే పరిస్థితి వుంది కాబట్టి, దయచేసి బ్యాక్‌వర్డ్‌క్లాసెస్‌లోని ఎన్‌క్రీమీలేయర్, లిటరసీ వున్నవారిని దృష్టిలో పెట్టుకుని, యిది నిజంగా వారికి వుపయోగపడేందుకుగాను, యీ రెస్ట్రిక్షన్ జి.సి. లకు తీసివెయ్యాలని నేను చెబుతున్నాను. దీని గురించే బాక్‌వర్డ్‌క్లాసెస్ వారు పెద్దగా ఆందోళన పడుతున్నారు. పన్నెండువేల

ఆదాయ పరిమితిని తీసివేసి, యిది అందరికీ వర్తించేట్లు చెయ్యాలి, ఎందుకంటే యస్.సి., యస్.టి. వర్గాలకు కాస్ట్ సర్టిఫికేట్ గ్యారంటీ వుంది. ఈనాడు నాలుగైదు కోట్ల రూపాయలు పెట్టుబడి పెట్టి పెద్ద పెద్ద ఫ్యాక్టరీస్ పెట్టిన వారు యస్.సి వర్గాలలో కూడా వున్నారు.

11-40 p.m

వారి బిడ్డలకు రిజర్వేషన్స్ తీసివేసే నాథుడు మన చేతిలో లేదు. బ్యాక్‌వర్డ్ క్లాసెస్ వారికి రూ. 12,000 పరిమితి పెడుతున్నారు. మెడ్యూల్డ్ కాస్ట్స్ వారిలో కోట్లాది రూపాయల ఇన్‌కంటాక్స్ చెల్లిస్తున్న వారికి అవకాశం కల్పించడం సమంజసం కాదు, సాంప్రదాయం కాదు, రాజ్యాంగ విరుద్ధం కూడా అని మనవి చేస్తున్నాను. దేశంలో పెద్ద ఎత్తున వచ్చి రాజ్యాంగ రీత్యా అందరూ చదువుకున్న తరువాత మార్పు వచ్చినప్పుడు, హ్యావ్స్ అండ్ హ్యావ్ నాట్స్ రిజర్వేషన్ పెట్టే అవసరం రావచ్చు. ఈనాడు పెట్టినటువంటి బ్యాక్‌వార్డ్ క్లాసెస్‌కు 12,000 రూపాయల పరిమితిని తీసివేయాలి. ఎందుకంటే బ్యాక్‌వార్డ్ క్లాసెస్‌కు, పూరర్ పాపులేషన్‌కు 12 వేల రూపాయల పరిమితిని విధించడం మంచిది.

అదే విధంగా మెరిట్ విధానం గురించి కూడా మీరు ఆలోచన చేయాలి. 20 శాతం వున్నది టోటల్ నంబర్‌కు పెరగకుండా చూడాలి. దీనితో మెడ్యూల్డ్ కాస్ట్స్‌కు, మెడ్యూల్డ్ ట్రైబ్స్‌కు సంబంధించి మీరు సూపర్ న్యూమరరీ సీట్స్ ఎక్కువ చేస్తామని అంటున్నారు. మీరు ఏ సీట్స్ యిన్‌క్రీజ్ చేసినప్పటికీ రిజర్వేషన్స్ పరిధిలోనికి వచ్చే మెడ్యూల్డ్ కాస్ట్స్, మెడ్యూల్డ్ ట్రైబ్స్, బ్యాక్‌వార్డ్ క్లాసెస్‌కు కేటాయించిన వాటిలో తగ్గింపు లేకుండా చేసే బాధ్యతను ప్రభుత్వం తీసుకోవాలి. వారు కోర్టు ఆఫ్ లాకు పోకుండా ప్రభుత్వం చూడాలి. కేసులను పకడ్బందీగా చేయవలసిన ధర్మం ప్రభుత్వానికి వుంది. అన్ని రాజకీయ పక్షాల సహకారం తీసుకొని ఏ సెక్షన్స్ వారిని అభ్యంతరపెట్టకుండా అన్ని సెక్షన్స్‌కు న్యాయం చేకూర్చాలి. ఈనాడు రాష్ట్రంలో అరాచకం జరిగే పరిస్థితి వుంది. ఒకరిని ఒకరు అర్థం చేసుకునే పరిస్థితి లేదు. శాంతిభద్రతలు లోపించే పరిస్థితి వుంది. వీటన్నింటినీ పర్యవేక్షణ చేసుకోవడానికి శాంతిభద్రతలను కాపాడే విషయంలో అన్ని రాజకీయ పార్టీల సహకారం తీసుకొని చేయాలి. ఈ సందర్భంగా ఒక విషయం కోట్ చేస్తాను. "It may be mentioned that although the Commission was appointed by the previous Janatha Government, Smt. Indira Gandhi Government not only gave two extentions but also extended all co-operation in the discharge of its service. This clearly shows her devotion and determination to the cause of the depressed and the oppressed." కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో కానివ్వండి, రాష్ట్రాలలో కానివ్వండి పేద వారి కోసం, బలహీన వర్గముల వారికోసం సిద్ధాంత రీత్యా వారి అభివృద్ధి కోసం, ఆర్థిక పరిస్థితుల మెరుగుదల కోసం, వారి అభ్యున్నతికై చేసే కార్యక్రమాలకు

చేదోడు వాదోడుగా బలపరచడానికి సిద్ధంగా వుంది. మిగతా పార్టీలకు యిబ్బంది కల్గించకుండా, అన్నింటినీ సంబంధించి తగిన రీతిలో నడిపించ వలసిందిగా కోరుతున్నాను.

(శ్రీ కె. శ్యామసుందర శివాజీ (సిరిసిల్ల) : అధ్యక్షా, వెనుకబడిన తరగతుల వారికి రిజర్వేషన్స్ 44 శాతానికి పెంచడానికి మన ముఖ్యమంత్రిగారు తీసుకున్న సాహసోపేతమైన చర్యకు, నేను ప్రత్యేకంగా వారిని హృదయ పూర్వకంగా అభినందిస్తున్నాను. ఎంతోమంది మన గౌరవసభ్యులు రిజర్వేషన్స్ సమస్యపై మాట్లాడారు. వారి మాటల తీరు చూస్తుంటే, నిజంగా ఈ వెనుక బడిన తరగతుల వారిపై వారికి ఎంతవరకు చిత్తశుద్ధి వున్నది అనే విషయం సందేహాస్పదంగా కనిపిస్తుంది. కారణం ఏమంటే, ఒక ప్రక్క గౌరవ సభ్యులు మాట్లాడుతూ, ప్రభుత్వమును 44 శాతానికి రిజర్వేషన్స్ పెంచినందుకు హర్షిస్తూ, కేవలం వారిని సంప్రదించకుండా ఈ ప్రభుత్వం వారు 44 శాతానికి పెంచినందువల్లనే, బయట అలజడి జరుగుతున్నది అని చెప్పడం చూస్తూ వుంటే, బయట జరుగుతున్న ఆ యొక్క ఆందోళనలో వారికి కూడా పరోక్షంగా ఏమయినా సంబంధాలు వున్నాయేమో అనే సందేహం కలుగుతోంది. ఈ సందర్భంగా ప్రతిపక్ష నాయకులు అయిన శ్రీ జానారెడ్డిగారు మాట్లాడుతూ ఈ 44 శాతం రిజర్వేషన్ ఎంతవరకు అమలు జరుగుతుందో అని తమ సందేహాన్ని వెలిబుచ్చారు. ఈ సందర్భంగా ఒక విషయం మీ దృష్టికి తీసుకువస్తాను. బి.సి. లకు 44 శాతం రిజర్వేషన్స్ అమలు విషయంలో వారికి అనుమానం కలిగింది. అదే సభ్యులు పంచాయితీలు, మండలాల విషయంలో మాట్లాడుతున్నప్పుడు ఒక సవరణను తీసుకువచ్చారు. అది ఏమంటే రాజకీయంగా కూడా 20 శాతం వున్న రిజర్వేషన్స్‌ను 44 శాతం ఎందుకు చేయకూడదు అనేది సవరణ. నేను వారిని సభాముఖంగా ఒక విషయం అడుగుతున్నాను. 44 శాతాన్ని రాజకీయంగా ప్రవేశపెట్టే సవరణ విషయంలో వారు ఓటింగ్ కోసం ఎందుకని పట్టుదల వహించలేదు? ఈ విషయాలను అన్నింటిని చూస్తూ వుంటే, ఏ చిత్తశుద్ధి అయితే ప్రభుత్వానికి వున్నదా ? లేదా ? అని ప్రశ్నించారో అదే చిత్తశుద్ధి వారికి వుందా, లేదా అని అడుగుతున్నాను రాజకీయంగా దేశ చరిత్రలోనే మొదటిసారిగా 20 శాతం రిజర్వేషన్స్ ప్రవేశపెట్టినందుకు ముఖ్యమంత్రిగారిని అభినందిస్తున్నాను. ఈ రిజర్వేషన్స్ విషయంలో ప్రతిపక్షాల నాయకులు కేంద్రప్రభుత్వంతో ఏ విధంగా మాట్లాడతారో కూడా నేను తెలుసుకోవ గోరుతున్నాను.

ఈ రిజర్వేషన్స్ విషయంలో నేను కొన్ని సూచనలు చేస్తున్నాను. మురళీధరరావు కమిషన్ అమలు విషయంలో వెనుకబడిన తరగతుల వారి అభివృద్ధి కొరకు రూ. 200 కోట్లు కేటాయించవలసిందిగా ఆయన రికమెండ్ చేశారు. అయితే ప్రభుత్వం వారు రూ. 200 కోట్లు ఎక్కడ నుండి తీసుకువస్తారు అనేది ప్రశ్న. బిసి ఫైనాన్స్ కార్పొరేషన్ ఈ విషయంలో ఏ విధమైన పాత్ర వహిస్తుందో పరిశీలించవలసిందిగా కోరుతున్నాను. అధ్యక్షా, రాష్ట్రంలోని బి.సి.ల

కోరకు ఖర్చు పెట్టే మొత్తం డబ్బును రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తున్నదనే విషయం ప్రభ్యులందరికి తెలుసు. అదే విధంగా యస్.సి, యస్.టి ల మీద పెట్టే డబ్బును కేంద్రం భరిస్తున్నది. వెనుకబడిన తరగతుల వారికి అందజేస్తున్న సాయానికి గాను రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేస్తున్న దానిలో కొంత భాగం కేంద్రం కూడా భరించే విధంగా కోరవలసిన అవశ్యకత వున్నది. ఈ విషయాన్ని మీ ద్వారా ముఖ్యమంత్రిగారికి వివరిస్తూ, ఈ విషయంలో ప్రతిపక్షాల వారికి చిత్తశుద్ధి వున్నట్లయితే కేంద్రాన్ని కొంత అమౌంట్ యివ్వవలసిందిగా కోరవలసిందిగా కోరుతున్నాను.

సెంపరరీ పోస్ట్స్ విషయంలో కూడా 44 శాతం రిజర్వేషన్ పాటించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. రోస్టర్ ఆఫ్ రిజర్వేషన్స్‌ను ప్రోపర్‌గా మెయిన్ టెయిన్ చేయడానికి ప్రత్యేక యంత్రాంగం జిల్లాలలో వుండవలసిన అవశ్యకత వున్నది. రిజర్వేషన్స్ పెంచడం వల్ల బోగస్ సర్టిఫికేట్సు దొంగ సర్టిఫికేట్సు విషయాలను గమనించడానికి ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

కొన్ని వృత్తులపై జీవిస్తున్న బి.సి.లకు ఆయా వృత్తులలో అవకాశం కల్పించే పరిస్థితి తీసుకురావలసిందిగా కోరుతున్నాను. ఆదాయ పరిమితిని విధించడం అనేది ఎంతో హర్షించ దగిన విషయం. ఆదాయం 12,000 లోపల వున్న వెనుకబడిన తరగతుల వారు ఎంతవరకు గ్రూప్-1 సర్వీసెస్‌లో రాగలరో ఆలోచించవలసిందిగా కోరుతున్నాను అట్టి వారికి గ్రూప్ వన్ కాంపిటీటివ్ ఎగ్జామినేషన్స్‌లో పాల్గొనడానికి (12,000 లోపల ఆదాయం వున్నవారికి) ఆర్థిక సహాయం అందచేయవలసిందిగా కోరుతున్నాను. నాకు ఈ అవకాశం కల్పించినందుకు కృతజ్ఞతలు తెలుపుకుంటూ విరమిస్తున్నాను.

శ్రీ సి.హెచ్. విద్యాసాగరరావు (మెట్‌పల్లి):—అధ్యక్షా, ఒక క్లారిఫికేషన్ అడుగుతున్నాను. మురళీధరరావు కమిషన్ ఆధారంగా 44 శాతం వెనుకబడిన తరగతుల వారికి రిజర్వేషన్ చేయాలని సంకల్పించిన ప్రభుత్వ విధానాన్ని మా పార్టీ అభినందిస్తున్నది. అంతే కాకండా ప్రస్తుత పరిస్థితులను ఆధారంగా తీసుకొని 20 శాతం సూపర్ న్యూమరరీ సీట్స్ క్రియేట్ చేస్తూ వున్నందుకు అభినందిస్తున్నాము. 20 శాతం సూపర్ న్యూమరరీ సీట్స్‌లో 10 శాతం ఎకసమికల్లీ బ్యాక్‌వార్డు వారి కోసం మీరు కేటాయిస్తున్నారా? లేదా? ముఖ్యమంత్రిగారు స్పష్టంగా ప్రకటించాలని కోరుతున్నాను. 12,000 రూపాయల కన్నా లోపల వున్న వెనుకబడిన తరగతుల వారి పిల్లలు జాయిన్ అయిన తరువాత సీట్స్ మిగిలినట్లయితే ఆ మిగిలిన సీట్లను వెనుకబడిన తరగతుల వారి కోటాలో కేటాయించాలని స్పష్టంగా కోరుతున్నాను.

11-50 a.m. అధ్యక్షా, మీ నియోజకవర్గంలో, సిటీలో బోధా అనే కమ్యూనిటి వుంది, దానిని బ్యాక్‌వర్డు క్లాసెస్ లిస్ట్‌లో చేర్చలేదు. దానిని కూడా ఆ లిస్టులో చేర్చాలని కోరుతున్నాను. ఈ విధానం పకడ్బందీగా అమలు కావాలంటే

సమగ్రమైన చట్టం అవసరం, లేకపోతే ఎన్నో ఆటంకాలను ఎదుర్కొనవలసివస్తుంది. కనుక ముఖ్యమంత్రిగారు ఆలోచించి సమగ్రమైన చట్టం రూపొందిస్తేనే ఈ రిజర్వేషన్స్ సక్రమంగా అమలు చేయడానికి వీలు వుంటుంది. 12,000 రూపాయల సీలింగ్‌ను కూడా మా పార్టీ తరపున మేము వెల్‌కమ్ చేస్తున్నామని మనవి చేస్తున్నాను.

ముఖ్యమంత్రి (శ్రీ ఎన్.టి. రామారావు) :—అధ్యక్షా, గౌరవనీయమైన సభ ఎంతో ఉద్వేగంతో, ఆసక్తితో యీనాడు—యీ కార్యక్రమం ఏర్పాటు చేయాలని కోరిన మీదట వారి యొక్క అమూల్యమైన అభిప్రాయాలు తెలుసుకోవాలని, ఈనాడు ప్రజాస్వామ్యంలో కేవలం తాను పట్టిన కుందేటికి మూడే కాళ్ళు అని కాకుండా ఎవరు సరైన ఆలోచనతో చెప్పగలరో, ఎవరి దగ్గర నుండి ఎటువంటి స్పందన వస్తుందో అని వారందరకూ అవకాశం కలిగించడం, వారి అమూల్యమైన అభిప్రాయాలు వినడం అదర్శంగా పెట్టుకొని ఈనాడు ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని తమకు తెలియనిది కాదు. ఈ చర్చలో ఎంతోమంది గౌరవనీయులు, వివిధ పక్షాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న వారు తమ అమూల్యమైన అభిప్రాయాలను ఎంతో చక్కగా వివరించారు. గౌరవనీయులైన బాగారెడ్డిగారు, చాడి వీరభద్రరావుగారు, సి.హెచ్. రాజేశ్వర రావుగారు, వెంకటేశ్వరరావుగారు, మస్కటిగారు, ప్రభాకరరావుగారు, శ్రీరాములుగారు, బాబూఖాన్‌గారు, ఆనందరావుగారు, చిత్తరంజన్‌దాస్‌గారు, జయరాం బాబుగారు, అమరనాథరెడ్డిగారు, శివాజీగారు, విద్యాధరరావుగారు ఎంతో ఉత్సుకతతో, ఆసక్తితో వారు తమ విలువైన అభిప్రాయాలు చెప్పినందుకు వారిని ప్రత్యేకంగా అభినందిస్తున్నాను, ప్రభుత్వ పరంగా.

సోదరులారా, మీకు తెలియనిది కాదు, సమాజంలో స్వార్థం పెరిగినప్పుడు ఇటువంటి అవకతవకలు జరుగుతూ వుంటాయి. మానవుడు తన ధర్మాన్ని విస్మరించి కేవలం బుద్ధి ప్రాయమైన ఈ జీవితంలో తన సంపాదనకు అలవాటు పడి, తన అభివృద్ధిని కోరుకొంటూ ఎప్పుడైతే సమాజానికి ద్రోహంచింతన చేస్తాడో అప్పుడు ఈ విధమైన అకృత్యాలు, అపహరణం సమాజంలో బయలుదేరడం మనం చూస్తున్న విధానంగా తరతరాలుగా యుగయుగాలుగా గత చరిత్ర మనకు చెప్పిందని నేను సవినయంగా మనవిచేస్తున్నాను. ఈ నాడు వున్న అసమానత్వాన్ని మనం తల్లీ బిడ్డల న్యాయంతో పోష్కరించుకోవాలి. ఒక తల్లికి నలుగురు బిడ్డలు వున్నప్పుడు చంకలో ఒక బిడ్డ వుంటాడు, అవిటి బిడ్డ వుంటాడు, పెరిగిన బిడ్డ వుంటాడు, పెరిగిన బిడ్డ అమ్మా అన్నం అన్నప్పుడు నువ్వే పెట్టుకో అంటుంది. అదే చంకలో వున్న బిడ్డకు కలివి నోటికి అందిస్తుంది. ఈ సమాజంలో పోదరులకు వారికి ఏ విధమైన అసక్తత వున్నదో, వారు ఏ విధంగా విజ్ఞానహీనంగా వున్నారో వారు ఏ విధంగా అభివృద్ధి చెందుతున్నారో గొప్ప హృదయంతో, విశాల దృక్పథంతో వూహించుకుని సమన్వయపరమైన సామాజిక న్యాయాన్ని అలవర్చుకోవలసిన అవసరం వుందని మనవిచేస్తున్నాను. ఆ సద్భావం అందరిలో రావాలి. కేవలం చట్ట పరంగా న్యాయం వస్తుందంటే నేను నమ్మను కాని

ఈ నాడు ప్రజాస్వామ్య వ్యవస్థలో అటువంటి భాద్యత ప్రభుత్వానికి వుంది కాబట్టి అదుపులోపెట్టి ఈ విధానాన్ని అవలంబించేసి ఎవరైతే దూరంగా సామాజికపరమైన న్యాయానికి నోచుకోలేక నిర్భాగ్యులుగా సమాజంలో ఆట్టడుగున వుంటూ, బడుగువర్గాలుగా వుంటూ, వెనుకబడిన తరగతులుగా వుంటూ యుగయుగాలు ముందుకుపోలేని పద్ధతిలో సతమతమవుతూ చావలేక బ్రతుకుతున్నారో అట్టివారికి సరైన న్యాయం చేకూర్చాలని సంకల్పించుకోవడం మన రాజ్యాంగపరంగా మనకు సంక్రమించిన హక్కు. భాద్యత అని మీకు సవినయంగా మనవిచేసుకొంటున్నాను, సోదరులు కొందరు చెప్పారు సమాజంలో ముందు కులం లేదని, నేను తప్పకుండా అంగీకరిస్తున్నాను. చాతుర్వర్ణ నవాస్థుత్యం గుణ కర్మం విభాగశః అని వేదాలు చెప్పాయి. చాతుర్వర్ణాలుగా ఈ సమాజం అంతా విభజించబడింది. బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య, సూద్రులని వారి కర్మ ప్రకారం వారి వృత్తి పరంగా విభజించబడ్డ సమాజం గాని కేవలం కుల పరంగా విభజించబడ్డది కాదని మనకు వేదాలు చెబుతున్న సుస్పష్టమైన విధానం, ఆ తరువాత కేవలం స్వార్థపరత్వం ముదిరినప్పుడు ఈవిధముగా కులాలు ఉత్పన్నం అయ్యాయి. తల్లి గర్భంలో వున్న పిండానికి తను ఏ కులమో తెలియదు. బిడ్డ భూమి మీద పడ్డ తరువాత, తొలిసారి శ్వాస తీసుకున్న తరువాత ఆ శిశువుకు తనది ఏ కులమో తెలియదు. కాని పరిజ్ఞానం సంతరించుకున్న కొద్దీ, తెలివితేటలు పెరిగిన కొద్దీ, అవగాహన ఎక్కువ అయిన కొద్దీ తనదీ తనదీ తనదీ అన్న స్వార్థం పెరిగిన తరువాత ఈ కుల మత వ్యవస్థలకు ఈవిధమైన ప్రాధాన్యం కలిగిందని నేను వినయంగా మనవిచేస్తూవున్నాను. అరతక్షముందు మహానుభావులు ఈనాడు దేవుళ్ళు అయ్యారు. కాని వారిని నేను దేవుళ్లు అని అనను, సంఘ సంస్కర్తలు అని భావిస్తాను. త్రేతాయుగంలో రామచంద్రమూర్తి గుహుడ్ని, కేవలం గంగపుత్రుడ్ని సోదరా అని కౌగలించుకున్నాడు. అదేవిధంగా శబరిని అమ్మా అని ఎంగిలి పళ్ళు తిని మోక్షం ఇచ్చాడంటున్నారు. ఆదేవిధంగా సుగ్రీవుడ్ని, ఒకవిధంగా గిరిజన సోదరుడ్ని కౌగలించుకని తమ్ముడూ నీకు న్యాయం కలుగ చేస్తాను అని మాట ఇచ్చాడు, న్యాయం చేకూర్చాడు, అదేవిధంగా ద్వాపర యుగంలో కృష్ణ పరమాత్మ ఆవిర్భవించాడు. ప్రవిత్రాణాయ సాధూనాం వినాశాయ చదుష్కృతాం, ధర్మసంస్థాపనార్థాయా, సంభవామి యుగే యుగే అంటే ప్రతి యుగంలో ఎప్పుడైతే ధర్మం నశిస్తుందో ఆనాడు ఏదో అవతార మూర్తిగా పరమాత్మ అవతరిస్తాడు అని ఆయన నిర్వచనం. సమాజం వున్నంత వరకూ, ఈ స్వార్థం ప్రబలుతున్నంతవరకూ, ధర్మానికి హాని కలుగుతూనే వుంటుంది. ధర్మం తగ్గినప్పుడల్లా ఈ విధమైన సంస్కర్త ఎవరో ఆవిర్భవించాలి. సమాజంలో వివిధమైన న్యాయం కలుగచేయాలో, బీదా బిక్కీ నోరు లేక మూగ వోయిన గొంతులతో, కాలే పొట్టలతో క్రుంగుతున్న ఆ వేద ప్రజానీకానికి, ఆ భాధాపరులకు ఏవిధమైన మోక్షం ఇవ్వాలో ఆవిధమైన పరిష్కారం జరిగి తీరాలని ఆయన ఆనాడు చెప్పిన సంగతి మనందరకూ తెలుసు ఆ తరువాత గౌతమ బుద్ధుడు సంఘం శరణం గచ్ఛామి అన్నాడు. ఆయన ఆ నాడు కుంటి వారినీ గుడ్డివారిని, బాధలతో క్రుంగుతున్నవాడిని, గర్భదరిద్రం అనుభవిస్తున్నవాడిని

పిదినంచారిని గాచిన తరువాత మాలో మానవత్వం ఏమిటి, ఎవరికోసం ఈ సమాజం, సమాజం అందరదీ అనుకొన్నప్పుడు ఆ సమాజాన్ని గౌరవించాలి అనే ఒకవిధమైన బాధతో, దీవనతో వేదాంతపరమైన విజ్ఞానంలో పడిపోయాడు. కనుకనే సంఘం శరణం గచ్ఛామి అని సంఘానికి మించిన పవిత్రమైన దేవాలయం లేదు, మనిషిని మించిన దేవుడు లేడు, మానవత్వంతో ఆ మనిషిని ఆరాధించగలగాలి, ఆ మనిషి పొందుతున్న కష్టాలను, బాధలను విమృక్తి చేయడం తప్ప వేరే మార్గం లేదనేదే పరమ సత్యంగా గుర్తించాడని నేను మనవి చేస్తున్నాను తరువాత సంఘ సంస్కర్త పలనాటి బ్రహ్మనాయుడు. చావకూటి సిద్ధాంతం అయినది. ఆనాడు మాల కన్నమదాసును సర్వ సైన్యాధ్యక్షుడిగా చేశాడు. ఎందుకు అలా చేశాడు? వివిధమైన సమాజం కావాలని ఆశించాడాయన? చావకూడు సిద్ధాంతం కుల మత వర్ణ భేదం లేకుండా తర తమ భేదాలు పాటించ కుండా అ దరూ ఒకేచోట కూర్చుని విందారగించడం, భోజనం చేయడం అనే ఉత్పృష్టమైన సిద్ధాంతాన్ని ఆయన ప్రవచించాడు మహానుభావుడు పలనాటి బ్రహ్మన్న. పంతొమ్మిదవ శతాబ్దం వచ్చేటప్పటికి రాజారామమోహన్ రాయ్ కందుకూరి వీరేశలింగం ఇత్యాది మహానుభావులు మన సమాజంలో ఆవిర్భవించారు. వారందరూ సమాజంలో వున్న హెచ్చు తగ్గులను నివారించి సమాజంలో వున్న కుళ్ళును పెరికి వేయటానికి తమ పరిపూర్ణమైన విజ్ఞతతో తమ జీవితాలను దీవ శికలుగా చేశారు. సమాజానికి హారతులిచ్చారు. అటువంటి మహానుభావుల తరువాత పూజ్యబాపూజీ అంటరానితనం పోవాలి, హరిజనోద్ధరణ జరగాలి, ఎవరినైతే అంటరానివారుగా గూడాలలో వాడలలో పెట్టిఅవమానిస్తున్నామో వారిని మనం ఆలింగనం చేసుకుని సోదర భావంతో ఆదరించిన నాడు గాని ఈ సమాజానికి విమ్మృతి లేదని అతి పవిత్రమైన సిద్ధాంతీకరణ చేసిన మహావ్యక్తి పూజ్య బాపూజీ అని మీకు సవినయంగా మనవిచేస్తూయున్నాను. ఈ సమాజం ఎందుకు చిన్నాభిన్నం అయిందని ఆలోచించినప్పుడు కొంతమంది స్వార్థపరులు, రాజకీయపరంగా ఈ దేశాన్ని పాలించిన విదేశీయులు, వారి వారి విధానాలను పరిపెట్టుకోటానికి, మనలను శాశ్వతమైన బానిసత్వంలో కృంగదీయటానిక సమాజంలో ఈ విధమైన కుల మత వర్గాలను పెంచారని మీకు సవినయంగా మనవిచేస్తూయున్నాను. 12-00noon.
బ్రిటిష్ పరిపాలనా విధానములో, వారు కేవలము జమిందారులను పోషించినప్పుడు వారికి ఏ విధంగా అయినానరే తాము తాబేదారులుగా వుంటూ ప్రజాస్వామ్యము అనే దానిని ఏమాత్రము పాటించకుండా ఎవరైతే తమ అడుగులకు మడుగులొత్తుతారో, ఎవరైతే తాము సాగిస్తున్న ప్రభుత్వ సంగ్రామాలకు సైన్యాన్ని ఆయత్తం చేసి యిక్కడినుండి పంపుతూ వుంటారో, వారికే బిరుదులు, వారికే సత్కారాలు, వారికే పన్నాలు, వారికే జాగీర్లు, వారికే జమిందారీలు అన్ని కట్టబెట్టడం జరిగిందన్న సంగతి అందరికి గుర్తే వుంటుంది. అప్పుడే సామాజిక వర్గమైనటువంటి ఒక చైతన్యం ప్రభావితం అయింది. ఏమిటీ యీ విధమైనటువంటి దురదృష్టకరమైనటువంటి విధానం? ఎన్నో త్యాగాలు చేసి యీ భూమిని అంటిపెట్టుకుంటే యీనాడు

భూసంస్కరణలు అని మనవారు చెబుతున్నారే అదే విధానం ఆనాడు వుంది– మేము యిన్నాళ్ళు యీ భూమిని నమ్మి బ్రతుకుతున్నటువంటి మాకు హక్కు లేకుండా ఎవరో ఒక జమీందారుకు హక్కు సంక్రమించడమేమిటీ అనేటటువంటి విప్లవాత్మకమైనటువంటి ఆనాటి విధానానికి ఆనాడు ఆంగ్లేయులు ప్రవేశపెట్టిన కుదివరం మేడివ ం హక్కుల కోరిక వున్నటువంటి కేరళ ఆనాడు సాగు చేసేటటువంటి రైతులకు బదలీ చేయడమే ఆనాడు ప్రజాస్వామ్యం సాధించినటువంటి పరమోత్తమైన విజయమని మనవి చేస్తున్నాను దీనివల్ల ఎవరైతే భూమిని ఇండిస్తున్నారో, ఎవరైతే సాగు చేస్తూ వుంటారో, వారికి స్థిరంగా భూముల మీద అన్ని హక్కులు–విక్రయం, బదలీ, కౌలుకు యివ్వడం లాంటివంటి సర్వ స్వతంత్ర హక్కులు–సంక్రమింపజేయబడ్డాయి ఆనాడు అని మీకు నేను సవినయముగా మనవి చేస్తున్నాను అయినా, ఆ జమీందారు పోషణ వారికి తప్పలేదు. కాబట్టి కొంత ఏదో సొమ్ము చెల్లించమనేది యింకా మరవ లేదు వారు వున్నంతవరకు. ఆ తరువాత ప్రజాచైతన్యమైనటువంటి ఉద్యమాలు మనం మదరాసు ఉమ్మడి రాష్ట్రములో వున్నప్పుడు ఎన్నో వచ్చాయి. ఈనాడు గౌరవనీయ సభ్యులు కొన్ని అటువంటి సందర్భాలు కూడ తెలియజెప్పడం జరిగింది. ఆ తరువాత 1921 లో మొదటి కమ్యూనల్ జి.ఓ, కుల ప్రాతిపదిక మీద ఉద్యోగాలు సంక్రమించే ఏర్పాటు చేయడం జరిగింది. దానికి గౌరవనీయ సభ్యులు చెప్పినట్లుగా, రామస్వామి నాయికర్ యిత్యాది వారందరు విజ్ఞానం కేవలం ఒకరి సొత్తు కాదు–బ్రహ్మ జ్ఞాని బ్రాహ్మణ:, ఎవడైతే బ్రహ్మజ్ఞానం కలిగి వుంటాడో వాడే నిజమైనటువంటి బ్రాహ్మణుడుగాని కేవలం ఒంటిపై వేసుకున్నంత మాత్రాన బ్రాహ్మణుడు కాడు, గాబట్టి ఆ పేరుతో ఆ కులంతో సర్వ హక్కులు వీరు అనుభవించడానికి వీలు లేదనే ఒక చైతన్య స్ఫూర్తి, సామాజిక ప్రభావం అనాడే బయటకు వచ్చిందని మనవి చేస్తున్నాను. దాని ఫలితంగానే 1922 లో అమెండు చేసినటువంటి ఆ జి.ఓ లో బ్రాహ్మణులకు, బ్రాహ్మణేతరులకు, హిందువులకు ముస్లింలకు, క్రిస్టియన్లకు, అంగ్లో ఇండియన్ వర్గాలకు ప్రత్యేక స్థానాలు కూడ కేటాయించక తప్పలేదని సవినయముగా మనవి చేస్తున్నాను. ఆ తరువాత వచ్చినటువంటి సంచలనాత్మకమైనటువంటి విధానం– డాక్టరు బాబా సాహెబ్ అంబేద్కర్–బాబా సాహెబ్ అంబేద్కర్ విషయములో తెలియని వారు వుండరు–మహానుభావుడు–ఎవరైతే బడుగువర్గాలుగా సమాజం చేత చూడబడక అతి నికృష్టమైనటువంటి జీవనం గడుపుతున్నారో, ఎవరైతే మురికి వాడలలో బ్రతుకుతూ దూరముగా నెట్టివేయబడి, దూరముగా వాడలలో గూడెములలో గుడిశెలు వేసుకొని జీవిస్తున్నారో, అటువంటి బడుగువర్గాల ప్రతినిధిగా వారి ఆశాజ్యోతిగా ఆనాడు డాక్టరు బాబా సాహెబ్ అంబేద్కర్ గారు రావడం మనందరికి తెలిసిన విషయమే. కేవలం రిజర్వేషను అన్నది యీ ప్రత్యేక స్థానం అన్నది ఆనాడు ఉన్నటువంటి కులాలకు కాదు–ఎవరైతే యీ సమాజములో అణగదొక్కబడి, కృంగిపోయి చావ లేక జీవచ్ఛంలాగా బ్రతుకుతున్నారో అటువంటి వారికి కావాలని వారు చెప్పడం జరిగిందన్న సంగతి తమకు గుర్తే వుంటుంది. దాని పర్యవసానంగానే రాజ్యాంగములో షెడ్యూలు కులాల

వారికి, వెడ్యూల్డు తరగతుల వారికి ప్రత్యేకమైనటువంటి రిజర్వేషన్సు ప్రవేశపెట్టడం జరిగింది. ఇది చేసి ఇప్పటికి ఎంతో కాలం అయింది. ఈ సందర్భంలో మనవి చేస్తున్నాను 1976 డిసెంబరు లో ఆ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా కొత్త రిజర్వేషన్సు అమలులోకి వచ్చాయి. అదివరకు ఈ మాజీ సైనికులలో ఎవరైతే రిజర్వేషను ఫలితాలు అందుకొని అభివృద్ధి మార్గంలో పైకి వచ్చారో, వీరైతులైతే వీరు భూమిని సాగు చేస్తూ ఆర్థికంగా, సాంఘికంగా, వైజ్ఞానికంగా పైకి వచ్చారో, ఆ కులాలు అన్ని తీసివేయబడ్డాయి ఆ లిస్టులో నుండి. ఆ లిస్టులో తీసివేయబడని బడుగు వర్గాలవారికి, ఎస్.సి.ఎస్.టి.లకు ప్రత్యేకంగా రిజర్వేషన్సు కల్పించబడినాయనే సంగతి తమకు తెలియజేస్తున్నాను. ఈ జనాభా దామాషా మీద అదివరకు అభివృద్ధి చెందిన వారికి మినహాయింపు ఇవ్వడం జరిగిందని కూడ మీకు సుస్పష్టం చేస్తున్నాను. ఆ తరువాత 1950 జనవరి 26 నాడు భారత రాజ్యాంగం ఆవిర్భవించింది. డాక్టరు బాబా సాహెబ్ అంబేద్కర్ నిర్వహించినటువంటి మహత్తు యిచ్చినటువంటి పరమ పవిత్రమైన మా ప్రాథమిక హక్కులను పరిరక్షించే గ్రంథం ఇది. దానిలో యీ ఎస్.సి., ఎస్.టి.లకు వెనుకబడినవారిని దృష్టిలో వుంచుకొని నిర్ణయించి కట్టడంటి వారికి - రక్షణలు, వారి యొక్క హక్కులను పరిరక్షించే విధానము ప్రత్యేకంగా కల్పించబడినది. అయినా దాని వల్ల కూడ సమాజానికి పూర్తిగా న్యాయం లభించ లేదు. ఈనాడు అనుకుంటున్న వెనుకబడినవర్గాల వారు వున్నారు; వారి సంగతి ఏమిటి. వీరికి సంస్కారం లేదు, సంచార దళాలుగా వున్నారు, వృత్తి విద్యలలో వున్న వడ్రంగులు, కమ్మరులు, కుమ్మరులు, గంగపుత్రులు, చేనేతవారు, దొమ్మరులు - వీరందరు కూడ సంచార దళాలుగా వుంటూ విద్యకు నోచుకోక నాగరికతకు దూరము అయి సమాజానికి ఒదిగి అయి బ్రతుకుతున్నారు మరి వారి సంగతి ఏమిటన్నప్పుడు, మన రాజ్యాంగాన్ని అనాడు ఆమెండు చేసుకోవలసిన అవసరం వచ్చి, దాని ఉద్దేశముతోనే ఆనాడు వున్నటువంటి ఆర్టికల్ 15(4), 16(4) లో కూడ ప్రత్యేకమైనటువంటి అమెండ్‌మెంట్ తీసుకురావడం జరిగిందని మనవి చేస్తున్నాను.

Art. 15 (4) reads : Nothing in this article or in clause (2) of Art. 29 shall prevent the State from making any special provision for the advancement of any socially and educationally backward classes of citizens or for the Scheduled Castes and the Scheduled Tribes. 16 (4) వ పరిచ్ఛేదములో 'Nothing in this article shall prevent the State from making any provision for the reservation of appointments or posts in favour of any backward class of citizens which, in the opinion of the State, is not adequately represented in the services under the State.' అదివరకు ప్రభుత్వం నుంచి కల్పించినటువంటి సంక్షేమ కార్యక్రమాలలో, ఉద్యోగాలలో అవకాశం లేక అవకాశం రాక ఎవరైతే వెనుకబడి వుంటారో వారందరి సంక్షేమాన్ని గుర్తించి పూర్తిగా వారి అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వాలు తగినటు వంటి చర్య తీసుకునే హక్కును పూర్తిగా సంక్రమింపజేయడం జరిగింది. దాని

ద్వారా నిర్ణయం కూడ ఒక చట్టబద్ధంగా చేయటం జరిందని సవినయముగా మనవి చేస్తున్నాను. గాని పర్యవసానంగా భారత ప్రభుత్వం 29 నాడు కాకా సాహెబ్ కలేల్కర్ కమీషనును నియమించడం జరిగింది. ఆ కమీషనును నెలకొల్పినవానికి ఆధారము కులమూ, మరొకటి ఏమిటి అంటే కులం ఎందుకు వెనకబడి వున్నారు, కుల ప్రాతి దికమీద వెనకబడి వున్నారా లేకపోతే ఏ ఇతర కమీషన్ మీద వెనుకబడి వున్నారు, ముందుకు ఎందుకు రాలేకపోయారు అనే విషయములో ఆ కమీషనులో వున్నటువంటి సభ్యులందరు కూడ విభిన్నమైనటువంటి అభిప్రాయాలు చెప్పినందువల్ల - ఆ కమీషను కూడ - సరైనటువంటి సూచనలను ప్రభుత్వానికి అందించలేకపోయింది. అప్పుడు కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలకు ఒక తాకీదును అందించింది. ఒక ఉత్తరం ద్వారా కూడ తెలియజేయడం జరిగింది.

The Central Government did not draw up any list of the backward classes on the basis of Kalelkar's Commission. However, in 1961 the Ministry of Home Affairs addressed all the State Governments stating that the State Government have the discretion to chose their own criteria for defining the backward classes. In view of this, it would be better to apply economic test than to go by castes.

కులం అనేదానికంటే ఒక విధంగా సరైన విధానం ఉనుపున్నప్పుడు ఆర్థిక పరంగా వెనుకబడినతనాన్ని కూడ తీసుకొని ఎవరైతే అమాయకులుగా యీ సంఘములో నలిగిపోతున్నారో అటువంటివారికి అభివృద్ధి కార్యక్రమాలు అందించడం, ఆ వర్గాన్ని అభివృద్ధి చేయడం ప్రభుత్వాల ధర్మంగా రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించాలని కేంద్ర ప్రభుత్వము ఆనాడు తాకీదు యివ్వడం జరిగింది. అయినా ఒక నిర్దుష్టమైనటువంటి పరిచ్ఛేదం చేయలేకపోతున్నామే. సమాజములో అసంతృప్తి పెరిగిపోతున్నదే, ఎక్కడికక్కడ మాకు ఏమిటి స్వాతంత్ర్యం తెచ్చింది, ఏమిటి స్వాతంత్ర్యంవల్ల మేము పొందగలుగుతున్నది, ఆనాడు ఎంతోమంది మహానుభావులు అమరజీవులై ఆత్మార్పణ చేశారే, అటువంటివారి త్యాగాలవల్ల మేము ఆశించింది నెరవేరుతున్నదా లేదా అని గుండెలు బాదుకుంటున్న పరిస్థితి ప్రజానీకం తమ హక్కుల కొరకు ఆనాడు నిలదీసి అడిగే రోజు వచ్చినప్పుడు, ప్రత్యేకంగా దీని విషయములో కమీషను వేస్తే బాగుంటుంది, ఏదయినా యీ సమాజములో ఎవరు వెనుకబడి వున్నారు, ఎవరికి సరైనటువంటి సంరక్షణ కలగాలి, ప్రభుత్వ పరంగా సంక్షేమ కార్యక్రమాలు అందాలి, ఏ విధమైన శాంతం వుండాలి, ఎలా వుండాలి అనే దానిమీద నిర్ణయం చెప్పడానికి మండల్ కమీషను ఆనాడు ఏర్పాటుచేయడం జరిగిందని సవినయముగా మనవిచేస్తున్నాను.

12-10 p.m. 1981 లో రాజ్యాంగవరంగా సంభవించినటువంటి ఎస్.సి., ఎస్.టి.ల హక్కుల కోసం ఆ జనాభా తీసుకున్నారు. వారి జనాభా నిర్దిష్టంగా ఉన్నది. ఆ జనాభా తీసుకున్నారు. మనకు మైనారిటీస్‌గా ఉన్నటువంటి ముస్లిమ్స్, క్రైస్తవులు, పార్శీలు ఇత్యాదుల జనాభాను తీసుకున్నారు. ఆనాడు అభివృద్ధి చెందినటువంటి, ఇతర కులాలుగా చెప్పబడుతున్నటువంటి వారి శాతం తీసుకోబడింది. ఇవన్నీ కూడా కలిపి మినహాయిస్తే మిగిలింది వెనుకబడిన వర్గాలవారు అనేటటువంటిది నిర్ధారించబడింది కాని కేవలం ప్రత్యేకమైనటువంటి జనాభా ప్రాతిపదికమీద ఇది

తీసుకోబడలేదు. అనాడు అంచనా ప్రకారంగా ప్రతి సంవత్సరం పెరుగుతున్నటువంటి జనాభాతో [illegible] గణించి చేసిన [illegible] ఆ నేను మనవిచేస్తున్నాను. దానిమీద 50 శాతం రిజర్వేషన్లు మించకూడదన్న భావంతో ఎంతోమంది సుప్రీం కోర్టుకు వెళ్లడం జరిగింది. కాని సుప్రీం కోర్టు పూర్తిగా మండల్ కమిషను ఇచ్చినటువంటి విధానాన్ను అమలుపరిచింది. మండల్ కమిషను కూడా ఆ 50 శాతం సుప్రీం కోర్టు అదివరకు ఇచ్చినటువంటి తీర్పును ధిక్కరించకూడదనే భావంతో అన్నట్టువంటి 27½ శాతం ఎస్.సి., ఎస్.టి.లకు రిజర్వేషను పోగా మిగతా 50 శాతంలో ఉండగా కనుక 27 శాతం వెనుకబడిన వ్యక్తులవాళ్ళకి ఇస్తే సరిపోతుందనేటువంటి, ఈ విధమైనటువంటి ఊహా పరిచ్ఛేదమే ఉన్నారు కాని సరైనటువంటి అంకెలతో, సరైనటువంటి సమన్వయపరమైన విధానంతో, అనాడు ఉన్నటువంటి వెనుకబడిన తరగతుల వర్గాలకు చెందిన జనాభాకు సరిపోయేడటువంటి నిష్పత్తితో వారికి రిజర్వేషన్లు జరిపించబడలేదనేది సుస్పష్టంగా మనకు తెలియజేస్తున్న విధానంగా నేను మనవి చేస్తున్నాను. అనాడు మండల్ కమిషను ఏర్పాటు చేసినా, వారు ఇచ్చినటువంటి సిఫార్సులు ప్రకారం ఇంతవరకు కొన్ని రాష్ట్రాలలో అమలుపరచబడలేదంటే ఏవిధంగా సమాజంలో స్వార్థం కరుడు కట్టుకొని పోయిందో ఒకసారి ఆలోచిస్తే మనకు అర్థం అవుతుందని మనవిచేస్తున్నాను. కేవలం అభివృద్ధి అనేది ఏ కొంతమంది సొంతమో కాదు. ఈ సమాజంలో ఉన్నటువంటి ప్రతి మనిషికి, మానవుడుగా సమాజంలో పుట్టిన ప్రతివాడికి మనిషిగా గౌరవంగా బ్రతికే హక్కు, అధికారం ఉంది. కనుక అటువంటి మానవుడికి సంబంధించిన ప్రాథమిక హక్కు, ప్రాథమిక జీవన సౌకర్యాలు కల్పించని ఈ సమాజం మనిషి కాదు అనే విధానాన్ని మరొకసారి నేను వ్యక్తం చేస్తున్నాను. తరువాత ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ఈవిధమైనటువంటి అలజడులు జరుగుతున్నప్పుడు 1989వ సంవత్సరంలో మనోహర ప్రసాద్ కమిషనును నియమించడం జరిగింది. ఆ మనోహర ప్రసాద్‌గారు ఆ సంవత్సరమే రాజీనామా చేయడం జరిగింది ఆ తరువాత అనంతరామన్ కమిషను తొమ్మిది మంది సభ్యులతో ఏర్పరచడం జరిగింది. వారు ఏవిధమైన ప్రాతిపదిక మీద ఈ వెనుకబడిన తరగతుల వారిని తీసుకోవాలని ఆలోచించినప్పుడు ఆ వర్గంలో ఉన్నటువంటి వేదరికం, వృత్తిమీద తక్కువ గౌరవంగల, అపరిశుద్ధమైనటువంటి, తగినటువంటి ఆర్థికస్థోమత లభించనటువంటి చానిని గుణికంగా తీసుకొనడం జరిగింది, కొలబద్దగా తీసుకొనడం జరిగిందని మనవి చేస్తున్నాను. హిందూ సమాజంలో అంటరానివారు అని దగ్గరకు రానీయకుండా దూరంగా నెట్టుతున్నారా, వారికి ఏవిధంగా సమాజంలో గౌరవం ఉంది, అగౌరవం జరుగుతున్నదా అనే విధానాన్ని కూడా వారు పరిశీలించడం జరిగింది. ఆ తరువాత విద్యావిధానంగా వారు వెనుకబడిన తనం, ఏవిధంగా ఎంతవరకు, ఏ శాతంలో విజ్ఞానార్థులైనారు, వారికి విద్యాబంధం అబ్బకుండా ఉంది అనేది కూడా నాల్గవ పాయింటుగా, కొలబద్దగా తీసుకొనడం జరిగిందని మీకు సవినయంగా మనవిచేస్తున్నాను. పైగా ఆ నివేదికలో వారు 93 వెనుకబడిన వర్గాలు ఉన్నాయని, 80 శాతం ప్రత్యేకంగా వారికి కేటాయింపులు కేటాయించాలని,

10 సంవత్సరాల వరకు ఆ సిఫారస్సులు ఉండాలని చెప్పడం జరిగింది. వారు వెనుక బడిన వర్గాలను 4 తెగలుగా విభజించారు. మొదటి తెగ సంచార జీవులు. వారికి 7 శాతం ఇమ్మని అన్నారు. 2వ తెగ వృత్తి పనుల వారు. వారికి 18 శాతం ఇమ్మని అన్నారు. మూడవ తెగ—మతాంతరులు. మెడ్యూల్డు తెగలవారు ఎవరైతే క్రైస్తవ మతం పుచ్చుకుంటారో వారికి ఒక శాతం ఇమ్మని అన్నారు 4. ఇతర వారు మిగిలిన కులాలు—ఎవరైతే వెనుకబడిన తరగతులలో మిగిలిన కులాల వారు ఉన్నారో వారికి 9 శాతం ఇమ్మని అన్నారు. ఈ విధంగా 80 శాతం వారు ఇమ్మని చెప్పడం జరిగింది. అయినా ఆనాటి ప్రభుత్వం 50 శాతానికి మించి రిజర్వేషన్లు ఇవ్వకూడదు వివిధ మైనటువంటి విపత్తు వస్తుందనే భావంతో 25 శాతం వెనుకబడిన వర్గాలవారికి ఇవ్వడానికి అంగీకారం తెలుపుకున్నది, అమలు చేసిందని మీకు మనవిచేస్తున్నాను. (1) సంచార జీవనులకు 7 శాతం, (2) వృత్తిపనులకు 10 శాతం, (3) మతాంతరులకు 1 శాతం, (4) ఇతర కులాల వారికి 7 శాతం మొత్తం 25 శాతంగా వీరందరికీ అన్ని విధానాలలో సంక్షేమం చేయడం జరిగిందని మనవి చేస్తున్నాను. ఆ తరువాత అనంతరామన్ రిపోర్టు చెల్లదు, సరైనటువంటి విధానములో సరైనటువంటి సూచనలు ప్రభుత్వానికి అందజేయలేదని కోర్టుకు వెళ్లడం జరిగింది. అప్పుడు ఆ కోర్టువారు ఆ రిపోర్టును బలపరచడం కూడా జరిగిందని మనవి చేస్తున్నాను అప్పటికీ సమాధానంలో ఇంకా అసంతృప్తి ఉంది. ఇది సరిగా అమలు పరచబడలేదు, మాకు న్యాయం జరగడం లేదు, ఈనాడు మెజారిటీగా అత్యధిక సంఖ్యలో ఉన్నటువంటి వెనుకబడిన వర్గం మా అభిగతి చూసే నాధుడే లేకపోతున్నాడు ఈ 25 శాతం కూడా వెనుకబడిన వారిలో పదవులలో ఉంటూ, పలుకుబడి ఉంటూ ఎవరైతే పైన ఉన్నారో వారు సుఖవిస్తున్నారు కాని అట్టడుగున ఉన్నటువంటి వారు ఎవరైతే కుగ్రామాలలో వృత్తి చేసుకొని గడపక పొట్ట చేతితో పట్టుకొని అవస్థపడుతున్నారో అటువంటివారు మాకు మీరు ఇచ్చే సహాయం ఏమిటని అన్నప్పుడు తప్పకుండా మరొక కమీషనును మన రాష్ట్ర ప్రభుత్వం వేయాలి చేయవలసి వచ్చిందని మీకు మనవిచేస్తున్నాను. అదే 1982లో ప్రభుత్వం నియమించినటువంటి మండల్ రావు కమీషను. వారియొక్క లెక్కలు—జనాభా పాళీపడకపోవడం తీసుకున్నటువంటి అంచనాలన్నీ కూడా మండల్ కమీషను ఇచ్చిన లెక్కల ఆధారంగా తీసుకొని ఆ తరువాత ప్రతిసంవత్సరం పెరుగుతున్న జనాభాను గుణించి నిర్ణయం తీసుకున్నారు. అదేమిటంటే మెడ్యూల్డు కులాలు 15%అన్నారు, మెడ్యూల్డు తెగలవారు 6% అన్నారు, వెనుకబడిన తరగతుల వారు 52% అన్నారు. ఇతర కులాలవారు మిగిలిన భాగంగా ఉన్నారని తెలియజేసారు. ఈ 52%లో అప్పుడు ఓపెన్ కాంపిటీషనులో వారికి ఉన్నటువంటి విద్య, విజ్ఞాన, ఆర్థిక వికాసాలతో అందరితో పోటీచేసి పరీక్షలలో కూర్చొని నెగ్గి అభివృద్ధి కార్యక్రమాలు అందుకునే వారు 8%గా వారు నిర్ణయించారు. కనుక ఆ 52%లో 8% పోతే ఇక 44శాతం వెనుకబడిన తరగతుల వారికి రిజర్వేషన్లు వర్తిస్తే బాగుంటుంది, వారి అభివృద్ధికి ఈ విధంగా

దోహదం చేయడం అత్యంత సమంజసమని వారి ప్రతినిధులు వ్యక్తీకరించడం జరిగిందని మనవిచేస్తున్నాను. అలాగే చర్చినటువంటి అంశంలో వారు స్పష్టంగా పేర్కొంచారు. 1. బంచారా జీతగాండ్లు. ఊరూరు ఉన్నటువంటి ఉండకుండా గుడిసెలు వేసుకుంటూ మరునాడు తీసి ఇంకొకచోటకు మారుతూ ఎక్కడికక్కడ కడుపు చేతబట్టుకొని నిలువ నీడ, ఉన్నచోట ఉండి దేశ సంచారులుగా తిరుగుతున్నవారు ఉన్నారు. అటువంటి బంచారా జీవులు ఎవరు వారు అనాగరికంగా ఉంటున్నారు, మన కళ్లముందే చూస్తేనే సమాజానికి సిగ్గుగా ఉందని మనం ఎరిగినదే అయితే భావిస్తున్నామో అటువంటి [illegible] గా ఒక శిస్టు తయారుచేసి వారికి 10 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని నిర్ణయించడం జరిగింది. ఆ తరువాత మిగిలిన వృత్తిపరుల విషయానికి వస్తే, చేనేత పనివారు, వడ్రంగులు, కమ్మరులు, కుమ్మరులు, ఇత్తాదివారియొక్క [illegible] వంటివారికి, ఆ వృత్తులతో కాలం గడుపుతున్నటువంటివారు [illegible] అన్నటువంటి అన్నిటిని చెప్పడం కూడా జరిగింది. ఆ వృత్తులలో [illegible] వృత్తులు కూడా ఏమైనా చేసుకోవటం-మిగిలిన వృత్తులు [illegible] కున్నవారికి రిజర్వేషన్ ఇవ్వడం జరిగింది. ఆ తరువాత [illegible] ఎవరైతే ఉన్నారో వారందరికి 8 శాతం ఇవ్వని [illegible] చేయడం జరిగింది. ఆ తరువాత మళ్ళీ ఎవరైతే మెడల్లోకి కాసులపేరు [illegible] మతం మార్చుకున్నారో వారికి 2 శాతం రిజర్వేషన్ ఇవ్వని [illegible] చేయడం జరిగింది. ఇవన్నీ గుణిస్తే మొత్తం 41 శాతం వెనుకబడిన తరగతుల వారు [illegible] కాగుంటుందని వారు అన్నారు. ఇది ఒక రకమయిన డేటాను [illegible] అప్పటి నుంచి పెద్ద పెద్ద మనోనాగరకులు, ఎమ్మెల్యేగా తరగతుల వారి ప్రతినిధులు, రాజకీయపక్షాల వారు మన శాసన సభలో ఎన్నో సార్లు ప్రశ్నలను-ఈరోజు మురళీధరరావు కమీషన్, ఎక్కడ వుంది, అని ఈ ప్రభుత్వాన్ని తీసుకొని అన్నట్లు అనాడు అన్నారు. ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు, అమలు చేయమనండి అన్న విధానాన్ని ఎంతో మంది ఈ ప్రభుత్వంపట్ల గల అనుమానం వ్యక్తం చేసినప్పుడు - అప్పటి నుంచి ప్రభుత్వం పరిశీలిస్తూనే ఉంది. సోదరీమణి ప్రతిభా భారతిగారు కూడా ఈ సభలోనే చెప్పారు - ప్రభుత్వం పరిశీలిస్తున్నది, తప్పకుండా అమలు చేస్తాము అని వారు కూడా ఏమి ఇవ్వడం జరిగింది. అందుకే దీని విషయంలో వెంటనే నిర్ణయం తీసుకోవడం జరిగింది. పైగా ఒకసారి ప్రభుత్వంచే నియమించబడిన కమీషన్ - కేవలం అనామకంగా ఏర్పడినటువంటిది కాదు - వారు సిఫార్సులు అందజేశారు. పూర్తిగా క్యాబినెట్ సమావేశంలో దాని మంచి చెడులు కూడా చర్చించడం జరిగింది ఎవరైతే దాని కోసం ఎదురు చూస్తున్నారో, సామాజికపరమైన న్యాయం కావాలని అభిలషిస్తున్నారో, వారికి అది వెంటనే అందించడం తెలుగు దేశం సిద్ధాంతంగా తీసుకున్నాము. దానిని ప్రభుత్వపరమైన సిద్ధాంతంగా అమలు చేయడానికి నిర్ణయం తీసుకోడం జరిగిందని మనవిచేస్తున్నాను. దానిలో అంతర్యం ఎంతో ఉన్నతమయ భావంతో అందరూ కోరినటువంటి ఈ కమీషన్ సిఫార్సులు అమలు చేసినప్పుడు. అందరూ గౌరవంతో పరిపూర్ణమైన సహాయాన్ని సహకారాన్ని అందిస్తారనే

12-20 p.m.

విశ్వాసంతో ఇది చేయడం జరిగింది గాని కేవలం మీకు తెలియకుండా చేయాలని కాదు. అందుకే మీకు తెలిసే విధానంగా ఆ మురళీధరరావు కమీషన్ రిపోర్టు ఈ గౌరవనీయ సభ ముందు చిత్తశుద్ధితో ఉంచడం కూడా జరిగిందని మనవి చేస్తున్నాను, కాబట్టి ఇది ఎదో తొందరపాటు చర్యగా భావించడంగానీ-ఆ మురళీధరరావుగారు ఇచ్చిన నివేదిక సభ ముందు ఉంచడం జరిగింది కాబట్టి ఇది చిత్తశుద్ధితో చేయలేదనో-లేకపోతే ఇన్ని వివరాలు సేకరించడానికి ఇంత సైము పట్టింది గాని, ఇది కేవలం తొందరపాటుతో తీసుకున్న నిర్ణయం కాదు సమగ్రంగా, సమూలంగా పరిస్థితులు పరిశీలించి, ఆది నుంచీ ఈనాటి వరకు ఏ పరిస్థితులలో ఈ సమాజం కృంగిపోతున్నదో, ఆ పరిస్థితులు నివారించడం కోసం పరిశీలించి చేసిన నిర్ణయం గానీ దీని వెనక రాజకీయ ప్రయోజనం ఏమీ లేదని మాత్రం సుస్పష్టంగా సవినయంగా గౌరవసభ్యులకు మనవి చేస్తున్నాను. కేవలం ఈ వెనకబడినతనంతో పాటు ఆర్థికంగా వెనుకబడినతనాన్ని జోడించడమే నిజమైన సామాజమైన న్యాయమన్న దృష్టితో పరిశీలించడం జరిగిందని నేను సవినయంగా మనవి చేస్తున్నాను. అదే జరిగి ఉంటే ఈనాడు గ్రామాలలో కృంగి కృశించి పోతున్నటువంటి ఆ నిర్భాగ్య జీవులకు ఇంతవరకు ఎందుకు మోక్షం కలుగలేదని అడుగుతున్నాను ఈ సభలో కేవలం ప్రభుత్వపరంగా, రాజకీయపరంగా ఎవరికైతే స్థానం ఉందో సమాజంలో వారే ఈ సంక్షేమాన్ని అనుభవిస్తున్నారు గానీ నిరుపేదలు నిర్భాగ్యులు ఎక్కడైతే ఉన్నారో వారికి మాత్రం ఈ సంక్షేమం అందడం లేదని మనవి చేస్తున్నాను. అందుకే చెప్పాను – స్వార్థం మానవుడి కళ్లు కప్పుతున్నది. స్వార్థమే సమాజానికి ద్రోహం చేయిస్తున్నదని మరొకసారి ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. దీనిని సమర్థిస్తూ భారత ప్రధాన న్యాయ మూర్తి జస్టిస్ చంద్రచూడ్ వసంతకుమార్ వర్సెస్ కర్ణాటకలో ఈ విధంగా వారు చెప్పారు.

"In so far as other Backward classes are concerned, two tests could be conjectively applied for identifying them for purpose of reservations in the employment and education. The first test was that they should be comparable to scheduled castes and scheduled tribes in the matter of backwardness. And the second was that they should satisfy a means test as the Government may lay down in the contest of prevailing economic conditions." నిర్దిష్టంగా చెప్పడం జరిగింది. వారికి ఉన్నటువంటి ఆర్థిక స్తోమత కూడా. పరిశీలించి ఇవ్వడంలో తప్పు లేదని అటువంటి న్యాయమూర్తి వారి తీర్పులో పేర్కొనడం జరిగింది. ఆ తరువాత స్టేట్ ఆఫ్ కేరళ వర్సెస్ థామస్‌లో సుప్రీం కోర్టు మరొక అబ్జర్వేషన్ కూడా ఇచ్చింది.

"The Court observes:–Its benefits (reservations) by and large are snatched away by the top cream layer of the backward Castes and classes." I am repeating The Court observed that its benefits by and

large are snached away by the top cream layer of the backward castes and classes. Thus keeping the weakest among the weak always weak and allowing the fortunate layer to consume the whole cake" ఆ తరువాత ఈ రిజర్వేషనులు ఎంత శాతం ఉండాలి ఏవిధంగా వర్తించాలి అని పరిగణనలోకి తీసుకోవడం జరిగినప్పుడు- న్యాయమూర్తి జస్టిస్ ఫజలాలి కేరళ వర్సెస్ థామస్ కేస్‌లో చెలిబుచ్చిన అభిప్రాయాలు చాలా హేతుబద్ధంగా ఉన్నాయి—

" As to what would be the suitable reservation within the permissible limits will depend upon the facts and circumstances of each case and no hard and fast rule can be laid nor can this matter be reduced to a mathematical formula so as to be adhered to in all cases. Decided cases of this Court have no doubt laid down that the percentage of reservation should not exceed 50%. As I read the authorities, this is a rule however of caution and does not exhaust all categories Suppose for instance a State has large number of backward classes of citizens which constitute 80% of the population and the Government in order to give them proper representation reserves 80% of the jobs for them, can it be said that the percentage of reservation is bad and violates the permissible limit under clause (4) of Art. 16? The answer must necessarily be in the negative. The dominant objective of this provisions to take steps to make inadequate representation adequate " ఎవరైతే ఈవాడు సమంజసం కాదనుకుంటున్నారో వారిని సమంజసం చేయాలన్నదే ఈ పరిశీలన అని కూడా వారు నిర్దిష్టంగా చెప్పడం జరిగింది. కాబట్టి ఇది కేవలం మనం ఆలోచిస్తే, ఏవిధంగా ఆచరణలో పెట్టాలి ఎవిధంగా నిర్ణయాలు తీసుకోవాలి అని ఆలోచించినప్పుడు, ఎవరైతే వెనుకబడి ఉన్నారో వారికి పరిపూర్ణమైనటువంటి అభివృద్ధి కార్యక్రమాలు అందించడం ప్రభుత్వానికి సరైన మార్గంగా గుర్తించడం జరిగిందని సవినయంగా మనవి చేస్తున్నాను. ఈ విషయంలో ఎంతోమంది విద్యార్థులు వారికి ఉన్న అవకాశాలు, వారికి ఉన్న ప్రవేశాలు పోతున్నాయని బాధపడినప్పుడు, వారి బాధ వ్యక్తం చేసినప్పుడు, అందుకే ప్రత్యేకంగా అదనంగా నాట్ హండర్డ్, నాట్ హండర్డ్ అండ్‌ట్వంటీ, హండర్డ్ ప్లస్ ట్వంటీ – ఉన్న హండర్డ్ సీట్లకు ట్వంటీ ఎడిషనల్ సీట్స్ కల్పించడం జరిగింది తప్ప 120 సీట్లుగా మాత్రం భావించ వద్దు. They are separately reserved for the students of merit irrespective of their caste and creed. ఏదైనా సరే మనం విజ్ఞానాన్ని గుర్తించాలి. కేవలం వెనుకబడిన తరగతుల్నే, వెనుకబడినతనాన్నే ఉద్ధరిస్తే మన సమాజం ముందుకు పోవాలి. సాంకేతిక పరమైన శాస్త్ర విజ్ఞానంతో మన దేశం అభివృద్ధి చెందాలనేటువంటి కార్యక్రమం, అటువంటి అభ్యుదయ భావం, అటువంటి సంచలనాత్మకమైన ఉద్దేశంతో; కుంటుపడుతుందేమోనన్న భావంతో, అర్హతను గుర్తించాలనే ప్రభుత్వ

విధానానికి ప్రాతిపదికగా ఈ నిర్ణయం తీసుకోవడం జరిగింది గానీ ప్రత్యేకంగా మరొక పద్ధతితో కాదని మనవిచేస్తున్నాను. దీని విషయంలో కొందరు గౌరవ సభ్యులు వారి వారి అభిప్రాయాలు చెప్పారు. వెనుకబడిన వర్గాలకు నిర్వచనం ఏమిటని, ఆర్థికంగా బలహీనంగా ఉన్నారు, వారి సంగతి ఏమిటీ అని అన్నారు. స్కాలర్‌షిప్స్ విషయం ముఖ్యంగా రాజేశ్వరరావుగారు చెప్పడం జరిగింది. దాని విషయంలో వారికి సవినయంగా మనవి చేస్తున్నాను. ఈనాడు రూ. 8600 ఉన్న స్కాలర్‌షిప్‌కు ఆర్థిక స్తోమత ఈనాడు రూ. 2,000 లకు పెంచడం జరిగింది. దానివల్ల ఈ స్కాలర్‌షిప్స్ వారికి సంక్రమింపజేయడంవల్ల ఇంకా ఎక్కువ మంది ఈ ఫలితాన్ని పొందడానికి ఎవరైతే ఆర్థికంగా వెనుకబడి ఉన్నారో వారికి ప్రభుత్వపరంగా ఇచ్చే ఈ సహాయం పొందే అవకాశం ఉంటుంది. ఇదివరకు రూ. 1 కోటి 75 లక్షలు ప్రభుత్వం కేటాయించిన మొత్తాన్ని ఈరోజు రూ. 4 కోట్లకు మార్చి ఇంకా సంక్షేమ కార్యక్రమాలు వారికి పెంచడం జరిగింది. మధ్యదళారీలు దోపిడీలు అన్నారు. సమాజంలో ఆశించిన ఫలితం ఎవరికి దక్కాలో వారికి దక్కక, మధ్యదళారీలు పొట్టన పెట్టుకుంటున్నారు. సమాజం ఈ విధంగానే కుంచించబడి, కృంగబడి ఈనాడు బాధలతో సతమతం అవుతున్నదని మనవి చేస్తున్నాను. వారి విధానానికి పూర్తిగా నా అంగీకారం వ్యక్తం చేస్తున్నాను. వెనుకబడిన వర్గాలకు ఈ విధమైనటువంటి మార్గం శాశ్వతి చికిత్స మాత్రం కాదన్నారు. కానీ ఇదే శాశ్వత చికిత్స అని నా అభిప్రాయం. ఎందుకంటే ఎవరు వెనుకబడి ఉన్నారో వారి వెనుకబడినతనాన్ని ముందు పైకి తీసినప్పుడు, వారికి సరైన సహకారం అందించి, మనతో సమానంగా వారిని నిలబెట్టినప్పుడు నిజమైనటువంటి ఒక సమాజం ఆవిర్భవిస్తుంది గానీ కేవలం వారిని అట్టడుగున ఉన్నవారిని అక్కడే వుంచి కేవలం మరొక విధంగా చేస్తే మాత్రం పరిష్కారం కాదని మనవి చేస్తున్నాను. కాబట్టే ఈనాడు రూ. 12 వేలకు పరిమితి పెట్టడం జరిగింది. రూ. 12 వేలకు లోపు ఉన్న వారు ఈనాడు వెనుకబడిన తరగతులలో 95 శాతం ఉన్నారని మనవి చేస్తున్నాను. అంటే యిదివరకు ఉన్నటువంటి రిజర్వేషన్ 25 పర్సంటులో కేవలం ఒక 5 పర్సంటు వారే అనుభవిస్తూ, యీ సమాజానికి సరియైనటువంటి న్యాయం అందచేయడం లేదన్నది సుస్పష్టమైన ప్రభుత్వం యొక్క అవగాహనగా వారికి నేను సవినయంగా మనవిచేస్తున్నాను. ఇకపోతే గౌరవ సభ్యులు కుడిపూడి ప్రభాకరరావుగారు డబ్బు గురించి-ఆర్థికంగా కేవలం మీరు అమలు చేస్తామని అంటున్నారా? అని అడిగినారు. వెనుకబడిన తరగతుల వల్ల యే విధమైన ఆర్థిక విధానం ప్రభుత్వం వహిస్తున్నదంటే యిప్పటికి సాలుకు రూ. 220 కోట్లు ఖర్చు పెట్టడం జరుగుతోంది. హాస్టల్ సౌకర్యాలకు కాని స్కాలర్‌షిప్‌లకు కాని యిత్యాది సంక్షేమ కార్యక్రమాలకు రూ. 95 కోట్ల రూపాయలు— ఆ తర్వాత ప్రత్యేకంగా కిలో బియ్యం రూ. 2 లకు, యివ్వడం దీనిని కేవలం కుల, మత, వర్ణ, వర్గ భేదం లేకుండా యెక్కడయితే వేదతనం ఉందో ఆ వేదరికాన్ని నిర్మూలించవేయడానికి సమగ్రమైనటువంటి, సృజనాత్మకమైనటువంటి ప్రభుత్వ

12-30 p.m.

విధానం. రూ. 2 లకు కిలో బియ్యం పేదలకు ఇవ్వడం ద్వారా వెనుకబడిన వర్గాలకు ఎంతో మేలు చేకూర్చాలని ప్రభుత్వం కార్యక్రమాలను అందించడానికి ప్రయత్నిస్తున్నారు. దీనికి సుమారు రూ. 120 కోట్లు వరకు ఖర్చు అవుతుంది. మొత్తం కలిపితే సుమారు రూ 220 కోట్లు యీ నాడు ప్రభుత్వం వెనుకబడిన తరగతుల సంక్షేమానికి ఖర్చు పెడుతోంది. ఖర్చు అనే మాటలు వాడను. ఇది మన ధర్మం. ఎవరయితే వెనుకబడిన వారున్నారో వారికి యే విధమైన సంక్షేమం అందించినా సామాజికపరమైనటువంటి న్యాయం వారికి చూపించి ఎంతో అభివృద్ధి చేయడమే మన ధ్యేయం. టంకా గారు చెప్పినట్లుగా ప్రూఫ్‌లో వ్యవస్థగా, చనిపోయిన వర్గాల వారికి చెందిన రాష్ట్రంగా మాత్రం ఉండకూడదు. ఎవరయితే యీ నాడు ఎంతో పేదవారై స్వతంత్రంకు సరియైన నిర్వచనం యివ్వలేక, బ్రతుకు బ్రతుకలేక అటు చావలేక బ్రతుకుతున్నారో అటువంటి మాత బాధితులకు యీ కార్యక్రమాన్ని అందించడమే ప్రభుత్వ ధ్యేయం. కాబట్టి యీ విధమైన సంక్షేమ కార్యక్రమము యెక్కడ వేగవంతం ఉందో, యెవరయితే నిజమైన పేదవారో వారందరికీ అందించడం జరిగిందని నేను సభ్యులకు మనవిచేస్తున్నాను. గౌరవనీయులైన మస్కతీగారు మనవి చేసినారు.

ڈاکٹر وزارت رسول خان :۔ اردو میں بولیئے ۔

سری این ۔ ٹی ۔ راما راؤ :۔ اردو میں بول سکتا ہوں ۔

مذہب نہیں سکھاتا آپس میں بیر رکھنا

ہندی ہیں ہم وطن ہے ہندوستاں ہمارا

We are belonging to the same country. మతం యెప్పుడు దేశాన్ని ప్రభోదించదు. మతం కేవలం ఐకమత్యాన్ని ప్రభోదిస్తుందనే భావన యిది కాబట్టి ముసిం సోదరుల పట్ల మాకు బాగా ప్రేమ, వాత్సల్యం, అనురాగం ఉంది. కాబట్టి యీ నాడు మండలి కమీషను వారు సూచించిన ప్రకారం ముస్లింలు అంటే కేవలం ఒకప్పుడు సుల్తాన్‌లు, జాగీర్లు. వారంతా విద్యా రంగంలో అభివృద్ధిచెందినటువంటి కులాలుగా నిర్వచించబడుతూంటూ వచ్చినారు. కాని యీ నాడు ముర్‌శీధర్ కమీషన్ రిపోర్టులో ప్రత్యేకంగా ఖురేషీ, దూదేకుల, మెహతర్ అనే వారు కేవలం ముస్లింలు అయినప్పటికీ కూడా వారు వృత్తి రీత్యా ఆర్థికపరంగా వెనుకపడినారు, సంస్కారపరంగా వెనుకపడ్డారు అని ఆ మూడు తెగలవారిని కూడా వెనుకబడిన తరగతులలో చేర్చడం జరిగిందని వారికి సవినయంగా మనవి చేస్తున్నాను. తర్వాత గౌరవనీయ సభ్యులయిన అమరనాథరెడ్డి గారు చెప్పిన పాయింట్స్‌లో యీ నాడు శాంతిభద్రతలు లోపించడం జరుగుతోందని అన్నారు. అది యెప్పటికీ జరగదని వారికి ప్రభుత్వపరంగా హామీ యిస్తున్నాను. శాంతిభద్రతలు అంటే అలజడులు మామూలుగా జరుగుతూ ఉంటాయి. ఏ మంచి పని చేయడానికి అయినా యెన్నో అవరోధాలు సమాజంలో వస్తూనే ఉంటాయి. ఏ మాత్రం భయపడడం జరగదని ప్రభుత్వం మీకు హామీ

యిస్తున్నది. ఏ విధమైన అలసిడులకు దారితీయని విధానంతో శాంతి భద్రతలు పరిరక్షించడానికి యీ నాడు ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలపై యీ నాడు కోర్టులు స్టే యిచ్చినప్పటికి కూడా దీనిని అపీల్ చేసి పూర్తిగా యే చిత్తశుద్ధితో, యే శాసనం చేసినామో, యే నిర్ణయం చేసినామో దానినిపూర్తిగా అమలుపరచడానికి ప్రభుత్వం. అంకితమైన భావంలో కృషిచేస్తుందని వారికి సవినయంగా మనవిచేస్తున్నాను. ఇది ఒకరి కోసం కాదు. ప్రజాస్వామ్యంలో ప్రజలు ఇచ్చిన బాధ్యత నా మేధస్సులో స్పందించిన ప్రజాభ్యుదయ సంకేతము. సంమమ లో వంచించబడి ఖర్మ సిద్ధాంత తో తమ ఆవేదనను పిట్టకుంటూ విధివంచితులై, భాదాగ్రస్తులై వెనకబడినవారుగా యుగయుగాలుగా తరతరాలుగా విస్మరించబడిన ఆదగా పడ్డ తమ్ముళ్లకు, చెల్లెళ్ళకు విమోచన కలిగించాలన్నదే నా తాపత్రయం సాధకుడ్ని నేను. ఇది నా సాధనం. వేపవారి పెంపుకే యీ జీవితం అంకితం పునరంకితం. ప్రజలు యిచ్చిన గౌరవానికి, ఉంచిన విశ్వాసానికి అనుగుణంగా సమసమాజోద్ధరణ చేయాలనేదే నా వ్యూహ, నా వూహ. సమాన హక్కులు, సమాన అవకాశాలు సమాజ లో సర్వులకు అన్ని వర్గాలకు సంప్రాప్తింప చేయాలనే ప్రభుత్వ సంకల్పం. కర్మిష్టి నేను, కర్మ నాది. ఫలితం మీరిచ్చే సహకారం.

కర్మణ్యే వ్యాధికారస్తే
మాఫలేషు కదాచనా ।
మా కర్మ ఫలహేతుర్భూర్మా
తే సంగోస్త్వ కర్మణి
సహనా వవతు
సహనౌభునక్తు
సహవీర్యం కరవావహై
తేజస్వినావధీతమస్తు
మమద్విషావహై
ఓం శాంతి : శాంతి : శాంతి :

ANNOUNCEMENT

re: Statistics for the Meeting of the Fifth Session from 14th July to 1st August, 1986

Mr. Speaker:—

1. No. of days for which the Assembly sat .. 15
2. No. of hours for which the Assembly worked .. 101 hrs, 10 Mts.

3.	No. of Starred Questions answered orally ..	98
4.	No. of Short Notice Questions answered ..	17
5.	No. of Supplementaries ..	605
6.	No. of answers to Unstarred Questions placed on the Table of the House (Printed List) ..	200
7.	No. of answers to Starred Questions placed on the Table of the House on 31-7-1986 ..	50
8.	No. of answers to Unstarred Questions placed on the Table of the House on 31-7-1986 ..	82
9.	No. of Notices under Rule 304 and statements made by the Ministers ..	20
10.	No. of Call Attention Notices admitted and statements made by the Ministers ..	15
11.	No. of speeches made by the Members ..	345
12.	No. of speeches made by the Ministers ..	25
13.	No. of Bills introduced ..	19
14.	No. of Bills passed ..	17
15.	No. of Bills withdrawn ..	1

Party Position as on 1-8-1986:

Telugu Desham Party ..	201
Indian National Congress(I) ..	50
Communist Party of India ..	11
Communist Party of India (Marxists) ..	11
Bharatiya Janata Party ..	8
Janata Party ..	3
Majlis Ittehadul Muslameen ..	4
Marxist Communist Party of India ..	1
Independents (including one nominated) ..	5
Election of one T. D. P. Member is pending in the Court	
Total ..	295

శ్రీ ఎన్. అమరనాథరెడ్డి :— అధ్యక్షా, కాంగ్రెసు ఐ కాదు. అది భారత జాతీయ కాంగ్రెసు ; Our party is Indian National Congress; but not Indian National Congress (I), as you read out.

Mr. Speaker:— Alright. Let one letter be addressed to me to that effect.

DISCUSSION ON MUKALIDHAR RAO COMMISSION REPORT ON BACKWARD CLASSES

శ్రీ సిహెచ్. విద్యాసాగర్‌రావు :— ఇప్పుడు సూపర్ న్యూమరీ 20 పర్సంటు సీట్స్ యిదయితే క్రియేట్ చేసినారో దానికి ముఖ్యమంత్రిగారిని కోరేదేమిటంటే అందులో ఎకనామికల్లీ బేక్‌వర్డ్ అనేది యెక్కడా రాలేదు, కనుక దయచేసి ఇందులో కనామికల్లీ బి. సి. కి యీ 20 సీట్స్‌లో 10 సీట్స్ కేటాయిస్తే న్యాయం చేసినట్టుంటుందని మనవిచేస్తున్నాను.

Mr. Speaker:—Let us see.

ముఖ్యమంత్రిగారు చెప్పడం జరిగింది.

శ్రీ సిహెచ్. విద్యాసాగర రావు:—ముఖ్యమంత్రిగారు మా పార్టీ తరఫున చేసిన సూచనలకు సమాధానం యివ్వలేదు.

Mr. Speaker:— The Chief Minister has already informed the House, in detail.

శ్రీ సిహెచ్. విద్యాసాగర రావు:— 20 సీట్స్‌లో ఎకనామికల్లీ బి. సి.కి 10 సీట్స్ పెట్టమనండి. మా పార్టీ నుంచి అడిగినాము. కాని మమ్ములను ఏం శాంతిశాంతితో శాంతిపరిస్తే యెట్లా? మా క్లారిఫికేషన్‌కు సమాధానము రావాలి.

మిస్టర్ స్పీకర్ :— ముఖ్యమంత్రిగారు చెప్పడం జరిగింది.

శ్రీ ఎన్. టి. రామారావు :— అధ్యక్షా, యీ 20 పర్సంటులో ఎకనామికల్లీ బేక్‌వర్డ్ కనుక ఉంటే వారికి యెట్లాగూ స్కాలర్‌షిప్స్ వర్తించవ చేయబడతాయి. కాబట్టి ఆ విధంగా వారికి ప్రోత్సాహము యివ్వడము జరుగుతుంది.

Mohd. Mukarramuddin (Charminar):—The backward classes identified by the Muralidhar Rao Commission are accepted by the Government. The names given are based on the occupations they pursue. There are other religions people also who are pursuing some occupations. Will the Government grant some concessions to them ? Will they treat them as Backward Classes? For example. there are Fakirs, whose occupation is begging. There are certain tribals and they pursue some occupations. What about them ?

ڈاکٹر وزارت رسول خان :— صبح سے ہم کہہ رہے ہیں لیکن ہمارے سوالات کا کوئی جواب نہیں دے رہے ہیں -

مسٹر اسپیکر :— آپ کو شفی بخش جواب ملیگا - وزارت رسول خان صاحب آج آپ بہت زور سے کہہ رہے ہیں ایسا ۱۰ دن سے نہیں بول رہے تھے -

شری ابراہیم بن عبدات مستقلی :— سری گذارش صرف یہ ہے کہ ابھی چیف منسٹر صاحب نے جاگیر دار اور منصبدار کا ذکر کیا ہے یہ ٹھیک نہیں ہے - ہر پیشہ کرنے والا مسلمان بھی ہے - قصاب کو پہلے ہی بی - سی میں شامل کیا گیا تھا - کمیٹی نے مسلمانوں کے معاشی حالات اور انکے پیشہ کو نہیں دیکھا - کم سے کم آس کی فائنڈ نیشنل کمیشن کی رپورٹ کو دیکھنا تھا -

مسٹر اسپیکر :— آپ کا مطلب ہے کہ معاشی اعتبار سے دیکھنا تھا -

شری ابراهیم بن عبدات مستقلی :— اس وقت سب سے کمزور رکشا چلانے والا ہے جو جانور کی طرح محنت کرتا ہے ہم سے کم انکے لئے کوئی گنجائش رکھنا ہے -

(శ్రీ ఎ. నరేంద్ర :— మురళీధర రావు కమీషను రిపోర్టులో 9 కమ్యూనిటీస్ను చేర్చమన్నారు. ప్రభుత్వము తీసుకున్న నిర్ణయములో 44 కమ్యూనిటీస్ను చేర్చినారు. ఏ బేసిస్ మీద 44 కమ్యూనిటీస్ను చేర్చినారు ? 1240-p.m.

Mr. Speaker :—This is not the Question Hour you can ask supplementaries. మీరు చెప్పిన పాయింటు క్లారిఫై చేస్తూనే ఉన్నారు...

(శ్రీ ఎ. నరేంద్ర :—చాలా సంతోషం. చాలా భావగర్భితమైన ఉపన్యాసములో అన్ని విషయాలు సభముందుంచారు. మండల కమీషను రిపోర్టులో వన్ ఆర్ టు పర్సెంట్ ఏస్పెక్టు తీసుకుని మీరు ప్రకటించారు. మిగతా ఏస్పెక్ట్స్ను గురించి మీరు ఏమీ చెప్పలేదు. వాటి గురించి మీరు ఏమి చేయబోతున్నారో చెప్పండి.....

మిస్టర్ స్పీకర్ :—చాలా క్లియరుగా స్పష్టముగా చెప్పారు.

(శ్రీ ఏ. నరేంద్ర :—రిజర్వేషను భాగము తీసుకున్నారు. మిగతా భాగాన్ని ఏమి చేయబోతున్నారు ?

Mr. Speaker :— Accepted portion only, the Government will spell out. మురళీధరరావు కమీషను రిపోర్టు పెట్టడం వాంట్లో ఆమాదయోగ్యమైనవి పెట్టడం జరిగింది.

(శ్రీ ఏ. నరేంద్ర :—ఖిన్నంగా ఫిషర్ మెన్స్ విషయంలో జరిగింది. ఈ సభలోనే వారికి చాలా అన్యాయం జరిగిందని కూడా చెప్పడం జరిగింది.....

(శ్రీ యస్. రాఘవరెడ్డి :—అందరికి ముఖ్యమంత్రి గారు చాలా వివరంగా చెప్పారు. అట్టడుగున ఉన్న వారికి స్కాలర్ షిప్స్ అంటున్నారు, వీళ్ళకు సీట్సు అని చెబుతున్నారు. స్కాలర్ షిప్స్, సీట్సు అందరికి యివ్వండి. 20 పర్సంటు సీట్సులో 10 పర్సంటు సీట్సు ఎకనమికల్లీ బ్యాక్ వర్డ్ వారికికూడా యివ్వండి. వారు వీరు అనేది లేకుండా ఇవలపినటువంటివన్నీ చేస్తామని

కులాలతో సమిష్టం లేకుండా ఈ దరిద్రం దూరం చేయడానికి చర్యలు తీసుకుంటామని చెబుతున్నారు. సుప్రీంకోర్టు చెప్పింది వారు చదివి వినిపించారు. దాని ప్రతిపదిక మీద చేయవచ్చు.

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు:—ముఖ్యమంత్రి గారు తమ గంభీర ఉపన్యాసములో చెబుతూ రిజర్వేషన్లు ఒక్కటే శాశ్వత పరిష్కారము కాదు రిజర్వేషన్లే శాశ్వత పరిష్కార మార్గము అవుతుందని అనుకోను అని చెప్పారు. మండల కమీషను గాని, అనంతరామన్ కమీషను గాని మరే యితర కమీషను గాని వారు ఆర్థిక సంస్కరణల విషయంలో బడుగు వర్గాల వారికి ఉద్యోగ వసతులు కల్పించాలని, వృత్తిపరమైన వారికి వృత్తిపరమైన సౌకర్యాలు కల్పించాలని, వ్యవసాయ కార్మికులకు వ్యవసాయ సౌకర్యాలు కల్పించాలని, పారిశ్రామిక కార్మికులకు పారిశ్రామికాభివృద్ధి ద్వారా తోడ్పడాలని వారి రిపోర్టులో చెప్పినారు. మీరు అది కేవలం మౌఖికమైన పరిష్కారమార్గమన్నారు. అది శాశ్వతమైన పరిష్కారానికి దోహదకారి అన్నారు, దానిని మేము ఒప్పుకోలేదు, దానిని మేము అంగీకరించడం లేదు అన్నారు; అన్ని కమీషను రిపోర్టులో చెప్పినా కూడా శాశ్వత మార్గము లేకుండా పోతున్నది, దీని గురించి ముఖ్యమంత్రిగారు స్పష్టముగా చెప్పవలసిందిగా కోరుతున్నాను. 20 పర్సంటు సీట్లులో రిజర్వేషను కులాలు కాకుండా మిగతా ఉన్నవారిలో ఆర్థికంగా వెనుకబడిన తరగతుల వారికి 10 పర్సంటు రిజర్వేషను యిచ్చినట్లయితే చాలా ఉచితంగా ఉంటుంది.

శ్రీ డి. శ్రీపాదరావు:—రిజర్వేషన్ల విషయంలో కులాంతర వివాహం చేసుకున్న వారికి రిజర్వేషను ఉంచుతారా? మీరే కులమత బేధాలు పోవాలి అని అంటున్నారు. అటువంటి వారికి రిజర్వేషను పాటిస్తారా? హాస్టల్సులో సీట్సు తక్కువగా ఉండడంవలన శాసనసభ్యులమైన మమ్ములను వారు చాలా యిబ్బంది పెట్టడం జరుగుతున్నది. కాబట్టి 80 పర్సంటు సీట్సు పెంచుతారా? తురక కాపీలు అనేవారు ఎక్కువగా కరీంనగర్ జిల్లాలో వారు బండ కొట్టుకుని బ్రతుకుతారు, ఒక్కచోటనే ఉండరు, వారు ఊరూరు తిరుగుతూ ఉంటారు. వారికి బి. సీలతో స్థానము కల్పించాలని కోరుతున్నాను. అభ్యుదయవాదులము అని అనుకుంటున్నప్పుడు—స్థానిక సంస్థలలో 12,000 రూపాయల ఇన్‌కం లోబడి ఉన్న బి. సీ.లకు సీట్సు కేటాయించే ఆలోచన ఉందా?

శ్రీ యన్. టి. రామారావు:—గౌరవనీయులైన మెంబర్స్ సభ్యులు సూచించిన సూచనలు పరిశీలించడం ప్రత్యేకంగా జరుగుతుంది. గౌరవనీయులైన రాజేశ్వరరావు చెప్పిన విషయాలలో—రిజర్వేషను మార్గమే కాదు అని అన్నారని చెప్పారు. అది ఒక విధమైన మార్గము. భూమి లేని నిరుపేదలకు భూవసతి కల్పించాలనేది ఒక్కటి. ప్రభుత్వం మాగాణి సమారాధన సంతర్పణలు

జరుపుతున్నది. భూసంస్కరణ విషయంలో [illegible] వారికి భూమి కల్పించేందుకు తీవ్రంగా ఆలోచిస్తున్నదని గౌరవనీయులైన సభ్యులకు మనవి చేస్తున్నాను. ప్రాధమికంగా చేయగలిగేది చేయగలిగినంత చేసినామని గౌరవ సభ్యుల అభిప్రాయాలతో నేను ఏకీభవిస్తున్నాను. గౌరవనీయులైన రాఘవరెడ్డిగారు 20 పర్సంటులో ఎకనమిక్లీ బ్యాక్వర్డనెస్ వారికి 10 పర్సంటు కేటాయించే విషయం ఆలోచించమన్నారు. వారి సూచనను న్యాయబద్ధంగాను, సహేతుబద్ధంగాను ఆలోచిస్తామని మనవిచేసినాను.

12-50 p m

Mr. Speaker :—The House now stands adjourned sine die with the consent of the House

(The House, then adjourned sine die with the consent of the House.)

——: (o) :——

Vol. XI

No. 1

31st July, 1986.

(Thursday)

9 Sravan, 1908 S.E.

THE ANDHRA PRADESH
Legislative Assembly Debates
OFFICIAL REPORT

CONTENTS

PAGES

Statement by the Chief Minister :

re : Further Decision on Muralidhar Rao Commission Report. .. 1

Announcement :

re : Placing of Answers to Starred and Unstarred Questions on the Table of the House. ... 3

re : Members elected to the Divisional Railway Users' Consultative Committees. .. 4

Business of the House. .. 5

Ruling on the Notice of Adjournment Motion :

re : Certain remarks alleged to have been made by the Chief Minister in a Public Meeting at Kurnool. (Disallowed) .. 5

Business of the House. ... 8

Matters Under Rule 304 :

re : Cutting down of Mango growers of Ankepula Village of Khanesam rural Mandal and the inaction of Police thereon. ... 11

re : Irregularities in S.I.E.T. ... 15

Papers Laid on the Table. ... 26

Business of the House. ... 26

[Contd. on 3rd Cover.

Printed by the Director of Printing, Government of Andhra Pradesh
at Legislative Assembly Press, Hyderabad.
1987

THE

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

PRINCIPAL OFFICERS

Speaker :	..	Sri G. Narayana Rao.
Deputy Speaker :	..	Sri A.V. Satyanarayana Raju.
Panel of Chairmen :	..	1. Sri C. Butchiah Chowdary.
		2. Sri C. Ananda Rao
		3. Sri K. Yerran Naidu.
		4. Sri M. Rajaiah.
		5. Sri P. Ramachandra Reddy.
		6. Sri R. Ravindranath Reddy.
Secretary :	..	Sri E. Sadasiva Reddy.
Deputy Secretaries :	..	1. Sri A.V.G. Krishna Murthy.
		2. Sri C. Venkatesan.
		3. Sri N. Pattabhirama Rao.
Assistant Secretaries :	..	1. Sri P. Satyanarayana Sastry.
		2. Sri P.V.K.L.N.V. Raghava Sarma
		3. Sri V. V. Subrahmanyam.
		4. Sri K.R. Gopal.
		5. Sri T. Muralidhara Rao.
		6. Sri V .V. Bhaskara Rao.
		7. Sri S. Suryanarayana Murthy.
		8. Sri B.K. Rama Rao.
		9. Smt. G. Sumitra Bai.
		10. Sri A. Iswara Sastry.
Chief Reporter :	..	Smt. M.V.S. Jayalakshmi.

CONTENTS —(Contd.)

PAGES

Government Bills :

The Andhra Pradesh Gram Panchayats (Third Amendment) Bill, 1986. (Passed) .. 27

The Andhra Pradesh Urban Areas (Development) Amendment Bill, 1986. (Passed) .. 38

Business of the House. .. 54

Government Bill :

The Andhra Pradesh Municipal Laws (Amendment) Bill, 1986. —(Passed) .. 54

Business of the House. .. 171

Vol. XI
Book – 2

31st July, 1986
Thursday
9 Sravan, 1908 S. E.

THE ANDHRA PRADESH

LegislatiVe Assembly Debates

OFFICIAL REPORT

CONTENTS

PAGES

1. Announcement 251

Re. Placing of Answers to Starred and Unstarred Questions on the Teble of the House

2. Written Answers to Starred Questions 252

3. Written Answers to Unstarred Questions 296

Printed by The Director of Printing, Government of Andhra Pradesh Hyderabad at Navayugam Power Press for M/s The Nellore Printer's Association, Nellore.

THE
ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

PRINCIPAL OFFICERS

Speaker	Sri G. Narayana Rao
Deputy Speaker	Sri A. V. Suryanarayana Raju
Panel of Chairman	Sri H. B. Narse Gowd
	Sri C. Ananda Rao
	Smt A. Bhanumathi
	Sri K. Vivekananda
	Sri Shivrao Shetkar
	Sri Ch. Vittal Reddy
Secretary	Sri E. Sadasiva Reddy
Deputy Secretaries	1. A. V. G. Krishna Murthy
	2. Sri C. Venkatesan
	3. Sri N. Pattabhi Rama Rao
Assistant Secretaries	1. Sri P. Satyanarayana Sastry
	2. Sri P. V. K.L. N. Raghava Sarma
	3. Sri V. V. Subrahmanyam
	4. Sri K. R. Gopal
	5. Sri T. Muralidhara Rao
	6. Sri V. V. Bhaskara Rao
	7. Sri S. Suryanarayana Murthy
	8. Sri B. K. Rama Rao
	9. Smt G. Sumitra Bai
	10. Sri A. Iswara Sastry
Chief reporter	Smt M. V. S. Jayalakshmi

THE

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

OFFICIAL REPORT

Fourteenth Day of the Fifth Session of the
Andhra Pradesh Legislative Assembly

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Thursday, the 31st July, 1986.

The House met at Half-past Eight of the Clock.

(Mr. SPEAKER IN THE CHAIR)

STATEMENT BY THE CHIEF MINISTER

re: Further Decision on Muralidhar Rao Commission Report.

ముఖ్యమంత్రి (శ్రీ ఎన్. టి. రామారావు):— అధ్యక్ష ఈ నాడు సాయంకాలం మురళీధరరావు కమిషన్ వారు అందించిన నివేదికపై ప్రభుత్వ పరంగా తీసుకొన్న నిర్ణయాలను చర్చించే ముందు తమద్వారా గౌరవ సభ్యులకు మరొక ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యక్తంచేసే, ఇది కూడా వారు దృష్టిలో ఉంచుకొని, చర్చించడానికి వీ వుతుందనే ఉద్దేశంతో ఈనాడు ముదుగా ఈ ప్రకటన చేయ ం జరుగుతున్నది.

అలహీనవర్గాల రిజర్వేషన్ల పెంపుదల ప్రకటనవల్ల ఒక ప్రక్క విస్తృతంగా హర్షం వ్యక్తమవుతున్నప్పటికి మరో ప్రక్క సత్సంకల్పంతో తీసుకొన్న ఈ చర్య పెడ్యూలు జాతులు, పెడ్యూలు తెగలు, వెనుకబడిన తరగతులకు చెందని ప్రతిభావంతులైన యువతీయువకుల విద్యావకాశాలను దెబ్బ తీస్తుందేమోననే అనుమానం, భయాందోళనలు కూడా వెల్లడి అవుతున్నాయి.

ఈ సమస్యను గురించి అత్యంత శ్రద్ధతో, నిండు మనసుతో సుదీర్ఘంగా ఆలోచించాను. ఈ అంశాన్ని గురించి శాసనసభలోని వివిధ పక్షాల నాయకులతో ప్రయోజనకరమైన చర్చలు జరిపాను.

---

* An asterisk before the name indicates confirmation by the Member.

విద్యా సముపార్జనాభిలాషులే కానివ్వండి, వృత్తి విద్యాన్వేషణపరులే కానివ్వండి ప్రతిభావంతులైన విద్యార్థులందరికీ మన విద్యా సంస్థల ద్వారాలు తెరిచి వుండాలనే ప్రభుత్వ విధానాన్ని ఈ సందర్భంగా పునరుద్ఘాటిస్తున్నాను. ప్రతిభాశాలియైన ఏ ఒక్క విద్యార్థికి, విద్యార్థినికి మన విద్యా సంస్థల్లో ప్రవేశం నిరాకరించే పరిస్థితి వుండరాదు. అందుచేత సాంకేతిక, వృత్తి విద్యా సంస్థలతో సహా ప్రస్తుత విద్యా సంస్థల్లో ఇంటర్ మీడియట్, అండర్ గ్రాడ్యుయేట్, పోస్టు గ్రాడ్యుయేట్ కోర్సులలో ఇప్పుడున్న సీట్ల సంఖ్యను 20 శాతం పెంచాలని ప్రభుత్వం నిర్ణయించింది. అభ్యర్థి కుల మతాలతో నిమిత్తం లేకుండా కేవలం ప్రతిభయే ప్రాతిపదికగా ఈ సీట్లు లభిస్తాయి. ఈ ఏర్పాటు పాలనాపరంగా ఆర్థిక పరంగా సాధ్యమని, న్యాయపరంగా సమర్థనీయమని భావిస్తున్నాం.

ఈ అంశాన్ని తరచి చూస్తే, శ్రేయోనిరపణకోసం తరతమ దృక్పథాన్ని చూపవలసి వచ్చినప్పుడు ఆర్థిక స్థితిగతులు అన్నవే సుయోచితమైన, ఆచరణాత్మకమైన, సముచితమైన మార్గదర్శక సూత్రాన్ని అందించగలవని నా దృఢ విశ్వాసం. వసంత కుమార్ కుకర్నాటక ప్రభుత్వానికి మధ్య జరిగిన వాజ్యంలో న్యాయమూర్తి దేశాయ్ "సామాజికపరంగా, విద్యాపరంగా వెనుకబడిన తనానికిగల మూల కారణాన్ని నిర్మూలించి అదే సమయంలో కుల వ్యవస్థను కూలదోసి లౌకికతత్వాన్ని జాతీయ స్థాయిలో పెంపొందించగల ప్రధానమైన మార్గం ఇది ఒక్కటే కాగలదని" అభిప్రాయపడ్డారు.

ఆర్థికంగా వేదలైన వారికి యిచ్చే స్కాలర్ షిప్పులను పొందేందుకు ఇప్పుడున్న రూ. 8,600/- వార్షిక ఆదాయ పరిమితిని రూ. 12,000/-లకు పెంచడానికి నిర్ణయించామని ప్రకటించేందుకు సంతసిస్తున్నాను. దీనితోపాటు ఆర్థికంగా వేదవారైన విద్యార్థులకిచ్చే స్కాలర్ షిప్పుల కోసం బడ్జెటు కేటాయింపును కూడా 1.75 కోట్ల నుండి రూ. 4.00 కోట్లకు పెంచుతున్నామని సవినయంగా తెలియజేస్తున్నాను.

అందరి మనస్సుల్లో ముఖ్యంగా, చైతన్య స్ఫూర్తిని నింపుకొని, ఆధునికత సంతరించుకొని, పురోగతి పథంలో పయనించే మన భారత దేశానికి మూల స్తంభాలైన నా యువసోదర సోదరీమణుల విద్యార్థుల మనస్సుల్లో మొలకెత్తిన భయాందోళనలు, అపోహలు దీనితో తొలగిపోతాయని నేను హృదయ పూర్వకంగా ఆశిస్తున్నాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి (మలక్ పేట):— అధ్యక్ష, దీనిలో కొన్ని విషయాలు విస్తృతంగా చర్చించవలసిన అవసరం ఉంది.

మిస్టర్ స్పీకర్:— సాయంత్రం మాట్లాడండి.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి:— అధ్యక్ష, మాతో చర్చలు జరిపాము అన్నారు. ఎప్పుడు జరిపారు ?

re: Placing of Answers to Starred and Unstarred Questions on the Table of the House.

Mr. Speaker.— This can also be discussed in the evening.

Sri Ch. Rajeswara Rao (Sircilla) :— One clarification Sir. గొద్దిగా సందేహంగా వుంది. ముఖ్యమంత్రిగారికి అభ్యంతరం ఉండదు. చర్చ తరువాత చేస్తాము. ప్రతిపక్ష నాయకులతో ఒక రౌండు అభిప్రాయం అడిగారు. చెప్పవలసిన రీతిలో చెప్పాము. మళ్ళీ చెబుతాము. ఇది ప్రాపెర్ వేరే నడుస్తున్నది. ఇప్పుడున్న సీట్లకంటే 20 శాతం పెంచాలన్నారు. 20 శాతం పెంచబడిన సీట్లు కేవలం ప్రతిభావంతులయిన అమ్మికులాలవారికి, అంటే కులమతాలతో సంబంధం లేకుండా, 20 శాతం పెంచినవి ఓపెన్‌గా ఉంటాయి అన్నారు. సో ఫార్ సో గుడ్. అయితే ఇవి వచ్చే సంవత్సరానికి ఈ సీట్లు టోటల్ పూల్‌లో కలిసిపోతాయి. ప్రతి సంవత్సరం 20 శాతం మీరు సూపర్ న్యూమరరీ అని అదనపు 80 శాతం వీళ్ళకు పెడితే, తప్ప, ఇదివరకు ఉన్న 70 శాతం పోగా మిగతావి ఓపెన్ కాంపిటీషన్‌కు పోగా, మీరు ఇచ్చే 20 శాతం ఇది అదనపు సీట్లు. ప్రతి సంవత్సరం ఇవి అదనపు సీట్లుగానే ఉండాలి, అనేది క్లారిఫై చేయాలి. వారు అలా అనుకొంటున్నారా, లేకపోతే ఈ సంవత్సరానికే 20 శాతం పెంచి వదలి పెడతారా?

(శ్రీ ఎన్. టి. రామారావు :—అధ్యక్షా, ఇది కూడా సిద్ధాంతపరంగా వ్యక్తీకరించబడింది. ప్రతి సంవత్సరం కూడా ఈ విధంగానే ఉంటాయి.

Sri Mohd. Mukarramuddin (Charminar):—Whether the Government propose to increase the number of posts also in view of the reservation?

Mr. Speaker :—That, we will discuss in the evening.

ANNOUNCEMENT

re : Placing of Answers to Starred and Unstarred Questions on the Table of the House

Mr. Speaker :—I am to announce to the House that as per the proviso to Rule 41 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly answers to 56 Starred Questions and 82 Unstarred Questions received from the Government and not iucluded in the list of Questions till 28–7–1986 are placed on the Table of the House. They shall form part of the proceedings of the House.

I am to announce to the House that as there is no time to post the pending Short Notice Questions, I have ordered that they may treated as ordinary Starred questions which would be posted in due course. I have also ordefed that the admitted Notices under Rule 304

and 74 will be sent to the concerned Ministers and Departments of Secretariat for giving replies direct to the Members concerned under intimation to this Department.

re : Members Elected to the Divisional Railway Use s Consultative Committees

I am to announce to the House that the following members were duly elected to the Committees mentioned against their names :

1.	Sri K. Hariswar Reddy.	Divisional Railway Users' Consultative Committee of South Central Railway, Secunderabad (BG)
2.	Sri N. Venkataiah.	Divisional Railway Users Consultative Committee of South Central Railway, Hyderabad (MG.)
3.	Sri P. Venkataratnam.	Divisional Railway Users' Consultative Committee of South Central Railway, Vijayawada.
4.	Sri N. Gadilingappa	Divisional Railway Users' Consultative Committee of South Central Railway, Guntakal.
5.	Sri N. R. Jayadeva Naidu	Divisional Railway Users Consultative Committee of South Central Railway, Hubli.

I am to announce to the House that the following members were duly elected to the Committees mentioned against their names :

1.	Sri A. Chandrasekhar	Zonal Railway Users' Consultative Committee of South Central Railway.
2.	Sri S.V. China Appala Naidu	Zonal Railway Users' Consultative Committee of South Central Railway.

3.	Sri G. Appala Suryanarayana	Divisional Railway Users' Consultative Committee, Waltair-Khurda Road division of South Eastern Railway,
4.	Sri G. Surya Rao	Telephone Advisory Committee for Vijayawada Telephone District.

BUSINESS OF HOUSE

(శ్రీ) పి. వెంకటపతి (సత్తెనపల్లి) :— వ్యవసాయశాఖా మంత్రి తప్పుడు సమాచారం అందజేసినందుకు నేను ఫోర్ సెషన్‌లో ఒక పిల్లివిలేజ్ మోషన్ మూవ్ చేసినాను. నిన్న నే జవాబు ఇస్తామన్నారు.

మిష్టర్ స్పీకర్ :—ఇదివరకు మంత్రిగారు రిపోర్టు గురించి పంపించడం జరిగింది. వచ్చిన తరువాత తక్షణమే చర్య తీసుకొంటాము. ఇదే రోజు దీని గురించి స్టెప్ తీసుకొంటాము. I will dispose it of.

RULING ON THE NOTICE OF ADJOURNMENT MOTION

re : Certain remarks alleged to have been made by the C.M. in a public meeting at the Kurnool

(disallowed)

Sri V. Rambhupal Chowdary (Kurnool) :— Under Rule 63 we gave an Adjournment Motion Sir. 8-40 a. m.

Mr. Speaker :—About the Adjournment Motion which you have given—"For admitting an adjournment motion the main criterion is the motion must have direct or indirect to the conduct or default on the part of the State Government or for having taken some action or failed or omitted to do certain action which was urgently required to be done. This apart, the matter must be raised at the earliest point of time. In this instant case, the motion discloses certain remarks alleged to have been made by the Hon'ble Chief Minister in a public meeting in Kurnool District on 12th July, 1986 which are not substantiated nor can be a ground for stalling regular business of the House. Hence motion is disallowed.

Sri V. Rambhupal Chowdary :—Sir, I have given....

Mr. Speaker :—It is all right. You place it before me. You are aware of the relevent rules.

(శ్రీ కుడిపూడి ప్రభాకరరావు (అనులాపురం) :—వారికి ఒక ఆపర్చునిటి ఇవ్వండి. వారు చెప్పినది సమంజసంగా లేకపోతే అప్పుడు పేరే చూసుకోవచ్చు.

Mr. Speaker :—You are just allowing me to enter into the trap.

Sri Kudupudi Prabhakara Rao :—This is a democratic forum and it is a proper forum.

(Interruptions)

మిష్టర్ స్పీకర్ :—డిప్యూటీ లీడర్ గారున్నారు. వారికి నేను ప్రత్యేక మైన సమాధానం చెప్పవలసిన రూలున్నది. ప్రతి ఒక్కరికి సమాధానం చెప్పవశంలే సమయం సరిపోదు. అడ్జర్న మెంట్ మోషన్‌కు కొన్ని బేసిక్ నారమ్స్ వున్నాయి. The genesis of the adjournment motion was before independence వేరే గవర్న మెంట్‌లో సెన్స్యూర్ చేయడానికి వీలు లేకుండేది కాబట్టి ఇది ఒక వద్ధతిలో వుపయోగించబడింది. ఇప్పుడు ప్రతి విషయం గురించి మనం మొత్తం ప్రొసీజింగ్స్‌ను ఆపి చర్చించడానికి డిఫరెంట్ మోషన్‌ను నా రిస్క్‌కు తీసుకురావడం సమంజసం కాదు.

(శ్రీ ఎం. బాగారెడ్డి (జహీరాబాద్) :—అధ్యక్షా, ఇప్పుడు తమకు రిజక్ట్ చేసే అధికారం వుంది. దానిని మేము క్వశ్చన్ చేయడం లేదు. కానీ మా రిక్వెస్ట్ ఏమంటే మేము చెప్పేది ఒక నిమిషం విని తరువాత రిజక్ట్ చేయండి. మేము చెప్పేదానికి అధికారం లేదంటే ఎలా?

మిష్టర్ స్పీకర్ :—చెప్పేది కాదు బాగారెడ్డిగారు! తమరు అనుభవజ్ఞులు. నేను అదనంగా చెప్పవలసిన అవసరం లేదు. ఎందుకంటే నేను వదయితే డిజ్ అలౌవ్ చేసినానో అదే తమరు కావాలంటున్నారు వారు మాట్లాడిన తరువాత ఇంక మిగిలింది ఏమి?

(శ్రీ వి. రాంభూపాల్ చౌదరి :—మేము ఇచ్చిన నోటీస్ చదవండి. హౌజ్‌కు తెలియకుంటే ఎలా

Mr. Speaker :—I will certainly concede to any reasonable demand.

(శ్రీ ఎం. బాగారెడ్డి :—తమరు నోటీస్ చదవండి. అందులో వున్నవి సభకు తెలియాలి కాబట్టి చదవి వినిపించండి.

Mr. Speaker :—The opposition leader requires me to do that. I am not hesitant to read out. But is it necessary?

Sri M. Baga Reddy :—Please read out the notice given by us.

re: Certain remarks alleged to have been made by the Chief Minister in a Public Meeting at Kurnool (disallowed).

Mr. Speaker :—The Notice is as follows : "That in the recent visit of Hon'ble Chief Minister on the issue of Backward Classes Reservations in a public meeting at Velpanur in Kurnool District on 12th July, 1986 by wearing the sacred dress of Swamy Vivekananda uttered the words పూజ్య బాపూజీ కాలం తరిన తర్వాత పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ, సర్దార్ వల్లభాయి పటేల్, అబ్దుల్ అబుల్ కలాం ఆజాద్, బాబు రాజేంద్రప్రసాద్ ఇలాంటి మహానాయకులు, రాజకీయవేత్తలు కళ్లు మూసిన తర్వాత ఈ స్వాతంత్ర్య ఫలితం కేవలం కాంగ్రెస్ పేరు చెప్పుకొని తమను తాము అమ్ముకొన్నటువంటి ఈ కుర్చీమూతిపిందెల పాలనలో పడింది. మరి దీనిని నివారించాలా ? లేకపోతే మనకు సంక్రమించిన ఈ అధికారాన్ని అల్లులకు, దగాకోరులకు, లుచ్చాలకు అమ్ముకోవాలా ? which are unparliamentary against a National Party. Being a head of the State, the Chief Minister should have maintained the dignity and decorum of his position and atleast he should have given respect to his sacred dress. Meanwhile the Telugu Desam Party Members in Rajya Sabha raised an issue on the words of Prof. K. K. Tewari, Minister of State for Public Enterprises which were uttered in the workers meeting during his previous visit to Andhra Pradesh, whereas the Chief Minister openly in a public meeting uttered the above words. Hence, it is requested to permit to discuss the matter by suspending the present day's business."

(శ్రీ ఎ. నరేంద్ర (హిమాయత్‌నగర్):— అధ్యక్షా, నేను మొన్న ఒక విషయం గురించి అడ్‌జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చాను. ఆ తరువాత తమరు సభలో పోమీ కూడా ఇచ్చారు. 804 క్రింద అడ్మిట్ చేస్తామని. అది కూడా చేయలేదు ఆ విషయం గురించి చర్చకు అనుమతి ఇస్తే బాగుంటుంది. అది కూడా చేయలేదు. ఇది చాలా ఇంపార్టెంట్ ఇష్యూ అయింది.

మిస్టర్ స్పీకర్:—నరేంద్రగారూ ! రెండు 804 క్రింద అడ్మిట్ చేస్తున్నాము. అందరు పార్టీలు కలిసి రెండు రిక్వెస్ట్‌లు ఇచ్చినారు. ఐ విల్ అడ్మిట్ ఇట్. సెషన్స్ వున్నాయి. నాగిరెడ్డిపల్లి విషయం గురించి తరువాత చర్చించుకోవచ్చు అది సబ్ జుడీస్ మాటర్.

(శ్రీ ఎ. నరేంద్ర:—లేదండి. అది సబ్ జుడీస్ కాదు. స్టే కేవలం ఆ ల్యాండ్‌ను వుపయోగం చేయకుండా మాత్రమే వున్నది. కానీ 1975 వ సంవత్సరంలో ముఖ్యమంత్రిగారికి సంబంధించిన ఆ భూమి సీలింగ్‌లో వచ్చిన తరువాత 1977 వ సంవత్సరంలో రెండు సంవత్సరాల తరువాత ఫారు అగ్రిమెంట్‌లోకి ఎంటర్ అయినారు. అది ఇల్లీగల్.

మిస్టర్ స్పీకర్ :—ఆలాంటి పర్సనల్ మాటర్స్ ఇక్కడ రెయిజ్ చేయడానికి వీలు లేదు You can go to a court of law and r ise

శ్రీ ఎ. నరేంద్ర:—నా చెగ్గర ఒక డాక్యుమెంట్ వున్నది

(ఇంటరప్షన్)

మిస్టర్ స్పీకర్ :—ఆ పేపరు నాకు పంపించండి.

(Sri A. Narendra presented the document to Hon'ble Sp eaker)

శ్రీ ఎం. భాగారెడ్డి:—ముఖ్యమంత్రిగారు ఏ భాష వాడినాసరే అది మరల నేను మాట్లాడ దలుచుకోలేదు. ఆ భాష వారికి తగులు వటి స్టాండర్డుకు సరిపోదు. ఏదయినా రాజకీయ విభేదాలున్నప్పుడు దానిని ఎక్స్‌ఛెండ్‌గా మాట్లాడుకొనే దానికి అవకాశం వుటుంది. కాని ఇలాంటి భాష మా కాంగ్రెస్ నాయకులను కాని, ఎవరి విషయంలో కూడా ఈ విధంగా కుక్కలు నక్కలు అనడం సమంజసం కాదు. దగాకోరులు అనడం సభ్యత కాదు. దానికి ప్రొటెస్టుగా మా పార్టీ వాకౌట్ చేస్తున్నది.

(కాంగ్రెస్ మెంబర్స్ అంతా వాకౌట్ చేశారు)

BUSINESS OF THE HOUSE

శ్రీ ఎ. నరేంద్ర :—అధ్యక్షా, ఇది చాలా ఇంపార్టెంట్ ఇస్యూ; అందుకని దీనిని నేను తమ దృష్టికి తీసుకువస్తున్నాను. ఇది ఆదర్శప్రాయంగా ప్రభుత్వాన్ని నడపడానికి నాయకత్వం వహిస్తున్న వ్యక్తికి సంబంధించినది, తమరు డిస్‌ఎలవ్ చేశారు. కాని తమరు కాస్త వినండి. దయచేసి, కనీసం ఆసలు విషయమైనా చెప్పనివ్వండి.

మిస్టర్ స్పీకర్ :—విమ్మల్ని నేను ఏ విషయంలోను ఆపడం లేదు. కాని యిది డిస్‌ఎలవ్ చేయడం జరిగింది....

శ్రీ సిహెచ్. విద్యాసాగర రావు (మెట్‌పల్లి) :—అధ్యక్షా, తమరు డిస్ ఎలవ్ చేశారు, కాని దాని గురించి ఆయనను ఒక మాట చెప్పనివ్వండి.

శ్రీ ఎ. నరేంద్ర :—అధ్యక్షా, నేను ఒక్క విషయం చెప్పి ముగిస్తాను. ఒక్క విషయం చెప్పి, యీ పైల్ అంతా తమకు పంపిస్తాను. అధ్యక్షా 182 ఎకరాలు పంచుతాం మాగాణి సమారాధన కింద అన్న ఆ విషయం నివరాల లోకి నేనివ్వడు పోవడం లేదు దానిలో స్టే వుంది, సబ్‌జుడిస్ అవుతుంది. ఆ విషయం నేను మాట్లాడడం లేదు, అది కోర్టులో వుంది కోర్టు స్టే యివ్వడం జరిగింది. వీరు కూడా కోర్టుకు వెళ్లారు, 1977లో ఏ లాండ్సుకొరకు ఎన్ని మెంటులో దిగినారో—వీదయితే 1975లో సీలింగులో ఎఫెక్టు అయిందో దానికి సంబంధించి 1986 ఏప్రిల్ 7వ తేదీన.....,

మిస్టర్ స్పీకర్ :—మీరు విషయంలోకి వెళ్ళి మాట్లాడుతున్నారు, అది ప్రాపర్ కాదు .....

(శ్రీ ఎ. నరేంద్ర :—ఈ డాక్యుమెంటు సృష్టించారు...వారి సంతకాలతో వారి కొడుకులకు ఇల్లీగల్‌గా... ..

మిస్టర్ స్పీకర్ :—నో, నో, నేను ఎలా చెయ్యడం లేదు.....

(శ్రీ నాయని నరసింహారెడ్డి (ముషీరాబాద్) :—అధ్యక్షా, మేము ఎడ్జర్న్ మెంట్ మోషన్ ఇచ్చాము. ఇప్పుడు నరేంద్రగారు చెప్పే లాండ్ విషయంలో—ముఖ్యమంత్రి, భార్యతో కలిసి ముఖ్యమంత్రి, ఆయన పీలింగు లాండునుకూడా అమ్మాడు అని మేము చానిపై ఎడ్జర్న్‌మెంట్ మోషన్ యిచ్చాము.....

మిస్టర్ స్పీకర్ :—అది డిస్ ఎలవ్ అయింది.....

(శ్రీ నాయని నరసింహారెడ్డి :—మీరు అట్లా డిస్ ఎలవ్ చేస్తే ఎట్లా ? ముఖ్యమంత్రి అని మీరు డిస్ ఎలవ్ చేస్తే ఎట్లా ?

మిస్టర్ స్పీకర్ :—ఏదంటే బిజినెస్‌లో లేదో అది చర్చకు రావడానికి వీల్లేదన్నది నార్మల్ పొజిషన్ ఆఫ్ ది హౌస్ ఏదయితే ఎడ్మిట్ అయి చర్చకు వస్తుందో దానినే నేను ఎలవ్ చేస్తాను గ్యాలరీలోకి వెళ్ళడానికి... మీరు ఎడ్మిట్ కాని దానిపై మాట్లాడడం వలన పర్పొజుడం లేదు.

(శ్రీ ఎ. నరేంద్ర, (శ్రీ పి. జనార్ధన రెడ్డి, ఇంకా పెన్నుమంది గౌరవసభ్యులు ఒక్కసారిగా లేచి మాట్లాడడం ప్రారంభించారు)

Mr. Speaker :-It is not proper for you.

(శ్రీ నాయని నరసింహా రెడ్డి :—అధ్యక్షా, మేము మీకు పూర్తిగా రెస్పెక్ట్ యిచ్చాము.....

Sri Ch. Vidyasagar Rao :—As Chief Minister he has misused.

Mr. Speaker :—Vidyasagar garu, you please tell me under what provision I must admit this discussion ?

Sri Ch. Vidyasagar Rao :—You can waive everything. You have got such a wide a power. Mr. Narendra is telling only one thing that as Chief Minister he has misused his power.

Mr. Speaker :—Where is the urgency and what is the urgency ? There is the Court to decide all these things.

(శ్రీ ఎ. నరేంద్ర :—అధ్యక్షా, నేను కనీసం ఒక పిటిషన్ మీకు అందజేస్తాను. తమరు చానిని పిటిషన్స్ కమిటీకయినా రిఫర్ చేయండి. మొన్న 7 ఏప్రిల్ 1986న ఒక ఇల్లీగల్ డాక్యుమెంటు ముఖ్యమంత్రిగారు అతడ్తో సంతకం చేసి, కొడుకులు వంచుకున్నట్లుగా — యిల్లీగల్ డాక్యుమెంటు, అన్

రిజిష్టర్డ్ డాక్యుమెంటు...అర్బన్ సీలింగు వాళ్ళకి యిచ్చిన డాక్యుమెంటు కాపీ యిది, ముఖ్యమంత్రిగారు అధికారంలో వుండి, తమ అధికారాలను దుర్వినియోగం చేసి, తమ స్వంత భూములను యీ విధంగా. . ..

(ఇంటరప్షన్స్)

యిదే దానికి సిద్ధాంతం.....యీ విధంగా అధికారం దుర్వినియోగం చేస్తుంటే, యింక ప్రజా పరిపాలన సమంజసంగా సామర్థ్యంగా, ప్రజలందరికీ అందుబాటులోకి వుండేట్లు వారు ఎట్లా అందజేయగలరు ?.

రెవెన్యూశాఖ మంత్రి (శ్రీ సల్లా పరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి) —అక్ ఎ పాయింట్ ఆఫ్ ఆర్డర్, సర్. రాష్ట్రంలో ఎంతోమంది పార్టిషన్ డీడ్స్ చేసుకంటున్నారు, వారి కుటుంబ ఆస్తులుపంచుకుంటూ వుంటారు, ఇదేదో పర్సనల్‌గా, ఆరోపించి, మోటివ్స్ పెట్టి ముఖ్యమంత్రిగారిపై గౌరవ సభ్యులు, ముఖ్యమంత్రి అయిన రామారావు గారిపై ఆరోపణ చేయడం న్యాయం కాదు. వారేదయినా ఆ విధంగా చేశారని మీరనుకుంటే పెటిషన్ పెట్టడం, కొశ్చన్ వేయడం చేస్తే బాగుంటుందనిగాని, నోటీస్ ఏమీ లేకుండా తీసుకొచ్చి, వ్యక్తిగతమైన, కుటుంబపరమైన విషయాలు మాట్లాడడం .దీనిని మీరు ఎక్స్‌పంజ్ చెయ్యాలని నేను కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ :—బాగారెడ్డిగారు, హౌస్ ముందు వున్న ఎజెండా మెంట్ మోషన్ డిసెలవ్ చెయ్యడం జరిగింది .. Only agenda will be discussed Any Adjournment Motion or extra thing I have disallowed Do you expect me to the non-agenda matters? Is it the propriety of the House to go on with the matters which are not in the agenda? Moreover any civil litigation inter se between Partises—is it the subject matter for the House to discuss?

(శ్రీ ఎం బాగారెడ్డి —అధ్యక్షా, తమరు చెప్పేది కరెక్టే. ఐతే, సబ్‌జుడిస్ ఎంతవరకు వున్నదో .. హైకోర్టులో యీ విషయంలో ఏ పాయింట్ ఆఫ్ వ్యూ నుంచి డిస్కషన్ నడుస్తున్నదో, కోర్టులో కేసు పెండింగుగా వున్నదో, గౌరవ సభ్యులకు ఆ విషయం తెలుసు కాబట్టి, దానిలోకి పోకుండా, వేరే విషయాలు, దాని తరువాత ఏదయితే జరుగుతున్నదో ఆ విషయాలు కొన్ని గౌరవ సభ్యులు మాట్లాడతారు...

Mr. Speaker:—Unless I permit you to do it in the House. Can I go on hearing all the stories? What is this?

(Intrruptions)

MATTER UNDER RULE 304:

re:—Cutting down of Mango groves of Ankepula village of Khanesam rural Mandal and the inaction of Police thereon. 9-00 a. m

మహమ్మద్ రజాబ్ అలీ:-అధ్యక్షా, ఖమ్మం జిల్లాలో జరిగిన ఈ ఉదంతాన్ని శాసనసభ సమావేశం ప్రారంభమైన రెండవరోజుననే ఈ మోషన్‌ను నేను, మా నాయకులు రాజేశ్వరరావుగారు ఇవ్వడం జరిగింది. కనీసం చివరిరోజునైనా ఇది వచ్చినందుకు మీకు నా ధన్యవాదాలు తెలుపుతున్నాను. ఇది చాలా హృదయ విదారకమైన విషయం. ఒక ప్రక్క రాష్ట్రీకరుపు కాటకాలను ఎదుర్కొంటున్న సమయంలో మా ఖమ్మం జిల్లాలో రైతాంగంపై ఇది గొడ్డలి పెట్టుగా అయింది. ఖమ్మం పరియాలో ఆరెంపుల గ్రామంలో బండి జనార్ధనరావు అనే ఆయనకు కాపుగల్లులో పది ఎకరాల భూమి వుంటే అంటు మామిడి తోటను రెండు సంవత్సరాల నుండి బిడ్డ మాదిరిగా పోషించుకుంటున్నాడు. ఒక చెట్టు అభివృద్ధి కావడానికి, కాపు కాని ఫలితం రావడానికి ఎంత కష్టపడాలో రైతన్నవాడికి తెలుస్తుంది. అసలే అది డ్రైట్ ప్రోన్ పరియా, చెట్లు బ్రతకటమే కష్టం. రెండు బోర్స్ వేసుకొని, రెండు బావులు త్రవ్వుకొని ఆ చెట్లను చాలా జాగ్రత్తగా పెంచుకుంటున్నాడు. క్రిందటి నెల 28వ తేదీ అంటే నేటికి నలభయి రోజులు క్రితం కొంతమంది వచ్చి...

(Interruptions)

Mr. Speaker :—Do not disturb the House please.

(Interruptions)

No, Mr. Jani, I am not allowing this. Both of you please sit down. Let him complete. I am not allowing. I will adjourn the House otherwise. No, please sit down.

(Interruptions)

Mr. Jani I will name you. I will make you out of the House. Do not shout like that.

(Interruptions)

Mr. Jani to withdraw from the House immediately. Come on withdraw from the House.

(Interruption)

No, withdraw from the House, please. You cannot shout in the House like that. What is this ? Are you questioning my competency? You have to withdraw from the House, I am telling you. First withdraw from the House.

(Interruptions)

I will have to take action for certain Members. What is this ? You cannot take liberties like this. What is that ? Why are you shouting like that. I have not permi ted you to shout like that.... You cannot question my conduct here. What is it ? You cannot shout like that.

Sri Md. Jani :—Sir.....

Mr. Speaker:—I am asking you to withdraw from the House. That is all. I am going to stick up to my guns to-day. No, I will not allow any such indiscipline in the House. I have been cajoling, I have been pampering Members to conduct the House in a proper manner. This is not the way to conduct in the House, when Mr. Rajab Ali is on his legs and when I have permitted regular business to be taken under rule 304. Are you supposed to create disturbance like this ? That means you are stalling the business of the House unauthorisedly, illegally and unwantedly you are doing like this. I do not allow such things to be done in the House. I am competent to deal with such matters.

(శ్రీ ఎమ్. భాగారెడ్డి :—అధ్యక్షా, తమరు చెప్పింది భాగానే వుంది, వాస్తవమే. కాని.....

Mr. Speaker :—I will allow him again. Let him withdraw from the House. He must carry out my orders to-day.

Sri M. Baga Reddy :—Let me explain.

Mr. Speaker :—It is my ruling. I am asking him to withdraw from the House. Let him obey my orders, immediately he can come back.

(శ్రీ మహమ్మద్ జాని (గుంటూరు—I) :—నా తప్పు ఏమిటో చెప్పండి.

(ఇంటరప్షన్స్)

Mr. Speaker :—Normally I do not take such action. This is the first time because he said certain words which are not parliamentary or derogative to the House and the Speaker.....

(శ్రీ మహమ్మద్ జాని :—నేను చేసిన తప్పేమిటో చెప్పండి. మీరు చెప్పిన దానిని పాటించటానికి సిద్ధంగా వున్నాను. కాని....లెట్ మి నో.....

Mr. Speaker :—I am not supposed to answer you. I do not want to give any reasoning for this. First withdraw. No, I am requesting you to withdraw from the House.

Sri Md. Jani :—I will definitely obey your orders.

Mr. Speaker :—First obey and then.....

(శ్రీ ఎమ్. బాగారెడ్డి :—అధ్యక్షా, తమరు రూలింగ్ ఇచ్చిన తరువాత ఎక్స్‌ప్లెయిన్ చేయటానికి.....

Mr. Speaker :—He must withdraw from the House otherwise, I will not be able to take.....

Sri M. Baga Reddy :—Kindly withdraw the order.

Mr. Speaker :—Please show, immediately I will withdraw my order. When I order, can there be any appeal against my orders.

Sri M. Baga Reddy :—I am forced, rather forced to say..... తమరు అన్నారు.....Whatever Sri Jani said it was only simple reaction outside.

Mr. Speaker :—Violent reaction. I have all respect for you.

(శ్రీ ఎమ్. బాగారెడ్డి :—జాని ఏమన్నారో నేను వినలేదు. ఇతర సభ్యులు విన్నారో లేదో కూడా. అన్‌పార్లమెంటరి వర్డ్స్ అంటున్నారు.....

(శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు :—అధ్యక్షా, తమరి రూలింగ్ ఫైనల్. కాని తమరు ఒకసారి రివ్యూ చేయండి.

Mr. Speaker :—Let him go and come back.

Sri Ch. Rajeswara Rao :— kindly review.

Mr. Speaker —Mr. Jani, I have got all the respect for you. I have never said that no respect for you Inspite of this, I have all praise and respect for Mr. Jani. He is a very able Legislator. He contributes very well. To-day I have heard him.....

Sri Ch. Rajeswara Rao :—Therefore, We appeal to you to review your order.

Mr. Speaker :—It is only symbolic.

Sri Ch. Rajeswara Rao :—Please review your decision. He will stand up and go away.

Mr. Speaker :—Let him do that. At least two steps that way and I will make him come back.

(శ్రీ మహమ్మద్ జానీ :—అధ్యక్షా, నేను తమ రూలింగును వ్యతిరేకించడం లేదు.....

మిస్టర్ స్పీకర్ : —ముందు మీరు బైటకు వెళ్లటానికి ప్రయత్నించండి.

(శ్రీ మహమద్ జానీ :—నేను లంత కైమ్ ఏమి చేశాను? తమ రూలింగ్‌ను ఒకే చేయటానికి నాకు అభ్యంతరం లేదు. నేనేదైనా అన్‌పార్లమెంటరీ వర్డ్స్, ఉపయోగిస్తే విత్‌డ్రా చేసుకుంటారు....

(శ్రీ నాయని నరసింహారెడ్డి :—విత్‌డ్రా చేసుకుంటామంటున్నారు కదా, ఏమరు.....

Mr. Speaker :—You said Speaker is partial.....

(శ్రీ మహమ్మద్ జానీ :—అధ్యక్షా, అది నేను చెప్పలేదు. మేము మాట్లాడింది రికార్డులోకి పోకపోవడం, వారు మాట్లాడింది రికార్డులోకి పోవడం ఏమి న్యాయం అన్నాను. పార్షియల్ అనే మాట నేను అని వుంటే నేను బయటకు వెళ్ళిపోతాను ఈరోజుకి తిరిగిరాను. నేను ఆ మాట అనలేదు. ఏదైనా అన్‌పార్లమెంటరీ మాట అని వుంటే విత్‌డ్రా చేసుకుంటాను.....

Sri Ch. Vidyasagara Rao :—He has specifically said that I will withdraw. Please listen to his words. He said 'I have never said any unparlaimentary word.'

Mr. Speaker :—Let him take one step and I will call him back.

Sri Ch. Vidyasagara Rao ;—Sir, it is the last day, why create some scenes in the Assembly. You can waive this and permit him to continue.

9-10 a. m. (శ్రీ సి. నర్సిరెడ్డి (మక్తల్) :—వారు ఒప్పుకొంటున్నారు, ఒరిగిపోయింది. మీరు చెప్పినదని అంగీకరిస్తున్నాను అన్నారు.

(శ్రీ మహమ్మద్ రజబలి:—గత నెల 28వ తేదీన పత్రికలు ప్రకారం 10 ఎకరాల భూమిలో వున్న 500 చెట్లను 7, 8 గ్రామాలకు చెందిన 40 మంది కారుగూడెం, మొత్తగూడెం, పదురుపాలెం, ఆరంసెల గ్రామాలకు చెందిన 40, 50 మంది మెరుపుదాడి చేసి గంటలో మనిషికి 10 చెట్లు చొప్పున 500 చెట్లను నమూలంగా కొట్టి నాశనం చేశారు. ఈ విషయంలో పోలీసుకు రిపోర్టు యివ్వడం జరిగింది. ఈ చెట్ల మీద జరిగిన విధ్వంసకాండ చూసి ఆ గ్రామంలో వున్న నిమ్న తోటలు గలవారు ఎంతో భయాందోళన చెందుతున్నారు. ఈ విషయంపైన పోలీసుకు దరఖాస్తు యిచ్చినా ప్రజల ధన, మాన ప్రాణాలకు,

రక్షణ యిస్తామన్న ఈ ప్రభుత్వం, మన పోలీసు డిపార్ట్‌మెంటు డిక్టేట్ చేయడంలో వైఫల్యం చెందారన్న అభిప్రాయం వుంది. దీనిపైన హోం మంత్రి గారిని ముఖతః కలసి చెప్పాను." ఈ చెట్లు గలవారు ఇటీవల కమ్యూనిస్టు పార్టీలో చేరినందువల్ల ఆ పార్టీలో బలం గల సిపిఎం వాళ్ళు ఈ చెట్లను నరికించారని చెట్టారు. వేస్తు పెట్టనేదు దీనిలో చాలా కారణం ఏమిలేదు. ఎవరికైనా ఆపాదించవలసిన అవసరం లేదు. మంత్రిగారు వారి సమాధానంలో ఇరు పార్టీల మధ్య అని చెప్పడానికి వీలుకోంచే సరియైన సమాధానం కాదు. నేరం చేసిన వారిని గుర్తించడానికి పోలీసువారు వైఫల్యం చెందారనేది గుర్తించవలసి వుంటుంది 40 మంది పాల్గొన్నారు. జాడ తీయండా వున్న వారి వైఫల్యాన్ని గుర్తించాలి. ఫలానావారు అని చెప్పడం లేదు 10 ఎకరాల తోటను నాశనం చేసినప్పుడు వీరు తీసుకొంటున్న వైఖరి ఏమిటి? ఖమ్మంకు 8 కి.మీ. దూరములో గల ఈ గ్రామ రైతుల భయాందోళనలను ఎట్లా పోగట్టుతారు వీరు యిచ్చే రక్షణ ఎట్లా వుంటుంది? ఐడింటిపై చేస్తున్నామని పోలీసు వారు యిచ్చిన సమాధానం కాదు వారకు కావలసింది. జరిగి 40 రోజులైనది. ఒకరు చేసింది కాదు. 40 మంది దాడి క్రింద చేశారు. గబుక్కున వచ్చి చేసింది కాదు. పథకం ప్రకారం మెరుపుదాడి చేసి 500 చెట్లను నరికే విధ్వంశకాండకు వొనుకున్నారు. నేరాన్ని బయటకు తీయడంలో యిబ్బంది ఏమి అని వుంటుంది? ఎందుకు తీయడం లేదు? ఏమైనా రాజకీయాల ప్రమేయం వుందా? పోలీసులు రాజకీయ ప్రమేయాలకు లోంగిపోయారా అనేక విషయాలలో ఒక్కడ ప్రయోగాలు చేస్తున్నారా. అరెస్ట్ అయిన వారిని విడుదల చేయడానికి అందోళన జరిపిన ఘటనలున్నాయి, ఏ రాజకీయ కారణాలవల్ల తేలికగా చూస్తున్నారు? మంత్రిగారి జవాబు తరువాత మరికొన్ని విషయాలు మనవిచేస్తాను.

హోం శాఖ మంత్రి (శ్రీ వసంత నాగేశ్వరరావు) :—సమాధానం చెప్పబోయే ముందు రజబలిగారు, శ్రీ రాజేశ్వరరావుగారికి ఒక విషయం చెప్పదలచుకున్నాను. ఈ కేసులో నిందితులను కనుగొనడంలో పోలీసు శాఖ ఘోరమైన వైఫల్యం చెందినదని అంగీకరిస్తూ, 28-8-86 నుంచి ఇప్పటి వరకు నిందితులను కనుగొనడంలో కొంత జాప్యం జరిగిన మాటను అంగీకరిస్తూ దీనికి రాజకీయ కారణాలు ఏమీ లేవని మనవిచేస్తున్నాను. జరిగిన జాప్యానికి చింతిస్తూ జరిగిన జాప్యానికి కారణాలను తెలుసుకొని వెంటనే నిందితులను కనుగొనడంలో కృషి చేయాలని వరంగల్లు రేంజి డి.ఐ.జి.ని ఆదేశిస్తున్నానని మనవి చేస్తున్నాను

re: Irregularities in S.I.E.T.

శ్రీ ఎన్ ఇంద్రసేనారెడ్డి:—అధ్యక్షా, మొత్తము భారత దేశములోనే కొత్త తరహాలో స్టేట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అని హైదరాబాదులో మన ముఖ్యమంత్రిగారు ఇనాగ్‌రేట్ చేశారు. దానిలో పెద్ద ఎత్తున అవినీతి, అశ్రిత పక్షపాతం, లంచగొండితనం ఎన్ని ఉండాలో అన్నీ వున్నాయని మనవి

చేస్తున్నాను. ఈ ఇన్‌స్టిట్యూట్‌కి భదర్వీవత అనే ఆయనను డైరెక్టుగా వేశారు. డైరెక్టరుగా వేసిన తరువాత దానిలో 78 పోస్టులు అరెంజ్ చేశారు. ఏ పోస్టు వుండాలి, ఏ రకంగా వుండాలి, ఏ పోస్టుకి ఏ అర్హత వుండాలి అని కొన్ని రూల్స్ ఫ్రేమ్ చేసుకొన్నారు. అదే రకంగా సెంట్రల్ గవర్నమెంటు మూరదర్శినికి ఎడ్యుకేషనల్ ఫిల్మ్స్ తయారు చేయడానికి కొన్ని రూల్స్ తయారు చేశారు. ఆ రూల్స్‌ని కాని, ఈ రూల్స్‌ని కాని పాటించకుండా యిష్టం వచ్చిన వాళ్ళని సెలక్టు చేయడం జరిగింది. ఈ డైరెక్టరు కూతురు ఆడియో విజువల్ ప్రైవేటు లిమిటెడ్ అనేది పెట్టి స్టేటు ఫైనాన్స్ కార్పొరేషన్ నుంచి 15 లక్షలు లోను తీసుకొన్నారు. ఒకసారి ఇటువంటి లోన్‌ని ఉపయోగించుకున్న తన కూతురును అప్పాయింట్ చేశారు. వారి కంపెనీలో పనిచేసే వారి దగ్గర బంధువులను ఎటువంటి ఎక్స్‌పీరియన్స్ లేకుండా ప్రొడక్షన్ మేనేజరుకు కావలసిన డిప్లమాగాని డిగ్రీకాని లేని వారిగాను, స్క్రిప్టు ప్లే ప్రాసే వారిగా ఏ రకమైన అనుభవం లేని వారితోను నింపి 10 వేలకు, 15 వేలకు అమ్ముకొని మొత్తం దుర్వినియోగం చేశారు. ఈ రకంగా చేశారని ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చాను. ప్రభుత్వం వనజాక్షిగారిచేత ఎంక్వయిరీ చేయించారు: ఇక్కడ జరిగిన సెలక్షన్స్‌లో చాల అవకతవకలు జరుగాయని, దీనిలో కంప్లైయింట్ చేసిన విధంగా లంచగొండితనం బంధు ప్రీతి, ఆశ్రిత పక్షపాతము వున్నాయని ఆమే నిర్ధారించినా ఎట్టి చర్య తీసుకొనకుండా ఆయనను రిజైన్ చేయాలని చెప్పడం జరిగింది. భదర్వీవతగారు రిజైన్ చేశారు. కాని వారు ఆ డిపార్టుమెంటులో చేసిన అన్యాయాలు, అక్రమాలు ఈ రోజుకు అదే రకంగా వున్నాయి. దీనిపైన ఎంక్వయిరీ చేయడానికి హౌస్ కమిటీని వేస్తే బాగుంటుంది. మంత్రిగారికి దీనితో సంబంధము వుందనే అభిప్రాయము బలముగా వుంది కాబట్టి దీనిని వెంటనే ఎంక్వయిరీ చేయాలి. ఎందుకంటే రాబోయే తరము పిల్లలమీద దీని ఇఫెక్టు వుంటుంది

9-20 a.m చిన్నపిల్లలను ఏ విధంగా తయారు చేయాలో వారి కొరకు ఏర్పాటు చేసిన ఇన్‌స్టిట్యూషన్‌లో అనుభవంలేని వారిని, వారి స్వంత మనుష్యులను వేసుకోవడం శోచనీయం, దీనిపై హౌస్ కమిటీని వేసి విచారణ జరిపి చాలనీ, భదర్వీవతి గారు చేసిన ఎప్పాయింట్‌మెంట్స్‌ను రద్దు చేయాలని, వారిపై చర్య తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ ఎం. భాగారెడ్డి:—అధ్యక్షా, గౌరవ సభ్యులు ఇంద్రసేనారెడ్డి గారు వివరంగా మాట్లాడారు. నేను కొన్ని పాయింట్స్ మాత్రం చెబుతాను. ఎన్ ఐ ఇ.టి. ఇన్‌స్టిట్యూట్ కొరకు కేంద్రప్రభుత్వం రాష్ట్రపరిభుత్వానికి 3 కోట్ల 25 లక్షల రూపాయలు ఇవ్వడం జరిగింది. ఈ డబ్బును రాష్ట్రపరిభుత్వం ఏ విధంగా దుర్వినియోగపరచినదీ సభ్యులు చెప్పారు. ఇది చూస్తే సొమ్ము ఒకరిది, సోకు మరొకరిది అన్నట్లుగా కన్పిస్తున్నది. డబ్బు కేంద్రప్రభుత్వానిదీ, రాష్ట్రపరిభుత్వం ఈ డబ్బును సద్వినియోగపరుస్తుంది అన్న నమ్మకంతో వారు డబ్బు ఇవ్వడం జరిగింది. దీనిలో 20 లక్షలు భూనేకరణకు ఖర్చు పెట్టినట్లు తెలుస్తున్నది

ఎప్పాయింట్ మెంట్స్ విషయంలో, ఇన్ స్టిట్యూట్ ను మేనేజ్ చేసుకోవడంలో అవకతవకలు జరిగినట్లు చెప్పబడుతున్నది. ఈ విషయాలు వనజాక్షి రిపోర్టులో వున్నాయని కూడా చెప్పబడుతున్నది. వనజాక్షి గారు ఒక సీనియర్ ఐ.ఏ.ఎస్. ఆఫీసరు ఆమే రాష్ట్ర ప్రభుత్వం ఆఫీసరుకాని కేంద్ర ప్రభుత్వపు ఆఫీసర్ కాదు. తరువాత భద్రవతగారిని తొలగించడం జరిగింది. భద్రవతగారు కుర్చీ ఒక స్టూడియో పెట్టింది. అక్కడ సేవ్ స్తీసుకొని ఇక్కడ దీనినడపడం జరుగుతున్నది. కేంద్ర ప్రభుత్వం వుంచిన సంస్థకాన్ని రాష్ట్రప్రభుత్వం నిలబెట్టుకోలేక పోయిందని చెప్పటానికి కావసిన ఎవిడెన్స్ వుంది. వనజాక్షి గారి రిపోర్టు హవుస్ ముందు పెట్టాలని కోరుతున్నాను. దీనిని సి.బి.డి. ద్వారా విచారణ చేయించాలని, లేదా హవుస్ కమిటీ చేయాలని కోరుతున్నాను.

(మిస్టర్ డెప్యూటీ స్పీకర్ ఇన్ ది చైర్)

శ్రీ నాయని నరశింహారెడ్డి:— కేంద్ర ప్రభుత్వం మన ప్రభుత్వానికి ఇచ్చిన 3 కోట్ల 25 లక్షల రూపాయలతో ఈ సంస్థను ఏర్పాటు చేశారు. భద్రవత అనే ఆయన దూరదర్శన్ లో పని చేస్తుంటే ఆయనను ఇక్కడకు ట్రాన్స్ఫర్ చేస్తే ఆయన దానికి రిజైన్ చేస్తే అయనను ఈ సంస్థకు అధికారిగా రాష్ట్ర ప్రభుత్వం నియమించింది; వారు చాలా ఇల్లీగల్ గా అర్హులేనివారిని, వారి బంధువులను తమకు ఇష్టంవచ్చినట్లు ఇష్టమైనవారిని ఎప్పాయింట్ చేశారు. ఆయనే సెలక్షన్ కమిటీలో వుండి ఆయన స్వంత కుమార్తె అయిన మనస్విని అనే ఆవిడను కూడా అర్హతలు లేకపోయినా ఎప్పాయింట్ చేశారు. ఆమె జుబ్లిహిల్స్ లో ఆడియో, వీడియో స్టూడియో పెట్టుకోవటానికి ఆమెకు రాష్ట్ర ప్రభుత్వం అతకుముందు 14 10 లక్షలు లోన్ ఇచ్చింది. గవర్నమెంటు నుండి లోన్ తీసుకుని తండ్రి అధికారిగా వున్న సంస్థలో తగిన అర్హత లేకపోయినా కూడా ఆమె ఉద్యోగం చేస్తున్నది. ఇందులో చాలా కుంభకోణాలు జరిగాయి. ప్రభుత్వ నిధులు దుర్వినియోగం చేయడం జరిగింది స్వంత స్టూడియోలో తయారుచేసినవి పరిశ్రమకు సప్లయి చేసే కార్యక్రమం తీసుకున్నారు. దీనిపై వనజాక్షిగారు విచారణ జరిపి భద్రవతగారు మిస్ యూజ్ చేశారు అని రిపోర్టు ఇస్తే ప్రభుత్వం ఆయన చేత రాజీనామా చేయించింది. ఆయన రిజైన్ చేయకముందే 80 లక్షల రూపాయలు స్వాహా చేశాడు. ఆ సొమ్ము ఆయన నుండి వసూలు చేయాలి. ఆయనపై క్రిమినల్ కేసు పెట్టి శిక్షించవలసివుంది. దీనిపై సమగ్ర విచారణ జరగటానికి హవుస్ కమిటి వేయాలి. దీనిపై సమగ్ర విచారణ జరిపించాలని కోరుతున్నాను.

విద్యాశాఖ మంత్రి (శ్రీ జి. ముద్దు కృష్ణమనాయుడు) :—రాష్ట్రీ ఎడ్యుకేషనల్ సంస్థలు ఆరు రాష్ట్రాలలో ఏర్పాటయినాయి. ఒకటి మనరాష్ట్రంలోని హైదరాబాదులో ఏర్పాటయింది. అర్హతలను నిర్ధిష్ట పరుస్తూ మండలికి వివిధ వర్గాలకు సంబంధించి 120 పదవులను కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసింది ఈ కిందవేర్కొన్న పదవులను భర్తీ చేయటానికి రాష్ట్ర ప్రభుత్వం మూడు సంఘాలను ఏర్పాటు చేసింది.

I మొదటి సంఘం :—

1. డైరెక్టరు, రాష్ట్రీ ఎడ్యుకేషన్ సొసైటీ సంస్థ రామంతపూర్, హైదరాబాదు — చైర్మను	హైదరాబాదులోని రాష్ట్రీ ఎడ్యుకేషనల్
2. ప్రభుత్వ ఉపకార్యదర్శి, విద్యాశాఖ	సొసైటీ సంస్థలో
3. డైరెక్టరు, ఆకాశవాణి హైదరాబాదు	విద్యకు సంబంధించిన
4. శ్రీ జి. సూర్యం, సినిమా డైరెక్టరు.	అన్ని పదవులు.

II. రెండవ సంఘం :

1. డైరెక్టరు, రాష్ట్రీ ఎడ్యుకేషనల్ సొసైటీ సంస్థ హైదరాబాదు. — చైర్మను	అన్ని ఇంజనీరింగు పదవులు.
2. ప్రభుత్వ ఉపకార్యదర్శి, విద్యాశాఖ	
3. శ్రీ వి.వి. రావు, సూపరింటెండింగు ఇంజనీరు, దూరదర్శన కేంద్రం, హైదరాబాదు.	

III. మూడవ సంఘం :

1. డైరెక్టరు, రాష్ట్రీ ఎడ్యుకేషనల్ సొసైటీ సంస్థ, హైదరాబాదు. — చైర్మన్	అన్ని పరిపాలక పదవులు.
2. జాయింటు డైరెక్టరు పాఠశాల, విద్యాశాఖ.	
3. పరిపాలనాధికారి, రాష్ట్రీ ఎడ్యుకేషనల్ సొసైటీ సంస్థ, హైదరాబాదు.	

మొదటి రెండు సంఘాలు సమావేశం జరిపి, దరఖాస్తుదార్లకు ఇంటర్వ్యూలు జరిపి వివిధ పదవులకు 82 మంది లబ్ధార్థులను ఎంపిక చేసి నియామకం కొరకు ప్రతిపాదనలను ప్రభుత్వానికి పంపారు. వివిధ పదవులకు సంఘాలు సిఫారసు చేసిన అభ్యర్థులను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మిగతా ఖాళీలను భర్తీచేయడానికి చర్యతీసుకొనటం జరుగుతుంది.

హైదరాబాదులోని రాష్ట్రీ ఎడ్యుకేషనల్ సొసైటీ సంస్థలో నిధులు దుర్వినియోగం జరిగినట్లు ఇప్పటివరకు కేసు ఏదీ ప్రభుత్వ దృష్టికి రాలేదు.

ఇంద్రసేనారెడ్డిగారు మాట్లాడుతూ వనజాతికమిటి రిపోర్టు వుందని చెప్పారు, అటువంటి రిపోర్టు లేదు, ఎంక్వయిరీ జరగలేదు. బాగారెడ్డిగారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 3 కోట్ల 25 లక్షలు ఇచ్చిందని చెప్పారు. కేంద్రీ ప్రభుత్వం

3 కోట్ల 25 లక్షలు ఇవ్వలేదు ఇప్పటివరకూ కేంద్రప్రభుత్వం ఇచ్చింది 11 లక్షలు. కిందటి సంవత్సరం బడ్జెట్‌లో ఆ సంస్థ క్రింద ఖర్చు పెట్టింది బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్‌కు 30 లక్షలు. ఉస్మానియా యూనివర్సిటి నుండి స్థలం ఎక్వైర్ చేయటానికి నాలుగులక్షలకు, ఎకరానికి 5లక్షల చొప్పున20 లక్షలు డైరెక్టుగా వారికే గవర్నమెంటు వే చేయటం జరిగింది. అది సంస్థకు సంబంధం లేదు. 30 లక్షలతో బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్ ఆర్. అండ్ బి. వారు చేశారు. అదీ ఆ సంస్థకు సంబంధం లేదు. 85–86లో ఇప్పటివరకూ ఈ సంస్థకు ఖర్చు పెట్టింది 6 లక్షల 35 వేల 403 రూపాయల 45 పైసలు. 86–87లో ఇప్పటివరకూ 4 లక్షల 55 వేలు ఖర్చు పెట్టటం జరిగింది. సభ్యులు 60 లక్షలు కాజేశారని చెప్పారు. అది సత్య దూరం అని మనవిచేస్తున్నాను. మనం ఇచ్చిన డబ్బు 10 లక్షలు కూడా లేదు. దానిలో శాలరీస్‌కు 3 లక్షల 55 వేలు అయింది. కంట్రిబ్యూషన్ ఫర్ ఎ.పి.ఎస్. ఇ.బి. 96 వేలు, కారు కొనటానికి లహా ఎనిమిది వేలు, ఫర్నిచర్ పర్చేజ్ ఫర్ ఎ.పి, స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ 41 వేలు, వీటన్నిటికి వోచర్స్ వున్నాయి కేంద్ర ప్రభుత్వం మనకు 11 లక్షల 35 వేలు రిలీజ్ చేశారు. ఎక్విప్‌మెంట్ సెంట్రల్ గవర్నమెంటువారే సప్లయి చేశారు. భారత్ ఎలక్ట్రానిక్స్ బెంగుళూరు ద్వారా మెసర్స్ గుజరాత్ కమ్యూనికేషన్స్ అండ్ ఎలక్ట్రానిక్ ఇండస్ట్రీ ద్వారా డైరక్టుగా ఎక్విప్‌మెంట్ ఇస్తున్నారు కాని మనం పర్చేజ్ చేసేది లేదు. వారు ఇచ్చిన ఎక్విప్‌మెంట్ తీసుకుంటున్నాము. ఇప్పటి వరకూ ఫీల్డు ఎక్విప్‌మెంట్ 75 పర్సంట్, స్టూడియో ఎక్విప్‌మెంట్ 25 పర్సంట్ వచ్చింది. అక్కడ భద్రవతగారి అమ్మాయి పనిచేస్తున్నమాట వాస్తవమే. కాని ఆమె హైలీ క్వాలిఫైడ్, ఎమ్.ఎస్.సి ఆనర్స్, బి.ఇ. ఆనర్స్ ఇన్ ఎలక్ట్రానిక్స్. అయితే ఆమెకు ఎక్స్‌పీరియన్స్ లేదు. ఎక్స్‌పీరియన్స్ వున్న వారు ఎవరూ రాలేదు. కనుకనే ఆమెకు ఇవ్వవలసివచ్చింది. 86 అక్టోబరు నుండి పోర్టగ్రామ్స్ ప్రారంభిస్తారు. ఎక్స్‌పీరియన్స్ వున్న వారు దొరకలేదు కాబట్టి ఆమెకు ఇవ్వడం జరిగింది. ఇందులో అన్యాయం, అక్రమం ఏమీ జరగలేదు. వున్న వాటిలో 62 పోస్టులు మాత్రమే ఫిలప్ చేశారు, మిగిలిన పోస్టులు ఖాళీగా వున్నాయి. వాటిని ఫిలప్ చేయటానికి చర్యలు తీసుకుంటున్నాము. ఇందులోని నిధులు దుర్వినియోగం కావటానికి వీలులేదు.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి :— పేరు ముద్దు కృష్ణమనాయుడు అయినా మంత్రిగారు ఎప్పుడూ మొండి కృష్ణమనాయుడుగా మాట్లాడతారు. మేము అడిగింది ఒకటైతే వారు చెప్పేది మరొకటి. సెలక్షన్‌కు కొన్ని నారమ్స్ పెట్టారు కాని వాటికి వ్యతిరేకంగా సెలక్టు చేశారు ఆమె ప్రభుత్వం నుండి 15 లక్షలు లోన్ తీసుకుని వేరేచోట జాబ్ చేయవచ్చునా ? భద్రవతగారు ఎందుకు రిజైన్ చేయవలసి వచ్చింది ? సెలక్షన్స్‌కు ముందు మీరు అడిగిన క్వాలిఫికేషన్స్ ఏమిటి ? సెలక్టు చేసినవారికి వున్న క్వాలిఫికేషన్స్ ఏమిటి ? ఒక మనిషికి రెండు పోస్టులు ఎందుకు ఇచ్చారు ? అప్లికేషన్ పెట్టుకోనివారిని ఇంటర్‌వ్యూకు పిలిచారా లేదా ? ఇంటర్‌వ్యూకు రానివారిని ఎప్పాయింట్ చేశారా లేదా ? ఇవన్నీ వివరంగా తేలాలంటే పబ్లిక్ కమిటీ వేయండి. ఒక్కొక్క క్యాండిడేట్

నుండి పది, పదిహేను, ఇరవై వేలు డబ్బును బ్రదవతగారు తీసుకున్నారు. తన కూతుర్ని తీసుకువచ్చి ఎప్పాయింట్ చేశాడు. పిటన్నిటిని హౌస్ కమిటివేసి దర్యాప్తు జరిపించాలని కోరుతున్నాను.

(శ్రీ) పి. జనార్ధనరెడ్డి :— అక్కడ ఎప్పాయింట్ మెంట్స్ జరిగేటప్పుడు ఎంప్లాయిమెంట్ ఎక్స్‌చేంజ్ ద్వారా తీసుకున్నారా లేక పేపర్లలో ఎడ్వర్ టైజ్ చేశారా ? ఏ పేపర్స్‌లో ఎడ్వర్ టైజ్ చేశారు ? ఎస్.సి., ఎస్ టి, బి.సి.లకు రిజర్వేషన్ ప్రకారం ఉద్యోగం ఇచ్చారా ? ఏ కులంవారికి ఎంతమందికి ఇచ్చారు? ఆయన కమార్తె స్టూడియో నిమిత్తం లోన్ తీసుకున్ననూట వాస్తవమా ?

(శ్రీ) జి. ముద్దు కృష్ణనాయుడు :— ఎప్పాయింట్ మెంట్స్ రూల్స్ ప్రకారం చేయడం జరిగింది. పేపర్లలో ఎడ్వర్ టైజ్ చేశారు.

(శ్రీ) పి. జనార్ధనరెడ్డి :—ఏ ఏ పేపర్లలో ఎడ్వర్ టైజ్ చేశారు ?

(శ్రీ) జి. ముద్దు కృష్ణమనాయుడు :—హిందూ, ఇండియన్ ఎక్స్‌ప్రెస్, ఈనాడు పేపర్లకు ఇచ్చారు.*

(శ్రీ) పి. జనార్ధనరెడ్డి :—ఈ మూడు పేపర్లలోనూ రాలేదు. ఏ తేదీన వచ్చిందో చెప్పండి.

(శ్రీ) జి. ముద్దు కృష్ణమనాయుడు :—తేదీ నా దగ్గర లేదు.

(శ్రీ) పి. జనార్ధనరెడ్డి —** ఆ పేపర్లలో రాలేదు.

మిస్టర్ డెప్యూటి స్పీకర్ :—మంత్రిగారి గురించి జనార్ధనరెడ్డిగారు మాట్లాడింది రికార్డులలోకి పోదు.

(శ్రీ) పి. జనార్ధనరెడ్డి :— నేను చెప్పేది కరెక్టు. ఏ పేపర్‌లోనూ రాలేదు, మంత్రిగారు ఇష్టం వచ్చినట్లు చెబుతున్నారు. వారు సరైన సమాధానం చెప్పడం లేదు. ఏ పేపర్లలో వచ్చిందో, ఏ తేదీన వచ్చిందో చెప్పనుండి.

(శ్రీ) జి. బుచ్చయ్యచౌదరి :— మంత్రిగారు తమ వద్ద వున్న ఇన్ఫర్మేషన్ ప్రకారం చెబుతున్నారు. వారు చెప్పిన దానికి వారు భాద్యులు అవుతారు.

(శ్రీ) ఎమ్. భాగారెడ్డి :— అధ్యక్షా, తెలంగాణాలోని వాడుక భాష కొందరికి అర్థం కాకపోవచ్చు. వారు చెడ్డ భావంతో మాట్లాడలేదు.

---

* The Minister for Education requested the Hon. Speaker in his letter dated 18-8-1986 to make the corrections about the names of the News Papers as "Andhra Prabha, Rehnuma-e-Deccan and News Time" instead of "Hindu, Indian Express and Eenadu"

** Expunged as Orderd by the Chair.

(శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు :— మంత్రిగారు మూడు పేపర్లు పేర్లు చెప్పారు. వాటిలో ఎడ్వర్ టైజ్‌మెంట్ రాలేదు. తేది చెప్పే పరిస్థితిలో వారు లేరు. కృష్ణప్రసాద్ అనే అతనికి రెండు పోస్టులు ఇవ్వడం జరిగింది. అది ప్రపంచంలోనే ఒక వింత. రెండు పోస్టులు ఆయనకు అంటకట్టడం జరిగింది. బ్యాక్ డోర్ లో ఇంకా ఇవ్వడం జరిగింది. వనజాక్షి ఎంక్వయిరీ వేశారు — వారు కొన్ని ఇర్రెగ్యులారిటీస్ ఉన్నట్లు స్పష్టంగా రిపోర్టు ఇచ్చారు. ఎడ్వర్ టైజ్‌మెంట్స్ ఇవ్వలేదు—అందుకే మంత్రి ఆ పేపర్ల వివరాలు ఇవ్వలేకున్నారు. ఈ రెండు ఇష్యూస్ స్పష్టంగా కనిపిస్తున్నాయి కాబట్టి హౌస్ కమిటీకి రిఫర్ చేస్తే బాగుంటుంది. స్వచ్ఛమైన పరిపాలన వారు చేయదలచుకుంటే హౌస్ కమిటీకి వప్పుకుంటే బాగుంటుంది. 9-40 a.m.

(శ్రీ పి. జనార్ధనరెడ్డి:—రిజర్వేషన్లు ఎస్.సి.లకు ఎంతమందికి ఎస్.టి.లకు ఎంతమందికి, ఇచ్చారో చెప్పమనండి.

(శ్రీ జి. ముద్దుకృష్ణమ నాయుడు :— పేపర్ల లో ఎడ్వర్ టైజ్‌మెంట్ చేసి చేయడం జరిగింది. ఎస్.సి., ఎస్.టి.లకు రిజర్వేషను పాటించడం జరిగింది. ఇంకా కొన్ని పోస్టులకు ఎస్.సి., ఎస్.టి.లు రాకపోతే, పోస్టులు అలాగే ఉంచి, మళ్లీ ఎడ్వర్ టైజ్‌మెంట్ చేయడం జరుగుతుంది. ముఫయ్ పోస్టుల్లో డెప్యూటేషన్ మీద తీసుకున్నారు. 62 పోస్టులు డైరక్ట్ రిక్రూట్‌మెంట్ చేశారు. 20 పోస్టులు ఖాళీ ఉన్నాయి. నిధులు రు. 10 లక్షలు కూడా ఖర్చు పెట్టలేదు. ముఫయ్ లక్షల రూపాయలు ఆర్ అండ్ బి ఖర్చుపెట్టారు భవనాలకు వాటికి. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా రు. 10 లక్షలు రిలీజ్ చేశారు.

(శ్రీ పి. జనార్ధనరెడ్డి :— ఎస్. సి., ఎస్. టి.లకు కోటా ఎంత ఉంది? ఎంతమందికి ఇచ్చారు? ఏ ఏ కులాల వారికి ఇచ్చారు?

(శ్రీ జి ముద్దుకృష్ణమ నాయుడు :— కులాల వారీగా నియామకాలు ఉండవు. ఎస్.సి., ఎస్.టి.లు ఉంటారు. 14 శాతం ఎస్.సి.లకు 4 శాతం ఎస్.టి.లకు 25 శాతం బి.సి.లకు రిజర్వేషను ఉంది 62 మంది పేర్లు ఉన్నాయి— ఎవరు ఎస్. సి. ఎవరు ఎస్. టి. అని లేదు. 27 పోస్టుల్లో — స్క్రిప్ట్ రైటర్, అసిస్టెంట్ ఇంజనీర్, ఫోటో ఎనిమేటర్, ఎడిటర్ పోస్టులో ఇచ్చారు. ప్రొడ్యూసర్ పోస్టుకు ఒక ఎస్.సి.ని సెలక్టు చేస్తే ఆయన రాలేదు. ఆ పోస్టు ఖాళీగా పెట్టాము. 62లో 58 మంది చేరారు. ఈ 58 పేర్లు శభకు సమర్పిస్తాను. ఇందులో ఎస్.సి., ఎస్.టి. డిమార్కేషన్ చేసి లేదు. అది డిమార్కేట్ చేసి సభకు సమర్పిస్తాను.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—వారి దగ్గిర ఉన్న సమాచారం చెప్పారు. సభ్యులు అడిగిన మిగతా క్లారిఫికేషన్స్ సభ ముందు పెట్టమని చెప్పాను.

(ఇంటరప్షన్స్)

మీరు అడిగిన సమాచారంలో వారి దగ్గిర ఉన్న సమాచారం చెప్పడం జరిగింది. 804 రూల్ ప్రకారం మంత్రి స్టేట్ మెంట్ ఇవ్వడం జరిగింది. మిగతా క్లారిఫికేషన్స్‌కు సంబంధించిన వర్టిక్యులర్స్ టేబిల్ మీద పెట్టమని మంత్రికి చెప్పాను.

(ఇంటరప్షన్స్)

మంత్రి స్టేట్ మెంట్ ఇచ్చాక పూర్తి సమాచారం టేబిల్ మీద పెట్టమని చెప్పడం జరిగింది. నేను మంత్రిని ఆదేశించిన తరువాత—పరువాతి అయిటమ్‌కు వెళ్లిన తరువాత ఇంకా చర్చ జరగడానికి వీలులేదు.

(శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు. —అధ్యక్షా,...

(Interruptions)

Sri Kudipudi Prabhakara Rao :—Sir, I am standing on my legs. As a Deputy Leader of the Opposition, I must be given an opportunity to speak now.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :— రాజేశ్వరరావుగారి పార్టీ తరపున ఎవరూ మాట్లాడ లేదు వారు ఇప్పుడే వచ్చారు. వారిని మాట్లాడమని కోరుతున్నాను.

(శ్రీ కుడిపూడి ప్రభాకరరావు :—మంత్రి మూడు పేపర్లలో ఎడ్వర్ టైజ్ మెంట్ ఇచ్చారు అన్నారు. సభ్యులు ఒక పేపరులో వచ్చింది. సభను మిస్‌లీడ్ చేస్తున్నారు అని అన్నారు. మీరు కలుగజేసుకుని అది అవునా కాదా అని.....

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—మంత్రి పేపర్లలో ప్రకటించారు అని చెప్పారు.

Sri Kudipudi Prabhakara Rao :—He must give the dates He is supposed to have come with a full-fledged answer. As a matter of fact, they were not published in the newspapers, as he says.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ —మిగతా పత్రికలలో ప్రకటించ లేదు అని చెప్పడానికి మీకు ఉన్న అధారం ఏమిటో చూపించండి

(ఇంటరప్షన్స్)

(శ్రీ ఎమ్. భాగారెడ్డి :— లా లో, ఎవిడన్సు పీట్లులో బర్డెన్ ఆఫ్ ప్రూఫ్ ఎవరైతే ఎసర్ట్ చేస్తారో వారి పైన ఉంటుంది మంత్రి మూడు పేపర్లలో ప్రకటించాము అన్నారు. అది వారు ప్రూవ్ చేయాలి The burden of proof lies on the Minister but not on the Opposition.

(శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు :— అధ్యక్షా, మొదటి అంశం—పరిశుద్ధమైన పరిపాలన నిర్వహించవలసిన ప్రభుత్వానికి—ఇందులో కొందరికి శంక, సంశయం వచ్చింది కాబట్టి దానికి సంబంధించి అన్ని అంశాల గురించి బాధ్యతాయుతమైన

సమాధానం చెప్పి అనుమానాలు తీర్చి, పరిశుద్ధమైన పరిపాలన జరుగుతున్నదని తెల్పుకోవాలి. పేపర్లలో ప్రకటించ లేదు - ని మాకు సమాచారం వచ్చింది. మీకు సంబంధించిన వారు, ఇతరులు అనేక మంది ఇందులో కొల్యూషన్ ఉందని మాకు సమాచారం వస్తున్నది. ఇవి చెప్పండి, మేము చర్చిస్తాము అని చెప్పాము. మంత్రి ప్రకటనలలో ప్రకటించాము అని చెప్పారు. ప్రకటించిన తరువాత ఉద్యోగులను తీసుకున్నాము అంటే-ఆ పేపర్ కటింగులు ఇవ్వాలి. నాకు తెలిసినంతవరకు చెబుతున్నాను. రెండవది ఆ ఉద్యోగాలు యివ్వబడిన వారిలో 100 కి నూరుపాళ్లు కాకపోయినా 75 మంది వారే ఉన్నారు. ఏ టెక్నికల్ కాదర్హతలు, టెక్నికల్ పనిముట్లు ఉపయోగించే భాషా జ్ఞానం లేని వారికే అవి యిచ్చినారు. అటువంటి టెక్నికల్ తెలిసిన వారు అప్లికేషన్ పెట్టుకుంటే అవి తొలగించివేసి పనికి రానివారికి యిచ్చినారు. ఇదివరకు దూర దర్శినిలో ఉన్నవారు ఆల్ ఇండియా తిరగవలసి వస్తుందని, హైదరాబాదులో ఉంటే ప్రతికూలమనే పద్ధతితో వారు అప్లికేషను పెట్టుకుంటే వాటిని తొలగించి వేసినారు ? అడ్వర్ టైజ్ మెంటు చేసినారా ? లేక అప్లికేషన్స్ వచ్చినాయా ? లేదా ? అప్లికేషన్స్ వస్తే పనికిరానివారిని పెట్టుకొని, ఆ భాషాజ్ఞానం ఉన్న వారిని యెందుకు పెట్టుకోలేదు ? వీటి రెండింటి పైన ఎంక్వయిరీ జరిగింది కాబట్టి ఎసెర్ట్ చేస్తున్నారు. మీరు లేదని అంటున్నారు. వనజాక్షిగారి తరపున ఎంక్వయిరీ చేసినారని, అందులో యిదంతా అన్యాయం జరిగిందని యిచ్చినారని అంటున్నారు. అది మంత్రిగారు తెలియజేస్తూ, అడ్వర్ టైజ్ మెంటు ఇచ్చినాము, మంచి వారిని అర్హత కలవారిని, కేపబుల్ పీపుల్స్‌ను పెట్టుకున్నాము అని మీరు ఎసర్ట్ చేయండి. మీరు ఎంక్వైర్ చేయండి. తర్వాత మేము ఎంక్వైర్ చేస్తాము. తర్వాత సభలో మీరు చెప్పింది వాస్తవానికి విరుద్ధం అయితే ప్రివిలైజ్ మోషన్ కూడా యివ్వడానికి మాకు అధికారం ఉంది. లేకపోతే మీరు చెప్పింది, ఒకవేళ మీరు చెప్పింది నిజమయితే మేము చెప్పింది పొరబాటు అని అర్థం చేసుకుంటాము. కమిటీని వేసి చర్చించండి. లేకపోతే మీరే సమాధానం యిచ్చి వదలిపెట్టండి. We will continue to pursue the matter. 9-50 a.m.

శ్రీ జి. ముద్దు కృష్ణమనాయుడు :— ఇవన్నీ ఎడ్వర్ టైజ్ మెంట్ చేసే తీసుకోవడం జరిగింది. ఎవరికయితే క్వాలిఫికేషన్స్ ఉన్నాయో వారికే ఎక్కువ మందికి ప్రాధాన్యత యివ్వడం జరిగింది. 8 సంవత్సరములు ఎక్స్‌పీరియన్స్ ఉన్నవారు లేరని చెప్పినాను. అదైనా అక్కడ మనకు సరియైన అనుభవం ఉన్నవారు రాకండా పోతే ఒకరిద్దరు ఆ క్వాలిఫికేషన్ ఉన్నవారికి యివ్వడం జరిగింది. రేపు అక్టోబరులో ఈ స్కీమును ప్రారంభించాలని యెక్కువ మందికి ఆ రూల్సు నియమావళి ప్రకారం యివ్వడం జరిగింది. తర్వాత ఏ పేపర్లలో అడ్వర్ టైజ్ చేసినారని అని అన్నారు. కరెక్టు యిన్ఫర్మేషన్ నా దగ్గర లేదు. అందువల్ల దానిని సభకు సమర్పిస్తానని చెబుతున్నాను. ఈ ఎస్. సి., ఎస్. టి.ల పేర్లు నా దగ్గర ఉన్నాయి. కాని యీ ఎస్. సి.లు, ఎస్. టి లు బ్యాక్‌వర్డ్ వారి దగ్గర లేదు. అది కూడా సభకు సమర్పిస్తాను. ఇక్కడ అవకతవకలు జరగ

లేదు. ఇక్కడ వనజాక్షిగారికి, డిప్యూటీ సెక్రటరీ ఫర్ ఆడియో విజువల్ ఎడ్యుకోన్, ఒకేషనల్ ట్రయినింగు, దీని యిచ్చినాము. ఇక్కడ స్పెసిఫిక్‌గా దీనిమీద ఎంక్వయిరీ చేయలేదు. కావాలంటే చూసుకోండి. ఆ రిపోర్టు వనజాక్షి గారు యిచ్చినారని అంటున్నారు. అటువంటి రిపోర్టు మా దగ్గర లేదు. ఆమె డిప్యూటీ సెక్రటరీగా ఉండగా యిచ్చింది సభ ముందు పెడతాను. అనుమానపడవలసిన అవసరం లేదు. ప్రచార్యవతిగారు లోన్ తీసుకున్న మాట వాస్తవమే. ఆయన కూతురు పేర ఉన్న సమాచారం నా దగ్గర లేదు. ఆయన పేరుతోనే ఉందని అనుకుంటున్నాను. ఆ నిజమైన యిన్ఫర్మేషన్ తెలియజేస్తాను.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :— అది ఎంక్వయిరీ చేయించండి.

శ్రీ జి. ముద్దు కృష్ణమనాయుడు — ఇది ఇంతకు ముందు పేపర్లలో కూడా వచ్చింది. అట్లా వచ్చిన తర్వాత ఎంక్వయిరీ చేసినాము. అది రూల్స్ ప్రకారం జరిగిందని అనుకుంటాను ఇంకా యేదైనా ఉంటే సభ్యులు మాకు యిస్తే డిపార్టుమెంటు ద్వారా ఎంక్వయిరీ చేయిస్తాను. అనుమానపడవలసిన అవసరం లేదు. నిధులలో దుర్వినియోగం లేనేలేదు. అక్కడ రూ. 11 లక్షలు ఖర్చుపెట్టిన దానిలో రూ. 7 లక్షలు అక్కడ జీతాలకే పోయింది. రూ. 1 లక్ష ఎలక్ట్రిసిటీ బోర్డుకు డిపాజిట్ చేసినారు. కాబట్టి అక్కడ నిధులు దుర్వినియోగానికి వీలులేదు. దీనికి సభ్యులు అనుమానపడవలసిన అవసరం లేదు. అనుకున్న ప్రకారం ప్రోగ్రామ్స్ చేస్తూనే ఉన్నాము. దీనికి సభ్యులు అనుమానపడవలసిన అవసరం లేదు గవర్నమెంటు ఆఫ్ ఇండియా వారు రూ. 11 లక్షలు యిచ్చినారు. ఇంకా రూ. 8 కోట్ల, 25 లక్షలు యిస్తామని వాగ్దానం చేసినారు అది యిస్తారు. మనము ఖర్చు పెట్టవలసిన దానికి బిలు పంపిస్తే వారు డబ్బు పంపిస్తూ ఉంటారు. అదంతా సద్వినియోగం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

శ్రీ సి హెచ్. విద్యాసాగరరావు :— ఎప్పుడూ సూటిగా, చక్కగా సమాధానం చెప్పే విద్యామంత్రిగారు యీ నాడు తడబడుతూ సమాధానం చెబుతున్నారు. ముఖ్యంగా మూడు పేపర్ల లో క్లియర్‌గా అడ్వర్ టైజ్ మెంటు యిచ్చినామని అన్నారు. కాని వీటి డెట్ గురించి చెప్పలేని పరిస్థితిలో ఉన్నారు. అడ్వర్ టైజ్ మెంటు చేయనే లేదు.

శ్రీ జి. ముద్దు కృష్ణమనాయుడు :— ప్రస్తుతం ఆ సమాచారం లేదని అన్నాను.

శ్రీ సి హెచ్. విద్యాసాగరరావు :—అధ్యక్షా, ఆ సమాచారం ప్రస్తుతం వారి దగ్గర లేదని అన్నారు. 304లో ఆ ప్రశ్న అడ్మిట్ అయింది. ముందు వారికి నోటీసు యివ్వడం జరిగింది. నిన్నటి రోజు సెలవు కూడాను. అయినా వారు సమాధానం చెప్పడానికి తడబడలాడుతున్నారు. దీని వెనుక వారి తప్పు ఉన్నట్లు కనబడుతోంది. కనుక మంత్రిగారిని కోరేదేమిటంటే దీనికి సంబంధించిన

మొత్తం రిపోర్ట్ ఫైల్స్ సభ ముందు పెట్టడానికి సిద్ధంగా ఉన్నారా? మాకు సమాధానం చెప్పాలి. ఈ మొత్తం ఫైల్స్ తప్పు ముందు పెట్టమనండి, మేము చూసే అవకాశం ఉంటుంది. వారు సమాధానం చెప్పారు. మేము చూడడానికి వీలులేకపోతే యెట్లా? దీనికి సమాధానం రావాలి.

(శ్రీ జి. ముద్దు కృష్ణమనాయుడు :—ఈ సమాచారం యేదైతే ఉందో అది వనజాతిగారి రిపోర్టు, యూ ఎస్. సిలు, ఎస్.టిలు బ్రేకప్ యిదంతా సభ ముందు పెడతానని చెప్పినాను కదా.

(శ్రీ నాయిని నర్సింహారెడ్డి :—ఈ సెలక్షన్ విషయంలో రూ. 50 లక్షలు లంచం తీసుకున్నారు. ప్రతి ఒకరి దగ్గర అప్పాయింట్‌మెంట్ చేసిన తర్వాత డబ్బులు తిన్నారనేది మా ఆరోపణ దీనికి సభా కమిటీని వేయకపోతే కనీసం సభ ముందు అయినా యీ ఫైల్స్ పెడితే స్పీకర్‌గారి ద్వారా న్యాయం జరుగుతుంది.

(శ్రీ మహమ్మద్ జాని :—ఇప్పుడు సభ్యులందరమూ ఏకకంఠంతో యీ ఎస్.టి., ఎస్. సి. రిజర్వేషన్ ఒక ప్రక్కకు పెట్టి, యీ అప్పాయింట్‌మెంట్స్ విషయంలో బాహాటంగా లంచం తీసుకొని అక్రమపక్షపాతం తీసుకున్నారనేది మా అభియోగం అది జరిగింది. మీరు దీనికి సభా కమిటీని అయినా వేయండి. సంతోషిస్తాము. లేకపోతే కనీసం తమ దగ్గర ఆ ఫైల్స్ పెట్టమనండి. న్యాయం జరుగుతుంది.

(శ్రీ పి. వెంకటపతి :—ఈ విషయంలో అనేక మంది అనేక సందేహాలు వెలిబుచ్చినారు. ఫలానా పత్రికలో ప్రచురించినట్లు మంత్రిగారు చెప్పలేక పోవడం మరింత సందేహానికి దారితీస్తుంది. ఫలానా పత్రిక అని స్పష్టంగా చెప్పలేనప్పుడు దీనిని సభా కమిటీతో ఎంక్వయిరీ చేయించాలి. లేకపోతే దీనిని సభ ముందు పెట్టడానికి మంత్రిగారు అంగీకరించాలి.

(శ్రీ ఎ. నరేంద్ర :—అధ్యక్షా, యీ యినిస్టిట్యూట్ యేదైతే పెట్టినామో అది పిల్లల భవిష్యత్తు బాగుపడడానికి యేర్పాటు చేయడం జరిగింది. యీ యినిస్టిట్యూషన్‌లో కేసెట్స్ తయారు చేయాలని ఒక వింగ్‌ను కూడా ఏర్పాటు చేయడం జరిగింది. కాని కేసెట్స్ అక్కడ తయారు కాకుండా యీ భద్రావతి గారి కూతురు పెట్టిన ఇండస్ట్రీలో వీటిని తయారు చేయడానికి ఆర్డరు యిచ్చిన మాట నిజమేనా?

అక్కడ టేప్స్‌ను తయారు చేయడం లేదా, భద్రావతిగారు కుమార్తె పేర 15 లక్షల లోను తీసుకుని వారు ఇండస్ట్రీ పెడితే అందులో టేప్‌లు తయారు చేసుకోడానికి ఆర్డర్సు యిచ్చారా? మీ ఇనిస్టిట్యూట్ ఏమి చేస్తున్నది? మీ యూనిట్ ఏమి చేస్తున్నది? దాని గురించి మంత్రిగారు క్లారిఫై చేయాలి. 10-00 a.m

(శ్రీ జి ముద్దు కృష్ణమనాయుడు —మనం వద్దు ఏమీ వారికి యివ్వలేదు వారు సపరేట్‌గా పెట్టుకున్నారు. ఆయనే భద్రావతి పేరు మీద లోను తీసుకున్నారు. కూతురు పేరు మీద తీసుకోలేదు. వారు ఇండస్ట్రీ పెట్టుకున్నారు.

కాబట్టి నన్ను ఉద్యోగం నుంచి రిలీవ్ చేయమని ఉద్యోగం చేయడం కుదరదు అని చెట్టుకున్నారు. యస్.టీవ్ కు, యస్. టిస్ కు సంబంధించి రిజర్వేషను ఎన్ని పాటించారు, పోర్సులో ఎడ్వర్టైజుమెంటు ఎప్పుడు యిచ్చారు వాటికి సంబంధించిన ఫైలు మీకు సమర్పిస్తాను. మీరు వాళ్ళకు సమర్పించండి.

శ్రీ ఎం. రాజేశ్వరరావు:—నరేంద్ర గారు అడిగిన విషయం ఏమిటంటే కుమారి రెగారి పేర లోను సంపాదించిన విషయం వాస్తవమేనా, అది క్లారిఫై చేయాలని మంత్రిగారిని కోరారు. ఆ విషయం గురించి చెప్పమనండి.

శ్రీ జి. ముద్దుకృష్ణమ నాయుడు:— మనమే తయారు చేసుకుంటున్నాము వారి దగ్గర నుండి మనం కొనుక్కోవడం లేదు

PAPERS LAID ON THE TABLE

Mr. Deputy Speaker:—All the papers are deemed to have been laid on the Table.

The following papers are laid on the Table.

Annulling order of the A.P. Administrative Tribunal

The Copies of orders issued in G.O.Ms No. 376 F & A (Agri. IV) Dept., dt. 11-7-1986 and G.O.Ms.No.397 F & A (Agri. IV) Dept. dt. 19-7-1986 annulling the orders of the Andhra Pradesh Administrative Tribunal, as required under clause (6) of Article 371–D of the Constitution of India.

Annulling order of the A.P. Administrative Tribunal

Copies of orders issued in G.O.Ms.No. 67, Irrgn. Dept., dt. 21-3-1986 and G.O.Ms No. 274, Irrgn. Dept. dt. 17-6-1986 annulling the orders of the Andhra Pradesh Administrative Tribunal, as required under clause (6) of Article 371–D of the Constitution of India.

BUSINESS OF THE HOUSE

Sri A. Dharma Rao:—Mr. Dy. Speaker, Sir, Hon'ble Speaker while disallowing my Adjournment motion had promised that he would allow me to raise the matter under Rule 304. Today is the last day of Session. Therefore, I may be allowed to speak on the subject.

మిస్టర్ డిప్యూటీ స్పీకరు:-ఎజెండాలో ఉన్న ప్రకారంగా వెళుతున్నాను. ఎడ్జర్న్మెంట్ మోషను గురించి స్పీకరుగారు చెప్పారు. అది మిస్సింగు అయిపోయింది. దయచేసి కూర్చోండి.

(ఇంటరప్షన్స్)

Sri A. Dharma Rao:—This is an 'assurance' given by Honourable Speaker.

(శ్రీ) నాయని నర్సింహారెడ్డి:—ఈ రోజుతో అసెంబ్లీ సమావేశాలు ముగుస్తున్నాయి. మేము రూలు 304 కు సంబంధించి కొన్ని నోటీసులు యిచ్చి ఉన్నాము. మొన్నటి రోజున జరిగిన బి. ఎ. సి. లో ఈ రోజున రెండు నోటీసులు తీసుకుంటామని స్పీకరు గారు మాకు హామీ యిచ్చారు. మేము యిచ్చిన మిగతా నోటీసులు వాటిని స్టార్డ్ క్వశ్చన్సుగా ఎడ్మిట్ చేస్తున్నారా లేక అన్‌స్టార్డ్ క్వశ్చన్సుగా ఎడ్మిట్ చేస్తున్నారా ఏమి చేస్తున్నారో తెలియపరచవలసిందిగా తమరిని కోరుతున్నాను.

మిస్టర్ డిప్యూటీ స్పీకరు:— మేము వాటిని మినిస్టర్సు పంపించి వాటికి ఆన్సర్సు యిప్పించడం జరుగుతుందని యిందాక స్పీకరు గారి ఎనౌన్సుమెంటులో స్పష్టము చేసారు.

(శ్రీ) వి రాంభూపాల్ చౌదరి:—అధ్యక్షా, సభాధ్యక్షులంటే మాకు ఎంతో గౌరవం ఉంది సభాధ్యక్షులు అని పార్టీలకు చెందిన వ్యక్తులు ఉంటారు. ఇక్కడ ఉన్నటువంటి సెంట్రల్ హాలులో ఉన్న సభాధ్యక్షులుగా ఉన్న వెంకటరత్నంగారి ఫోటోలో వారి పార్టీ అధినేత అయిన (శ్రీ) రామారావు గారి ఫ్యాడ్జ్ ఉన్నది. ఇట్లాగ స్పీకరు గారి ఫోటో ఎగ్జిబిట్ చేసినప్పుడు దాని మీద పార్టీ అధ్యక్షుల ఫ్యాడ్జ్ ఉండకుండా విషయములో స్పీకరు గారు తమ రూలింగు యివ్వాలి. ఇట్లాగ పార్టీ అధినేత ఫ్యాడ్జ్ పెట్టుకున్న స్పీకరుగారి ఫోటో సెంట్రల్ హాలులో ఎగ్జిబిట్ చేయడం ఎంతవరకు సమంజసము. I request the Chair to give a ruling on this.

(Mr. Speaker in the Chair)

Mr. Speaker:— I will examine, and take action, if necessary.

Government Bills

Andhra Pradesh Gram Panchayats (Third Amendment) Bill, 1986.

పంచాయితీరాజ్ శాఖమంత్రి (శ్రీ) కె. రామచంద్రరావు) :— అధ్యక్షా, గ్రామ పంచాయతీలకు సంబంధించిన ఈ చిన్న సవరణకు సంబంధించి దీని మీద 29 నాడు జరిగిన చర్చలలో సభ్యులు (శ్రీ) రాజేశ్వరరావు గారు కొన్ని అభ్యంతరాలు లేవదీశారు. జిల్లా పరిషత్తుల, సమితులకు సంబంధించిన స్థానములో జిల్లా పరిషత్తు, మండల ప్రజా పరిషత్తుల, ప్రణాళికా అభివృద్ధి మండలాలకు సంబంధించిన బిల్లు పాసు చేసుకున్నప్పుడు దానికి సంబంధించి కొన్ని సవరణలతో యిది ఉద్దేశించబడి పెట్టినటువంటి బిల్లు యిది. అదే కాకుండా సెక్షను 17 క్రొత్తగా ఇన్సర్టు చేయడం జరిగింది. దీనిలో ఉద్యోగస్తులను గ్రామపంచాయతీలకు మెంబర్సుగా. నర్సంచులుగా ఉండడానికి వీలు లేకుండా డిస్ క్వాలిఫైడ్

చేయడం జరిగింది. కొంతమంది సభ్యులు సూచనల మేరకు గత అసెంబ్లీలో సమావేశాలలో వచ్చిన ప్రశ్నల సందర్భంలో ఇండస్ట్రియల్ వర్కర్సుకు పబ్లిక్ అండర్ టేకింగు అయినటువంటి కార్పొరేషన్లలో పని చేస్తున్నటువంటి వర్కర్సుకు అంటే స్టేట్ గవర్నమెంటు, సెంట్రల్ గవర్నమెంటు ఇండస్ట్రీస్‌లో పని చేస్తున్నటువంటి వ్యక్తులకూడా ఈ సవరణ ఎక్స్‌టెండ్ చేయాలని, డిస్‌క్వాలిఫికేషనుకు సంబంధించినటువంటి సమాధానంగా చెప్పినప్పుడు ఆలోచిస్తున్నామని చెప్పడం జరిగింది. ప్రతిపక్షాలు సభ్యులతో మాట్లాడినప్పుడు కోఆపరేటివ్ సంస్థలు గురించి కూడా పరిశీలన చేయాలనే ఆలోచన వచ్చింది వారి సూచనల మేరకు అఫిషియల్ ఎమెండుమెంటు కూడా యివ్వడం జరిగింది. ఇండస్ట్రియల్ అండర్ టేకింగ్స్‌లో గాని, సెంట్రల్ గవర్నమెంటు, స్టేట్ గవర్నమెంటులలో గాని కోఆపరేటివ్ సంస్థలలో పని చేస్తున్నటువంటి వారి కోసము డిస్‌క్వాలిఫికేషను కోసము ఈ సెక్షను ప్రవేశ పెట్టడం జరిగింది. అయితే రాజేశ్వరరావు గారు దీనికి లీగల్ వేలిడిటీ ఉంటుందా, కానిస్టిట్యూషను వేలిడిటీ ఉంటుందా అనేపాయింటు రైజ్ చేయడం జరిగింది. లా డిపార్టుమెంటు అధికారులతో ఈ విషయం గురించి చర్చించడం జరిగింది. సెక్యూరిటీ ఉందని సుప్రీం కోర్టు రూలింగు చూపించడం జరిగింది. ఈ సవరణ సభవారి ఆమోదము కోసము ముందు ఉంచుతున్నాను.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు :— అధ్యక్షా, మంత్రిగారు బిల్లు ప్రవేశ పెడుతున్నారు. అది ప్రభుత్వ విధానం గ్రామ పంచాయతీలలో ఉద్యోగస్తులను అధికారులను పంచాయతీ సభ్యులుగాను, సర్పంచ్‌లుగా రాకుండా చేసే సద్దుద్దేశ్యమే తప్ప—పని చేస్తున్నటువంటి వారి గురించి నిషేధాలు యిదివరకే ఉన్నాయి. ఇవి క్రొత్త విషయాలు ఏమీ కావు ఆఫీసర్సు ప్రొఫిట్‌లో ఉన్నవారు ఈ పరిధిలోనికి రాకుండా కేంద్రంలో రాష్ట్రంలో ఉన్నవారికి అమలుపరుస్తున్నారు. నాకు అంతవరకు అభ్యంతరం లేదు. పరిశ్రమలో పని చేసే అధికారులు, ఉద్యోగస్తులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పరిశ్రమలలో రెగ్యులర్‌గా జీతాలు పొందుతూ అవసరమైన సౌకర్యాలు పొందుతూ ఉన్న పెన్షన్ ఉద్యోగస్తులందరిని పంచాయతీ సభ్యులు కాకుండా చేయడానికి నాకు అభ్యంతరం లేదు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పారిశ్రామిక కార్మికులు ఉన్నారు కాబట్టి గురి చేయాలన్నా, ప్రయివేటు పరిశ్రమలలో ఉన్న కార్మికులను గురి చేయాలన్నా గురి చేయవచ్చు. వారు అట్లాగ ఎందుకు చేస్తున్నారంటే వారు కొన్ని కారణాలు చెప్పారు. పారిశ్రామిక కార్మికులకు తగినంత సమయం దొరకదట. సభ్యుడుగా, సర్పంచ్‌గా ఉండడానికి తగినంత సమయం దొరకదు అనేది నిషేధమా? సభ్యుడుగా ఎన్నికైనవాడు సమయంకల్పించుకొంటాడు. లేకపోతే పరిశ్రమలో ఉద్యోగం వదులుకోవచ్చు. లేకపోతే శలవు తీసుకుంటాడు. శని ఆదివారాలు పని చేయవచ్చు. అతను ఏమైనా చేయవచ్చు. ఈ సందర్భంగా నేను మొన్న చర్చ జరిగినప్పుడు వారికి గుర్తు చేసినప్పుడు—లా డిపార్టుమెంటు పట్ల

నాకు గౌరవం ఉంది. వారి పట్ల ఉన్న గౌరవాన్ని ఒకసారి యిబ్బంది పెట్టక తప్పదు. మంత్రిగారు సమాధానం చెబుతూ లా డిపార్టుమెంటు కి యరెన్సు యిచ్చింది, సుప్రీం కోర్టు రూలింగు ఇచ్చింది అని చెబుతున్నారు. ఆర్టికల్ 14 లో కులము, మతము, వర్గం, ప్లేస్ అనే కారణాలపై డిస్ క్వాలిఫై చేయడానికి వీలులేదని సుస్పష్టంగా రాజ్యాంగములో చెప్పారు ప్లేస్ ఆఫ్ వర్కరు అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలలో వర్కర్సు అని చెప్పారు వేతనం పొందని వాడు, సెటిల్డ్ వేతనం పొందని వాడు, అటువంటి కార్మికుడు మంత్రి గారి కానిస్టిట్యూషన్లు ఉండవచ్చు; గౌరవ సభ్యుల కానిస్టిట్యూయన్సీలో ఉండవచ్చు; గోదావరి ఖనిలో ఉండవచ్చు, బెల్లంపల్లిలో ఉండవచ్చు, కొత్త గూడెంలో కార్మికులు ఉన్నారు. ... ... ఎక్క డెక్కడయితే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యములో బొగ్గుగనులలో పని చేస్తున్న కార్మికులున్నారో, వారు గ్రామ పంచాయితీలకు పోటీచేయరాదు. అలాంటప్పుడు సమితులకు వీలు లేదు, మండలాలకు వీలు లేదు స్థానిక స్వపరిపాలనా యంత్రాంగంనుండి కార్మికులను మినహాయించే ఈ డిస్సాహసానికి పూనుకొనే పరిస్థితికి ఎన్. టి. ఆర్. ప్రభుత్వము రావడము ప్రయత్నించ తగ్గ విషయం కార్మిక వర్గము ప్రపంచ వ్యాప్తంగా- మనదేశ రాష్ట్ర చరిత్రలోనే తక్కువది కాదు. మన రాజకీయ జీవితంలో కూడా కార్మికునికి పాత్ర సువర్ణాక్షరాలతో లిఖించతగిన పాత్ర. ఈ అధికారముతో ఈ ప్రభుత్వము రేపు, అసెంబ్లీకిగాని, పార్లమెంటుకుగాని వద్దని అధికారమిస్తే దాన్ని కూడా అంగీకరిస్తారు. కార్మిక వర్గంలో వుండడం వల్ల వచ్చిన నేరానికి, ఆ పాపానికి, కార్మికుడిని, స్థానిక స్వపరిపాలనా యంత్రాంగం నుండి భాగస్వామి కాకుండా చేసే పద్ధతి ఘోరమైన నేరం శుంతవ్యం కానటువంటిదిగా గుర్తించబడుతుందని హెచ్చరిక చేస్తున్నాను. మిగతా ఉద్యోగస్తులను పెట్టినందుకు నాకు అభ్యంతరం ఏమీలేదు. కార్మికుడు అనే పదాన్ని దానిని నుంచి తొలగించండి. లేకపోతే ఈ చట్టాన్ని వ్యతిరేకిస్తాము, ఛాలెంజి చేస్తాము. మన రాష్ట్ర శాసన సభ గౌరవానికి భంగకరమని మనవి చేస్తున్నాను. 10-10 a.m.

శ్రీ బి. వెంకటేశ్వరరావు (మధిర):— అధ్యక్షా, మంత్రిగారు తెచ్చిన సవరణపై రాఘవేశ్వరరావుగారు చెప్పినట్లుగా. పారిశ్రామిక కార్మికుడిని స్థానిక సంస్థల నుండి భాగస్వామి కాకుండా చేయడం అన్యాయం. పూర్తిగా ఉద్దేశ పూర్వకంగా చేసినట్లు కనబడుతున్నది. ఇతర ఉద్యోగులున్నారు. అంతవరకు మాకు అభ్యంతరం లేదు, గ్రామాలలో అనేకచోట్ల కార్మికులున్నారు. వాళ్ళను స్థానిక సంస్థల నుండి పోటీచేయడాన్ని తీసివేయడం సరియైనదికాదు. పారిశ్రామిక కార్మికుడు గ్రామ పంచాయతీలలో పోటీచేసే అర్హత వుంది. ఇది రాజ్యాంగం ప్రసాదించిన హక్కు. దీన్ని తీసివేయడం రాజ్యాంగ విరుద్ధమవుతుంది. కనుక కార్మికుడికి ఈ చట్టములోనుండి మినహాయింపు వుండాలని, ఈ సవరణను అంగీకరించాలని కోరుతున్నాను.

శ్రీ సి హెచ్. విద్యాసాగరరావు:— అధ్యక్షా, ఈ చట్టములో కార్మికుడు గ్రామ పరిపాలనా యంత్రాంగంలో పాల్గొనకుండా, చేస్తున్నారు. ఈ చట్టము లోని ఆబ్జెక్ట్సులో స్పష్టంగా చెప్పలేదు. ఏ విధంగా కార్మికుడు గ్రామపంచాయతీ యొక్క డిస్చార్జి చేయలేకుండా పోతున్నాడో, ఎక్కడ అది జరిగిందో ఉదాహరణ యివ్వలేదు. ఎక్కడయినా గ్రామపంచాయతీ రద్దయిందా? అటు వంటి ఉదాహరణ మంత్రిగారు కనీసము సభలోనయినా చెప్పలేని పరిస్థితి వుంది. దీనిబట్టి చూస్తే, ఏదో కొంత వారికి ఆటంకంగా వుండి, వారిని తీసివేయడానికి లేదా కార్మికులను స్థానిక స్వపరిపాలనా వ్యవహారాలలో పాల్గొనకుండా చేయడం కోరకే, ఈ చట్టాన్ని తెస్తున్నారని భావిస్తున్నాము. ముఖ్యంగా మంత్రిగారి నియోజకవర్గంలో చాలా పరిశ్రమలున్నాయి బహుశా అది ఆటంకంగా వుంది గనుక, ఈ సాకుతో ఆ కార్మికులను స్థానిక స్వపరిపాలనా యంత్రాంగములో భాగస్వాములు కాకుండా మంత్రిగారు చేస్తున్నారేమోనని అపవాదం చేయవలసి వుంటుంది. చేయవలసిన అవసరం కూడా కలుగుతున్నది. ఈ కార్మికులు కేవలము పట్టణాలకే లిమిట్ అయిలేరు ఎన్నో గ్రామాలలో కూడా కార్మికులున్నారు. మైళ్లకొద్ది దూరం నుండి కార్మికులు సైకిళ్ళ మీద కర్మాగారాలకు వచ్చి పని చేస్తున్నారు. ముఖ్యంగా మెదక్ జిల్లాలో, కరీంనగర్ జిల్లాలలో కొన్ని వందల గ్రామాలు కార్మికులు నివసించేవి వున్నాయి. కరీంనగరులో సింగరేణి అనుకోండి బసంత్‌నగర్ అనుకోండి, అక్కడ చాలామంది కార్మికులు గ్రామపంచాయతీలలో సర్పంచులుగా వున్నారు. రోజూ వారు ఒకవైపు తన ఫ్యాక్టరీలోని డ్యూటీ చూచుకుంటూ, మరొకవైపు గ్రామంలోని మంచి చెడ్డలను చూసుకుంటూ, మరింత సమర్థవంతంగా పనిచేస్తూ, వారివిజ్ఞానాన్ని పెంచుకొంటున్నారు. గ్రామంలో ఏ విధంగా అభివృద్ధి పనులు చేయాలో, ఏ సమస్యను ఏ విధంగా పరిష్కరించాలో ఆలోచించడం వల్ల వారి విజ్ఞానము మరింత పెంపొందించుకొనుటకు అవకాశము ఏర్పడుతున్నది. అటువంటి అవకాశము లేకుండా ఎందుకు చేస్తున్నారు? ఇది కార్మిక చట్టానికి విరుద్ధంగా వుంది. ఈ చట్టంలో కార్మికుడిని మినహాయించక పోతే మా పార్టీ ఈ చట్టాన్ని వ్యతిరేకిస్తుందని మనవి చేస్తున్నాను. దయచేసి ఇప్పటికయినా దీన్ని ఉపసంహరించుకోవాలి. లా డిపార్టుమెంటని చెబుతున్నారు. మీరు ఏవిధంగా చెబితే లా డిపార్టుమెంటు ఆ విధంగా చేస్తుంది. కోర్టుకు పోతే ఇది నిలవదు. మా సలహాలను తీసుకోండి, మనము మరల కూడా చర్చిద్దాము. మరొకసారి పునరాలోచన చేయాలని, ఈ చట్టాన్ని వాపసు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ నాయని నర్సింహారెడ్డి :—అధ్యక్షా, తెలుగు దేశం ప్రభుత్వము కాంగ్రెసు వారిని ఓడించి అధికారంలోకి వచ్చింది. కాంగ్రెసు ప్రభుత్వములో కార్మికుడికి పంచాయతి ఎన్నికలలో పోటిచేసే అధికారముండే. వీరు వచ్చిన తరువాత, అదేయాక్ట్‌ని తీసివేస్తున్నారు. ప్రభుత్వం ప్రకటించే ప్రతి కార్యక్రమంలో ఉదయం నుండి సాయంత్రము వరకు కార్మికుల గురించే మాట్లాడుతున్నారు.

అట్లాంటి ఈ ప్రభుత్వము ఈ బిల్లును తీసుకొని రావడం చూస్తే, చెప్పేది ఒకటి, చేసేది మరొకటిగా కనబడుతున్నది. ఇపుడే చట్టము లో, కార్మికుడికి పంచాయతీలలో పోటీచేసే అధికారాన్ని లేకుండా చేస్తున్నారు. కార్మికులలో మనకంటే మేధావులు, తెలివయినవారున్నారు. వారి యొక్క తెలివిని, నైపుణ్యతను స్థానిక పరిపాలనా యంత్రాంగములో ఉపయోగించుకొనే అవకాశం లేకుండా ప్రయత్నిస్తున్నారు ఇది న్యాయం కాదు. చాలా మంది కెపబుల్ హాండ్స్ నిర్వహించులుగా పని చేస్తున్నారు. వాకు తెలిసిన పంచాయతీలో పని చేస్తున్న కార్మికులు తన ఉద్యోగ ధర్మాన్ని కాపాడుకొంటూ, సగయూపైసా తీసుకోకుండా ఉచితంగా పంచాయతీలలో పని చెస్తున్నవారున్నారు. ప్రభుత్వోద్యోగులను లేకుండా చేస్తున్నారంటే అందులో అర్థముంది. కాంగ్రెసు వారికన్నా విపరీతంగా అన్యాయమైన ఈ చట్టాన్ని తెస్తున్నారు. మా తెలుగు దేశం పార్టీ తరపున మేము పూర్తిగా దీన్ని వ్యతిరేకిస్తున్నాము. ఈ చట్టము పారిశ్రామికుల హక్కులకు భంగము కలిగిస్తున్నది. హైదరాబాదు మునిసిపాలిటిలో పని చేస్తున్న చాలా మంది, అలాగే స్టేట్ గవర్నమెంటు అండర్ టేకింగ్స్‌లో పని చేస్తున్నవారు కూడా పోటీ చేస్తున్నారు. వాళ్లు కెపబుల్ హాండ్స్‌గా కూడా రుజువు చేసుకొన్నారు. ఈ బిల్లును ఉపసంహరించుకొని, తిరిగి పునరాలోచన చేయవలసిందిగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ ఎం. ఓంకార్ (నగరంపేట్) :—అధ్యక్షా, ప్రభుత్వోద్యోగులకు, ఎన్నికలలో పాల్గొనకుండా చేస్తున్నారంటే అర్థముంది. కాని స్టేట్ లేక సెంట్రల్ గవర్నమెంటు కంట్రోల్‌లో పారిశ్రామిక సంస్థలలో వున్నటువంటి కార్మికులకు హక్కు లేకుండా చేయడం ఏ విధంగా చూచినప్పటికీ మంచిది కాదు. చట్టరీత్యా చెల్లదు. ఎవరు కోర్టుకు వెళ్లినా ఇండస్ట్రియల్ డిస్ప్యూట్ యాక్ట్ గాని, వర్క్‌మెన్ కాంపెన్‌సేషన్ యాక్ట్ గాని ఆ పరిధిలోకి వచ్చే కార్మికులను ఒక విధంగా చూడమని, ప్రయివేటు రంగములో వున్న వారిని, పబ్లిక్ సెక్టారులో వున్న వారిని మరొక విధంగా చూడమని ఎవరూ అనరు. కాబట్టి చట్టరీత్యా చెల్లదని మనవి చేస్తున్నాను. రాజకీయంగా చూచినా, ఇది చాలా హానికరమని అంటున్నాను. రాజకీయంలో కార్మిక వర్గం లేనిదే రాజ్యము లేదు.

వైం గురించి అంటారా - అడ్వొకేట్స్‌గా వున్నవారు, డాక్టర్సుగా వున్న వారు, ఎం. ఎల్. ఎ. లుగా వుంచవచ్చు. కార్మికుడు మాత్రము ఈ పని చేయలేడంటే అది అర్థములేని విషయం. తప్పకుండా వారికి వైం ఇస్తారు. ఏదోవిధంగా వారు సర్దుకొని వైం సంపాదించుకొంటారు. కనుక ఆ భాగాన్ని తీసివేయాలని కోరుతున్నాను. ఈ పంచాయతీ ఎన్నికలు ఎపుడు వస్తాయి అన్న విషయంపై - మొన్న నేను మండలి చర్చలు జరిగినపుడు నేను లేను. ఏదయినా నిర్దిష్టంగా హామీ యిచ్చినట్లుగా పత్రికలలో నాకు అగపడలేదు. కాకపోతే, గ్రామ పంచాయితీలను బైఫర్‌కేట్ చేయవలసిన అవసరం చాలా వుంది. అందుచే, మీరు అర్డర్సు ఇస్తేతప్ప, లోయర్ లెవెల్‌లో ఇంప్లిమెంట్ చేసేవిధంగా లేరు,

10–20 a.m.

హైఫర్ కేట్ చేయాలని గ్రామస్థులు చాలా మంది దరఖాస్తులు పెట్టుకొని వున్నారు. దాని మీద ఒక ఆర్డరు యివ్వాలి. దాని కోసం ఆర్డర్సు వాళ్ళు ఇస్తే సప్ప క్రింది వారు పరిశీలించటట్లుగా లేదు. చాల గ్రామాలు హైఫర్ కేషన్ కోసం దరఖాస్తు పెట్టి ఉన్నారు. దయ చేసి ఆ విషయంలో కూడా ప్రభుత్వం నిర్ణయం తీసుకుని ఆర్డరు ఇవ్వడం మంచిది.

శ్రీ పి జనార్ధనరెడ్డి (ఖైరతాబాద్) :— అధ్యక్షా, 1981 లో గ్రామ పంచాయతీ ఎలక్షన్సు అయినప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు వారు కార్మికులకు పోటీ చేసే అవకాశం ఇచ్చారు. నా నియోజక వర్గంలో ఇద్దరు కార్మిక సర్పంచిలు ఉన్నారు, వారు వారి గ్రామాలను బాగా అభివృద్ధి చేశారు; మేనేజిమెంటు కూడా వారితో సహకరించి వారు పనికి వెళ్లని రోజున లీవు ఇవ్వడం ఐదు సి వత్సరాలు వెళ్లక పోయినా స్పెషల్ లీవు ఇవ్వడం జరుగుతున్నది. కాబట్టి ఇప్పుడు కార్మికులకు ఉండే అటువంటి హక్కును తీసి వేయడం చాల విచారకరం అయిన విషయం కొత్త హక్కులను కలుగజేయాలి గాని ఉన్న హక్కులను తీసివేయడం అన్యాయం. పారిశ్రామిక కార్మికులకు కూడా పోటీ చేసే అధికారం ఈ బిల్లులో ఇవ్వాలని మనవి చేస్తున్నాను.

శ్రీ సిహెచ్. జయరాంబాబు (గుంటూరు–II) :— పారిశ్రామికుడుని పంచాయతీ సర్పంచి కాకుండా నిషేధించే ఈ బిల్లు చాల అన్యాయం. నా నియోజక వర్గంలో జ్యూట్ మిల్ కార్మికులు సర్పంచులుగా ఉండడం జరిగింది. వారు ఉన్నచోట గ్రామస్థులకు ఎటువంటి ఇబ్బందులు రాలేదు. వారి నిత్యజీవితానికి ఉద్యోగాలకు ఎటువంటి ఇబ్బందులు రాలేదు. అటువంటప్పుడు ఈ బిల్లుని పెట్టడం అన్యాయం కనుక దీనిని ఉపసంహరించుకోవాలని కోరుతున్నాను.

శ్రీ ఎ. ధర్మారావు (దుగ్గిరాల) :— పంచాయతీరాజ్ వ్యవస్థలో ఎన్నో సమూలమైన మార్పులు తెస్తున్నాము అంటే ఏదో మంచి మార్పులు వస్తున్నాయేమో వాటికి ఆర్థిక వనరులు అధికారాలు ఇస్తున్నారేమో అనుకున్నాము. ఓంకార్ గారు చెబుతూ ఉంటారు. పని లేని వాడు పిల్లితల గొరిగాడు అన్నట్లు అని. అట్లా ఉంది ఇది. కార్మికుడికి ఉన్న హక్కును తీసివేసే ఈ సవరణ హర్షించ తగినది కాదు. ప్రజలు చైతన్యవంతం అవుతున్నకొద్ది ప్రభుత్వము ప్రోత్సహిస్తూ వచ్చింది. మేజర్ పంచాయతీలకు ఎస్టాబిష్‌మెంటు చార్జెస్ ప్రభుత్వమే భరించేటట్లుగా అంజయ్యగారు చేశారు. మైనర్ పంచాయతీలకు కూడా సహాయం చేస్తామని అన్నారు. వారు ఒక గుమాస్తానైనా పెట్టుకోవలసిన అవసరం ఉంటుంది. ముఖ్యంగా మనం ఎస్. సి లకు, ఎస్. టి. లకు రిజర్వేషన్సు అమలు జరుపుతున్నాము. వారిలో చాల మంది ఇల్లిటరేట్ సర్పంచిలు వస్తున్నారు. కాబట్టి వారికి ఒక గుమాస్తా అయినా ఉండాలి. మినిమమ్ ఎస్టాబ్లిష్‌మెంటు చార్జెస్ ప్రభుత్వం భరించేటట్లు నిర్ణయం తీసుకోవాలని మనవిచేస్తున్నాను. తరువాత గ్రామ పంచాయతీలకు ఎన్నికలు మూడు నెలల్లో జరపమని హైకోర్టు

ఆదేశాలు ఇచ్చింది. ఆ గడువు ముగియ వస్తున్నది. ముందస్ ఎలక్షన్సుకంటే పేటికి ముందుగానే ఎలక్షన్సు జరపాలి. అది కన్వీనియంటుగా ఉంటుంది. ప్రభుత్వానికి ఖర్చు కూడా తగ్గుతుంది, ప్రజలకు కూడా బాగా ఉంటుంది.

శ్రీ బద్దం బాల్ రెడ్డి (కారవాన్) :— ఈ బిల్లుని మేము వ్యతిరేకిస్తున్నాము. ఎందుకంటే తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోనికి వచ్చేప్పుడు కార్మికుల సహాయం చేతనే అధికారంలోనికి వచ్చింది. మన ముఖ్యమంత్రిగారు కార్మిక సంక్షేమం గురించే ఎప్పుడూ చెబుతూ ఉంటారు. అయితే సామాన్యకార్మికుడు పారిశ్రామికుడుగా పని చేస్తున్నప్పుడు మనం అతనికి గ్రామ పంచాయతీ లెవెల్ అధికారం ఇస్తే తప్పేమిటి? డాక్టర్లు, ఇంజనీర్లు, వ్యాపారస్థులు, సినిమా ఎక్టర్లు ఎం. ఎల్. ఏలుగాను ఎం. పి. లు గాను కావచ్చు గాని ఒక సామాన్య కార్మికుడు గ్రామ సర్పంచిగా గ్రామం సేవచేయడానికి వీలు లేకుండా తెలుగు దేశం ప్రభుత్వం ఈ బిల్లు ఎందుకు తెచ్చింది? ఇది కార్మిక వ్యతిరేక విధానం. కార్మికులకు గ్రామ సర్పంచిగా సేవ చేసే భాగ్యము కల్పించడానికి కాంగ్రెస్ ప్రభుత్వం అవకాశం కల్పిస్తూ 1959 లో చేసిన చట్టాన్ని ఈ నాడు సవరణ చేయడం సుంచిది కాదు. దీనిని ఉపసంహరించుకోవాలని కోరుతున్నాను. మాకు బలం ఉంది పాస్ చేయాలి అని అనుకుంటే భారతీయ జనతా పార్టీ తరపున వ్యతిరేకిస్తున్నాను.

శ్రీ మహమ్మద్ జాని :— ఈ నాడు దేశంలో మేధావులు చదువుకున్న వారు అందరం పోట్టకోసము ఉద్యోగాలు చేసుకుంటారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ సంస్థలలో పని చేస్తున్నవారు గాని ప్రయివేటు ఆర్గనైజేషన్సులో ఉన్నవారు గాని అందరికి రాజకీయ హక్కులు కావాలి అని డిమాండు చేస్తున్న తరుణంలో మనం ఉన్న చిన్న అవకాశాన్ని కూడా తీసి వేయడం సమంజసం కాదు. కొన్ని గ్రామాలలో అసలు చదువుకున్నవారే ఉండని పంచాయతీలు ఉంటాయి అక్కడ ఏదో ఒక కార్మికుడు ఏదో పరిశ్రమలో పనిచేస్తూ ఉంటే అతను గ్రామానికి సేవ చేసే అవకాశం ఉంటుంది. ఆ అవకాశాన్ని కూడా అక్కడ గ్రామప్రజలకు లేకుండా చేయడం భావ్యంకాదు. ఇది ప్రజావ్యతిరేకమైన బిల్లు. ప్రభుత్వం దీనిని ఉపసంహరించుకోవాలి మా పార్టీ పూర్తిగా దీనిని వ్యతిరేకిస్తుంది.

శ్రీ జి. మల్లేష్ (అసిఫాబాద్): - అధ్యక్షా, మన పంచాయతీరాజ్ శాఖా మాత్యులు ప్రవేశ పెట్టినట వంటి ఈ బిల్లు సరిఅయినది కాదు. ఎందుకంటే ఈనాడు దేశంలో మన రాష్ట్రం కూడా పారిశ్రామికవంతంగా అభివృద్ధి చెందుతున్నది. రాష్ట్రంలో అనేక మేజర్ గ్రామ పంచాయతీలు పారిశ్రామిక ప్రాంతాలలో గనులు అవి ఉండే చోట ఉన్నాయి. అటువంటి గ్రామాలలో కార్మికులు సర్పంచిలుగా ఎక్నకఅయి తమ విధులను చక్కగా నిర్వర్తించే అవకాశం ఉంది. మన చట్టంలో యీ కార్మికుడు తన విధులు డ్యూటీలో 10-30 a.m.
ఉంటూ పూర్తి చేయకపోతే యి కో పద్ధతిలో అతని మీద యాక్షన్ తీసుకునే

విధంగా ప్రొవిజన్స్ ఉన్నాయి వాటిని యీ ప్రభుత్వం ఉపయోగించుకోవచ్చును. అంతేగాని యీ సర్ పంచ్ గా ఉన్నవాడు ఇండస్ట్రీస్‌లో పనిచేయకూడదని యీ బిల్లులో ఎమెండుమెంటు తీసుకురావడం - ఆలోచనారహితమైనటువంటిది. ఈ విషయ లో మాతోపాటు తెలుగుదేశం పార్టీ శాసనసభ్యులు కూడా యీ ఎమెండుమెంటు ఉండకూడదనే విషయంలో సహకరిస్తారని ఆశిస్తున్నారు. ఒక ప్రక్క యీ కార్మిక కళ్యాణం కోసం ఉన్నామని యీ తెలుగుదేశం పార్టీ చెప్పుకుంటూ యీ విధంగా కార్మికులకు వ్యతిరేకంగా చేస్తున్నారు. కార్మికుడు సర్ పంచ్ గా ఉన్నందువల్ల అతనికి ఆనరరీ పేమెంటు యిస్తున్నారా ? ఎక్స్‌ట్రా ఎస్.సి. గాని ఎస్.టి. గాని సర్ పంచ్ గా ఉన్నపుడు పేమెంటు చేస్తున్నారు గాని మిగితావారికి బీతాలు లేవు. ఈ కార్మికుల అభివృద్ధికోరకు యీ కార్మికులు తమ సేవలను సర్ పంచ్ గా ఎలక్టుకావడంద్వారా వినియోగిస్తున్నారు. లటువంటి దానిని యీ తెలుగుదేశం ప్రభుత్వం వారు సేవలు చేయడానికి వీలులేకుండా యీ బిల్లు తీసుకవచ్చింది కాబట్టి యీ బిల్లును ఉపసంహరించుకోవాలని యీ ప్రభుత్వమును, మంత్రిగారిని కోరుతున్నాను. కమ్యూనిస్టుపార్టీ దీనికి తీవ్రంగా వ్యతిరేకిస్తున్నది. కార్మికులకు యీ గ్రామపంచాయతీ ఎన్నికలలో సర్ పంచ్ గా పోటీ చేసే అవకాశం కల్పించాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను

శ్రీ ఎం. భాగారెడ్డి :—అధ్యక్షా, మంత్రిగారికి యీ పంచాయతీరాజ్ వ్యవస్థలో అనుభవం ఉంది. అటువంటి వ్యక్తి యిటువంటి ఎమెండుమెంటును తెస్తారని ఊహించలేదు. ఎవరైనా సలహా యిస్తే వారు యీ కార్మికుడు గారికుపంచాయతీ ఎన్నికలలో పార్టిగానే అవకాశం లేకుండా యీ ఎమెండుమెంటు తెచ్చారేమో కాని వారి పెర్సనల్ వ్యూ అది కాదని అనుకొంటున్నాను. వారు యీ గ్రామపంచాయతీ బిలుకు ఎమెండుమెంటు తెస్తే కొత్తగా బి.సి.ల కోటకు, వుమెన్ కోటకు సీటులలో, మండలాలలో రిజర్వేషన్స్ పెడుతూ తెచ్చినారు కాబట్టి యీ గ్రామ పంచాయతీలలో కూడా బి.సి.లకు, వుమెన్‌కు రిజర్వేషన్స్ తెస్తారని అనుకున్నాను. ఆ విధంగా పంచాయతీ లెవెల్ కూడా బి సి లకు న్యాయము చేస్తారని అనుకున్నాను. మరల యీ ఎన్.టి.ల, పంచాయతీలకు ఎన్నికలు జరిగే లోపల, సడుస్తుందో లేదో తెలియదు కనుక యీ సెషన్‌లోనే మంత్రిగారు ఆ ఎమెండుమెంటును తెస్తారని అనుకున్నాను మంత్రిగారికే బాగా తెలుసు. కొందరు సర్ పంచ్‌లు ఇండస్ట్రీస్‌లో పనిచేస్తున్నవారు యీ గ్రామ పంచాయతీలు ఇంప్లిమెంట్ కావడానికి వారియొక్క సేవలు ఉపయోగించుకొని వారి గ్రామాలను వారు పనిచేస్తున్న ఇండస్ట్రీస్ ద్వారా ఎడాప్ట్ చేయించుకొని ఇండస్ట్రీయలిస్టుల ద్వారా రోడ్ల కొరకు, స్కూలు బిల్డింగుల కొరకు డబ్బును తీసుకొని వచ్చి గ్రామాలకు లాభం చేస్తున్నారు. ప్రభుత్వం రిసోర్సెస్ లిమిటెడ్ గా ఉన్నపుడు, ఆ లిమిటెడ్ రిసోర్సెస్‌తో అన్ లిమిటెడ్‌గా ఉన్న యీ గ్రామాల అభివృద్ధిని సాధించడం సాధ్యం కాదు కాబట్టి ఏ రిసోర్సెస్ నుంచైనా ఈ గ్రామాల అభివృద్ధికి డబ్బు

తీసుకోవాలన్నపుడు ఈ విధంగా ఇండస్ట్రీస్‌లో పనిచేసే కార్మికులు ఆ డబ్బును సమకూరుస్తున్నపుడు ఈ విధమైన ఎమెండుమెంటును మంత్రిగారు తీసుకువస్తారని అనుకోలేదు. కాబట్టి పంచాయతీరాజ్‌కు కావలసిన అవసరమైన ఎమెండుమెంటులు తీసుకురావాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

Mr. Speaker :—There are two parts :

"Sec. 17: No village servant and no other officer or servant of the State or Central Government or of a local authority or an employee of a workman of any industrial undertaking owned or controlled by the State or Central Government shall be qualified for being chosen as or for being a member of a Gram Panchayat."

డాక్టర్ జి. కుటుంబమ్మ (వేపెంబరి) :—గౌరవనీయులైన పంచాయతీరాజ్ మంత్రిగారు ప్రవేశపెట్టిన యీ బిల్లును మా పార్టీ తరపున నేను వ్యతిరేకిస్తున్నాను. మంత్రిగారు చెప్పినట్లు కార్మికుడు ఇండస్ట్రీస్‌లో పని చేస్తున్నపుడు పంచాయతీ ఎన్నికలలో పాల్గొనరాదనేది మంచిది కాదు ఎందుకంటే యీ కార్మికులు కూడా పంచాయతీలలో స్థానికంగా ఉండే ప్రజలలో ఉండేవారే, ప్రత్యేకవ్యక్తి కాదు. ప్రస్తుతం తెచ్చిన బిల్లులో కార్మికుడు పంచాయతీలలో సర్పంచ్ కాకూడదని అనుకుంటే యీ కార్మికులలో గ్రామాలలో పనిచేసే స్త్రీలు కూడా ఉన్నారు కాబట్టి వారు కూడా యీ ఎమెండుమెంటు ద్వారా అనర్హులు అవుతారు అనే అనుమానం వస్తున్నది. ఇపుడు నటులు, నాట్యకత్తెలు యీ పంచాయతీ ఎన్నికలలో పాల్గొనే అవకాశం కల్పించినపుడు యీ రోజు అనేకమైన కార్మిక సమస్యలు పరిష్కరించవలసి ఉన్న సమయంలో యీ కార్మికులకు కూడా పంచాయతీరాజ్ వ్యవస్థలో పాల్గొనే అవకాశం కలిగించాలి. వేలిముద్ర వేసేవారు కూడా యీ ఎన్నికలలో పాల్గొంటున్న యీ రోజులలో చదువుకున్న కార్మికుడు గ్రామపంచాయత్‌లో పాల్గొనే అవకాశం లేకపోవడం మంచిదికాదని కాబట్టి యీ ఎమెండుమెంటు విషయంలో మంత్రిగారు పునరాలోచించాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. రామచంద్రరావు :—అధ్యక్షా, గౌరవ సభ్యులు చేసిన సూచనలు విన్నాను. అయితే ఈ ఎమెండుమెంటును తేవడానికి ముఖ్య కారణం నేను గతంలో మొదలు ఎప్పుడో జరిగింది. ఈ ఎసెంబ్లీకి 1844 ప్రశ్న శ్రీ విఠల్ రెడ్డిగారు సి.పి.ఐ. సభ్యులు యిచ్చినప్పుడు ఈ యిండిస్ట్రియల్ వర్కర్సును పంచాయతీలలో సర్పంచ్‌లుగా ఉండరాదనే వాదన చేసినారు. దాని మీద నేను ఆ క్వచ్చన్‌కు జవాబు యిస్తూ దానిని లా డిపార్టుమెంటు వారికి కన్‌సల్ చేషన్ కొరకు పంపించాను. వారి సలహా మేరకు ఈ విధంగా చేయడం జరిగింది. అంతే కాకుండా కోఆపరేటివ్ సొసైటీలలో పని చేసే సిబ్బంది విషయంలో కూడా ఈ విధంగా చేయాలన్నప్పుడు ఈ విధంగా ఫైనల్ ఎమెండుమెంటు మూవ్

చేసినాము. అయినా గౌరవ సభ్యులు ఇక్కడ వచ్చినప్పుడు ఈ పబ్లిక్ అండర్ టేకింగ్సులో పని చేసే కార్మికుల విషయంలో పెట్టనది ఈ బిల్లులో పెట్టకుండా విత్‌డ్రా చేసుకుంటున్నాను.

శ్రీ సి హెచ్. రాజేశ్వర రావు :—సి.పి.ఐ. వాళ్ళ పార్టీ సిద్ధాంతం ప్రకారం ఈ కార్మికులను ఎన్నడూ పంచాయతీలలో సర్‌పంచులుగా ఉండరాదని చెప్పలేదు. విఠల్ రెడ్డిగారి ప్రశ్నకూ దీనికీ సంబంధం లేదు. అయినా ప్రశ్నలో సమాధానాలు యిచ్చినప్పుడు ఉత్పన్నమైన వాటన్నింటిమీద ఎందుకు మంత్రిగారు యాక్షన్ తీసుకోరు? ప్రత్యేకంగా యిదే ప్రశ్న మీద ఎందుకు యాక్షన్ తీసుకున్నారు?

శ్రీ కె. రామచంద్ర రావు :—ఇప్పుడు ఇండస్ట్రియల్ వర్కర్సును యీ బిల్లులో డిలీట్ చేయడానికి నాకు ఏమీ అభ్యంతరం లేదు.

Mr. Speaker:—The question is :

The Andhra Pradesh Gram Panchayats (Third Amendment) Bill, 1986, be taken into consideration.

(Pause)

The motion was adopted and the Bill was considered.

CLAUSES 2 TO 4

Mr. Speaker:—The question is:

Clauses 2 to 4 do stand part of the Bill.

The Motion was adopted and Clauses 2 to 4 were added to the Bill.

CLAUSE 5

Mr. Speaker:—There is one official amendment to Clause 5.

Sri K. Ramachandra Rao :—Sir, I beg to move:

"In clause 5, in the new section 17 for 'Employee of a workman of any industrial undertaking".

substitute

Act 7 of 1984

"Employee of any co-operative society registered under the Andhra Pradesh Co-operative Societies Act, 1964 or an employee or a workman of any corporation of any industrial undertaking."

Mr. Speaker :—Amendment moved :

(Pause)

Mr. Speaker:— The question is:

"In clause 5, in the new section 17 for "Employee of a workman of any industrial undertaking".

substitute

Act 7 of 1964

"employee of any co-operative society registered under the Andhra Pradesh Co-operative Societies Act, 1964 or an employee or a workman of any corporation of any industrial undertaking."

(Pause)

The Amendment was carried.

Mr. Speaker:—The question is :

Clause 5, as amended do stand part of the Bill.

The motion was adopted and Clause 5 was added to the Bill.

CLAUSES 6 TO 10, CLAUSE 1, ENACTING FORMULA AND LONG TITLE

Mr. Speaker:—The question is :

Clauses 6 to 10, Clause 1, Enacting Formula and long Title do stand part of the Bill

(Pause)

The motion was adopted and Clauses 6 to 10, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

Sri K. Ramachandra Rao:—Sir, I move :

That the Andhra Pradesh Gram Panchayats (Third Amendment), Bill, 1986, be passed.

The question is :

Mr. Speaker:—Motion moved.

The Andhra Pradesh Gram Panchayats (Third Amendment) Bill, 1986 be passed.

The motion was adopted and the Bill was passed.

The Andhra Pradesh Urban Areas (Development) Amendment Bill, 1986 (L.A. Bill No. 32/86).

Minister for Municipal Administration (Sri K. Kala Venkata Rao):—Sir, I beg to move :

The Andhra Pradesh Urban Areas (Development) Amendment Bill, 1986, be taken into consideration.

10-40 a.m. Mr. Speaker:—Motion moved.

(శ్రీ ఎం. భాగారెడ్డి :—అధ్యక్షా, ఇది చాలా చిన్న బిల్లు-చిన్న ఎమెండు మెంటు. దీని మీద చర్చకుగాని, దీని మీద రిప్లయిగాని, ఓటింగుగాని, దీనికి ఎమెండుమెంట్సుగాని అవసరంలేదని మంత్రిగారు బహుశః చెప్పవచ్చు. చిన్న బిల్లు అన్నమాట వాస్తవమే. ఇది ఎస్టిమేట్ కమిటీయొక్క రెకమండేషన్స్ అనుసరించి దీన్ని చేయడం జరిగింది. భారతదేశ బడిఎ లోకథాలో 87వ రిపోర్టు ప్రకారంగా పెద్ద సిటీస్‌కు అర్బన్ డెవలప్‌మెంటు అథారిటీ ఫారమ్ చేయడం జరిగింది. దీని యొక్క ముఖ్య ఉద్దేశ్యమేమిటంటే-ఇందులో డేటుడే పాలిటిక్స్-ప్రెషర్‌గాని, ఇంటర్ ఫియరెన్సుగాని లేకుండా, ఇది ఇండిపెండెంటుగా పని చేయడానికి ఒక బాడీ ఉండాలనే ఉద్దేశ్యంతో ఎస్టిమేట్స్ కమిటీ రెకమండేషన్ ప్రకారంగా కేంద్రప్రభుత్వం రెకమండ్ చేసినటువంటి ఉద్దేశ్యం కలిగి ఉంది. ఎందుకంటే మన పట్టణాలలో ఎక్కడ చూస్తే అక్కడ, కట్టడం పట్టణం చుట్టు ప్రక్కలగాని పట్టణంలోగాని ప్లానింగ్ లేకుండా ఇండ్లు, రోడ్లుసరిగా లేక పార్కులకు స్థలాలు లేకుండా కట్టడం జరుగుతున్నది. ప్రభుత్వంపైన కూడా ప్రెషర్ రావడం, దానికి లొంగిపోవడం జరుగుచున్నది. కాబట్టి దీన్ని అవయిడ్ చేయాలనే ఉద్దేశ్యంతో వర్కాటు చేయడం జరిగింది. ఈ బిల్లు సవరణ ద్వారా ప్రభుత్వము యొక్క ఉద్దేశ్యము తెలుస్తున్నది. మునిసిపాలిటీస్‌గాని, అర్బన్ డెవలెవ్ మెంటు అథారిటిగాని, పంచాయతిగాని వాటి సర్వీసెస్‌ను సెంట్రలైజ్ చేయాలని ప్రభుత్వ ఉద్దేశ్యమని తెలుస్తున్నది. సర్వీసెస్ మొత్తం గవర్నమెంటు చేతుల్లో పెట్టుకోవడం, ఎకౌంటెంటుగాని, ఇంకా, కొన్ని పెద్ద పోస్టులకు కొన్నిటి అధికారాలను తీసుకుంటున్నామంటున్నారు. దీని ప్రకారంగా, వీరికి ఇవ్వవలసిన సాలరీస్, ఎలవెన్సు, బేసిస్‌గాని పార్విడెంటు ఫండుగాని ఇది అంతా ప్రభుత్వం ఇస్తున్నదని వాగ్దానం కూడా సెక్షన్‌లో చేసి రెండవ సెక్షన్‌లో దానికి, అర్బన్ డెవలప్ మెంటు అథారిటీ నుంచి గవర్నమెంటు ఎంత పే చేస్తుందో అది అంతా రీయింబర్స్ ఇస్తామని ఇంకో సెక్షన్‌లో చెప్పడం జరిగింది. సెంట్రలైజ్ ఆఫ్ సర్వీసెస్ మంచిదికాదు అనే ఉద్దేశ్యాన్ని నేను తెలుపుతున్నాను. దీనివల్ల ప్రతి విషయంలో ప్రభుత్వానికి సౌకర్యం కలిగించుకునేటటువంటి అధికారం మాత్రం వస్తుంది. కాని, అధికారంతోబాటు బాధ్యతలు కూడా ప్రభుత్వం చేపట్టవలసి ఉంటుంది. ప్రతి విషయంలో ప్రభుత్వం ఆఫీసర్లకు చెప్పడం జరుగుతుంది. ఎందుకంటే ఆఫీసర్లు అర్బన్ డెవలప్ మెంటు అథారిటీ చేతులో ఉండరు ప్రభుత్వం చేతులో ఉంటారు కాబట్టి, ప్రభుత్వ ఇంటర్ ఫియరెన్సు, చేసే వడ్డీ కూడా నామినల్‌గా ఉండి

పోయేటటువంటి నిబంధనం కూడా ఇందులో ఉంది. రెండవది – రెట్రాస్పెక్టివ్ ఎఫెక్టు ఇవ్వవలసిన అవసరం ఏమి ఉంది దీనివల్ల ఎన్నో సంస్థలలో డిస్పాయిమెంటు కలిగి కష్టనష్టాలకు, బాధలకు గురయ్యే అవకాశం ఉంది. ఇవి అన్నీ కూడా సూత్రప్రాయంగా రికమెండ్ చేసే బాధ్యత ఉంది. సెలక్ట్ కమిటీ సభ్యులలో తమరు చూస్తున్నారు– నోన్ బిలులు హేస్టీగా డ్రాఫ్టు తయారుచేయడం, పుష్–థ్రూ చేసి ఏవిధంగానో తొందరగా పాసు చేసి పంపాలనే దోరణి ప్రభుత్వానికి ఉంది. దాని వల్ల డిఫెక్టివ్ బిల్స్ రూపొందడం, వాటిని అమలు పరచడానికి పనిచేసే ఆఫీసర్లకి ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తున్నది. మంత్రిగారు రెట్రాస్పెక్టివ్ ఎఫెక్టు తేవడం, సర్వీసెస్‌ను రెగ్యులైజ్ చేయడంలో ఏమి ఉద్యోగం ఉందో వారు సెలవు ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ సిహెచ్ గాజేశ్వరరావు :— అధ్యక్షా, అర్బన్ డెవలప్‌మెంటు అథారిటీకి సంబంధించినంతవరకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన సవరణ బిల్లు గురించి, వారు ప్రవేశపెట్టిన సవరణలకు ప్రత్యేకించి ప్రధానంగా పెద్ద బేదాభిప్రాయం లేదు. అయితే, ఈ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ అనే పేరు పెట్టి ఈ రాష్ట్రంలో ఈ వ్యవస్థలు ఏర్పాటు చేసి పట్టణప్రాంతాలలో పట్టణాభివృద్ధిని చేయాలని, దీన్ని పెద్ద సర్వాంగ సుందరంగా పట్టణాభివృద్ధి అయ్యే విధంగా భవిష్యత్తులో పట్టణాభివృద్ధికొరకు ఏర్పాటు చేయడం జరిగింది. పట్టణ మునిసిపల్ కార్పొరేషన్స్, మునిసిపాలిటీస్ ఉండగా అర్బన్ డెవలప్‌మెంటు అథారిటీ ఎర్పాటు చేసి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవలసిన అవసరం ఎందుకు వచ్చినదో చెప్పారు. దాన్ని అలాగే స్వీకరిస్తాము. కాని ఆచరణలోకి వస్తుందా ? కాని, ఆచరణలో అర్బన్ డెవలప్‌మెంటు అథారిటీ, మునిసిపల్ కార్పొరేషన్ యొక్క ద్వంద పరిపాలన (డయార్కి) ఏర్పడుతుంది. ఉభయుల మధ్య ఒక సమస్యపై బేదాభిప్రాయాలు క్రియేట్ కావడం జరిగి, వీరు చెప్పింది వారు అంగీకరించరు, వారి బాధ్యతలు వీరు స్వీకరించరు, పీరి పైలు వారికి పోవడం, ప్రభుత్వానికి పోవడం ఈ పద్ధతిలో అర్బన్ డెవలప్‌మెంట్ కార్యక్రమాలు ఆటంకపరిచే పద్ధతిలో అవి దెబ్బ తింటాయి తప్ప అర్బన్ డెవలప్‌మెంటు అథారిటీకి, మునిసిపల్ కార్పొరేషన్ అధికారులకు పరస్పర అవగాహన కలిగి సమస్యను పరిష్కరించడానికి వీలుపడదు. విజయవాడ, హైదరాబాదు, విశాఖపట్నం కార్పొరేషన్స్ వాటి అనుభవం ద్వారా ఇది గమనించి అవుతున్నది. అన్నిటికంటే ముఖ్యమైనది–అర్బన్ డెవలప్‌మెంటు అథారిటీ, అర్బన్ సీలింగు అథారిటీ దాన్ని నిర్వహించేవారు ఎవరు అయినప్పటికీ ఈ అర్బన్ డెవలప్‌మెంటు అథారిటీ వీరికి ఆమోదం ఇవ్వాలి. కాబట్టి, అర్బన్ సీలింగు చట్టం ఆచరణలో విఘాతం ఏర్పడి, బాగా అమలుపరచలేకపోతున్నాము. చట్టబద్ధంగా ఆచరించకుండా, సామాన్యంగా జరగకుండా మినహాయింపు ఇవ్వడం, దీనివల్ల అర్బన్ సీలింగ్ చట్టం నిష్ప్రయోజనం అయిపోయి పట్టణ ప్రాంతంయొక్క అభివృద్ధి, గృహ నిర్మాణంగాని, వీధులుగాని ఇతర విషయాలు గాని పట్టణానికి ఉపయోగపడే పద్ధతిలో లేకుండా ఆరాచకంగా తయారు కావడం చాలా విచారాకరం. ఇప్పుడు కూడా అర్బన్ సీలింగు చట్టం

ఆచరణలో ప్రభుత్వం ఫేల్ కావడం, ఆ చట్టం అమలులోకి రాకుండా అనేక మినిపాయింట్లు ఇవ్వడం వల్ల ఈ అభివృద్ధి అనే విషయంలో చెబ్బ తింటున్నది. అర్బన్ హౌసింగు స్కీము అమలు చేయడానికి ప్రత్యేకంగా ఏదైనా యంత్రాంగాన్ని ఏర్పాటు చేసి ఈ లోపాలను సవరించి దాన్ని ఇంకా పటిష్టం చేయవలసి ఉంటుంది. సమగ్రమైన అభివృద్ధిని సాధించడానికి ప్రయత్నం ప్రభుత్వం చేయాలని చెప్పుతున్నాను. ఈవాడు, వారు ప్రవేశపెట్టిన 2, 3 సవరణలు అందులో నాలుగు రకాల ఉద్యోగాలను గవర్నమెంటు సర్వీసుగా మార్చడం, మిగతా ఉద్యోగాలను అర్బన్ డెవలప్ మెంటు అథారిటీ సర్వీసుగా ఏర్పాటు చేయడాన్ని నేను వ్యక్తిగతంగా ప్రోత్సాహం ఇవ్వడం లేదు.

10-50 a.m. ఈ సలహాలను ప్రభుత్వం దృష్టిలో వుంచుకొని, అర్బన్ డవలప్ మెంట్ అథారిటీ కార్యక్రమాలను స్ట్రీమ్‌లైన్ చేయాలని కోరుతూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ యస్. రామకృష్ణారావు (చొప్పదండి):—అధ్యక్షా, ఈ యొక్క అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీల పని మునిసిపాలిటీలో క్రమంగా అమలు జరగడం లేదు. వాస్తవానికి అనేక మునిసిపాలిటీలల్లో ఏర్పాటు చేయబడిన అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీలు, కౌన్సిలు, మునిసిపాలిటీలను ఎక్స్‌పాండ్ చేయడానికి ఎవరయినా కోర్టుకు పోతే దాని మీద ఆగిపోయిన వాటిని క్రమంగా పాయింట్ అవుట్ చేసి అభివృద్ధి చేయడం ఈ యొక్క అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీ చేయవలసి వుంటుంది. కాని ఈ అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీ సక్రమంగా పనిచేసి వాటిని చేయడం లేదు అంతే కాకుండా మిత్రులు, శ్రీ భాగారెడ్డిగారు చెప్పినట్లుగా పార్టుల పేరుతో చాలా అన్యాయాలు జరుగుతున్నాయి. ఈ అన్యాయాలను మునిసిపాలిటీ, అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీ ఎదుర్కోకపోగా, పార్టీస్‌గా వున్నవాటినే కాకుండా లేని వాటిని కూడా తరువాత పార్టులుగా ప్రకటించడం జరుగుతోంది.

ఈ 4 రకాల ఉద్యోగాలను ప్రభుత్వం తీసుకోవడంలో నాకు ఏమీ అభ్యంతరం లేదు, కానీ అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీ సక్రమంగా పనిచేయడానికి, సరియయిన వసతులు లేవు కనుక వాటిని ఏర్పాటు చేస్తే బాగుంటుందని కోరుతూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ బి. బాల్ రెడ్డి — అధ్యక్షా, హైదరాబాద్ అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీలో వున్న 4 రకాల పోస్టులను పూర్తిగా ప్రభుత్వపరంగా హస్తగతం చేసుకోవాలనే ఆలోచన సమంజసమైనది కాదని మనవి చేస్తున్నాను. ఈ సంస్థలో పని చేసే వారికి దానిని అభివృద్ధి చేయవలసిన బాధ్యత వుంటుంది ప్రభుత్వం నియమించిన వ్యక్తులు ఏడుగురు సంవత్సరాలకో, నాలుగు సంవత్సరాలకో, 5 సంవత్సరాలకో ఒకసారి ట్రాన్స్‌ఫర్ అయి వస్తే ఎప్పటివరకు వుంటారో, ఎప్పుడు తిరిగి ట్రాన్స్‌ఫర్ అయి వెడతారో తెలియదు. వారు పనులను సక్రమంగా అవగాహన చేసుకొని, చేయాలని అనుకొనే లోపల ప్రభుత్వంలో వుండే

వారికి వీరిపైన కోపం వస్తే తీసివేయడం జరుగుతుంది. అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీలో పనిచేసే అధికారులే ఇంజనీర్స్, అకౌంటెంట్స్ మరియు సెక్రటరీలుగా వుండడం సమంజసం. ఈనాటి ప్రభుత్వానికి ఈ సమస్త అధికారులే వుండాలనే అభిప్రాయం వుంది. ఈనాడు తెలుగుదేశం ప్రభుత్వం ఎందుకు తీసివెయ్యాలని అభిప్రాయం కలిగి వుందో అర్థం కావడం లేదు. పూర్తి అపాయింట్ మెంట్ అధికారాలను ప్రభుత్వం తీసుకుంది. ఉదాహరణగా చెప్పాలంటే ఈనాడు మునిసిపల్ కార్పొరేషన్ ఆఫ్ హైదరాబాద్‌కు ఇంజనీర్స్ పబ్లిక్ హెల్త్ నుంచి వస్తున్నారు రెండు, మూడు సంవత్సరాలకోసం డెప్యూటేషన్ మీద వచ్చిన హెల్త్ డిపార్ట్ మెంట్ ఇంజనీర్స్ డెవలప్ మెంట్ విషయంలో ఏ మాత్రం శ్రద్ధ చూపించారు కేవలం అక్కడి కంట్రాక్టర్స్‌తో పర్సంటేజ్ కోసం, డబ్బుకోసం లాలూచీ పడి పనులలో క్వాలిటీ మెయిన్‌టెయిన్ చేయడం లేదు అక్కడ ఎంతగానో అవినీతి జరుగుతోంది. ఈనాడు పబ్లిక్ హెల్త్‌లో వున్న ఇంజనీర్స్‌కు, ఇక్కడి వున్న సంస్థతో సంబంధం వున్న వారికి, కార్పొరేషన్‌లో సూపర్ వైజ్‌గా వున్నవారికి అసిస్టెంట్ ఇంజనీర్‌గాను, అసిస్టెంట్ ఇంజనీర్‌కు డెప్యూటీ ఇంజనీర్‌గాను, డెప్యూటీ ఇంజనీర్‌కు డెప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గాను ప్రమోషన్ వచ్చే అవకాశాలు వున్నాయి. చీఫ్ ఇంజనీర్ స్థాయి వరకు ప్రమోషన్ లభించే అధికారాలు, హక్కులు వారికి వున్నాయి అదే విధంగా హౌసింగ్ బోర్డులో సామాన్యమైన సూపర్ వైజర్ ఈనాడు చీఫ్ ఇంజనీర్ కావడానికి అవకాశం వుంది అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీలో పనిచేసే ఇంజనీర్స్‌ను ప్రభుత్వం తన ఆధీనం చేసుకుంటే తీరని అన్యాయం జరుగుతుంది. ఇప్పటికే ఎందరో ఉద్యోగులు ప్రమోషన్స్ లేక నిరాశ చెంది వున్నారు. ప్రభుత్వం వారు యం.డి. లెవల్‌లో ఐ.ఎ.యస్. ఆఫీసర్స్‌ను పెట్టారు అడ్మినిస్ట్రేషన్‌లో జోక్యం చేసుకోవలసిన అవసరం ప్రభుత్వానికి కూడా వుంది. దానికి నేను వ్యతిరేకం కాదు ఇంజనీర్స్, అకౌంటెంట్స్, సెక్రటరీస్ మొదలయిన వారిని అపాయింట్ చేయడంలో ప్రభుత్వం ఎందుకని ఇంత ముందుకు వస్తున్నదో నాకు అర్థం కావడం లేదు అడ్మినిస్ట్రేషన్ అంతా ఐ.ఏ.యస్. ఆఫీసర్ చేతిలో వున్నప్పుడు, చైర్మన్‌గా వారిని నామినేట్ చేసినప్పుడు వారి విషయంలో చేయాలే గాని సామాన్యులు అయిన ఇంజనీర్స్, అకౌంటెంట్స్, సెక్రటరీస్‌ను కూడా ప్రభుత్వం అపాయింట్ చేయడం సమంజసం కాదు. దీని నేను భారతీయ జనతా పార్టీ తరపున వ్యతిరేకిస్తున్నాను. వారికి ప్రమోషన్స్ రావడానికి మంచి అవకాశాలు వున్నాయి. కానీ వాళ్లకు ప్రమోషన్స్ రావడం లేదని చెబుతున్నారు. ఎందుకని రావడం లేదు? సూపర్ వైజర్‌కు కూడా చీఫ్ ఇంజనీర్ అయ్యే అవకాశం వుంది దాన్ని మీరు ప్రోత్సహిస్తారా? లేక ఆ సంస్థలను వ్యతిరేకించడానికి ఈ బిల్లును తీసుకురావడానికి ప్రయత్నం చేస్తున్నారా అని అడుగుతున్నాను. అధ్యక్షా, నాకు తెలిసిన విషయం ఒకటి చెబుతాను. హెల్త్ డిపార్ట్‌మెంట్‌లో ఇంజనీర్‌గా మూడు సంవత్సరాలుగా పనిచేస్తున్నప్పటికి ఒకనికి కన్‌ఫర్‌మేషన్ కూడా ఇవ్వకుండా, ఒక చీఫ్ ఇంజనీర్ తన కుమారునికి ప్రమోషన్ ఇవ్వడం కోసం ఆపి వుంచారు.

పర్మనెంట్ ఆర్డర్స్ యిం[illegible]వరకు యివ్వలేదు పబ్లిక్ హెల్త్ డిపార్ట్‌మెంట్‌లో తీరని అన్యాయం జరుగుతోంది. [illegible]ఆర్థికమంత్రిగారికి మేము విజ్ఞప్తి చేసినప్పటికీ, వారు దాని మీద ఏ చర్య కూడా తీసుకోలేదు. వారిని రివర్ట్ చేసే ప్రయత్నంలో ప్రభుత్వం వుంది. సూపర్ ఇంజనీర్స్, పబ్లిక్ హెల్త్ ఇంజనీర్స్ శాశ్వతప్రాతిపదికన ఆన్‌ఛార్జ్‌గా 8 సంవత్సరాలుగా కొనసాగుతున్నారు డెప్యూటీ ఇంజనీర్స్‌ను రివర్ట్ చేయడానికి ప్రయత్నం చేసూ వుంటే డెవలప్‌మెంట్ అథారిటీలోకి తీసుకోవాలని ప్రయత్నం చేస్తున్నారు నేను దీన్ని కూడా వ్యతిరేకిస్తున్నాను. ప్రభుత్వం అధికారాలన్ని హస్తగతం చేసుకోవడం కోసం లేనిపోని విషయాలను ప్రవేశపెట్టడానికి ప్రయత్నం చేస్తోందే తప్ప చేయడంలేదని చెబుతున్నాను. అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ పంచాయితీ వారికే ఈ అధికారం వుండేలా చూడాలి. హుడా అటానమస్ సంస్థ. ఎ.పి.ఎస్ ఆర్.టి.సి. అటానమస్ సంస్థ. హౌసింగ్ బోర్డు కూడా అటానమస్ సంస్థయే. ఈనాడు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీలో మాత్రమే ఇన్వాయింట్‌మెంట్స్‌ను ప్రభుత్వము చేయవసిన అవసరం ఏమిటి? ఈ బిల్లును మంత్రిగారు ఏ ఉద్దేశ్యంతో ప్రవేశపెట్టారో తెలియదు మంత్రిగారు మంచివారే. దానికి నేను కాదనను వారిని ఎవరు పోత్సహిస్తున్నారో నాకు తెలియదు. మంత్రిగారిని విరమించుకోవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ వాయని నరసింహారెడ్డి :—అధ్యక్షా, లోకల్ బాడీని అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ పేరుతో విభజించే విధానం బాగాలేదు. నిజంగా మునిసిపాలిటీలు డెవలప్‌మెంటల్ యాక్టివిటీస్‌లో ఎక్కువ భాగం తీసుకోవాలి. డెమోక్రాటిక్‌గా ఎన్నికయిన సంస్థలు వున్నప్పుడు, వీటి మధ్యన అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీస్‌ను యింట్రడ్యూస్ చేయడం ఎందుకు? మనం హుడాను చూసినప్పుడు, అది ఎంతవరకు డెవలప్‌మెంట్ చేయగలిగిందని తెలుసుకోగోరినప్పుడు, డెవలప్‌మెంట్ శూన్యం అని తెలుస్తోంది కొందరు స్పెషల్ ఆఫీసర్స్ మునిసిపల్ కార్పొరేషన్ ఆఫ్ హైదరాబాద్‌ను ఎంతగానో డెవలప్ చేశారు. స్పెషల్ ఆఫీసర్‌గా అగ్నగారువుగారు సిటీని ఎంతగానో డెవలప్ చేశారు. అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ విషయం చెప్పనవసరం లేదు. మునిసిపాలిటీలకు అన్ని అధికారాలు యిచ్చి డెవలప్ చేయండని అంటే హైదరాబాద్ అర్బన్ ఏరియాస్‌ను డెవలప్ చేసే అవకాశం వున్నది. హైకు వున్నట్లయితే వీటి మధ్య కాంట్రడిక్షన్ వచ్చి పనులు సక్రమంగా జరవు. అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీలను సెపరేట్‌గా ఏర్పాటు చేయడం ఉచితం కాదని మేము భావిస్తున్నాము. అందువల్ల రెండింటి మధ్య డిఫరెన్సెస్ రావచ్చునని మేము భావిస్తున్నాము. ఓల్డ్ సిటీలో కులీ కుతుబ్‌షా అథారిటీ, మునిసిపల్ కార్పొరేషన్-న్యూ సిటీలో హైదరాబాద్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ మరియు మునిసిపాలిటీ వున్నాయి. వీళ్ళ యిద్దరి మధ్య కాంట్రడిక్షన్ ఏర్పడుతోంది. ఈ రెండు సంస్థలూ సిటీ డెవలప్‌మెంట్ కొరకు పని చేయవలసి వుంటుంది. ఇదే విధంగా మిగతా టౌన్స్‌లో—వైజాగ్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ

మొత్తానికి కూడా రెండేసి సంస్థలకు నడిపించడం న్యాయంకాదు. మంత్రిగారు వారికి అధికారాలు రావాలని ఈ బిల్లును ప్రవేశ పెడుతున్నారు. అర్బన్ అథారిటీని సెపరేట్ గా మెయిన్ టెయిన్ చేయాలనే అర్థంతో తీసుకువస్తున్నారు. ఇది ఉచితం కాదు. మునిసిపాలిటీలకే అన్ని అధికారాలు యిచ్చి అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీ అంటూ సెపరేట్ ఆర్గనైజేషన్ లేకుండా చేయాలని కోరుతూ ఈ బిల్లును వ్యతిరేకిస్తూ, విరమిస్తున్నాను.

11-00 a. m.

Sri Mohd. Mukarramuddin:—Mr. Speaker Sir, for Hyderabad city at Master-Plan was prepared sometime before 1975 by the Municipal Corporation of Hyderabad and that was approved by the Government. This was at a time when there was no Municipal Corporation Act. This Act was passed and the authority was created to work out the details of the Master Plan and to enforce. Consequently now there are overlapping Acts.. i.e., Municipal Corporation Act–Urban Area Development Act., etc., They overlap each other. The Municipal Corporation is having authority to grant permissions etc., and the Urban Area Development Authority Act., is having the authority to do the same; and the Huda is having the authority for granting permission for Houses etc., Now these are overlaping Statutes - and in view of the fact that the Municipal Corporation is now an elected body, my proposal, submission and contention before this August House is that there is absolutely no necessity for the Urban Areas Development (Amendmen) Act or the authority needs that. We need planned development of the city and for the planned development one authority is sufficient and that authority is the Municipal Corporation of Hyderabad, which has powers. It can go into all the matters in accordance with the Master Plan which was approved by the Government. Consequently this is redundant body which is created only to create more problems in the functioning of the various authority under the Act.

Therefore my submission will be that this Act should be withdrawn. The entire Urban Areas Development Act should be repealed.

Mr. Speaker Sir, now, I am coming to the limited ambit, as you have rightly pointed out. The authority is created for a limited purpose of taking planned development according to the Master Plan. The authority is supposed to be an independent body. Independent, in the sense that it can be independent of the Government. Though the authority has various personnel appointed by the Government, still it is supposed to be an independent body with a fixed term. If the Officers are to be appointed by the State Government, then what will that independent authority have the control over the Officers ? The

provisions of the Act as existed upto this date are that the authority can appoint Officers of its own. Now indirectly, the authorities have been taking the services of various officers on loan from the State Government itself. In fact, if the authorities is made to be an independent body it should have full disciplinary control, appointing control and administrative control over these officers. Otherwise it will not be an independent one. Then, the Officers also will not be able to function directly under the authority because they will be responsible to the Government. They will have to obey the directions of the Government. Therefore my submission is if the authority is made to be independent body, this provision is incorrect.

Another thing which I will submit is – for Hyderabad City there are two authorities. One is HUDA and the other is Quli Qutubshah Urban Development Authority. The Quli Qutubshah Urban Development Authority was constituted as a public society. This again is an incorrect fact and thing. If the Quli Qutubshah Urban Development Authority has to do any work, then it should also have been constituted under the very act i.e., "Urban Areas Development Act" – that has not been done.

I therefore request the Government to consider that aspect. I have already brought this to the notice of the Chief Minister to constitute the Quli Qutubshah Urban Development authority also under the Act, so that there will be no three authorities in the old city. Now, in the city there are three authorities functioning. One is the Municipal Corporation of Hyderabad. Second one is the HUDA and the third one is Quli Qutubshah Urban Development Authority. It is all redundant for one purpose.

Therefore, my submission is that the Government should reconsider the entire issue and amend or repeal this Act or atleast constitute the Quli Qutubshah Urban Development Authority also under this Act.

శ్రీ ఎం. ఓంకార్ :—ఈ బిల్లు చి ్నది అయినప్పటికి కూడా ఇందులో కొన్ని ప్రధానమైన ఇష్యూస్ ఇన్ వాల్వ్ అయి ఉన్నాయి. మొదటిది గౌరవ సభ్యులు చెప్పినట్లుగా ఇప్పుడు జిల్లా ప్రజా పరిషత్తుల మీద జిల్లా ప్లానింగ్ బోర్డులు ఏ విధంగా అయితే పని చేకుండా ఉంచబడ్డాయో అక్కడ అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీ మున్సిపాలిటీల మీద అదే విధంగా ఉంచబడి ఉన్నది. మున్సిపాలిటీస్ ఆక్టు వచ్చి 1965లో పాస్ అయింది. ఈ అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీ ఆక్టు 1975లో వచ్చింది. అంటే ఈ మున్సిపాలిటీస్ ఆక్టు వచ్చిన 10 సంవత్సరాల తరువాత అప్పుడు ఉన్న పాలకులు కళ్ళు తెరిచారు. వారి గ్రూప్ తగాదాల వల్ల ఒకరిని ఒకరు కంట్రోల్ లో పెట్టుకోనేటందుకు చేసుకున్నటువంటిది ఈ ఆక్టు.

కాని వాస్తవానికి ఆచరణలోకి వచ్చేటప్పటికి చూస్తే కొన్ని అభివృద్ధి కార్యక్రమాలకు ఆటంకముగా తయారైంది. ఖర్చు ఎక్కువ, పని తక్కువ వైగా తప్పనిసరి ఆటంకాలు. ఉదాహరణకు ప్రతిపక్షాల చేతిలో విజయవాడ మున్సిపాలిటీ ఉంటే దానికి అక్కడ ఉన్నటువంటి అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీకి తగాదాలు వచ్చి గవర్నమెంట్ కూడా పరిష్కరించకుండా ఆక్కడ ఉన్నటువంటి అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీకే ఒక రకంగా మద్దతు ఇచ్చి చివరకు కొన్నాళ్ళ దాకా దాని అభివృద్ధినంతా ఆటంకపరచడం జరిగింది. ఈ అనుభవాన్ని దృష్టిలో పెట్టుకున్నప్పుడు ఈ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీని రద్దు చేయడమే మంచిదని మీ ద్వారా మంత్రిగారికి మనవి చేస్తున్నాను. ఇకపోతే ఇది రద్దు అయ్యే దాకా ఉన్నటువంటి సెక్రటరీ, చీఫ్ ఎకౌంట్స్ ఆఫీసర్, టౌన్ ప్లానర్, ఇంజనీరు-ఈ నలుగురిని గవర్నమెంట్ ఆఫీసర్స్‌గా తీసుకుంటున్నారు. నా సూచన ఏమింటంటే ఒకవేళ ఇది తీసుకోవలచుకున్నప్పుడు ఈ క్లాస్ ఫోర్, మీనియల్స్‌ను తప్పితే మొత్తం స్టాఫ్‌ను గవర్నమెంట్ స్టాఫ్‌గా తీసుకుంటే అది ఉపయోగపడుతుంది. లేకపోతే మన రాష్ట్రం అంతా క్లర్క్‌ల రాజ్యమే. మీరు సెక్రటరీని ఏడాది, రెండేళ్లకు మార్చినా ఒక్కొక్కరి మూడు నాలుగు నెలలకు మార్చినా కదలకుండా ఈ క్లర్కులు ఉండడం మూలంగా వారిదే రాజ్యం. సెక్రటరీగారు క్లర్క్‌లు చెప్పినట్లు వినవలసిందే, చైర్మన్‌గారు క్లర్క్‌లు చెప్పినట్లు వినవలసిందే. ట్రాన్స్‌ఫర్‌కు వారు కూడా గురి కావలసిన అవసరం ఉంటుంది. అది ఎట్లా అంటే ఆ రకమైనమార్పు చేయాలి కనుక ఈ క్లాస్ ఫోర్, మీనియల్స్‌కు సంబంధించిన వారు తప్పితే మిగిలిన వారిని ఈ పరిధిలోకి తీసుకు రావడం జాగుంటుంది. ముఖ్యముగా నేను పదేపదే కోరేది-ఈ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీస్‌ను రద్దు చేయాలని కోరుతున్నాను.

శ్రీమతి రజనరమణి (విశాఖ పట్టణం-2):—అధ్యక్షా, పురపాలక శాఖా మాత్యులు ప్రవేశపెట్టినటువంటి ఆంధ్ర ప్రదేశ్ అర్బన్ ఏరియాస్ (డెవలప్‌మెంట్) అమెండ్‌మెంట్ బిల్లును సమర్థిస్తున్నాను. ముఖ్యముగా ఈ పట్టణ అభివృద్ధి గురించి ప్రత్యేకమైన సంస్థలను ఏర్పాటు చేయడం అనేటటువంటిది ఎంతయినా సమర్థించవలసిన విషయం. అంతేకాకుండా కార్పొరేషన్స్ ఉన్నప్పటికి కూడా వాటి ఎన్నో విధులు ఉంటాయి. టౌన్ ప్లానింగ్ విషయాలలో మట్టుకు ప్రత్యేకమైన సంస్థను నియమించడం ఎంతయినా మంచిదని మనవి చేస్తున్నాను. అయితే ఈ సందర్భములో ఈనాడు బిల్లులో ప్రవేశపెట్టినటువంటి అమెండ్‌మెంట్ విషయములో సెక్రటరీ, చీఫ్ ఎకౌంట్సు ఆఫీసర్, టౌన్ ప్లానర్, ఇంజనీరు-వీరందరిని ప్రభుత్వోద్యోగులుగా పరిగణించడం అనేటటువంటిది సమర్థిస్తూ మరి ఈ సంస్థలలో ఉండేటటువంటి అందరు ఉద్యోగస్థులను కూడా గవర్నమెంట్ ఉద్యోగస్థులుగా పరిగణించాలని, వారికి కూడా గవర్నమెంట్ ఉద్యోగస్థులతో సమానముగా సర్వీస్ కండిషన్స్ ఏర్పాటు చేయాలని మీద్వారా మనవి చేస్తున్నాను. ఈనాడు మనం దేనినయితే అర్బన్ డెవలప్‌మెంట్ 11-00 a.m

అధారిటీగా వ్యవహరిస్తున్నామో అది ఒకప్పుడు టవున్ ప్లానింగ్ ట్రస్ట్‌గా ఉండేది. దానిలో పనిచేసే ఉద్యోగులందరని అర్బన్ డెవలప్‌మెంట్‌లో వెట్టారు. అప్పటి నుంచి ఇప్పటి వరకూ గ్రాట్యుయిటీ, పెన్షన్, పి. ఎఫ్. మొదలయినవి చర్చింపచేయకుండా ఉన్నారు ఆ రకంగా అర్బన్ డెవలప్‌మెంట్ అధారిటీకి వచ్చారో. వారి సర్వీస్ కండిషన్స్ గవర్న్‌మెంట్ సర్వెంట్స్‌తో సరిసమానంగా చేసి, వారికి కూడా న్యాయం చేయాలని కోరుతూ, ఈ బిల్లును సమర్థిస్తున్నాను.

Sri A. Dharma Rao :—Sir, though this Bill looks to be a small and simple one, it has got far reaching consequences and particularly it has got devastating effect on the Urban Development Authority. At present the Urban Development Authority has sized to take up any developmental activities, because of lack of funds.

We all know Sir, that in the last Budget, (i.e., of this year) only Rs 10 lakhs was allotted to each Urban Development Authorities i.e., to Visakhapatnam, Warangal, Vijayawada and Tirupathi Urban Development Authorities. They were allotted with only Rs. 10/– lakhs each. That allotment is sufficient only to meet the telephone bills and the petrol bills, but not even for the establishment charges. Certain additional taxes have been collected on account of the Urban Development Authority and we do not know whether they are sufficient to meet the establishment charges. In the result – no developmental work is being taken up by them. Sir, added to this, the appointment to these Boards is being made purely on political considerations. I am submitting an example in this regard about Vijayawada, Guntur and Tenali Urban Development Authorities. In these areas of the Urban Development Authority, there are four Congress–I Party M.L As , i.e, one in Vijayawada two in Guntur and one in Duggirala. All these four M.L.As , are consequently avoided from the Membership of these Urban Development Authorities, There are not only the Congress–I M.L As., but even the Mitrapaksha M.L.As., i.e., one Mr. Raju, who is coming from Vijayawada is also avoided consequently from the Board. Only two T.D P., M.L As., are available in these areas and both of them are made Members of these Urban Development Authorities and when the posts of Members are vacant, they have brought in the person from outside areas also but very carefully avoided the M. L. As., from these areas. Therefore it is quite clear that the appointments are made only on the political considerations, political bias and on partisan motives. Consequently, they have been working also in the same lines.

The Urban Development Authorities are now-a-days happen to be harrassing authority than the development authorities. On political considerations, they have been harrassing so many people rejecting

genuine applications valid applications, lawful applications and correct applications for establishment of small industries and for construction of buildings. But they have been passing all illegal and un-lawful applications, if they are of their party people. Unfortunately this has fallen in such a bad condition.

Now, coming to the provisions of this Bill, simply because the functions of the Urban Development Authorities is far from the satisfaction, I am not skipping off the powers of the authority. The authority has to be amended by appointing with broad-minded and correct persons but the powers should not be skipped off in this way. The present Bill seems to be skipping off the powers of the authority by appointing four important officers the Secretary, the Engineer, the Drawing Officer and the Chief Accounts Officer. All these Officers are sought to be appointed by the Government and they are being sent to these Urban Development Authorities to function there. This is a peculiar circumstances where the Officers have to serve under two masters. It is a dual loyality to them and this creates hardship for the Officers also and inconvenience to the authorities. Another peculiar thing is that the salaries Bills and the Provident Funds of every department will be paid by the Government in the first instance and they will recover the bill from the Urban Development Authorities concerned. This is a wonderful provision thereby the Government wants to have a grip of the officers and do not want the officers under its control and discipline. This will lead to indiscipline over the officers and the authority will loose its grip or control over the officers.

Further, what is much more worst is the constitution of the Urban Development Authorities Services. Sir, now-a-days, the Service Commission has been skipped of its authority. Actually, the Service Commission of the State which is independent to appoint personnel for the various departments of the State is being skipped off from its powers and authorities, by deleting one after another and several categories of officers from its fold or the 'employment' from its fold. And the local authorities also which use to have some powers and authorities, formerly, to appoint their own personnel are also being skipped off their powers and a new agency is now coming at the State level by means of a Board or by means of a Service Commission Body or by means of any Commissionerate by whatever means it is a centralised new agency is coming! Every day, we are having one new authority coming into existence at the State level I mean, by depriving the Service Commission, depriving the local authorities of their lawful duties to appoint certain necessary staff. These special authorities are only to

concentrate power in the State— to centralise the power in the State. This is against the principle of decentralisation against the democratic norms, which will only lead to dictatorial tendencies, and it leads only to undue exercise of the power by the State, just to strengthen its positions. As a matter of fact by these Acts of skipping of the powers of the local bodies and authorities, skipping of the powers of the constitutional authorities—and thereby achieving all the powers by the State itself, either directly or indirectly may appear to have been giving more powers to strengthen themselves—but ultimately, it will lead to weaken the State Government also and it will have a devastating effect over the State Administration in the long run.

Therefore my suggestion is that the proposed Bill may be withdrawn and the present condition holds good and I hope that the Hon'ble Minister will try to rectify now, the defects in the working of the Urban Development Authorities particularly regarding the politicalisation of the Urban Development Authorities which in the result, is seen to be a harassing authority.

Mr. Speaker :—Mr. Dharma Rao garu. is this body an elected one or an appointed one ? Please tell me.

Sri A. Dharma Rao :—This is appointed one Sir.

Mr. Speaker :—Then, why do you say that they are going to be devalued or anything like that. Ultimately the Gorernment functions with these authorities. I can understand if it is elected body and if you are taking some powers from them. It is not so here. Ultimately a stage will come, where you will again complain that "Here is an authority which is not functioning properly and why don't you take congnizance of it ?"

(శ్రీ) కె. కళా వెంకటరావు:—అధ్యక్షా, ఈ అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీస్‌కి సంబంధించిన సర్వీస్ రూల్స్‌ని ఒక పద్ధతిలోకి తీసుకొని రావడానికి గల కారణాలు, ప్రతిరోజు చూస్తున్నటువంటి విషయాలే, ఎందుకు తీసుకొని వచ్చినట్లు అన్నారు. దీనికి ప్రత్యేకంగా చర్చ అక్కరలేకుండా మనవి చేస్తున్నాను. 1975లో పెట్టిన ఈ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీస్‌లో, అక్కడుండే సెక్రటరీ లెవెల్ నుంచి క్రింద వరకూ, వైస్ ఛాన్సలర్, ఐ.ఏ.ఎస్. మినహాయించి, మిగతావారికి నియామకం చేసే పద్ధతి అక్కడ ఉంది. 10 సంవత్సరాల నుంచి కొన్ని పని చేస్తున్నాయి, కొన్ని చిన్న ప్లానింగ్ ట్రస్టులు 10 సంవత్సరాలు, 15 సంవత్సరాలు, 20 సంవత్సరాల నుంచి పని చేస్తున్నాయి. వాటిలో ఉండే అధికార విషయం తీసుకుంటే, అదే పట్టణానికి సంబంధించి డెవలప్ మెంట్ ఎట్లా చేయాలి, ప్లానింగ్ ఎట్లా వస్తుంది అనే విషయాలలో అందరు స్వార్థంకో, 20 సంవత్సరాలుగా అక్కడే ఉండి కొన్ని సైట్స్‌ని ముందు డెవలప్ చేయడమూ,

కొన్నిటి వెనక డెవలప్ చేయడమూ చేస్తున్నారు అనే విషయం ప్రభుత్వ దృష్టికి గౌరవ సభ్యులు తెచ్చారు. వారు చెప్పినట్లుగానే, ఇక్కడినుంచి వైస్ ఛాన్స్‌లర్‌ని పంపాడు సంవత్సరాలకో, రెండు సంవత్సరాలకో, నాలుగు సంవత్సరాలకో లాని పంపితే, అక్కడ ఉండి వారు ఇరంతా రెగ్యులరైజ్ చేయాలి. ఒక పెద్దకమీదకు తెచ్చి, నడిపించాలి అంటే, 20 సంవత్సరాల నుంచి వారి చేతులలో ఉంచుకొంటూ, వారి తెలిసిన విషయాలను తమ గుప్పెట్లో ఉంచుకొని, ఒరిగే విషయాలను వెనక్కి పంపుతూ గైడెన్స్ ఇవ్వడం జరిగింది కనుక, అటువంటివి రెక్టిఫై చేయాలనే ఉద్దేశంతో ఈ బిల్లును ప్రభుత్వం తెచ్చి దని తమ ద్వారా గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీస్ ఎటానమస్ బాడీస్ కనుక గవర్నమెంటు ఉందా? అక్కడి నుంచి వచ్చే డబ్బూ, ప్లానింగ్ సైడ్ నుంచి డెవలప్‌మెంట్ కోసం వచ్చే ఫండ్స్ దృష్టిలో పెట్టుకొని, వారు చేస్తున్న కాల్యక్రమాలకు అనుగుణంగా సిబ్బందిని తీసుకోవాలి. ఎటానమస్ బాడీ కనుక ఎన్. ఎం. ఆర్. గా 200 మందినో, 300 మందినో, ఇంజనీరింగ్ సిబ్బందిని 10 నుంచి 20 వరకూ, ఎడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్‌ని కూడా 10 నుంచి 20 కో 30 కో పెంచుకొనే రీతిలో యు.డి.ఎ. ల యొక్క రీతిని, రీసెంట్‌గా మేము చేసిన సర్వేలో తెలిసింది చాలా ముది అధికార్లని, వారికుండే ఆర్థికపరమైన విషయాలను ఆలోచించకుండా కేవలం నియామకాలు చేసుకోవడం జరిగింది. అటువంటివి రెగ్యులరైజ్ చేయాలంటే, అన్ని అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీస్‌ని కామన్ సర్వీస్ క్రిందకు వస్తాయి. ప్రమోషన్ల విషయంలో ఈ రోజు రిటైర్ అయితే అప్పుడే జాయిన్ అయినవారికి అంటే ఏ రెండు, మూడు సంవత్సరాలయినా, ఒకరికి పెద్ద ప్రమోషన్ రావడం జరుగుతుంది. అలాగే మిగతా అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీస్‌లో చాలా సీనియారిటీ ఉన్నప్పటికి కూడా వారికి ప్రమోషన్ లేకుండా ఉండే అవకాశం ఉంది. అయిదు అర్బన్ డెవలప్‌మెంటు అథారిటీస్ ఒకే సర్వీసు క్రిందకు వచ్చేటప్పుడు ప్రమోషన్ అవకాశాలు అందరికి సమానంగా ఉంటాయి, అవకాశం కలిగి ఉంటుందని మనవి చేస్తున్నాను భాగారెడ్డిగారు, రాజేశ్వరరావుగారు, బాల్‌రెడ్డిగారు, నరసింహారెడ్డిగారు, ఓంకార్ గారు, రజని రమణిగారు, ధర్మారావుగారు చాలా విషయాలు చెప్పారు. ధర్మారావుగారు దీనిలో పొలిటికలైజేషన్ ఉందని వ్యక్తపరుస్తున్నారు. వారితో నేను ఏకీభవించడం లేదు, నిజయవాడ కార్పొరేషన్ కానీ, అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ కాని కొన్ని విషయాలలో వారికి వారికి భేదాభిప్రాయాలు ఉన్నాయని గౌరవ సభ్యులు కొంత మంది చెప్పడం జరిగింది. దానికి సంబంధించి ఒక మీటింగు పెట్టి ఉభయులనూ కూర్చోపెట్టి, వారికి ఉన్న సమస్యలను, అర్బన్ డెవలప్‌మెంట్ చేయవలసిన ముఖ్యమయిన పనులు. డెవలప్‌మెంట్ ప్లానింగు పనులు కాబట్టి, దానికి సంబంధించినని వారు చూడాలి, మిగతా మున్సిపల్ విషయాలలో జోక్యం చేసుకోకూడదు అని, అలాగే అర్బన్ డెవలప్‌మెంట్

11-20 a.m.

అథారిటీ వారు చేయవలసిన డెవలప్‌మెంటు కనక్కన్ను మిగతా అన్నీ కూడా వూర్తిగా వారికే సంబంధించే విధంగా వీరు కూడా చర్యలు తీసుకొని, ఉభయులనూ కూర్చోబెట్టి వారి తాలూకా వివాదాలను పరిష్కరించడం జరిగింది అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ పని చేయడం లేదని కొంత మంది సభ్యులు చెప్పారు. విజయవాడ తీసుకుంటే మెయిన్ రోడ్ బందర్ టెలిఫోన్ రోడ్ రు. 20 లక్షలకు పైచిలుకు ఖర్చు పెట్టి వెడల్పు చేసి. డెవలప్ చేసే కార్యక్రమం అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ చేపట్టింది. అదే విధంగా హైదరాబాదులో ఈ సంవత్సరం 10 వేల సైట్స్ ప్లాట్స్ చేసి ఎవరికి అయితే వసూలింగుకు వీలవలసిన పరిస్థితి ఉంటుందో వారి కందరికి అందించాలనే ఉద్దేశంతో అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ చేపట్టింది. ఇన్‌స్ట్రక్షన్స్ ఇస్తే, ఇప్పుడు 8 వేల సైట్స్ సెక్షన్ వైజ్‌లో ప్రజలకు అందించేలా డెవలప్‌మెంట్ అథారిటీ వారు తయారు చేసారు. అలాగే విశాఖపట్నంలో గత రెండు సంవత్సరముల నుంచి 6 వేల ప్లాట్స్‌కు పైన పబ్లిక్‌కు అలాట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమాలన్ని కూడా ఒక్క మున్సిపల్ వారి మీద పెడితే ఇంకా ఎక్కువ బర్డెన్ పడుతుంది. వారినే చేయాలనే కన్నా, అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీకి ఉన్న అధికారాలతో వారికి ఇచ్చిన పనిని వారు సక్రమంగా నిర్వహించడానికి, అక్కడ ఉన్న ఉద్యోగులు సక్రమంగా పని చేయడానికి, వారికి ప్రమోషన్ అవకాశాలు కల్పించడానికి అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీకి ఫీనాన్షియల్ బర్డెన్ ఎక్కువ కాకుండా ఉండడానికి, వారికున్న ఫైనాన్షియల్ బడ్జెట్‌తో సంసారం సంసారంగా ఉండడానికి, ఎక్కువ బర్డెన్ లేకుండా ఉండడానికి, మీకు ఉన్న స్టాఫ్ చాలు మీరు పని చేయండి అని వారిని సక్రమమయిన రీతిలో నడిపించడానికి ఈ బిల్లు యొక్క ముఖ్య ఉద్దేశమని మనవి చేస్తున్నాను. మీరందరూ ఈ బిల్లును ఆమోదించాలని కోరుతున్నాను.

శ్రీ ఎం. భాగారెడ్డి:—అధ్యక్షా, తమరికి తెలుసు. హైదరాబాదు చుట్టూ రింగ్ రోడ్ ఉంది ఈ శాసన సభలో కూడా చాలా సార్లు దాని పైన డిస్కస్ చేయడం జరిగింది. ఆర్ అండ్ బి మినిష్టరు గారు, మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ మంత్రిగారికి సంబంధం అని, అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీకి సంబంధం అని వారి మీద వీరు వీరి మీద వారు పెడుతున్నారు. "దో ముల్లోంకే బీచ్ మే ముర్గీ ముర్దార్" ఉర్దూ సామెత అన్నట్లుగా అది నడవకుండా, పని కాకుండా ఎక్కడ పడితే అక్కడ ఉండి పోతున్నది. అది ఇంకా ఎన్ని సంవత్సరములు పడుతుంది? అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ సరే. ఎవరు చేస్తారు? ఏమి చేస్తారు? దానిని అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ చూస్తే సరే మంచిదే. కావలసినంత డబ్బు హైదరాబాదు చుట్టు ప్రక్కల పర్మిషన్ కొరకు యార్డుకు రెండు రూపాయలు చొప్పున అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ అవసరాలకు కావసినంత డబ్బు కలెక్టు అయి వుంది. ఇది ఈ బిల్లుకు సంబంధం లేకున్నా ముఖ్యమయిన విషయం కాబట్టి ఎడుగుతున్నాను. ఆ డబ్బు వాడుకోవడానికి అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీకి అవకాశం ఉంది

(శ్రీ) సి హెచ్. రాజేశ్వరరావు:— అధ్యక్షా, అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ గురించి ధర్మారావుగారు ఒక సూచన చేశారు. ఆ ఏరియా పరిధిలో ఉన్న ఇతర ఎం.ఎల్.ఏ లను మినహాయించడంలో ఔచిత్యం ఏమిటి? దానిలో తీసుకోకపోతే రాజకీయంగా పక్షపాత వైఖరి అవలంబించినట్లు కాదా? మీకు అభ్యంతరం ఏమిటి? ఆ పరిధిలో వారిని మినహాయించి కేవల ఒక్క పార్టీకే సంబంధించిన ఎం.ఎల్.ఏ. లను పెట్టుకోవడంలో ఔచిత్యం ఏమిటి? దానికి మీరు తరయిన సమాధానం చెప్పాలి. మిగతా వారిని కూడా చేర్చుకోవాలని నా సూచన.

(శ్రీ) ఎం. ఓంకార్ :—అధ్యక్షా, కేను రెండు ప్రశ్నలు వేస్తున్నాను. మొదటిది. అర్బన్ డెవలప్ అథారిటీ అనేది పెట్టి దాని క్రింద మిగతా సర్వీసులు తీసుకు వస్తున్నారు. ఇవి ట్రాన్స్‌ఫరబుల్ అవుతాయా కాదా? ట్రాన్స్‌ఫరబుల్ అయితే ఫర్వాలేదు. ట్రాన్స్‌ఫర్ కాకపోతే మాత్రం వాటి ఆకను అక్కడే తిప్ప వేసుకొని ఏదయితే ఈ బిల్లులో పై నాలుగు పోస్టులు మాత్రం అని ఏ ఉద్దేశంతో ప్రభుత్వం రీకోవర్ చేసిందో ఆ ఉద్దేశం డిఫీట్ అవుతుంది. కనుక ట్రాన్స్‌ఫర్ అవుతుందా? లేదా? అది కాని పక్షంలో క్లాజు–4 మినియల్ నేచర్ కాని మిగతా సర్వీసులన్నింటినీ, గవర్నమెంటు మిగతా సర్వీసుల మాదిరిగా తీసుకోవాలి. రెండవది ఒక బోర్డు కాన్‌స్టిట్యూట్ చేసేటప్పుడు గవర్నమెంటు నామినేట్ చేస్తున్నప్పుడు అందరి ఎం. ఎల్. ఏ లను తీసుకోవాలి. అసలు మేము బోర్డే రద్దు కావాలని అన్నాము. రద్దయ్యే నాడు అదే అవుతుంది. అది వేరు సంగతి. కానీ ఒక పక్షం వారిని మినహాయించి ఇంకొక పక్షం వారిని తీసుకోకుండా, ఇప్పటికయినా ప్రభుత్వం పునరాలోచించే ఆలోచన చేస్తుందా?

Sri Mohd. Mukarramuddin :—Sir, now that this is being constituted, whether the Officers of Quli Qutub Shah Urban Development authority will be intertransferable; and whether the Quli Qutubshah Urban Development authority will be consti uted under this Act?

(శ్రీ) వి. బాల్ రెడ్డి :—అధ్యక్షా, ఇప్పుడు మంత్రిగారు సెలవిచ్చారు. వైస్ చైర్మన్లుగా వచ్చిన వ్యక్తులు బయటి వారు, ఐ.ఏ.ఎస్. ఆఫీసరు అని చెప్పారు. మిగతా వారు కూడా 20 సంవత్సరముల నుంచీ అభివృద్ధి పట్ల శ్రద్ధ చూపడంలేదు అంటున్నారు. నా నియోజక వర్గంలో జాన్సన్ కాంప్లెక్సును అక్కడి అర్బన్ డెవలప్ మెంటు అథారిటీ వారు 1980లో ఎక్వయిర్ చేయడం జరిగింది. కాంప్లెక్సు గురించి పబ్లిక్ ప్రకటన ద్వారా చెప్పారు. ఆ భూమిని ఎవరూ కొనవద్దు అన్నారు. ఐ.ఏ.ఎస్. ఆఫీసర్ థామస్ గారు చెప్పారు. కానీ నేను ఎం.ఎల్.ఏ. అయిన తరువాత కాంప్లెక్సు కట్టమని రిప్రజెంటేషన్ ఇస్తే, అదే ఐ.ఎ.ఎస్. ఆఫీసర్ ఎక్వయిర్ చేసుకొన్న ల్యాండు మాకు అక్కర లేదు, మేము డెవలప్ చేయము అని రూడ్‌గా రిప్లైలో జవాబిచ్చారు. నేను అడుగుతున్నాను—అర్బన్ డెవలప్ మెంటు అథారిటీకి డెవలప్ మెంటు చేయవలసిన

బాధ్యత లేదా ? ఈ నాడు సిటి 10 కి. మీ. 20 కి. మీ. డెవలప్ అవుతున్నది. వారు చేయాలనుకొంటే ఎన్నో పనులు చేస్తారు. కానీ డెవలప్ మెంటు ఎందుకు ఆగుతున్నది ? ఎందుకు చేయడం లేదు ? నిర్దుష్టమయిన చిత్తశుద్ధి ప్రభుత్వానికి ఉన్నదా ? 1980లో దాదాపు 100 ఎకరాలు జవహర్ కాంప్లెక్సుకు భూమి ఎక్వయిర్ చేస్తే ఈ నాటికీ ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టకుండా, అక్కడ భూమి ఆక్రమణదారులు భూమి ఆక్రమించితే ఈ ప్రభుత్వం చూస్తూ వూరు కొంటుందా ? డెవలప్ మెంట్ చేయడం మర్చిపోయిందా ? కేవలం అక్కడ ఉన్న చిన్న అధికారులపైన, ఉద్యోగులపైన మోపడం కాదు. థామస్ గారే దానిని ఎందుకు కాన్సిల్ చేయవలసి వచ్చింది ?

మిస్టర్ స్పీకర్ :—సెపరేట్ క్వశ్చన్ గా అడగండి.

(శ్రీ) బి. బాల్ రెడ్డి :—సపరేట్ కాదు. దీనిలోనే ఉంది

(శ్రీమతి) రజనరమణి :—అధ్యక్షా, మంత్రి గారు చెప్పారు. అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీ సర్వీసెస్ అనేటటువంటిది ఏర్పాటు చేస్తామన్నారు. ఎప్పటిలోగా ఏర్పాటు చేస్తారు ? పైన చెప్పిన నలుగురు సిబ్బంది కాకుండా ఇతర సిబ్బంది కూడా ప్రమోషన్స్ విషయంలో కాని, సర్వీసు కండిషన్స్ విషయంలో కాని ఎటువంటి నిర్ణయం తీసుకొన్నారు ? అది కూడా సభా ముఖంగా ఇప్పుడు తెలియపరచాలి. ఎప్పుడయితే వాళ్లకు పెన్షన్, ప్రావిడెంట్ ఫండు, గ్రాట్యుయిటీ పరిచయో, వాళ్ల జాబ్స్ కు ఇన్ సెక్యూరిటీ ఉంటుంది భయం ఉంటుంది దీనివల్ల మనకు ఏమి లాభం అనే ఆలోచన కలిగి అనేకమయిన అవినీతి చర్యలకు పాల్పడడానికి అవకాశం ఏర్పడుతుంది అటువంటి చర్యలు తొలగించాలంటే వాళ్ళకు కూడా గవర్నమెంటు సర్వీసు కండిషన్స్ లోకి తీసుకోవాలని కోరుతున్నాను. ఎందుకంటే విశాఖపట్నంలో ఉన్న అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీ యూనియన్ ప్రెసిడెంట్ గా నేను నిబ్బంది యొక్క ఆలోచనలను ఈ సభా ముఖంగా వ్యక్తపరుస్తున్నాను.

11-30 a.m. (శ్రీ) కె. కళావెంకటరావు :—అధ్యక్షా గౌరవ సభ్యులు అడిగినట్లుగా ముకరముద్దీన్ గారు కూడా కులీ కుతుబ్ షా అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీని ఇందులో ఎందుకు చేర్చలేదని అడిగారు. అది డెవలప్ మెంట్ అథారిటీ క్రింద 1975వ సంవత్సరంలో ఏర్పాటుచేసిన శాసనం క్రింద దానిని ఏర్పాటు చేయడం జరగలేదు. కాబట్టి అది ఇందులో వచ్చే ప్రసక్తి లేదని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. అదేవిధంగా సర్వీసెస్ ను పూర్తిగా అమలు చేయాలనే ఉద్దేశ్యంతో ఈ బిల్లు తీసుకురావడం జరిగింది మునిసిపల్ చట్టంలో గల 71, 72, 80వ విభాగాలలో మునిసిపల్ సర్వీసెస్ వున్నాయో అదే విధంగా అర్బన్ డెవలప్ మెంట్ సర్వీసెస్ను కూడా ఏర్పాటు చేయాలనే వుద్దేశ్యంతో ఈ బిల్లును తీసుకురావడం జరిగింది. మిగతా గౌరవ సభ్యులంతా కూడా నామినేట్ చేసేప్పుడు పరిషత్తులకు చెందిన ఎం. ఎల్. ఏ లకు అవకాశం కల్పించాలని చెప్పారు. ఇది ప్రభుత్వం ఆలోచిస్తుందని మనవిచేస్తున్నాను.

(Sri Mohd. Mukarramuddin rose to speak)

Mr. Speaker :—The Quli Qutubshah Urban Development Authority is constituted under a different provision. Amalgamation of that Authority wi h HUDA will not arise. That has to be canvassed at other forum and continuous effort has to be made.

Sri Mohd. Mukarramuddin :—The Quli Qutub Shah Urban Development Authority has been constituted as a public Society under Public Societies Registration Act with no powers at all. If it is constituted under the Urban Areas (Development) Act, it will have similar powers as HUDA. The Old City should be excluded from the purview of HUDA. That should be taken into consideration. I would like to know whether the officers appointed this Bill can be posted to Quli Qutub Shah Development Authority.

Mr. Speaker :—No, that does not arise. Already he has answered.

Now the question is :

"That the Andhra Pradesh Urban Areas (Development) Amendment Bill, 1986 be taken into consideration."

(Pause.)

The motion was adopted and the Bill was considered.

Mr. Speaker :—Now the question is :

"That clause 2, 3, 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(Pause)

The motion was adopted and clauses 2 3, 1, Enacting Formula and long title were added to the Bill.

Sri K. Kala Venkata Rao :—Sir, I beg to move :

"That the Andhra Pradesh Urban Areas (Development) Amendment Bill, 1986 be passed."

(Pause)

Mr. Speaker:—Motion moved.

Now the question is :

"That the Andhra Pradesh Urban Areas (Development) Amendment Bill, 1986 be passed."

(Pause)

The Motion was adopted and the Bill was passed.

Mr. Speaker :—Now I adjourn the House for fifteen minutes for tea break.

(Then the House adjourned at 11-33 a.m. for fifteen minutes.)

11-50 a.m.

The House re-assembled at 11-50

(Mr Deputy Speaker in the Chair)

BUSINESS OF THE HOUSE

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :—అధ్యక్షా, ఇప్పుడు రిజర్వేషన్స్ విషయంలో మొత్తం మన గవర్నమెంటు తీసుకున్న డెసిషన్‌ను ఆంధ్రప్రదేశ్ హైకోర్టు కొట్టివేసిందని తెలిసింది. కాబట్టి యిప్పుడు విద్యార్థుల కాలేజీ ఎడ్మిషన్స్ విషయంలో ఏమి చెయ్యాలో, ఎట్లా చెయ్యాలో – ఇప్పటికే వారి పరిస్థితి త్రిశంకు స్వర్గం మాదిరిగా వుంది – విద్యార్థులకు యీ విద్యాసంవత్సరం వృథా కాకుండా వుండడానికి ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకుంటున్నదో తెలియజేస్తారా? (పాజ్) లేదూ, సాయంత్రం చెబుతారా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :—సాయంత్రం చెబుతారు.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :—మీరు ముఖ్యమంత్రిగారికి యీ విషయం తెలియజెయండి.

GOVERNMENT BILL

The Andhra Pradesh Municipal Laws (Amendment) Bill, 1986.
(L. A. Bill No- 33 of 1986)

Sri K. Kala Venkata Rao :—Sir, I beg to move :

"That the Andhra Pradesh Municipal Laws (Amendment) Bill, 1986 be taken into consideration."

Mr. Deputy Speaker :—Motion moved.

శ్రీ ఎ నరేందర్ :—ఆన్ ఎ పాయింట్ ఆఫ్ ఆర్డర్ సర్, మంత్రిగారు ఇప్పుడు మునిసిపాలిటీస్ బిల్లు ప్రవేశపెట్టారు దీనిని ఒకసారి పరిశీలించమని మనవి చేస్తున్నాను. దీనిని పరిశీలించేందుకుగాను మేము విషయాలన్ని పరిగా అర్థంచేసుకోవడం కోసమే నిన్న మనం సభ లేకుండా చేసుకొని తిరిగి ఇవాళ కూర్చోవాలనుకున్నాం. నిన్న సభ లేకపోయినప్పటికీ సవరణ ఏమీ జరగలేదు. వారు బిల్లును పూర్తిగా చూసినట్లుగా కూడా కనిపించడం లేదు. కాబట్టి, యీ పాయింట్ ఆఫ్ ఆర్డర్ ద్వారా మీ దృష్టికి తీసుకువస్తున్నాను : తద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తు

చ్చాను ; ఒకటి తెలుగులోను ఒకటి ఇంగ్లీషులోను మా ముందు పెట్టారు, నేను మీ దృష్టికి తీసుకువస్తున్నాను – ఇంగ్లీషులో యిచ్చిన దానిలో – అబ్జెక్ట్స్ అండ్ రీజన్స్ గమనించండి :

"It has been decided that the Mayor of the Corporation should be elected by direct elections and his term of office should be five years". అని స్పెసిఫిక్‌గా ఇంగ్లీషులో మెన్షన్ చేశారు. అట్లాగే, దీని ట్రాన్స్‌లేషన్ ఐన తెలుగుది చూడండి. 'ఉద్దేశాలు కారణాలు' ఉన్నదానిలో-వాళ్ళు ఇంగ్లీషురాసి, తెలుగులో చదువుకుంటారు–ఆ విషయమే యిందులో లేదు అప్పుడు నేను ఏమనుకోవాలి. ఈ విధమైన డిఫెక్టివ్ బిల్లు పెట్టి, మమ్మల్ని చదివి డిస్కస్ చెయ్యమంటే ఏ విధంగా, దీనిపై డిస్కస్ చెయ్యాలి? ఒకసారి తమర్ని తెలుగుది, ఇంగ్లీషుది - కీలించమని కోరుతున్నాను

ఒట్లాగే, యింకొక మేజర్ డిఫెక్టు, అధ్యక్షా, మేయరును, అధ్యక్షుని, డైరెక్టుగా ఎన్నుకునే దానికి అధికారాన్ని యిస్తూ యీ బిల్లును సవరిస్తున్నారు. ఒక ప్రశ్న; మరో ప్రశ్న-తెలుగుదానిలో వున్న 'ఉద్దేశాలు కారణాలు' దానిలో వున్నది మీ దృష్టికి తీసుకువస్తున్నాను '1955 హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషను చట్టంలోని 90 (1–ఎ) విభాగం, 88 వ విభాగంలోని (బి) ఖండము క్రింద జరిపే మొదటి సమావేశంలో మేయరు ఎన్నికను ప్రత్యేక అధికారి నిర్వహించాలని నిబంధిస్తున్నది. ఆ (1–ఎ) ఉప విభాగంలో మొదటి సమావేశంలో మేయరును ఎన్నుకోనపుడు, అందుకుగాను ఇంకొక సమావేశాన్ని ఏర్పాటు చేయడానికి అందులో ఏలాంటి నిబంధన లేదు. అందువల్ల కార్పొరేషను మొదటి సమావేశంలో మేయరును ఎన్నుకోనపుడు ముప్పది రోజుల లోపల ప్రత్యేక అధికారి ఇంకొక సమావేశాన్ని ఏర్పాటు చేయడానికి అయనకు అధికారం ఇవ్వాలని నిర్ణయించడమైనది. ఈ క్లాజు తెలుగులో పెట్టారు. ఇది మేయరు ఎన్నిక డైరెక్టుగా జరుపుకోడానికి, దానికి అధికారాలు యివ్వాలని ఒక సవరణ చేస్తున్నాం, ఒక ప్రశ్న. అయితే, ఎన్నిక కాకపోతే, మళ్ళీ 90 రోజులు వ్యవధి యివ్వాలనే క్లాజు తెలుగులో పెట్టారు ఇంత అత్యవసరమైనది, యీ సెంటెన్స్ తెలుగు దానిలో వుంది; కాని, ఇంగ్లీషు దానిలో మాత్రం ఆ సెంటెన్స్ లేదు ఇంత డిఫెక్టివ్‌గా బిల్లు పెట్టి, మమ్మల్ని ఏమి డిస్కస్ చెయ్యమంటారు? ఏ పాయింట్‌పై డిస్కస్ చెయ్యమంటారు? వివరించాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

(శ్రీ) కె. కళా వెంకటరావు: –అధ్యక్షా, అబ్జెక్ట్స్ అండ్ రీజన్స్ ముందుగా ప్రింట్ చేసి సభకు సమర్పించిన తరువాత, అఫిషియేట్ అమెండుమెంటును తీసుకు రావడం జరిగింది. అది కూడా సభ వారికి పంపించడం జరిగింది. . .

మిస్టర్ డెప్యూటి స్పీకర్ :– ఇంగ్లీషులో వున్నది తెలుగులోకి రాలేదు, ఆ విషయమై వారు అడుగుతున్నారు.

(శ్రీ ఎ. నరేంద్ర:—మీరు యిచ్చిన అమెండుమెంటు కూడా మా వద్ద వున్నది. అమెండుమెంటు బోలికి నేను పోవడం లేదు అలు అబ్జెక్షన్ అండ్ రిజన్స్ స్టేటుమెంటునే ఆధారం చేసుకుని మేము మాట్లాడాం. మీరు ఇంగ్లీషు దానిలో తెలుగులో మరొకరకంగాను పెడితే, మేము దేనిని బేస్ చేసుకుని మాట్లాడాలి?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ —ఇంగ్లీషు దానిని బేస్ చేసుకోండి.

(శ్రీ బి. జాల్ రెడ్డి:—అధ్యక్షా, ఇదెక్కడి అన్యాయం, ఇంగ్లీషు వర్షన్ బేస్ చేసుకోమంటున్నారు. ఇది తెలుగుదేశం, తెలుగులో జరగాలనుకుంటున్నాం.

(శ్రీ ఎ. నరేంద్ర:—అధ్యక్షా, ఇది తెలుగుదేశం, తెలుగురాజ్యం, అన్నీ తెలుగులో వుండాలనుకుంటున్నాం. ఇంగ్లీషు సైపురైటర్స్ తీసివేసి, తెలుగు సైపురైటర్స్ పెడుతున్నాం, తెలుగును బేస్ చేసుకోకుండా, ఇంగ్లీషు దానిని బేస్ చేసుకోమడం న్యాయం కాదు

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ —ఏదో ఒక మిస్టేక్ వచ్చింది.

(శ్రీ ఎ. నరేంద్ర:—అధ్యక్షా, ఇది మిస్టేక్ అని తీసివేయవలసినది కాదు నాకు అనిపిస్తున్న దేమంటే—ప్రభుత్వం చూడకుండా, యాజ్ ఇటీజ్‌గా, పూర్వపు యాక్టులో ఏ క్లాజు వుందో ఆ క్లాజును అనాలోచితంగా యిందులో జొప్పించి, బిల్లులో పెట్టినట్లుగా స్పష్టంగా కనపడుతున్నది. ఇది అధికారుల నిర్లక్ష్యమా, లేక ప్రభుత్వం యొక్క నిర్లక్ష్యమా? సభలో మాకు మీ ద్వారా వినబడుతున్నది కూడా, తెలుగును నిర్లక్ష్యం చెయ్యొద్దని, తెలుగులోనే అన్నీ ఇంప్లిమెంటు చెయ్యాలంటారు మరోవైపు తెలుగును ఎట్లా నిర్లక్ష్యం చేస్తున్నార. తెలుగును నిర్లక్ష్యం చెయ్యమంటే సభను నిర్లక్ష్యం చెయ్యడమే అవుతుంది.

(శ్రీ కె. కళా వెంకటరావు:— అధ్యక్షా, తమ ద్వారా గౌరవసభ్యులకు మనవిచేశాను. ఉద్దేశాలు కారణాలులో కొన్ని ప్రింటింగ్ మిస్టేక్ వున్నపుడు. .

(శ్రీ ఎ నరేంద్ర —ఇది ప్రింటింగ్ మిస్టేక్ కాదు, నేను అడిగిన దానికి తమరు వివరించినా నాకు అభ్యంతరం లేదు. నేను మనవిచేసేది ఇంగ్లీషులో వున్న వాక్యం తెలుగు దానిలో లేదు, అదెక్కడ వుందో నాకు చూపించండి;

12-00 noon అధ్యక్షా, బిల్లు నా దగ్గర వుంది, మొత్తం చదివాను. మంత్రిగారు చదవకుండా, తెలుసుకోకుండా సభ ముందు బిల్లు పెడితే ఎలా ?

(శ్రీ కె. కళా వెంకటరావు —అధ్యక్షా, గౌరవ సభ్యులకు మనవి చేసేది ఏమిటంటే ఉద్దేశాలు, కారణాలలో ప్రింటింగ్ మిస్టేక్స్ వుండి వుండవచ్చు. దానికి సంబంధించి మునిసిపాలిటీలో వున్న విషయాలను పొరేషన్స్‌ను కార్పొరేషన్‌లోకి, కార్పొరేషన్‌లో వున్న పొరేషన్స్‌ను మునిసిపాలిటీ యాక్ట్‌లోకి తీసుకువస్తున్నాము కాబట్టి ఉద్దేశాలు, కారణాలలో ప్రింటింగ్ మిస్టేక్ వుంటే గౌరవ సభ్యులు పట్టించుకోకూడదని మనవి చేస్తున్నాను.

(శ్రీ ఎ. నరేంద్ర -అధ్యక్షా, ప్రి ... మిస్టేక్ రావ... తెలుగులో ఒక సెంటెన్స్ క్లియర్‌గా ఫండి. తెలుగులో వున్నది ... ఎందుకని రాలేదు? తెలుగును ఎందుకు చ్చాగు? యాక్ట్‌లో వున్న ఫ్లాక్‌ను బిల్‌లో ఎందుకు పెట్టాలని వచ్చింది? అ... ప్రింటింగ్ మిస్టేక్ కాదు. అది డెలిబరేట్‌గా చేసిన పని.

(శ్రీ పోచ్. రాజేశ్వర రావు-అధ్యక్షా, నరేంద్రగారు చెప్పినదిదంతా చాలా సత్యము. అసలు కారణం ఏమిటంటే మున్సిపల్ యాక్ట్ సవరణ బిల్లు వేరుగా, కార్పొరేషన్ యాక్ట్ సవరణ బిల్లు వేరుగాను తీసుకురావలసింది రెండు బిల్స్ వేరుగా తీసుకరాకుండా. "ఆంధ్రప్రదేశ్ మునిసిపాలిటీస్ యాక్ట్ 1965" మరియు "ఆంధ్రప్రదేశ్ మునిసిపల్ కార్పొరేషన్ యాక్టు 1955" ఈ రెండింటిని కలిపి రెండు చట్టాలకు సంబంధించిన సవరణలను ఒకే మునిసిపల్ సవరణ చట్టం అన్నారు. రెండు చట్టాలూ సవరణలు విడివిడిగా చేసినట్లయితే స్పష్టంగా వుండేది. అప్పుడు ఏ చట్టంలోని ఏ ఆర్టికల్‌ను సవరించాలనే విషయం స్పష్టంగా వుండేది. కాని రెండు చట్టాలకు సంబంధించిన సవరణలను ఒక బిల్లులో పెట్టారు అది దద్దమ్మ కాదు. అందుకని ప్రభుత్వం యిటువంటి పద్ధతిని యిక ఎందయినా తీసుకురాకుండా మంత్రిగారు జాగ్రత్తపడాలి వేరే వేరే బిలులు వుండాలి. రెండింటికి కలిపి ఒక సవరణ బిల్లు అనడం ప్రయోజనకరం కాదు ఆ కారణంగానే ట్రాన్స్‌లేషన్‌లో మున్సిపాలిటీల భాగం వచ్చి, కార్పొరేషన్ భాగం రాలేదు. కొన్ని ఒమిషన్స్ వచ్చాయి. వొమిషన్స్ అండ్ కమిషన్స్ లేకుండా వుండాలంటే, సుస్పష్టంగా వుండడం కోసం విడివిడి చట్టాలకు విడివిడి సవరణలు తీసుకురావాలని ప్రభుత్వమునకు మనవి చేస్తున్నాను.

(శ్రీ కె కళా వెంకటరావు:-అధ్యక్షా ఏదు చ్యారా యింతకుముందు మనవి చేశాను. మున్సిపల్ లాస్ (అమెండ్‌మెంట్) యాక్టు అని చెప్పి కొన్ని మునిసిపాలిటీలకు సంబంధించిన క్లాజ్‌లోను, కొన్ని కార్పొరేషన్‌కు సంబంధించిన క్లాజ్‌లోను సవరణ, ముందు మున్సిపల్ యాక్టులోనివి, పూర్తి అయిన తరువాత కార్పొరేషన్‌కు సంబంధించిన సవరణలను తీసుకువచ్చామని గౌరవసభ్యులకు మనవి చేస్తున్నాను. ఏవైనా కొన్ని ఓమిషన్స్‌ను, గౌరవ సభ్యులు సూచించిన వాటిని ఇన్‌కార్పొరేట్ చేస్తామని మనవి చేస్తున్నాను.

(శ్రీ నాగని నర్సింహారెడ్డి: అధ్యక్షా, ఇంగ్లీష్‌లో వున్న బిల్లు మీద చర్చ జరగాలా? తెలుగులో వున్న బిల్లు మీద చర్చ జరగాలా?

(శ్రీ కె. కళా వెంకటరావు: -అధ్యక్షా, ఏ క్లాజెస్, ప్రొవిజన్స్ మీద మనం చర్చించాలనుకున్నామో, ఆ క్లాజెస్‌లో డిఫెక్ట్స్ ఏమి లేవు. కాబట్టి ఆబ్జెక్ట్స్ అండ్ రీజన్స్‌ను గురించి పట్టించుకోనవసరం లేదు.

(శ్రీ ఎ. నరేంద్ర:-ఏ బిల్ అయినా బేస్ అయ్యేది ఆబ్జెక్ట్స్ అండ్ రీజన్స్ మీదనే. ఆబ్జెక్ట్స్ అండ్ రీజన్స్‌లో మాత్రమే కాకుండా క్లాజ్‌లో కూడా

తప్పు వుంది. ఆ విషయం చాని మీద చర్చ సందర్భంలో చెబుతాను. అవి కాకుండా యింకా అనేక తప్పులు వున్నాయి తెలుగుల్లో వున్నటువంటివి. ఉద్దేశాలు, కారణాలలో వున్నటువంటిది "మేయర్‌ను డైరెక్టుగా ఎన్నుకోవాలి అధ్యక్షుడివి డైరెక్టుగా ఎన్నుకోవాలి అని వున్నప్పుడు, 1955, హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ చట్టంలోని 90 (1ఎ) విభాగంలోని" కార్పొరేషన్ మొదట సమావేశంలో మేయర్‌ను ఎన్నుకోనపుడు 30 రోజుల లోపల ప్రత్యేకాధికారి యింకొక సమావేశమును ఏర్పాటు చేయడానికి ఆయనకు ప్రత్యేకాధికారం ఇవ్వాలని నిర్ణయించడమైనది" అనే క్లాజు ఎడ్కడ నుండి వచ్చింది?

(శ్రీ) కె. కళా వెంకటరావు:—అధ్యక్షా, గౌరవ సభ్యులకు ఒక మనవి. హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్‌కు సంబంధించినంతవరకు గత సంవత్సరమే ఎన్నిక జరిగింది కాబట్టి రాబోయే 5 సంవత్సరాల కాలంలో ప్రతి సంవత్సరం మేయర్ ఎన్నిక జరుగవలసిన అవసరం లేదు.

(శ్రీ) ఎ. నరేంద్ర:— అధ్యక్షా, పొరబాటు జరగిందని, యికముందు జరుగదని మంత్రిగారిని చెప్పమనండి. ఆమాత్రం హామీ వారు యివ్వకపోతే ఎట్లా?

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—వాగు పర్సనల్ స్టేట్‌మెంట్‌లో మిస్టేక్ జరిందని చెప్పారు కదా.

Sri D Sripada Rao :—It is an omission. పూర్తిగా ప్రైవ్ మిస్టేక్ అయినట్లయితే, ప్రింటింగ్ మిస్టెక్ అయినట్లతే 2 లేక మూడు పెక్ పెన్సిల్ పోవాలి. మొత్తమునకు మొత్తం ఇంగ్లీష్‌లో వచ్చినది తెలుగులో రాలేదు. ఇది పొరబాటు, మిస్టెక్ జరిగిందని అనుకున్నప్పుడు పోస్ట్‌పోన్ చేయడం జరుగుతుంది.

(శ్రీ) కె. కళా వెంకటరావు :—అధ్యక్షా, గౌరవసభ్యులకు మనవి చేశాను. దీని గురించి క్లైమ్ వేస్తు చెసే బదులు బిల్‌ను గురించి ఫర్‌దర్‌గా మాట్లాడవచ్చు. నేను ఒక విషయం ఒప్పుకోక తప్పదు, ఎందుకంటె అందులోవి ఇందులో రావడం జరిగింది. అది పొరబాటెనని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను

(శ్రీ) మహమ్మద్ అమానుల్లా ఖాన్ (చాంద్రాయణగుట్ట) :—అధ్యక్షా, మాకు ఉర్దూ కాపి సప్లయి చేయలేదు.

Dr. Vizarat Rasool Khan (Asifnagar) ;—They have not printed it in Urdu. They have printed it in English as well as in Telugu, I want to know from the Minister why it is so ?

(శ్రీ) కె. కళా వెంకటరావు :—అధ్యక్షా, ఇంతవరకు ప్రవేశపెట్టిన బిల్లులలో చేయడం జరగలేదు. గౌరవసభ్యులు చెప్పిన విషయం చాలా ముఖ్యమైనది. తరువాత పరిశీలనలోకి తీసుకుంటాము.

Dr. Vizarat Rasool Khan:—Till that time, it should be postponed.In the next session,it may be brought in.It was not supplied in Urdu. So, it should be supplied in Urdu. ہمیں اردو میں یہ بل وصول نہیں ہوا

(శ్రీ మహమ్మద్ అమానుల్లా ఖాన్ :—అధ్యక్షా, సమావేశం పోస్టుపోన్ చేయండి. బిల్స్ అవతల పెట్టండి. (బిల్లు విసరి వేశారు)

(ఇంటర్‌ప్షన్స్)

ڈاکٹر وزارت رسول خان :— ہمیں اس سیشن میں کوئی بھی بل اردو میں سپلائی نہیں کیا گیا۔

(శ్రీ కె. కళా వెంకటరావు :—అధ్యక్షా, ఛైమ్ లేక ప్రింట్ చేయడం జరుగలేదు కనుక ఉర్దూలో కూడా ప్రింట్ చేసి సప్లయి చేయడం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

(శ్రీ మహమ్మద్ అమానుల్లా ఖాన్ :—అధ్యక్షా, కాపీలు మాకు యిప్పుడే కావాలి. లేదా పోస్టుపోన్ చేయండి. ఇదేనా తెలుగుదేశం మర్యాద. ఎందుకని మాకు ఉర్దూలో సప్లయి చేయలేదు ? తెలుగు మాకు వచ్చినప్పటికి మాకు ఉర్దూ కాపీలు కావాలి.

ڈاکٹر وزارت رسول خان :— میونسپل کارپوریشن کا بل ہمیں اردو میں سپلائی نہیں کیا گیا۔

12-10 p.m.

ఇప్పుడు మాకు ఉర్దూలో కావాలి.

(ఇంటర్‌ప్షన్స్)

(శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు :— ఇంతవరకు తర్జీమా, తెలుగు, ఉర్దూలలో వస్తున్నాయి. ఇప్పుడు పొరపాటు జరిగి ఉండవచ్చు. ప్రతిబిల్లు ఉర్దూలో కూడా అచ్చు వేయడం సాంప్రదాయం. అచ్చు వేయాలి. అచ్చు వేయనందుకు సభ్యులు ఆగ్రహం వెలిబుచ్చుతున్నారు. దానికి మంత్రిగారు వివరణ యివ్వడి తరువాత ముందించవచ్చు కదా !

(శ్రీ కె. కళా వెంకటరావు :—ఇకముందు ఇటువంటిది జరగకుండా ప్రింటు చేసి సప్లయి చేయడం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

(శ్రీ వసంత నాగేశ్వరరావు :— ఉర్దూలో పెట్టాలనేదానిని ప్రభుత్వం పరిశీలిస్తుంది.

(ఇంటర్‌ప్షన్స్)

అవన్నీ ఇకముందు ఉర్దూలో ప్రింటు చేసి పంపించడం జరుగుతుంది. కనుక సభ్యులు ఆందోళన వెలిబుచ్చవలసిన అవసరం లేదు.

Sri Mohd. Mukarramuddin :—The discussion should be after the Bill is supplied in Urdu bec use my colleagues do not know English and Telugu. Let that be supplied and then discussion should go on, Let it be postponed.

ڈاکٹر وزارت رسول خاں :- حیدرآباد میں ۴۰ فیصد اردو بولنے والے لوگ رہتے ہیں - یہ بل کو اردو میں سلائی کیا جانا ضروری ہے نہیں تو ہم بحث میں حصہ نہیں لے سکتے - کیونکہ ہمارے ساتھیوں کو صرف اردو ہی آتی ہے اس لحاظ سے بل اردو میں سلائی کیا جانا ہمارے لئے نہایت ضروری ہے نہیں تو ہم بحث میں حصہ نہیں لینگے - اور آپ کو معلوم ہونا چاہئے کہ ہمارے کونسلر یعنی ایم - آئی - ایم - کے ۳۸ کونسلرس ہیں -

శ్రీ మహమ్మద్ ఇమామూలా ఖాన్ :—ఇది పోస్టుపోన్ చేయండి.

శ్రీ వసంత నాగేశ్వర రావు :—గౌరవసభ్యులను రిక్వెస్టు చేస్తున్నాను. ఎవిధ్యత్తులో ఈవిధంగా జరగకుండా ఉర్దూలో ప్రింటు చేయిస్తాము.

శ్రీ కె. కళా వెంకట్రావు :—భవిష్యత్తులో తప్పకుండా ఉర్దూలో ప్రింటు చేయించి గౌరవసభ్యులకు సప్లయి చేయిస్తాము.

(ఇంటర్‌ప్షన్స్)

మిట్టరు డెప్యూటీ స్పీకర్ :—ఇకముందు ప్రింటు చేయించి సప్లయి చేస్తామని అన్నారు కదా.

Sri Vasantha Nageswara Rao :-I assured them and I am assuring them that it will be supplied in Urdu. Please co-operate with us.

Sri Mohd. Mukarramuddin :-The very object of the consideration of the Bill is that all Members should take part in the discussion and the Members who are not able to understand it will be supplied in that language. And, Urdu has been recognised as a language for the Hyderabad City also. Therefore, unless the Members understand the language, how can they take part in the discussion ? Therefore, my submission is till the Urdu copies are supplied, the discussion should be postponed. That is a must.

మిట్టరు డెప్యూటీ స్పీకరు :—శాసన సభా వ్యవహారాల శాఖ మంత్రిగారు హామీ ఇచ్చారు కదా.

శ్రీ ఎ. నరేందర్ :—మున్సిపల్ కార్పొరేషనుకు సంబంధించి - అర్బన్ డెవలప్ మెంటు బిల్లు ఉర్దూలో పెట్టారు. అర్థం చేసుకొని మాట్లాడాలనుకున్న వారు మాట్లాడారు. కాని ఇప్పుడు ఉర్దూలో ఇవ్వలేదు తరువాత ఇస్తామన

అంటున్నారు. వారు ఎప్పుడు మాట్లాడతారు ? అందుచేత తరువాత ఇస్తామని చెప్పడంలో అర్థం లేదు. ఈ బిల్లులో అనేకమైన అబ్బందులు ఉన్నాయి. అందు చేత ఉర్దూలో కాపీలు ఇచ్చిన తరువాత డిస్కషను ప్రారంభించండి.

شری سی ۔ نرسی ریڈی :۔ عام طور پر اسمبلی میں جو بھی بل تحریک کے لئے پیش کیا جاتا ہے وہ سب بلس اردو ، تلگو اور انگلش میں سرکولائی کئے جاتے تھے لیکن آج میونسپل کارپوریشن کا اہم بل ہے اردو داں لوگوں کے لئے اردو میں یہ بل ہونا ضروری ہے کیونکہ اردو میں سمجھ کر ہی بحث میں حصہ لے سکتے ہیں ۔ تعجب کی بات ہے کہ آج ہی یہ بل اردو میں پیش نہیں کیا گیا اس تعلق سے چیف منسٹر صاحب وضاحتی بیان دیں تو اچھا ہوگا ۔

(శ్రీ) బి. వెంకటేశ్వర రావు :—అధ్యక్షా, గౌరవనీయులైన సభ్యులు (శ్రీ) రాజేశ్వరరావు గారు చెప్పారు. వాస్తవంగా పర్తీ బిల్లు కూడా ఉర్దూలో అచ్చువేసే సంప్రదాయం ఉంది. ఇదివరకు వచ్చిన బిల్లులో ఉర్దూలో అచ్చువేసి ఇచ్చారు. ఇప్పుడు అలాగ చేయకపోవడం పొరపాటు, ఇకముందు ఉర్దూలో ప్రింటు చేసి ఇస్తాము, ఇప్పుడు జరిగిన పొరపాటుకు విచారిస్తున్నామని మంత్రి గారు స్టేటు మెంటు చేసారు కనుక గౌరవసభ్యులు చర్చకు తీసుకొనడం మంచిదని మనవిచేస్తున్నాను. దీనికి సారీ అని కూడా మంత్రిగారు చెప్పారు, కనుక ఈ బిల్లును కొనసాగించాలని మనవిచేస్తున్నాను.

(ఇంటర్వెన్షన్)

(శ్రీ) ఎమ్. భాగారెడ్డి :—ఇప్పుడు నేను ఉర్దూలో మాట్లాడాలా లేక తెలుగులో మాట్లాడాలా అని సందిగ్ధావస్థలో ఉన్నాను. డెప్యూటీ స్పీకరుగారికి అర్థం కావడానికి తెలుగులో మాట్లాడతాను. లేకపోతే ఉర్దూలో మాట్లాడాలనేదే నా అభిప్రాయం. హైదరాబాద్ నుంచి ఎన్నికైన సభ్యులు ఉన్నారు. వారికి అర్థం అయ్యే భాషలో — ఉర్దూలో గత కొన్ని సంవత్సరాల నుంచి కాపీలు ఇస్తున్నాము. ఇప్పుడు ఈ బిల్లు వచ్చేవ్పటికి ఉర్దూలో ఇవ్వకపోవడం వల్ల వారికి అసమానం కలుగుతున్నది. ఇప్పుడు డిస్కస్ చేయాలంటే ఇంగ్లీషు తెలుగు రాని సభ్యులు ఉర్దూ లేకపోవడం వల్ల మాట్లాడలేరు. పర్తీ బిల్లుకు ఉర్దూ కాపీలు ఇస్తున్నారు, ఇప్పుడు ఇవ్వలేదు. అటువంటి సందర్భంలో వారు ఏమి అనుకోవాలి. అందుచేత ఉర్దూ కాపీలు ఇచ్చిన తరువాత ఈ బిల్లు తీసుకుంటే బాగుంటుందని మనవిచేస్తున్నాను.

శ్రీ వసంత నాగేశ్వర రావు :—ఉర్దూ కాపీలు సప్లయి చేయకపోవడం పొరపాటు అయింది. కాని ఇక నుంచి అటువంటి పొరపాట్లు జరగకుండా చూస్తానని శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రిగా హామీ ఇస్తున్నాను. ఇప్పుడు డిస్కషను చేయడానికి గౌరవ సభ్యులు సహకరించాలని కోరుతున్నాను.

سری ابراهیم بن عبدالله مسقطی :۔ ہمیں سمجھ میں اتے تو ہم بات کرسکتے ہیں ۔ ہم کو یہ بل اردو میں نہیں سمجھائی کیا گیا پھر ہم کیسے سمجھ سکیں گے اور بحث میں کس طرح سے حصہ لے سکیں گے ۔

12-20 p. m. (శ్రీ) పి రామచంద్రా రెడ్డి (నంగారెడ్డి):—అధ్యక్షా, ఈ రోజు ఎజండాలో వున్నది వున్నట్లుగా చేసుకోవచ్చు. సాయంత్రము వున్న మురళీధర్ కమీషను రిపోర్టు డిస్కషనును ఇప్పుడు తీసుకొనండి. ఈలోగా ఉర్దూ కాపీలు వస్తాయి. ఇప్పుడు మురళీధర్ కమీషను రిపోర్టును డిస్కషనును పెట్టి సాయంత్రం మునిసిపాలిటీల బిల్లులను డిస్కషనుకు పెడితే బాగుంటుంది.

మిస్టరు డిప్యూటి స్పీకరు:—సాయంత్రానికి కూడ ప్రింటు అవదుగదా.

Dr. Vizarat Rasool Khan:—This is a very good suggestion. We all second that

(శ్రీ) పి రామచంద్రారెడ్డి:—ఏదైనా మార్గం చూడాలిగదా. మెంబర్సు అబ్జక్షన్సు జస్టిఫైడ్. పొరపాటు జరిగిందన్నారు. దీనిని డెఫర్ చేసి తరువాత తీసుకుందాము.

(శ్రీ) వసంత నాగేశ్వరరావు:—అవసరం లేదు. ఉర్దూ వచ్చినటువంటి సిటీ సభ్యులు ఒప్పుకుంటారనే ఆశాభావం వుంది. దీనిని డెఫర్ చేయవలసిన అవసరం లేదు. డిస్కషను కొనసాగించాలని కోరుతున్నాను.

Sri Mohd. Mukarramuddin:—We are very thankful to the Hon'ble Minister for Legislative Affairs and Home But the point is if the House has to take into consideration of the Bill, all the Members should understand and participate. That is the main question. I know English and I may not have any grievance But my colleagues do not know English and Telugu.

(శ్రీ) వసంత నాగేశ్వర రావు.—మున్సటిగారు యింగ్లీషులో అపెండుమెంట్ ఇచ్చారు.

directly) and the Deputy Mayor can be removed at one stroke of the pen. Now, this nullifying of resolution is because of the lurking apprehension in the mind of Government that the Corporation (MCH) may pass a resolution against erecting statues at Hussain Sagar. I had already mentioned in my budget speech that this Government instead of taking up the more pressing amenities work, like regular supply of drinking water, improvement of drainage system (which has outlived its capacity), repair of roads in a big way, good lighting arrangements etc., is frittering away its money and energy on less important things as erection of statues. It is not only wasteful but criminal wastage of the hard earned money of the poor citizens. Can any same person think it necessary to erect so many statues, each costing one crore 25 lakhs, in the face of drought, famine, non–availability of drinking water, dark lanes and roads (without lectric lights); roads full of pits and ditches, pollution with overflow of filth and choked drainage?

Then under 679 (c) the standing committee can be removed. So by this even if the ruling party in the State has less seats in the Corporation, it can still rule in the standing committee. As the body of Minister is collectively responsible to the Legislative Assembly, the standing committee as a body is responsible to the Corporation and the Government should not have sweeping power.

I will make it clear through an example. Suppose, there are 90 members in the MCH. 60 members who do not belong to the ruling party (in the State) come into power in Corporation and elect their Mayor. Then the remaining 30 members (belonging to the Ruling Party in the State) would be in opposition. Now out of these 60 members 30 would form the standing committee. The Committee dismisses these 30 members and they cannot take part and become members of another standing committee, Then a standing committee is formed with another 30 members, this is also dismissed. As a result of this the remaining 30 (who are in minority) would automatically form the standing committee, which is quite illegical and illegal. The dissolution of the Corporation could also be done arbitrarily. Under the Constitution the purpose of self-government is to have elected representatives of the people. If the Government wants to assume full control and the life and death of local bodies is in the hands of the State Government, then the very purpose of self-government and local bodies will be defeated. Therefore, I request that this draconian provision of Section 679, (a) (b) (c) and (d) should be deleted.

Thank you.

శ్రీ నాయని నరసింహా రెడ్డి:— అధ్యక్షా, ఈ మునిసిపాలిటీ బిల్లుని 4-20 p m.
గురించి చెప్పాలంటే, 'పాడిందే పాడరా, పాచి పళ్ళ దాసరి' అన్నట్లు, మేము చెబుతూనే ఉన్నాము వారు చేస్తూనే ఉన్నారు. కంటిన్యూయెస్‌గా ప్రజా స్వామ్యానికి విరుద్ధంగా పోకండి, ప్రమాదం ఉంది. అక్కడ గొయ్యి ఉంది. పడతారు అంటున్నాము. కానీ మేము పడతాము, మా ఇష్టం అంటున్నారు. వదిలేయండి. మేయర్ ఎన్నికకు డైరెక్టు ఎన్నికలు ప్రతిపాదించారు. ఇవాళ అధికారంలో ఉన్నారు. అంగబలం, అర్థ బలం ఉంది. మేయర్ ఎన్నికకు డైరెక్టుగా ఎన్నికలు పెట్టేస్తున్నారు. రేపు అధికారం నుంచి తొలగిపోతే పోరపాటు చేసినట్లు వారే ఆలోచిస్తారు. 20 లక్షల జనాభాకు రిప్రజెంట్ చేసే నగరానికి సంబంధించిన మేయర్‌కు డైరెక్టుగా ఎన్నికలు పెట్టడం ఆశ్చర్యం. మామూలుగా కార్పొరేషన్ ఎన్నికలలో పోటీ చేయాలంటే ఎంతో ధనం వ్యయం చేయాలి, ఎంతో కష్టపడాలి. ఎన్నో ఇబ్బందులను ఎదుర్కోవాలి. అవన్నీ నిజంగా డెమాక్రసీలో విశ్వాసం ఉన్నవారికే తెలుస్తుంది. మన కార్పొరేషన్ ఎన్నికలలో లారీలలో జనాన్ని తీసుకొని వచ్చి, ఓట్లని వేయించుకొన్నంత తేలిక కాదు. మేము దీనిని ప్రతిఘటిస్తున్నాము. అభ్యంతరం చేస్తున్నాము. డైరెక్టు ఎన్నికలు న్యాయం కాదు. ఉన్న పరిస్థితులలో, రాజకీయాలు కలుషితం అయిన పరిస్థితులలో సామాన్యుడు డైరెక్టు ఎన్నికలలో పోటీ చేసి, నిలవడం కష్టం. రిగ్గింగ్ చేయడమనేది పెద్ద సమస్య.

ఇక ఫోటోలతో గుర్తింపు కార్డులు పెడుతున్నామన్నారు. చాలా సంతోషం. దీనికి అభినందిస్తున్నాను మంచి పద్ధతిని మొదటిసారిగా ప్రవేశ పెడుతున్నారు. ఎంతో కాలంగా అడుగుతున్నాము. డిమాండ్ చేస్తూ వచ్చాము. చివరికి ఈ రోజు బిల్లు రూపంగా వస్తున్నది. అమలు అవుతుందో కాదో అనేది సమస్య. 15 రోజులకి ముందు కార్డు ఇస్తామన్నారు. సరిగ్గా చెక్ చేసిన తర్వాతనే వచ్చి ఇస్తామన్నారు. దీనిని స్ట్రిక్ట్‌గా అమలు చేయాలి. దీనిని పూర్తిగా సమర్థిస్తున్నాను. కౌన్సిలర్ గానో మేయర్ గానో డైరెక్టుగా ఎన్నిక అయ్యే ఎం. ఎల్. ఎ. అయితే 6 మాసాలు టైం కావాలన్నారు. కానీ అది అవసరం లేదు. 30 రోజులలోగా రాజీనామా చేసే అవకాశం ఇవ్వాలి. అంతకంటే అక్కర లేదు. ఆరు నెలలు ఎం. ఎల్. ఎ. గానూ, మేయరుగానూ ఉండడం న్యాయం కాదు. కనుక ఒక వేళ టైం మాత్రం ఇవ్వడం జరుగుతుంది.

ఇక రిజర్వేషన్ విషయం: బి. సి. లకు 20 శాతం అంటున్నారు. స్కూల్సులో, కాలేజీలలో, ఉద్యోగాలలో 44 శాతం రిజర్వేషన్ ఇచ్చారు. అదే రాజకీయాలలో కూడా ఇవ్వండి. సివిల్సర్ గా బి. సి. లకు అవకాశం ఇవ్వాలనే ఉద్దేశం ఉంటే ఈ నిర్ణయం తీసుకోవాలి. రాజకీయాలలో ఇవ్వరు. ఉద్యోగాలు, సీట్లలో ఇస్తాము, రాజకీయాలలో మాత్రం తమ జోలికి రావద్దు అంటే ఎట్లా ? ఇది మంచి పద్ధతి కాదు. పర్సంటేజీ పెంచి, వారికి

న్యాయం చెయ్యాలి. మిగతా వాటిలో ఇచ్చినట్లు, రాజకీయాలలో కూడా దీనిని పాటిస్తే ప్రభుత్వం యొక్క సిన్సియారిటిని అభినందిస్తాము. జంటనగరాలలో 12 మంది, కంటోన్‌మెంట్‌లో 1 మొత్తం 13 మంది డిప్యూటీలున్నారు. కంటోన్‌మెంట్ ఇందులోకి రాము. దీనికి గాను మేయరుకి డైరెక్టు ఎన్నికలుజరపడం న్యాయం
4-30 p.m. కాదు అవ్యవహారం, దీనిలో ప్లానింగ్ బోర్డు కూడా పెట్టారు. ప్రజాస్వామికంగా ఎన్నికయిన, కార్పొరేటర్స్ మేయర్స్, స్టాండింగ్ కమిటీలు ఇవన్నీ కూడా ఇప్పటికే ఉన్నాయని మీకు బాగా తెలుసు. వీటిపైన మీరు సూపర్ విజన్ చేసేందుకోరకు, ప్రభుత్వ నిమా పెట్టేదానికి, ప్లానింగు బోర్డులు కూడా ఇందులో పెట్టారు. దానిని కూడా వ్యతిరేకిస్తున్నాను అదే విధంగా ఇప్పుడు మేయర్సును, కార్పొరేషన్‌ను రద్దు చేసేదానికి ప్రభుత్వం అధికారాలు తీసుకొంటున్నారు. కార్పొరేషన్ మంచిగా నడవడం లేదు అంటే-మెజిలీస్ మేయర్‌గా ఉంటే మీకు మంచిగా ఎలా కనపడుతుంది? లేకపోతే ప్రతిపక్ష పార్టీ వారు అధికారులుగా ఉంటే మీకు ఎలా మంచిగా కనపడుతుంది? ఇప్పుడు మన రాష్ట్రంలో ఎన్.టి.ఆర్. ముఖ్యమంత్రిగా ఉంటే రాజీవ్‌గాంధీ గారికి మంచిగా కనపడుతుందా? మంచిగా కనపడడం లేదు. అదే విధంగా వేరే వాళ్లు మేయర్సుగా ఉంటే మీకు మంచిగా కనపడడం లేదు. ఈ దురుద్దేశంతో చట్టాలు పెట్టుకొని వారిని పీకే అధికారాలు చేతికి తీసుకొంటామంటున్నారు. ఇది ఏమి న్యాయం? జనతావార్టీ నుంచి దానిని మేము వ్యతిరేకిస్తున్నాము. ఈ నాడు రు. 50 వేలకు బదులు, రు. 2 లక్షలకు పెంచాలనంటే, రు. 5 లక్షలకు బదులు రు. 10 లక్షలకు పెంచాలని, ఈ విధంగా ఇంత పవర్స్ ఎందుకు? ఈ బిల్లులో ఈ విధంగా అధికారాలు పెంచుకోవడం ఎందుకు? ప్రభుత్వం మీ చేతిలో ఉంది. అధికారం మీ చేతిలో ఉంది. ఈ చట్టాలన్నీ తీసుకువచ్చి ఇల్లీగల్‌గా ఇవన్నీ తీసుకువచ్చి చేయాలంటే మారు వోట్లు డెమాక్రటిక్‌గా వేసారని, మెజారిటీ ఉందని, మేము అసెంబ్లీలో బిల్స్ పాస్ చేసుకొంటాము అంటే మీరు పాస్ చేసుకోండి మీకు అధికారం ఉంది. బలం ఉంది. బలం ఉన్నవాడే రాజ్యం ఏలుతాడు. అంటే డబ్బుగల వానిదే రాజ్యం నడుస్తున్నది; అంటే బీదవాడు ఏమి కావాలి? మెజారిటీ ఉంది నడిపించుకొంటాము అంటే మైనారిటీస్ ఎక్కడికి పోవాలి? దానిని గురించి కూడా ప్రభుత్వం ఆలోచించాలి. అందరిని కలుపుకొనే పద్ధతి గురించి ఆలోచించాలి కానీ, దానిగురించి మీరు ఆలోచించడం లేదు. స్టాండింగు కమిటీలను రద్దుచేసే పవర్స్ పెట్టుకొంటామంటున్నారు. రద్దు చేసిన తరువాత మళ్లీ వారికి కార్పొరేటర్స్‌గా పోటిచేసే అర్హత లేదు అంటున్నారు 16 మంది స్టాండింగు కమిటీ మెంబర్సు ఉంటారు. రద్దు చేస్తే 16 కార్పొరేటర్స్ పోస్టులు వేకెంటుగా ఉంటే మళ్ళీ ఎలక్షను పెడతారా, ఏమిటి అనేది క్లియర్‌గా వ్రాయలేదు. అదే విధంగా అధికారాలను మీ ఇష్టం వచ్చినట్లు సంపాదించుకొంటున్నారు. ఉదయం కూడా చెప్పాము. ఇంగ్లీషులో తెలుగులో ఉన్న డిఫరెన్సు కరక్టు చేసి కలిపి ఇవ్వమని అడిగాము. అంటే తెలుగు దేశం ఎలా వీర్పడింది? జనతా పార్టీ, లోకదళ్, కాంగ్రెసు వారు అందరూ

కలిస్తే తెలుగు దేశం పార్టీ పర్వడింది. అలాగే ఈ మునిసిపల్ బిల్ కూడా అన్నీ కలిపి ఒక బిల్లుగా తయారు చేసుకొస్తున్నారు. మునిసిపాలిటీ అంటే మీకు తెలుసు, హైదరాబాదులో ఒకసామెత ఉంది. "బల్దియా, భాయా, పియా, చల్దియా" అన్నట్లు మీ బిల్లులో కూడా అదే విధంగా ఉంది. వీరికి నిజంగా ప్రజాస్వామ్యం మీద నమ్మకం ఉంటే ఈ విధంగా విచ్చలవిడిగా అధికారాలు చేసుకొనే అవకాశం లేదు మేయర్ను, కార్పొరేటర్స్ డెమక్రటిక్‌గా ఎలక్టయిన తరువాత, కార్పొరేటర్స్‌ను రద్దు చేసేదానికి ప్రభుత్వం అధికారాలు చేపట్టే బిల్లును మేము వ్యతిరేకిస్తున్నాము. ఈనాడు ఉన్నటువంటి సమాజంలో న్యాయం చేయాలని నిజంగా మీరు తహ తహ పడితే, న్యాయంగా పరయిన విధంగా ఉండాలని ఐడెంటిటీ కార్డును ప్రవేశ పెట్టారు. అదే విధంగా డెమోక్రటిక్‌గా ఫంక్షన్ చేసేదానికి ఎవరయితే సరెక్ట్‌గా ఎన్నికయ్యారో వారికి 5 సంవత్సరాలు అవకాశం ఇవ్వాలి. వారిని రద్దు చేసే ఆలోచనలు ఇందులో తీసుకు రాకండి. 5 సంవత్సరాలలో మంచిగా పరిపాలించకపోతే వారిని ప్రజలే ఇంటికి పంపేస్తారు. మీరు అధికారం ద్వారా వారిని తీసివేసే అవసరం ఎందుకు వస్తుంది? ప్రజలే యాజిటేట్ చేస్తారు. ఇంటికి పంపేస్తారు. కానీ ఈ బిల్లు ద్వారా ఆ అధికారం తీసుకుని మేము చేస్తాము అంటున్నారు. అధ్యక్షా, ఈ నాడు ట్యాంకు బండ్ మీద బొమ్మలు పెట్టి రు. 2 కోట్లు ఖర్చు పెట్టి, కార్పొరేషన్‌కు సంబంధం లేకుండా, డైరెక్టరుగా స్టేట్ గవర్నమెంటు ఇన్వెస్టుమెంటు చేసి, ఇష్టా రాజ్యాంగా నడిపించుకొంటామంటున్నారు. అయ్యా ప్రాగడానికి మంచి నీళ్ళు లేవు. సిటీలో డ్రైనేజ్ పరయిన విధంగా ఫంక్షన్ కావడం లేదు. హైదరాబాదు సిటీలో ప్రతి లైనులో ఓవర్ ఫ్లో అవుతోంది. రోడ్స్, స్ట్రీట్ లైట్సు సరిగా లేవు వాటికి నిజంగా రు 2 కోట్లు ఖర్చు పెడితే ఎన్.టి.ఆర్. ని అందరూ అప్రిషియేట్ చేస్తారు. హైదరాబాదు సిటీలో ప్రజలు అప్రిషియేట్ చేసేవారు. అక్కడ బొమ్మలు పెట్టుకొంటూ, ట్యాంక్ బండ్‌ను అందచందాలుగా చేసుకొంటే ఎవరి కడుపూ నిండదు. ఈ పద్ధతి మంచిది కాదు. కాబట్టి మీరు నిజంగా ప్రజలతోటి ఎన్నుకోబడిన వారు, వారి కష్టనష్టాలు అర్థం చేసుకోండి. ప్రజా ధనాన్ని విచ్చల విడిగా, మీకు అధికారం ఉందని ఖర్చు పెడుతున్నారు. దీనిని ప్రజలు ఉమించరు. ఇది మంచి పద్ధతి కాదు. నేను మంత్రిగారికి మనవి చేస్తున్నాను. ఇప్పటికయినా ముఖ్యమంత్రి గారితో మాట్లాడి విగ్రహాలు ప్రతిష్టించే కార్యక్రమాన్ని రద్దుచేసుకోండి. లేకపోతే ప్రతిపక్షాలు దానికి వ్యతిరేకంగా ఉద్యమం చేస్తాము ; పోరాటం చేస్తామని హెచ్చరిక చేస్తున్నాము. హైదరాబాదు నగర ప్రజలు అప్రిషియేట్ చేయరు. సపోర్టు చేయరు. ట్యాంకుబండ్‌రోడ్డు వెడల్పు చేస్తున్నారు. వచ్చి పోయే దానికి రహదారులు వెడల్పు చేస్తున్నారు. అప్రిషియేట్ చేస్తున్నాము. కానీ విగ్రహాలు పెట్టి, విలాసాలు చేసే పద్ధతులు మంచివి కావు. దయచేసి విగ్రహాలు ప్రతిష్టించే కార్యక్రమం విత్‌డ్రా చేసుకొని, ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమం తీసుకురావలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను. మునిసిపల్

ఎన్నికలకు ఈ రోజు డైరెక్టు ఎన్నికలు పెట్టకుండా, ఇప్పుడున్న పద్ధతి ద్వారా కౌన్సిలర్స్ ఎలక్టు అయ్యి, కార్పొరేటర్స్ మేయర్ ని ఎన్నుకొనే అవకాశం ఇచ్చే విధంగా బిల్లును తీసుకురావాలనీ, దానికి ప్రయత్నం చేయ మని మరొకసారి కోరుతూ, తమరు నాకు ఈ అవకాశం ఇచ్చినందులకు ధన్యవాదాలు తెలుపుకొంటున్నాను.

శ్రీ ఎం. ఓంకార్ :—అధ్యక్షా, మొత్తం ఈ బిల్లులో 4 క్లాజులున్నాయి, మొదటి క్లాజు మైటిల్ కు సంబంధించినది. నాల్గవ క్లాజు ఈ హైదరాబాదు కార్పొరేషన్ యాక్ట్, విజయవాడ, విశాఖపట్నం కార్పొరేషన్స్ కు వర్తింప చేసేది. రెండవ క్లాజు మున్సిపల్ చట్టం 1960 గానిది. మూడవ క్లాజు హైదరాబాదు కార్పొరేషన్—ఇక్కడ మాకు ఒక టెక్నికల్ సందేహం ఉంది. హైదరాబాదు కార్పొరేషన్ యాక్ట్ కు చేయనటువంటి సవరణ ఇప్పుడు మునిసిపల్ యాక్ట్ కు చేసింది వర్తిస్తుందా? ఉదా: స్త్రీలకు రిజర్వేషన్స్ సమస్య ఉంది. అదేమయినా మునిసిపల్ యాక్ట్ 1965 చేసారు తప్ప హైదరాబాదు కార్పొరేషన్ చేయలేదు హైదరాబాదు కార్పొరేషన్ సెక్షన్ 5, క్లాజు 3 (ఎ) (బి) ప్రింద స్త్రీలకు సికింద్రాబాదులో 3, హైదరాబాదులో 12 ఇలా ఇచ్చింది బహుశా ఈ యాక్ట్ ప్రకారం చెల్లకూడదు అనుకొంటే మంత్రి గారు సమాధానం చెప్పేటప్పుడు సందేహ నివృత్తి చేయాలి. ఇకపోతే చట్టం లో చేసిన సవరణల విషయంలో చైర్మన్ కు, మేయర్ కు ప్రత్యక్ష ఎన్నికలు కావాలని మేము ఇదివరకు చాలా గట్టిగా ప్రయత్నం చేసాము. పోయిన సారి అసెంబ్లీలో కాంగ్రెసు వారు ఉండగా దీని మీద అనేక సందర్భాలలో చర్చలు వచ్చినప్పుడు సూచించాము. మీరు ఇప్పుడు సవరణ చేసినందుకు మా పార్టీ నుంచి బలపరుస్తున్నాము. అదే విధంగా డబుల్ మెంబరు కాన్స్టిట్యూయన్సీ, సింగిల్ మెంబర్ కాన్స్టిట్యూయన్సీ విభజించడం కూడా సంతోషకరమయిన విషయం. బలపరుస్తున్నాను. అలాగే పార్టీ టికెట్ మీద ఎన్నిక కావడానికి నిర్ణయం చేయడం కూడా సరయిన పద్ధతి. దానిని కూడా బలపరుస్తున్నాను. ఐడెంటిటీ కార్డ్స్ ఇవ్వడానికి మీరు తీసుకొన్న నిర్ణయం సరయినది. దానిని కూడా బలపరుస్తున్నాను. అయితే ఈ సందర్భంలో కొన్ని ముఖ్యమయిన మార్పులు చేయవలసి ఉంటుంది. అదేమంటే స్థానిక సంస్థలకు అధికారాలు ఇచ్చే సమస్య. అదే విధంగా స్థానిక సంస్థలకు ఆర్థిక వనరులు సమకూర్చే సమస్య. ఇవి రెండూ చాలా ముఖ్యమయినవి. ఈ రెండు విషయాలలో నా సూచన, ఏ మేరకు అధికారాలు ఇవ్వాలనేది. గవర్నమెంటు ఒక ఎక్స్పర్టు కమిటీ వేయండి. లేకపోతే వారిని సభ్యులతో కూడుకొన్న ఏదయినా ఒక కమిటీ వేయండి. వాళ్లు 5,6 నెలలలో దీనికి సంబంధించిన సూచనలు ఇవ్వడానికి వీలుంటుంది. ఇప్పుడున్న అధికారాలు సరిపోవు. స్థానిక సంస్థలకు కేవలం మునిసిపాలిటీ కాకుండా, పంచాయతీ మండలి జిల్లా పరిషత్ కు సంబంధించి సమగ్రంగా ఆలోచించవలసి ఉంటుంది. స్థానిక సంస్థలకు దీని కోసం ప్రత్యేక కమిటీ నియమించాలి. ఆర్థిక

వసతుల విషయంలో కూడా ఇప్పుడున్న పద్ధతి అదే విధంగా ఉంటే ఇదంతా నిరర్థకం అవుతుంది. సరయిన ఉద్యోగం ఉండదు ఏ విధంగా ఆల్ ఇండియా సర్వీసెస్ కేంద్రీకృతమైనాయో, ఇతర రాష్ట్రాలకు టెక్నికల్ వనరులు వెంచే విషయంలో ఒక ఫైనాన్షియల్ కమీషన్ వేసినట్లే, ఈ స్థానిక సంస్థల యొక్క ఆర్థిక వనరులు పెంచే విషయంలో మన రాష్ట్ర ప్రభుత్వం ఏ మద్దతు నుంచి ఏమాత్రం ఇవ్వవచ్చు ఉంటుందో, అనేదానిని కూడా ఆలోచించి తగిన సూచనలు ఇవ్వడానికి ఒక State Finance Commission in respect of providing finances to the Local Bodies ఏర్పాటు చేయడం చాలా అవసరము.

లోకల్ బాడీస్ అంటే మునిసిపాలిటీస్, గ్రామపంచాయతీస్, వీటి 4-50 p.m. అన్నింటికి పుండవచ్చు వుంటుంది అదే విధంగా చైర్మన్‌లకు మేయర్‌లకు డైరెక్టు ఎన్నిక జరిగినప్పుడు, అవిశ్వాస తీర్మానం పెట్టడానికి అవకాశాలు పోయాయి. అటువంటప్పుడు వారు తప్పులు చేస్తే వారి మీద చర్య తీసుకోవడానికి ప్రభుత్వం కొన్ని అద్భుత అధికారాలను తీసుకున్నది. ఇది చాలా సున్నితమైన విషయం. ఎప్పుడయితే అవిశ్వాస తీర్మానానికి అస్కారం లేదో, అప్పుడు ప్రభుత్వం తన చేతిలో అధికారాన్ని వుంచుకోవడం సహజం. కానీ దురదృష్టం ఏమిటంటే అధికారంలో వున్న పార్టీలు అన్నీ, తెలుగుదేశం పార్టీతో సహా మినహాయింపు లేకుండా ఈ అధికారాలను దుర్వినియోగం చేస్తున్నది. ఇటీవల రేపల్లే మునిసిపాలిటీని, ఏలూరు మునిసిపాలిటీని రద్దు చేసిన తీరును చూస్తే, మొత్తం మీద అధికార దుర్వినియోగం జరిగినట్లు తెలుస్తుంది. ఇటువంటి దుస్థితికి మీరు లోను కాకుండా జాగ్రత్త పడవలసి వుంటుంది. ఆ పని చేయకూడదని నేను మిమ్మల్ని కోరుతున్నాను. దీనితోబాటు, మేయర్ కానీ, చైర్మన్ కానీ కౌన్సిలర్‌గా పోటీ చేయకూడదని చెట్టారు. అంటే రెండు (2) స్థానాలకు ఒకరు పోటీ చేయకూడదు. ఇది మంచి కాదు. దీనిని మాత్రికారు పరిశీలించుకోవాలని సూచిస్తున్నాను. కారణం యం.ఎల్.ఏ.లు యం.పి.లు ఒక నియోజకవర్గం కంటే ఎక్కువ నియోజకవర్గాలకు పోటీచేస్తున్నారు. అదే విధంగా మేయర్ తాను మేయర్ పదవికి నిలబడవచ్చు కౌన్సిలర్ పదవికి నిలబడవచ్చు. చైర్మన్, చైర్మన్ మరియు కౌన్సిలర్ పదవులకు పోటీ చేయడానికి అవకాశం వుండాలి. ఆ తరువాత రెండింటిలో ఒక దానికి రాజీనామా యిస్తాడు. ఖర్చు ఎక్కువ అవుతుందని అంటున్నారు. ఎం.ఎల్.ఏ, ఎం.పి.ల పదవులకు పోటీ చేసే దానికంటే ఎక్కువ ఖర్చు ఏమీ కాదు. ఉన్న హక్కును హరించడం మంచిది కాదు. కొన్ని సందర్భాలలో ఒకే వ్యక్తి రెండు చోట్ల పోటీ చేసినప్పుడు, ఒక చోట గెల్చి మరొక చోట ఓడిపోవచ్చు. అందుచేత ఈ అవకాశాన్ని ఒదులుకో కూడదు. ఈ సందర్భంలో ఒక సుహృద్భావ వాతావరణాన్ని ఎన్నుకోబడిన కౌన్సిలర్లకు, లేక కార్పొరేటర్లకు, అదే విధంగా చైర్మన్‌కు లేక మేయర్‌కు మధ్య కలుగ జేయవలసిన అవసరం వుంటుంది. ఇప్పుడు మామూలుగా తన పదవిని నిలుపుకోవాలంటే, ఎక్కువ మంది కౌన్సిలర్లను/కార్పొరేటర్స్‌ను మేయర్/చైర్మన్ పట్టుకోవాలి. అందుకోసం వారు అవలంబించే పద్ధతులను యిక్కడ వర్ణించడం

కష్టం. ఆ పద్ధతి యిప్పుడు పోతున్నది. కానీ అదే సమయంలో సుహృద్భావంతో ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులు స్థానిక సంస్థలలో ప్రజలకు సేవ చేయాలనే భావం కలుగవలసి వుంటుంది. దానిని పెంపొందింప జేయడానికి పూనుకోవలసిన అవసరం వుంటుంది.

చివరిగా రిజర్వేషన్స్ విషయం తీసుకుంటాను. ప్రభుత్వం బి. సి. లకు 44 శాతం రిజర్వేషన్స్ పెంచిన జీవోను హైకోర్టు వారు సస్పెండ్ చేసినట్లుగా జస్టిస్ ఆంజనేయులు గారు తీర్పు ఇచ్చినట్లు ఒక వార్త ఈ రోజు వచ్చినట్లు విన్నాము. అది అధికారయుతంగానే మాకు క్లయ్ చేస్తాము అని అన్నారు. ఐతే ఆ చేయవచ్చు. నాకు ఈ సందర్భంలో ఒక బలమైన అనుమానం కలుగుతోంది. అది ఏమంటే మన గవర్నమెంట్ ప్లీడర్ గారు ఈ వాదనలో పాల్గొన్నారా? ప్రభుత్వ వాదనను కోర్టుకు వివరించగలిగారా అనేది సందేహాస్పదం అయిన విషయం. ఏమైనప్పటికీ దీని విషయంలో ప్రభుత్వం అవసరమయిన లీగల్ చర్యలు తీసుకోవాలి. బి.సి. లకు 44 శాతం, రిజర్వేషన్లు ఎట్టి పరిస్థితులలోనూ తగ్గకుండా చూడాలి. స్థానిక సంస్థలలో, మునిసిపాలిటీలలో, కార్పొరేషన్లలో కూడా 44 శాతం రిజర్వేషన్లు విధిగా కల్పించవలసిన అవసరం వుంది. రాజకీయంగా కూడా వాళ్ళకు ఆ హోదా యివ్వకుండా ఏదో భిక్షం వేసినట్లుగా విద్య, ఉద్యోగ సదుపాయములవరకే పరిమితం చేయడం మంచిది కాదు. రాజకీయ రంగానికి కూడా వర్తింపచేయాలని కోరుతున్నాను.

కమిషనర్ గారికి, మరియు కమిటీలకు మీరు యిచ్చిన ఆర్థిక అధికారాలను చూస్తే, మునుపటి కంటే పెంచిన మాట నిజమే. ధరలు, అలాగే ఎస్టిమేట్ ఖర్చులు బాగా పెరిగాయి. కాబట్టి కొన్ని అధికారాలను పెంచడం బాగానే వుంటుంది. కానీ కమిషనర్ గారు తనకు ఎట్లాగూ అధికారాలు వున్నాయని స్టాండింగ్ కమిటీస్, కౌన్సిలర్స్, కార్పొరేటర్స్‌ను కాదని, తన యిష్టంవచ్చినట్లు వ్యవహరించే పద్ధతిలో పోకుండా జాగ్రత్త వహించవలసి వుంటుంది. లేనట్లయితే రాజకీయాలలో, ప్రతి పజ్ఞాల చేతులలో గనుక కార్పొరేషన్, లేదా మునిసిపాలిటీ, లేదా మునిసిపల్ కౌన్సిల్ గనుక వున్నట్లయితే, ఆ ప్రతిపక్షం చేతులలో వున్న దాన్ని నిర్వీర్యం చేయడానికి ముసిసిపల్ కౌన్సిలర్లను పట్టుకొని, వారి ద్వారా పెత్తనం చేద్దామనే ఆలోచన ప్రభుత్వానికి వుంటే దానివల్ల వాని కలుగుతుంది. అటువంటి దుష్ట విషయాలు అస్కారం లేకుండా చూడాలి మంత్రిగారు కొన్ని సవరణలు పెట్టారు. ఎన్నుకోబడిన ఎం.ఎల్.ఏ. చైర్మన్‌గా కానీ, మేయర్‌గా కానీ, కౌన్సిలర్‌గా కానీ కార్పొరేటర్‌గా కానీ వుండ కూడదు. తరువాత 6 నెలలకు బదులు 15 రోజులు వుండాలని సవరణ పెట్టారు. చాలా సంతోషం. ఈ విషయాలలో చేసిన సవరణలు ఉపయోగకరమైనవిగా మా పార్టీ భావిస్తున్నది. కానీ ప్రభుత్వం తన చేతిలో వుంచుకున్న విశేషాధికారాలను దుర్వినియోగం చేయకూడదు. ఇప్పటి దాకా దుర్వినియోగం చేస్తున్న చరిత్ర మీకు తెలుసు. కనుక దీని నుండి బయట పడవలసిన అవసరం వుంది. నిజాయతీగా చేయనట్లయితే

ఫలితాలు చెడ్డగా వుంటాయి. అధికారాన్ని దుర్వినియోగం చేయకుండా, సద్వినియోగం చేయడానికి పూనుకోవాలని పదే పదే హెచ్చరిస్తున్నాను. ఈ అవకాశం కల్పించినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ విరమిస్తున్నాను.

శ్రీ వై. నారాయణస్వామి (తాడేపల్లిగూడెం):—అధ్యక్షా, మునిసిపల్ శాఖామాత్యులు ప్రవేశపెట్టినటువంటి మునిసిపల్ లాస్ ఎమెండ్ మెంట్స్ బిల్లును మేము బలపరుస్తున్నాము, ఎమెండ్ మెంట్ బిల్లులో అభ్యుదయకరమైన సవరణలు చేసినందుకు మంత్రిగారికి అభినందనలు. ముఖ్యంగా డబుల్ మెంబర్ వార్డులు వున్నచోట సింగిల్ మెంబర్ వార్డుగా చేయడంవల్ల, అక్కడ వున్నటువంటి ప్రజలకు ఆ వార్డును అభివృద్ధి చేయడానికి ఎంతో అవకాశం ఏర్పడింది. డబుల్ మెంబర్ వార్డులు వున్నచోట్ల గతంలో వున్న కొందరు కౌన్సిలర్స్ వార్డులను నిర్లక్ష్యం చేయడం అక్కడి అభివృద్ధి కార్యక్రమాలను కుంటుపరచడం జరిగింది. సింగిల్ మెంబర్ వార్డు చేయడం వల్ల ఆ వార్డులో వున్న అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేయడానికి అవకాశం ఏర్పడింది. అదే విధంగా ఈనాడు శాసన సభ్యులను ఎన్నుకునే పద్ధతిలోనే కౌన్సిలర్లకు, మేయర్లకు డైరెక్టు ఎన్నికలు పెట్టడంవల్ల అక్కడవున్న ఓటర్లు అందరూ నిజాయితీపరుడైన వ్యక్తిని ఎన్నుకోవడానికి అవకాశం ఏర్పడింది. అంతే కాకుండా, గతంలో ఈ మునిసిపాలిటీలలో కౌన్సిలర్లు అవిశ్వాస తీర్మానంద్వారా అనేక మునిసిపాలిటీలలో చైర్మన్లను తొలగించిన ఉదంతాలు వున్నాయి. అనేక అవినీతికి తావు కల్పించిన సంఘటనలు తెలుసు. అందుచేత ఈ నాడు అవినీతికి తావు లేకుండా డైరెక్టుగా ప్రజలే చైర్మన్‌ను ఎన్నుకునే విషయం చాలా ప్రోగ్రెసివ్ విషయం. ఎప్పటినుండో మనం అంతా ప్రత్యక్ష ఎన్నికలు కావాలని కోరుకుంటున్నాము. గతంలో కేవలం పంచాయతీ సమితులకు మాత్రమే డైరెక్టు ఎలక్షన్స్ వుండేవి. ఇప్పుడు మునిసిపాలిటీలకు, కార్పొరేషన్లకు కూడా డైరెక్టు ఎలక్షన్ల ద్వారా చైర్మన్‌ను, మేయర్‌ను ఎన్నుకునే పద్ధతి హర్షించ దగినది.

రిజర్వేషన్ పాలసీలో బాక్‌వర్డ్ క్లాసెస్‌కు, అదే విధంగా యస్. సి. లకు, యస్. టి. లకు కూడా రిజర్వేషన్లు చేయడం అనే విధానం వుంది., విద్య, ఉద్యోగాలు మొదలయిన విషయాలలో, అదేవిధంగా మునిసిపాలిటీలలోనూ, కార్పొరేషన్లలోనూ, కౌన్సిలర్లకు, చైర్మన్‌లకు కూడా కల్పించాం. రిజర్వేషన్ విధానం ద్వారా సంఘంలో వున్నటువంటి బలహీన వర్గాల వారికి అందరికి మనం జీవితం కల్పించడానికి అవకాశం ఏర్పడింది. అదేవిధంగా ఈనాడు ఈ రిజర్వేషన్లు 9 శాతం స్త్రీలకు రిజర్వు చేయడం జరిగింది. ఇంతకుముందు శ్రీ నరేంద్రగారు ఏ ఇతర ప్రతిపక్షాలవారు మాట్లాడుతూ స్త్రీలకు రిజర్వేషన్స్ తగ్గించాలన్నారు (ఈ స్థానిక సంస్థలలో) వీరికి 9 శాతం సీట్లు రిజర్వు చేసినప్పటికి మిగతా స్థానాలకు కూడా వారు పోటీ చేయవచ్చు. స్త్రీలకు కూడా సీట్స్ రిజర్వ్ చేయడం అనే విధానం మిక్కిలి అభ్యుదయకరమైనటువంటిది. ముఖ్యంగా యీనాడు, మునిసిపల్ ఎలక్షన్సులో, కార్పొరేషన్ ఎలక్షన్సులో రిగ్గింగ్ 4-50 p. m.

జరుగుతున్న విషయం మీకు తెలుసు, ఈ రిగ్గింగును అరికట్టడానికి ఫోటోగ్రాఫ్స్‌తో ఐడెంటిటీ కార్డ్సు యివ్వడం మంచి పద్ధతి. మన దేశంలో ఎక్కడా యివ్వటి వరకు యీ పద్ధతి ప్రవేశపెట్టలేదు మన ప్రభుత్వం దీనిని ప్రవేశపెడుతున్నందుకు అభినందించవలసి వుంది, ఐడెంటిటీ కార్డు, చాలా ఎక్స్‌పెన్సివ్ అయినప్పటికి, అన్ని పర్టిక్యులర్స్ ఆ కార్డులో వుండాలి అతను చేస్తున్న వృత్తి, ఆ మునిసిపల్ ఏరియాలో స్వంతఇల్లు వుందా; లేక అద్దెఇంట్లో వుంటున్నాడా; అతనికి అక్కడ భూమి ఏమైనా వుందా, యీ మొత్తంయిగ వివరాలన్నీ అందులో వుండాలి, అలాగే, సెంట్రల్ ఎలక్షన్ కమిషన్ వారిని కూడా ఒప్పించినట్లయితే అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికలకు కూడా యీ ఐడెంటిటీ కార్డు సిస్టమ్ వుపయోగపడుతుంది. అందుచేత సెంట్రల్ ఎలక్షన్ కమిషన్ వారితో మాట్లాడమని, వారిని ఒప్పించే ప్రయత్నం చెయ్యమని సూచిస్తున్నాను. దానివలన భవిష్యత్తులో ఎంతో వుపయోగకరంగా వుంటుంది. అమెరికాలో కూడా యీవిధమైన ఐడెంటిటీ కార్డువద్ధతి వుంది. అందులో వారికి సంబంధించిన ఫుల్ పర్టిక్యులర్స్ వుండడంవలన, అతనికి అతని కుటుంబానికి కావలసిన అవసరాలన్నింటికి యీ ఐడెంటిటీ కార్డు వుపయోగపడుతున్నది.

అలాగే, ఇందులో పార్టీ ఫిరాయింపు, యాంటి డిఫెక్షన్, క్లాజు కూడా ఇందులో పొందుపరచడం చాలా అవసరం. దానికి అఫీషియల్ అమెండుమెంటు వున్నదని చెబుతున్నారు. ఇది చాలా అవసరం, ఈనాడు వ్యక్తులను, పార్టీలను దీనివలన ఎంతగా పరిస్థితి దిగజార్చేవిధంగా వుందో మనందరికి తెలుసు, అందువలన, ఇది చాలా అవసరం, తరువాత మునిసిపాలిటీలలో స్పెషల్ ఆఫీసర్సు వచ్చిన తరువాత యాక్షన్ ప్లాన్ ప్రవేశపెట్టారు. ప్రయారిటీస్ ఫిక్స్ చేసి, ఆ ప్రకారం యీనాడు ఆయా మునిసిపాలిటీలలో, యాక్షన్ ప్లాన్ ప్రకారం అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయి. అయితే స్లమ్ ఏరియాస్‌లో బలహీన వర్గాలు నివసించే యీ స్లమ్ ఏరియాస్‌ను యీనాడు అభివృద్ధి చెయ్యవలసిన అవసరముంది. స్లమ్ క్లియరెన్స్ కొరకు, అక్కడ నివసించే వారి అవసరాలు తీర్చడానికి గాను నిధులు మునిసిపాలిటీస్‌కు ఎక్కువగా కేటాయించవలసి వుంది. ఈనాడు, మిత్రులు చెప్పినట్లుగా, ఎన్నికల పద్ధతిలో మార్పులేగాక, మునిసిపాలిటీస్‌కు ఆర్థిక వనరులు కూడా పెంచవలసిన అవసరముంది సినిమా హాల్సులో శాబ్ సిస్టమ్ పెట్టిన తరువాత మునిసిపాలిటీస్ ఆర్థిక వనరులు పెరిగాయి. అలాగే సేల్సు టాక్సు, ట్రాన్స్‌పోర్టు టాక్సులలో కూడ ప్రపోర్షనేట్‌గా కొంత పర్సెంటేజి మునిసిపాలిటీస్‌కు యిస్తే అక్కడ కోడ్డు రవాణా, మంచినీటి సౌకర్యాలు, డ్రైయినేజి లైట్లు చెయ్యడం వంటి సౌకర్యాలు అవన్నీ కూడ యివ్వడానికి వీలవుతుంది. తరువాత, ఈనాడు మునిసిపల్ ఏరియాస్‌లో పబ్లిక్ యిల్లు లేక చాలా యిబ్బందులకు గురవుతున్నారు. అందుకని మునిసిపల్ ఏరియాస్‌లో ఇళ్ల స్థలాలు సేకరించి, ఒకటి, రెండు స్టోరీడ్ బిల్డింగ్సు కడితే అక్కడ యీ సమస్యను చాలావరకు తీర్చడానికి వీలవుతుంది. ఈ సూచనలను పరిశీలించవలసిందిగా కోరుతూ నాకి అవకాశం ఇచ్చిన తమకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి (రాజమండ్రి):—అధ్యక్షా, ఈ పరిస్థితుల్లో, దుర్భంధపూరితంగా తయారైన మునిసిపల్ పరిపాలనను చక్కదిద్దడం కోసం యీనాడు మునిసిపల్ శాఖామాత్యులు కళా వెంకటరావుగారు ప్రవేశపెట్టిన యీ బిల్లును నేను హృదయపూర్వకంగా సమర్థిస్తున్నాను. అధ్యక్షా, చాలా మంది మిత్రులు—ఎందుకని మీరు డైరెక్ట్ ఎలక్షన్ పెడుతున్నారు? పార్టీపరంగా ఎందుకు నిర్ణయాలు చేస్తున్నారు? అని అడుగుతున్నాను. ఈనాడు భారతదేశంలో ఏవైతే జాతీయ పార్టీలుగా చెబుతున్నామో, వారు అనేక రాష్ట్రాలలో, ఆ పార్టీలవారు అక్కడ పార్టీపరంగా కేటాయింపు చేసి ఎలక్షన్ పెట్టినప్పుడు, యీ రాష్ట్రంలో ఎందుకు పెట్టకూడదో దానికి వారు సమాధానం చెబుతారా? అని నేను వారిని ప్రశ్నిస్తున్నాను, అక్కడ ఒక సిద్ధాంతం. యిక్కడొక సిద్ధాంతం మీరు ఎందుకు పాటిస్తున్నట్లు? జాతీయ పార్టీ అన్నప్పుడు వారికి ఒకటే సిద్ధాంతం వుంటుందని అనుకుంటాముగదా; కాని, రాష్ట్రానికి రాష్ట్రానికి తమ సిద్ధాంతం మార్చుకోవడం వుండకూడదుగదా; అటువంటప్పుడు అక్కడ ప్రశ్నించని వారు యిక్కడ ఎందుకు ఆ విధంగా అడుగుతున్నారో సమాధానం చెప్పవలసిందిగా నేను వారిని అడుగుతున్నాను.

శ్రీ నాయని నరసింహారెడ్డి:—అధ్యక్షా, వీరి పార్టీ జాతీయ పార్టీ కాదు, ఇది రిజినల్ పార్టీ....

(ఇంటరప్షన్)

అందువలన, వారు జాతీయ పార్టీలలో పోల్చుకోవలసిన అవసరం లేదని చెబుతున్నాను.

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి:—అధ్యక్షా, నరసింహారెడ్డిగారే యిందాక తమ ప్రసంగంలో చెప్పారు—మేము మైనారిటీ అన్నారు, వారు, వారు రోజూ చెబుతూ వుంటారు-మంచంకోల్లులాగా మేము పంచపాండవులమని, కనీసం వారు మైనారిటీ అనే విషయం వారు గుర్తించారు. రాష్ట్రంలో రామరాజ్య పాలన చెయ్యమనే మాకు ప్రజలు అధికారం అప్పగించారు. మేము—"ధర్మ సంస్థాపనార్థాయ యుగే యుగే" అన్నట్లుగా రామరాజ్యం స్థాపించి, ధర్మాని నాలుగు పాదాల నడుపడం కోసమే యీ రాష్ట్రంలో రామారావుగారు కృషి చేస్తున్నారని నేను మీకు మనవిచేస్తున్నాను. సరే, ఇంక మునిసిపల్ పరిపాలనకు వస్తే-అది రాష్ట్రంలో ఏ విధంగా సాగిందో మీకందరికీ తెలుసు, వారు యీవాడు ఏవిధంగా మాట్లాడినా జరిగినదంతా ప్రజలు గమనిస్తూనే వున్నారు. రాష్ట్రంలో మునిసిపల్ పరిపాలన ఏ విధంగా సాగిందో అందరికి తెలుసు. ఉదాహరణకు కౌన్సిలర్‌గా ఎన్నికైన వారిని చేరదీయడం కోసం, అధ్యక్ష స్థానం కోసం వారు పడ్డ పాట్లన్నీ మనకు తెలుసు, అందర్ని చేరదీసి, రాత్రిపూట మరోచోట పెట్టి, వారికి కావలసిన సౌకర్యాలు రంగరంగ వైభోగంగా సమకూర్చినేగాని అధ్యక్ష స్థానం రాని పరిస్థితి కూడా మనందరికి తెలుసు, దాన్ని నిలబెట్టుకోవడం కోసం అడ్డదార్లు తొక్కిన విధానం గురించి కూడా మనకు తెలుసు. అందుకే

అలాంటి విధానం వుండకూడదనే భావనతోనే యీనాడు డైరెక్టు ఎలక్షను పెట్టడం జరుగుతున్నది. వారిని ఆ మునిసిపల్ పరిధిలో వున్న ప్రజలంతా ఎన్నుకున్న నాడు ఎలాంటి వత్తిళ్లు లేకుండా పరిపాలన చెయ్యడానికి అవకాశం వుంటుందని యీ విధంగా చేయడం జరుగుతున్నది....

శ్రీ కె. బాపిరాజు (కైకలూరు):—ఆన్ ఎ పాయింట్ ఆఫ్ క్లారిఫికేషన్, సర్. అనరబుల్ మెంబర్ బుచ్చయ్య చౌదరి గారు చైర్మన్ ఎలక్షనుకు ఎన్నో రకాలుగా మెంబర్సును పోషించి ఎన్నెన్నో చెయ్యవలసివస్తున్నదని, అందుకని డైరెక్టు ఎలక్షన్సు పెడితే చాలా బాగుంటుందని అంటున్నారు. నేనేమంటున్నానంటే – సి. ఎం. ఎలక్షను కూడా డైరెక్టుగా పెడితే చాలా మంచిదని, లేకపోతే బెంగుళూరు కాంపుకు వెళ్లవలసి వస్తుందేమో....

(ఇంటరప్షన్)

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి:—అధ్యక్షా, ప్రధాన మంత్రికి కూడా అట్లాగే పెట్టండి. మిత్రులు బాపిరాజుగారు సమితి ఎలక్షన్‌లోనూ. మునిసిపల్ ఎలక్షన్‌లోనూ వారిని తీసికెళ్లి పుట్టల్లోనూ తోటల్లోనూ పెట్టి, వారు పడ్డ బాధలు అందరికి తెలుసు, ఇంకా వారు ఎందుకు చెబుతారు ఆ విధంగా .... యీనాడు ప్రధాన మంత్రికి కూడా డైరెక్టు ఎలక్షన్ పెడితే, ముఖ్య మంత్రికి కూడా పెట్టవచ్చు. పరే, ఇంక మునిసిపల్ పరిపాలన ఏ విధంగా సాగిందో అందరికి తెలుసు. వారి పదవి నిలుపుకోవడం కోసం వీరిపై ఆధారపడి వున్నంత కాలం యిలా జరుగుతూనే వుంటుంది. ఈ మధ్యనే మా మునిసిపాలిటీలో ఒక కౌన్సిలర్ గారు. వారు బ్రతికి వున్నంతకాలం ప్రజలు ఆయన్ని తిడుతూనే వుండేవారు; ఏమిటి, యీయనపై ప్రజలకు యింత అసహ్యం? అని అనుకుంటుండే వాడిని, ఆయన యీ మధ్యనే చనిపోయాడు; అప్పుడు దాదాపు 80 వాడ్డుకు సంబంధించిన జనమంతా వచ్చి ఒక వెయ్యి పూల దండలు అయనపై కప్పేశారు. అరే, యీయనపై యింత అభిమానం, యింత ప్రేమ వుంటే, బ్రతికివున్నప్పుడు ఎందుకు తిట్టారు? అని అనుకుని. ఏమయ్యా యీయనపై మీకు యింత ప్రేమ వుందా? అని అడిగాను. వారు చెప్పారు – అయ్యో ఆయనపై ప్రేమా కాదు, పాడూ కాదు, యీయన వున్నంతకాలం మునిసిపల్ తూముల్లో మట్టి తీసే కాంట్రాక్టు అంతా ఆయనదేనయ్యా; ఆయన వున్నంతకాలం చారెడు మట్టి కూడా తియ్యకుండా బిల్లులు మాత్రం చేయించుకుపోయాడు, యిప్పుడు ఆయన పీడ విరగడయిందని ఆ సంతోషంతో యీ దండలు వేశామని చెప్పారు. ఈ విధంగా సాగుతున్నది. అందువలన, చైర్మన్ డైరక్టు ఎలక్షన్‌లో వస్తే, వీరిపై ఆధారపడవలసిన అవసరం గాని, వత్తిళ్లకు లొంగవలసిన అవసరంగాని వుండదు. ఇప్పుడు వీరు చేస్తున్న దేమిటి? ఒక స్టాండింగ్ కౌన్సిల్‌కు మెంబరుగా వున్నాయన యన్ పేపులో వున్న ఒక రోడ్డు–నేషనల్ హైవేలో వెడుతుంటే, దానిని తప్పించడం కోసం, స్ట్రెయిట్ రోడ్డుగా వెయ్యడానికి, వారే ప్రపోజల్ యిచ్చారు; మంచిది, చాలా మంచి కార్యక్రమమని కలెక్టరు గారికి చెప్పాము. కౌన్సిల్ తీర్మానం చేసి యివ్వమని

వారు అడిగారు. ఈ తీర్మానం వెళ్లిన తరువాత, పాపం ఎవరైతే, యీ వైడినింగ్ వలన, అందులోకి వచ్చే ఆ ఇళ్ల ఓనర్సు అంతా కలిసి ఆ కౌన్సిలర్ గారిని రాత్రిపూట సమావేశమై వారికి చెప్పారు. తెల్లవారేసరికి కొత్త 5-00 p.m.
స్కూటర్ వేసుకుని మునిసిపల్ కౌన్సిల్‌కు వచ్చి ఆ తీర్మానానికి వ్యతిరేకంగా స్టాండింగ్ కమిటిలో నిర్ణయం చేసి తీసుకువచ్చాడు. అలాంటి వారిపై చర్య తీసుకోకపోతే ఏ విధంగా పరిపాలన సవ్యంగా జరుగుతుందో ఆలోచించవలసిందిగా కోరుతున్నాను. డైరెక్టు ఎన్నిక అనవసరం. ఈ రోజు రాజకీయాలు లేవని అంటున్నారు. స్థానిక స్వపరిపాలనలో రాజకీయాలు లేకుండా ఎక్కడ వున్నాయో చెప్పవలసిందని అడుగుతున్నాను. అంజయ్యగారు ఎలక్షన్స్ పెట్టారు. ఎవరికి వారు పోటీ చేయండి అన్నారు. పోటీ చేసిన తరువాత వారు ఏమి చేశారు ? మునిసిపల్ చైర్‌మన్‌ల నందరినీ హైదరాబాదు రండి అని పిలిచి సమావేశం ఏర్పాటు చేశారు వారంతా వచ్చిన తరువాత మీరంతా మావాళ్ళే కాంగ్రెస్‌కు పై అన్నారు. అలాగే సమితి అధ్యక్షులను పిలిచి మనమందరం ఒకటే, పై కాంగ్రెస్ అన్నారు మీరంతా కాంగ్రెసువారే అన్నారు. రాజకీయాలు లేకుండా, రాజకీయ పార్టీల ప్రమేయం లేకుండా స్వపరిపాలన ఎలా జరుగుతుందో ఆలోచించవలసిందిగా కోరుతున్నాను. ఎవరైనా తప్పు చేస్తే ఆ పార్టీ భాధ్యత వహించడం కోసం తప్పనిసరిగా పార్టి గుర్తుపై ఎన్నిక జరగాలి. వారు ఆ పార్టికి కట్టుబడి పరిపాలన చేయాలి. ప్రజలు తమ మ్యాండేట్ తెలుగుదేశం పార్టికి ఇవ్వవచ్చు, కాంగ్రెసుపార్టికి ఇవ్వవచ్చు, కమూనిస్టుపార్టికి ఇవ్వవచ్చు. ఎవరికి ఇచ్చినా వారు తమ పార్టి సిద్ధాంతం మీద పని చేయవలసివుంది. కనుక పార్టి గుర్తు మీద ఎన్నిక జరపవలసిన అవసరం వుందని మనవిచేస్తున్నాను ఏజెంటిటి కార్డుల గురించి ముక్రముద్దీన్‌గారు చెప్పారు. ఇది రాజ్యాంగవిరుద్ధం, ఎలక్షన్ కమిటి నిర్ణయించాలి అని వారు అన్నారు స్థానిక సంస్థల ఎన్నిక జరిపేది రాష్ట్రప్రభుత్వం. ఇది రాష్ట్ర ప్రభుత్వ పర్‌వ్యూలో వుంది. కార్పొరేషన్ ఎన్నికలలో ఏమిజరిగిందో వారి అనుభవం ఏమిటో నాకు తెలియదు. గుర్తింపు కార్డు ఇస్తే వాస్తవంగా ఓటు హక్కు కలిగిన వ్యక్తి తనకు నచ్చిన వ్యక్తికి ఓటు వేసే అవకాశం వుంటుంది అర్బన్ ఏరియాస్‌లో చాలా లోపాలు జరుగుతున్నాయి. రేషన్ కార్డు ఇవ్వాలన్నా, ఇండ్ల స్థలాలు ఇవ్వాలన్నా, లోన్స్ ఇవ్వాలన్నా గుర్తింపుకార్డు అవసరం, లేకపోతే ఓ చోట ప్రయోజనం పొందితిరిగి మరోచోట కూడా ప్రయోజనం పొందటానికి అవకాశం వుంటున్నది.కనుక అర్బన్ ఏరియాల్లోగుర్తింపు కార్డులు ఇస్తే ఇటువంటి లోపాలు సరిదిద్దటానికి అవకాశం వుంటుందికనుక గుర్తింపు కార్డులు ఇవ్వడం మంచిదని మనవిచేస్తున్నాను.మేయర్ ఎన్నిక డైరెక్టుగా పెట్టాము. ఎక్కువ అధికారాలు వారికి ఇస్తున్నాము. ప్రతి క్షణం మమ్మల్ని దింపేస్తారేమోనన్న భయం లేకుండా సవ్యంగా పరిపాలన చేయటానికి వారికి అవకాశం ఇస్తున్నాము. వారికి ఇచ్చిన విస్తృత అధికారాలు దుర్వినియోగం కాకుండా దానికి నియంత్రణ అవసరం, రాష్ట్ర ప్రభుత్వం

కోట్ల రూపాయలు అర్బన్ ఏరియాల్లో ఖర్చు పెడుతున్నది అది సరికాదంగా ఖర్చు పెట్టేటట్లు కూడదు, దోపాలు వుంటే అటువంటి వారిపై చర్య తీసుకునే అధికారం ప్రభుత్వానికి వుండాలి. మునిసిపల్ ఏరియాలలో విగ్రహాలు పెడుతున్నారన్నారు. నా విగ్రహమో, బుర్రమీసాల నరశింహారెడ్డిగారి విగ్రహమో సలావుద్దీన్ ఓవైసీగారి విగ్రహమో పెట్టటం లేదు. తెలుగుజాతి ఔన్నత్యం కోసం కృషి చేసిన మహావ్యక్తుల విగ్రహాలు నెలకొల్పుతున్నాను. రాష్ట్ర వికాసానికి, సంస్కృతికి దోహద పడ్డ మహామహుల విగ్రహాలు పెడుతున్నాము. మన రాజధానిని సుందరవనం చేయాలన్నారు. ట్యాంక్ బండ్ మీది విగ్రహాలు పెడితే ఎందుకు అరోపణలు చెప్పండి....

(శ్రీ ఎ. నరేంద్ర :— అధ్యక్షా, వారు వారి అభిప్రాయాలు చెబుతున్నారా లేక సమాధానం చెబుతున్నారా? మేము మాట్లాడిన వాటిపై కామెంట్ చేయవలసిన అవసరం వారికి లేదు. వాటికి మంత్రిగారు సమాధానం చెబుతారు. వారి అభిప్రాయాలేమిటో వారిని చెప్పమనండి.

(శ్రీ కుడిపూడి ప్రభాకరరావు .— మంత్రిగారు చెప్పవలసిన విషయాలు ఒక సభ్యుడు చెబితే అది మంత్రిగారిని కించపరచినట్లు అవుతుంది సభ్యులు తమ అభిప్రాయాలు చెప్పండి. మంత్రిగారు చెప్పవలసినవి వారిని చెప్పనివ్వండి.

(శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి :— మంత్రిగారికి చెప్పడం చేతకాకపోతే వీరిని చెప్పనివ్వండి.

(శ్రీ జి బుచ్చయ్య చౌదరి :— వారు చెప్పిన వాటిని వ్యతిరేకిస్తున్నానో, సమర్థిస్తున్నానో, చెప్పే హక్కు నాకు వుంది. తెలుగు భాష గురించి ఎక్కిరించే వారికి నేనేమి సమాధానం చెప్పాలి? తమిళనాడు, వెస్ట్ బెంగాల్ ప్రభుత్వాలు వారి వారి భాషా వికాసం కోసం వారు ఎంత కృషి చేస్తున్నారో మనకు తెలుసు. హిందీ రాష్ట్రాల వారు హిందీభాషాభివృద్ధికి ఎంత కృషి చేస్తున్నారో మనకు తెలుసు. మన మాతృభాష గురించి, మన సంస్కృతి గురించి మనం చేసే కృషికి ఎందుకు వ్యతిరేకం వ్యక్తం చేస్తున్నారో నాకు అర్థం కావడం లేదు.

(శ్రీ ఎ నరేంద్ర :— తెలుగు భాషపై వారికి ఎంత అభిమానం వున్నదో తెలుస్తూనే వుంది, ఏ రిపోర్టు చూసినా ఇంగ్లీషులో తప్ప తెలుగలో రావడం లేదు.. ...

(శ్రీ జి. బుచ్చయ్య చౌదరి :— వారు ఎన్ని విమర్శలు చేసినా మేము విన్నాము మా అభిప్రాయాలు మేము చెబుతున్నప్పుడు అవరోధం ఎందుకు కలుగచేస్తున్నారో అర్థం కావడం లేదు. ఇదివరలో 5 లక్షల వర్క్ కాంక్షన్ చేయాలంటే కార్పొరేషన్ ఆ ప్రతిపాదికను ప్రభుత్వానికి పంపవలసి వుండేది, ప్రస్తుతం పది లక్షల వర్క్ వరకూ కార్పొరేషన్ చేసుకోవచ్చు. పది లక్షల పైన వర్క్ అయితేనే ప్రభుత్వ అనుమతి పొందాలని ప్రభుత్వం చెప్పడం వల్ల ఈ ప్రభుత్వానికి స్థానిక సంస్థలపై ఎలాంటి భావం ఉన్నదో ఆలోచించవలసిందిగా

కోరుతున్నాను. రిజర్వేషన్ల విషయంలో ఏకాభిప్రాయం జరగనందుకు కృషి జరిగింది. ఇటువంటి మంచి బిల్లును ప్రవేశపెట్టినందుకు మంత్రిగారికి నా అభివందనలు తెలియచేస్తూ కాలు. తీసుకుంటున్నాను.

శ్రీ ఎన్ ఇంద్రసేనా రెడ్డి :— సభ్యులు బుచ్చయ్య చౌదరిగారు మాట్లాడుతూ ఒక కౌన్సిలర్ చనిపోతే ప్రజలంతా సంతోషపడ్డారు, అతను కరప్టెస్టు అని చెప్పారు. అహోబిలం మరణం విషయంలో ఎవరు పోతే ఎవరు సంతోషపడ్డారో బుచ్చయ్య చౌదరిగారు చెప్పగలరా?

(సమాధానం లేదు).

శ్రీ మహమ్మద్ జాని :— అధ్యక్షా, మంత్రిగారు ప్రవేశపెట్టిన బిల్లులను తాత్కాలికంగా పరిశీలిస్తే ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసేటట్లుగా వుందని, నిలువునా పాతిపెట్టేటట్లుగా వుందనీ చెప్పక తప్పదు. చైర్మన్ పదవికి, మేయర్ పదవికి డైరక్టు ఎన్నిక పెట్టాము ఎంతో అభ్యుదయమైన పద్ధతి తీసుకువచ్చామని చెప్పుకొంటున్నారు. ఒక పెద్ద మనిషిపాలిటీకి, ఒక పెద్ద కార్పొరేషన్‌కుగాని డైరెక్టు ఎన్నిక పద్ధతి పెడితే ఎంత ఖర్చు అవుతుందో ఆలోచించవలసిందిగా కోరుతున్నాను. అది ఏ వర్గానికి వనికివస్తుందో ఆలోచించవలసిందిగా కోరుతున్నాను. అది పేదవారికి అందుబాటులో వుండకుండా కేవలం ధనస్వామ్యానికి మాత్రమే వనికివస్తుందని మనవిచేస్తున్నాను. ఇందులో సెక్షన్ 8 ప్రకారం రిజర్వేషన్స్ ఇచ్చారు. ఎస్.సి.లకు 15 పర్సంటు, ఎస్.టి లకు 6 పర్సంటు, వెనుకబడిన తరగతులవారికి 20 పర్సంటు, స్త్రీలకు 9 పర్సంటు అని కేటాయించారు. అయితే ఎస్.సి.,ఎస్.టి. లకు కొన్ని వార్డ్స్‌ను ఏర్పాటుచేశారు. బి.సి.ల విషయం వచ్చేసరికి ఎక్కడ రిజర్వ్ చేస్తారో మెన్షన్ చేయలేదు. ఏ వార్డ్స్‌ను ఎస్. సి, ఎస్.టిలకు పెట్టారో వాటినే బి. సి. ల విషయంలో కూడా వరిగణలోనికి తీసుకోవలసిన అవసరం వుందని మనవి చేస్తున్నాను. సెక్షన్ 21-ఎ. క్రింద చైర్మన్ పదవికిగాని, కౌన్సిలర్ పదవికిగాని, కార్పొరేటర్ పదవికిగాని, మేయర్ పదవికిగాని ఖాళీ ఏర్పడితే భర్తీ చేయటానికి ఒక సంవత్సరం తీసుకుంటామని ఆ అధికారం ప్రభుత్వం తన చేతులలో పెట్టుకొంది. ఒక వార్డుకు కౌన్సిలర్ వుంటేనే పనులు ఎంతగా జరుగుతున్నాయో మనకు తెలుసు. ఖాళీ ఏర్పడితే సంవత్సరం వరకు భర్తీ చేయని వరిస్థితి వుంటే ఒక ఆ వార్డులో అభివృద్ధి కార్యక్రమాలు ఎలా జరుగుతాయో మనం ఆలోచించాలి. ఒకవేళ కౌన్సిలర్ పోస్టు ఖాళీ అయితే ఖాళీ అయిన మూడు నెలలలోపు ఎన్నిక జరుపవలసిన అవసరం వుందని మనవిచేస్తున్నాను, దానిని ఆనిధంగా సవరించాలని కోరుతున్నాను. చైర్మన్ కాల వ్యవధి జులై ఒకటవ తేదీనుండి ఐదు సంవత్సరాల వరకూ అన్నారు. దానికి ఎమెండ్‌మెంట్ ఇచ్చారన్నారు. ఇస్తే బాగానే వుంటుంది. సెక్షన్ 60 ఎ. ప్రకారం ఓటర్లకు గుర్తింపు కార్డులు ఇస్తామంటున్నారు. ఫోటో గుర్తింపు కార్డుకు అతికిస్తామంటున్నారు. ఫోటో వుంటేనే ఓటు వేసే హక్కు వుంటుందంటున్నారు. ఈ సందర్భంలో ఒక విషయం ప్రభుత్వ దృష్టికి తీసుకురాదలిచాను. గుర్తింపుకార్డు ఇచ్చే పద్ధతిని మేము వ్యతిరేకించడం లేదు,

కాని ఫోటోసిస్టం అన్ని వర్గాలకు వర్తించదని మనవిచేస్తున్నాను. ముస్లింలకు రాజ్యాంగం కొన్ని రక్షణలు కల్పించింది పాస్‌పోర్టు కావాలంటేనే ముస్లిం స్త్రీలకు ఫోటో దిగటానికి ఎగ్జెంప్షన్ వుంది. వారు ఫోటోను మత పరంగా వ్యతిరేకిస్తారు. అటువంటప్పుడు ఫోటో వుంటేనే ఓటువాక్కు వుంటుందంటే లక్షలాది ముస్లిం స్త్రీలు ఓటువేసే వాక్కు కోల్పోతారు. అది రాజ్యాంగాన్ని ఉల్లంఘించినట్లు అవుతుంది కనుక దానిగురించి ఆలోచించవలసిందిగా కోరుతున్నాను. 6781 క్రింద కార్పొరేషన్‌ను రద్దుచేసే గుత్తాధికారం ప్రభుత్వం తీసుకుంటున్నది. ఇదెంత ప్రజాస్వామ్యబద్ధంగా వుందో ఆలోచించండి. ప్రజాస్వామ్యంలో స్థానిక స్వపరిపాలన కావాలని ఒకప్రక్క చెప్పుకుంటూ వాటిని రద్దుచేసే అధికారం తీసుకోవడం ఏ విధంగా బొగ్రిగెసివ్ అవుతుందో ఆలోచించవలసిందిగా కోరుతున్నాను. స్టాండింగ్ కమిటీలను రద్దుచేసే అధికారం తీసుకుంటున్నారు. దానిని ఉపసంహరించుకోవాలని కోరుతున్నాను. కౌన్సిల్‌గాని, కార్పొరేషన్‌గాని ఒక తీర్మానం చేస్తే కమీషనర్ అది సరికాదని భావిస్తే అది ఆయన ప్రభుత్వానికి రిపోర్టెంట్ చేస్తే ప్రభుత్వం ఆ తీర్మానాన్ని రద్దు చేస్తుందన్నారు. ఇది ప్రజాస్వామ్యమా అని అడుగుతున్నాను. ప్రజలచేత ఎన్నుకోబడిన కౌన్సిలర్స్ ఏకగ్రీవంగా ఒక తీర్మానం పాస్ చేస్తే దానిని కమీషనర్ రికమెండేషన్‌మీద రద్దు చేసే అధికారం ప్రభుత్వం తీసుకుంటే ఇది ప్రజాస్వామ్యం, స్థానిక స్వపరిపాలన అనిపించుకోదని మనవిచేస్తున్నాను. ప్రజా వ్యతిరేకమైన ఈ బిల్లును, స్థానిక స్వపరిపాలనను, ప్రజాస్వామ్యాన్ని నిలువునా ఖూనీ చేసే ఈ బిల్లును ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని కోరుతూ శలవు తీసుకొంటున్నాను

5-20 p. m.

శ్రీ బద్దం బాల్ రెడ్డి :—అధ్యక్షా, మునిసిపల్ శాఖామాత్యులు ప్రవేశపెట్టిన ఈ బిల్లు శోపభూయిష్టంగా ఉన్నదని మనవిచేస్తున్నాను. ఎందుకంటే 1955 ఆంధ్రప్రదేశ్ మునిసిపాలిటీ చట్టానికి, 1955 హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషను చట్టానికి మార్పులు చేర్పులు సవరించే బిల్లు అని అన్నారు. నిజంగా ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే మునిసిపాలిటీల బిల్లు ఒక రకంగాను, కార్పొరేషను బిల్లు ఇంకొక రకంగాను ప్రవేశపెట్టవలసిన అవసరం ఉంది. ఆ విధంగా సవరించడానికి వీలున్నది. ఇందులో ఉన్నటువంటి ఎన్నో సవరణలు మేము ఒప్పుకొంటున్నాము. కార్పొరేషను ఎన్నికలు జరపాలని మేము గత 5 సంవత్సరాలు పోరాటం చేసాము. కాని కార్పొరేషనుకు ఈనాటి వరకు ఎలక్షన్లు జరిపే పరిస్థితి లేకుండా ఉండేది. కాని మన హైకోర్టు ఫిబ్రవరి 15వ తేదీ లోపల ఎలక్షన్లు జరపాలని ఆదేశం ఇవ్వడంవల్ల ఎలక్షన్లు జరపడానికి ముందుకు వచ్చారు. ఎలక్షన్లు జరపడానికి ముందు ఉన్నటువంటి కార్పొరేషనులో డివిజనువైజు ఉన్న ఓటర్లు లిస్టులో ఎన్నో అవకతవకలు ఉన్నాయని అధికారులకు, ముఖ్యమంత్రికి మేము ఎన్నోసార్లు రిప్రెంచేషను చేసి మొర పెట్టుకున్నా వారు మా మొర వినలేదు. ఒక విషయం సభ దృష్టికి తీసుకొని వస్తున్నాను. ఒక ఇంటిలో ఒక చేయి రూము ఉంది, అందులో 100 మంది ఓటర్లు ఉన్నారు.

అలాగే ఒక పెద్ద భవనం ఉంది. దానిలో 10 మంది ఓటర్లు లేరు. ఈ రకంగా చాలా అవకతవకలు జరిగాయని మేము పదేపదే చెప్పినా వినిపించుకోలేదు. అసలు అనాడు ఆ ఎలక్షను పోస్టుపోన్ చేయవలసిన అవసరం ఉంది. కాని చేయ లేదు. అనాడు మేము ఐడెంటిటీ కార్డు ఇవ్వవలసిన అవసరం ఉందని చెప్పాము. కాని అనాడు ఇవ్వలేదు. ఆ ఎలక్షనులో తెలుగుదేశం ప్రభుత్వం గెలుస్తుందని ఎన్నో ప్రగల్భాలు పలికి ఎలక్షను పెట్టి దానిలో పరాజయం పొందింది అనాడు ఐడెంటిటీ కార్డును ఇవ్వవలసిన అవసరం ఉందని చెప్పాము. దానిలో భేదాభిప్రాయం ఏమీ లేదు. ఈనాడు అది ప్రస్తావిస్తున్నందుకు మనస్ఫూర్తిగా తెలుగుదేశం ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. విధవరాలు-భర్త చనిపోయిన తరువాత ఏరకంగా బుద్ధిమంతురాలు అయిందో అలాగ ఈనాడు ఎలక్షన్సులో ఓడిపోయిన తరువాత ప్రభుత్వం దానిలో ఎంత అన్యాయం జరిగిందనే విషయం తెలుసుకున్నది. రౌడిజం చేయించారు, పోలీసుతో జులుం చేయించినారు, అయినా లాభం లేకపోయింది. వారికి ఫలితం దక్కలేదు. ఇప్పుడు కార్పొరేషను బిల్లు, మున్సిపాలిటిల బిల్లు వేరువేరుగా తీసుకొని రావలసి ఉంది, ఆ విధంగా చేయలేదు. నేను సిటీకి సంబంధించిన శాసనసభ్యుడిని. మాకు జరిగిన అన్యాయాల గురించి మీ దృష్టికి తీసుకొని వస్తాను. ఈనాడు కార్పొరేషనులో కమీషనరును పెట్టడం జరుగుతున్నది. ప్రభుత్వ ప్రతినిధిగా అక్కడున్నటువంటి కమీషనరుగారు 50 వేల రుపాల పనులు చేయించే అధికారంఉంటే ఈనాడు దానిని 2 లక్షల రుపాలకు పెంచడం భావ్యం కాదు. దానిని 50 వేల రుపాలకు పరిమితం చేయాలి. అక్కడున్నటువంటి స్టాండింగు కమిటీకి 5 లక్షల నుంచి 10 లక్షలు కాకుండా 50 లక్షలకు పెంచాలని మనవిచేస్తున్నాను. ఆ విధంగా చేస్తే చీటికీ మాటికీ ప్రభుత్వం దగ్గర అనుమతి తీసుకోవలసిన అవసరం లేకుండా వారి డెవలప్ మెంటల్ యాక్టివిటీసు వారు త్వరగా చేసుకొనడానికి వీలుంటుంది. ఈనాడు కార్పొరేషనులో మేయరుకు డైరక్టు ఎలక్షను పెడతామని అంటున్నారు. ఇది కూడా ఇదివరకు మా పార్టీ తరపున మేము ప్రస్తావించాము. అది మా పార్టీ పాలసీ కూడా. కార్పొరేషను, మున్సిపల్ లెవెల్ వరకు డైరక్టు ఎలక్షన్సు ఉండాలని చెబుతున్నాము. ముఖ్యమంత్రికి, ప్రధానమంత్రికి అని చెప్పడం లేదు. జిల్లా స్థాయిలో, కార్పొరేషను స్థాయిలో, మున్సిపాలిటీ స్థాయిలో డైరక్టు ఎలక్షన్సు జరుపుటకు మా పార్టీ సమర్థిస్తున్నది. ఇది పెట్టి నందుకు చాలా సంతోషం. ఈనాడు హైదరాబాద్ కార్పొరేషనుకు ఎలక్షన్సు అయినాయి. ఇప్పుడు ఉన్నటువంటి మేయరుకు బాడిగింపు ఉంటుందా, లేదా? ఏమి చేస్తున్నారు? దాని విషయం ఏమీ ప్రస్తావించనందుకు బాధగా ఉంది. ప్రజాస్వామ్య పద్ధతులలో ప్రజలతో ఎన్నుకున్నటువంటి కార్పొరేషను ఏదైతే ఇప్పుడు హైదరాబాద్‌లో ఉందో అది కొనసాగుతుందో లేదో మంత్రిగారు చెప్పాలి. ఈ సందర్భంలో మరొక విషయం ప్రభుత్వం దృష్టికి తీసుకొనివస్తాను. 1981లో ఎలక్షన్స్ డిక్లేర్ చేస్తే మేము అనాడు పోరాటం చేసి మహిళలకు సీట్సు 9% ఉంటే 15% కోటాయించేట్లు చేయడం జరిగింది. అప్పుడు

భారతీయ జనతా పార్టీ లేదు, జనతా పార్టీగా ఉంది ఈనాడు ఆడ బడుచుల వల్ల ప్రభుత్వానికి వచ్చిన అన్నగారు శ్రీ ఎన్. టి రామారావుగారు దానిని 9%కు ఎందుకు తగ్గించారో అర్థం కావడంలేదు. వెనుకబడిన వర్గాల ప్రగతి కోసం 44% రిజర్వేషను చేశామని చెబుతున్న తెలుగు దేశం ప్రభుత్వం ఇక్కడ 20% మాత్రమే రిజర్వేషను ఎందుకు తీసుకొని వస్తున్నారు. వెనుకబడిన వర్గాలకు మురళీధరరావుగారి రిపోర్టు ప్రకారం ఇక్కడ కూడా 44% చేస్తే బాగుంటుంది. మహిళలకు 9% నుంచి 15 అని చూడకుండా 20%కు చేయాలి. ఈనాడు మీరు వెన్నుపోటు పొడిస్తున్నారు ప్రజలతో ఎన్నుకున్న కార్పొరేషన్లను ఎవరైనా కార్పొరేటరు కాని కమీషనరు కాని రద్దు చేస్తే దానిని రద్దు చేస్తామని అంటున్నారు. ఎట్లాగ చేస్తారు? అనాడు కార్పొరేషనును రద్దు చేశారు. ఎవరి చేత రద్దు చేయించబడింది. ఆ నాడు తెలంగాణా ఉద్యమం జరుగుతూ ఉంటే 1970లో శ్రీ బ్రహ్మానందరెడ్డిగారు తెలంగాణా ఉద్యమం పేగుపైన లోక్‌నాథంగారి కమీషను వేశారు చేసి రిపోర్టు తెప్పించుకొనడం జరిగింది అక్కడున్నటువంటి కార్పొరేషను అధికారులు నామినేషను పద్ధతిలో పనులు చేస్తే, అవకతవకలు జరిగితే 1970లో కార్పొరేషనును రద్దు చేయడం జరిగింది. ఈనాడు కార్పొరేషనులో ఎన్నో అవకతవకలు జరుగుతున్నాయి దీనిలో ప్రభుత్వానికి బాధ్యత ఉంది. ఆ కార్పొరేషను చేసే అవకతవకలపట్ల ఒక కమీషను వేసి రిపోర్టు సబ్‌మిట్ చేయమనండి దానిని ఆధారంగా చేసుకొని దానిని రద్దు చేసే అవకాశం ఉంది. కాని ఒక కార్పొరేటరు చెప్పినంత మాత్రాన, కమీషనర్ చెప్పినంత మాత్రాన రద్దు చేయడానికి వీలు లేదు. ఆ విధంగా చేస్తే అది నియ తృత్వం అవుతుంది ఇది ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు అని మనవి చేస్తున్నాను. కార్పొరేషనులో ఉద్యోగుల ప్రమాణంలో ఎన్నో అవకతవకలు జరుగుతున్నాయని మనవి చేస్తున్నాను అందుచేత ఆ ఉద్యోగులకు అన్యాయం జరగకుండా చూడాలని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

شری محمد امان اللہ خان :۔ جناب ڈپٹی اسپیکر صاحب ۔ یہ جو میونسپل کارپوریشس کا بل لایا گیا ہے اس سے ایسا معلوم ہوتا ہے کہ تلگو دیسم حکومت سارے اقتدار کو مرکوز کر کے اپنے پاس رکھنا چاہتی ہے ۔ کیونکہ اس کو جمہوریت پر ایمان نہیں ہے ۔ ایسی کئی دلیلیں ہیں جسسے کہ ہائر ایجوکیشن کمشنریٹ ، میڈیکل سائنس کے بل کو لایا گیا ہے ۔ اسی طریقہ سے میونسپل بل بھی لایا گیا ہے ۔ اس سے صاف ظاہر ہے کہ تلگو دیسم حکومت کو جمہوریت پر ایمان نہیں ہے ۔ آج یہ جو بل لایا گیا ہے میونسپلٹی اور کارپوریشن کا ۔ اسکا صاف مطلب یہ ہے کہ آندھرا پردیس میں جو دس کارپوریشس ہیں (۱) وشاکھاپٹنم (۲) وجئے واڑہ اور (۳) حیدرآباد ۔ ان تینوں کارپوریشنوں پر اپوزیشن پارٹیوں کا قبضہ ہے ۔ اس وجہ سے ان کو احساس ہوگیا ہے کہ شہر میں رہنے والے جتنے بھی ووٹرس ہیں وہ تلگو دیسم پارٹی کو ووٹ دینے والے نہیں ہیں ۔ آندھرا پردیس

میں جتنے بھی بڑے بڑے شہر ہیں وہاں پر لوگ تلگو دیشم پارٹی کے خلاف ہیں اس لئے یہ بل لا کر اقتدار اپنے ہاتھ میں رکھنا چاہتے ہیں۔ پبلک کے منتخبہ نمائندوں کو کام کرنے نہیں دینا چاہتے ہیں۔ یہ بل میں شناختی کارڈ جاری کرنے کے تعلق سے لکھا گیا ہے میں اور میری جماعت اسکی مخالفت کرتی ہے۔ کیونکہ اس میں صاف وضاحت کی گئی ہے کہ یہاں جو شناختی کارڈ مردوں اور عورتوں کو دیئے جانے والے ہیں اس کا مطلب یہ ہے کہ دستور ہند میں مسلم پرسنل لا کی سہولت دی گئی ہے اس کو ختم کرنا چاہتے ہیں۔ کوئی مسلم خاتون یہاں پر اپنا ووٹ ڈالنے کیلئے اپنی فوٹو نہیں دے سکتی۔ پردہ نشین خواتین بے پردہ ہو کر آپ کے سامنے آکر ووٹ نہیں دیتی اس لئے ہمیں اس پر اعتراض ہے۔ اس سے پہلے بھی اسی طریقہ کا بل ۶۰ (الیف) کے تحت لایا گیا تھا۔ اس بل کو ختم کردینا چاہئے۔ مسلم خواتین برقعہ پوش ہوتی ہیں وہ بے پردہ ہو کر نہیں آسکتی۔ یہاں پر جمہوریت ہے۔ جمہوری انداز میں ووٹنگ ہوتی ہے آپ اس کو ختم کرنا چاہتے ہیں۔ میں مخالفت کرتا ہوں اس شناختی کارڈ کے تعلق سے۔ حکومت کو چاہئے کہ مسلم خواتین کو اس سے مستثنی رکھنا چاہئے۔ الکشن کمیشن آف انڈیا کی مجموعی پالیسی کو اپنانا چاہئے۔ یہ اسٹیٹ گورنمنٹ ہے۔ دوسری طرف تلگو دیشم حکومت میئر کا راست الکشن کروانا چاہتی ہے۔ اسی طریقہ سے چیرمن کا بھی راست الکشن کروانا چاہتی ہے۔ اس کا مطلب یہ ہے کہ تلگو دیشم حکومت کو اپنی پارٹی پر اعتماد نہیں ہے۔ بتائیے ایک میئر کا جو حلقہ متعین کیا گیا ہے وہ کتنا ہے ۱۰۰ کونسلرس جو شہر حیدرآباد اور سکندرآباد میں ہیں ان تمام کے حلقوں کو ملا کر ایک میئر کا حلقہ رکھا گیا ہے۔ اس میں تقریباً ڈھائی ایم۔پی کا حلقہ بھی ہوتا ہے۔ اس میں ضلع نلگنڈہ کا تھوڑا علاقہ بھی شامل ہے۔ لیکن جب پارلیمنٹ کے لئے مقابلہ کرتا ہے تو اسے شناختی کارڈ کی ضرورت نہیں اور جب ایک میئر کے لئے مقابلہ کرنا ہو تو اس حلقہ کے ووٹرس کے لئے شناختی کارڈ دیئے جاتے ہیں۔ اس کا مطلب یہ ہوا کہ شناختی کارڈ کے ذریعہ ساری بوگسی کروانا چاہتی ہے۔ اس سے پہلے کے الکشن میں ساری عوام نے دیکھا تلگو دیشم کی حکومت نے جو کارنامے کئے ہیں۔ بجواڑہ، کڑپہ، کرنول، ورنگل اور میدک سے لوگوں کو لا کر بوگس ووٹنگ کروائی گئی۔ اس سے صاف ظاہر ہوتا ہے کہ حکومت اقتدار اپنے ہاتھ میں لینا چاہتی ہے۔ شناختی کارڈ صرف ۱۵ دن پہلے دینا چاہتی ہے۔ ایسا معلوم ہوتا کہ حکومت اضلاع سے لوگوں کو لا کر آندھرا کالونیوں میں ٹھیرا کر کے شناختی کارڈ دیکر ساری کی ساری بوگس ووٹنگ کروانا چاہتی ہے۔ حکومت کا یہ طریقہ ہماری سمجھ میں آنے والا نہیں ہے۔ ابھی میرے لائق دوست مسٹر نرسمہا ریڈی صاحب نے کہا ہے۔ اسی طریقہ سے اسٹانڈنگ کمیٹی

کے اختیارات کو بھی اپنے ہاتھ میں لینا چاہتے ہیں ۔ اسٹانڈنگ کمیٹی کا ایک ممبر بھی اس کمیٹی کے خلاف شکایت کی تو اس اسٹانڈنگ کمیٹی کو معطل کرنے کے اختیارات بھی اپنے ہاتھ میں لے رہے ہیں ۔ مسٹر این ۔ ٹی ۔ راما راؤ کی کیابینٹ کوئی غلطی کرے تو سنٹرل گورنمنٹ ایک ایسا قانون نکالے کہ اس کیابینٹ کو معطل کردیں ۔ واقعی یہ جمہوریت میں چلنے والی بات نہیں ہے ۔ دوسری طرف جمہوریت کی بات کرتے ہیں اور مرکز پر الزامات لگاتے ہیں کہ وہ اسٹیٹ گورنمنٹ کو امداد نہیں دے رہی ہے ۔ تلگو گنگا پراجکٹ اور ایسے ہی دوسرے پراجکٹوں کیلئے ۔ ایک طرف آپ جمہوریت کی بات کرتے ہیں اور دوسری طرف ڈکٹیٹر شپ چلانا چاہتے ہیں ۔ اور آپ اپنے آپ کو بھگوان ظاہر کرنا چاہتے ہیں ۔ آندھرا پردیش کی ساری عوام کو غلام بنانا چاہتے ہیں ۔ آندھرا پردیش کے عوام نے آپ کو ووٹ دیکر بہت بڑی غلطی کی ہے ۔ اسکی سزا آپ عوام کو دینا چاہتے ہیں ۔ میں صرف یہ کہنا چاہتا ہوں کہ جو کچھ بھی ہو رہا ہے آپ نئے نئے مسائل پیدا کر رہے ہیں ۔ شہر حیدرآباد میں بلدیہ پر مجلس اتحادالمسلمین کا قبضہ ہوگیا ۔ ہم نے ایک شاندار کارنامہ کیا اور سارے ہندوستان میں یہ ثابت کردیا کہ ہم اقتدار رکھنے کے باوجود ایک ہریجن کو میئر بنایا لیکن آپ کو یہ چیز پسند نہیں آئی ۔ اس لئے آپ ایک سازش کر رہے ہیں میئر کو ختم کرنے کے لئے ۔ اور اسی طریقہ سے کارپوریشن کو بھی ختم کرنے کی بات کرتے ہیں ۔ کمشنر کو ۵۰ ہزار روپئے منظور کرنے کے اختیارات دیئے گئے اور اس کے بعد ۶ لاکھ روپئے منظور کرنے کے اختیارات دیئے گئے ۔ بتائیے اسٹانڈنگ کمیٹی کیا کام کریگی ۔ کارپوریٹرس کیا کام کرینگے ۔ جبکہ یہاں پر من مانی کام ہو رہا ہے ۔ ابھی دوسرے مقررین جیسے مسٹر مکرم الدین صاحب نے کہا کہ ٹینک بنڈ بلدیہ کے دائرہ اختیار میں ہے ۔ بلدیہ کی اجازت کے بغیر آپ نے ٹینک بنڈ کو وسیع کرنے کیلئے بغیر کوئی ٹنڈر کی طلبی کے ۲ کروڑ روپئے خرچ کردیا ۔ گتہ داروں کو آپ نے نہ صرف ۵۰ لاکھ روپیوں کا کام دیا مزید ۴۰ فیصد زاید رقم بھی دی ۔ آپ نے گتہ داروں کی پروزش اور اپنے رشتہ داروں کی ایما پر ۲ کروڑ روپئے خرچ کررہے ہیں ۔ عوام اس پر غور کر رہی ہے ۔ اس پر ایجیٹیشن شروع ہوگا ۔ ہم اس چیز کو برداشت نہیں کرینگے ۔ منتخبہ کارپوریشن جو شہر حیدرآباد ، وجئے واڑہ اور وشاکھا پٹنم میں ہیں آپ اس کو ختم کرنے کی سازش کر رہے ہیں ۔ صدرنشین کا جو حلقہ ہے یہ تقریباً ۱۳ ایم ۔ ایل ۔ ایز کا حلقہ ہوتا ہے ۔ اس پر میئر اکیلا ہی مقابلہ کرسکتا ہے ۔ آپ اپنی عددی طاقت کے زور پر دھاندلیاں مچانا چاہتے ہیں ۔ اقتدار عوام نے دیا ۔ میں آپ کو خبردار کرتا ہوں کہ آپ مسلم پرسنل لا میں مداخلت نہ کریں نہیں تو ہم خاموش بیٹھنے والے نہیں ہیں ۔ اس بل کو

واپس لینا چاہئے یا مسلم خواتین کو اس قانون سے مستثنیٰ رکھنا چاہئے - جب ساری عوام نے ملکر ہندوستان کو آزاد کروایا - امبیڈکر صاحب نے قانون لکھا اور کہا کہ ہر قوم کو اپنی مذہبی آزادی دی گئی ہے - تاکہ وہ اپنے اپنے مذہب پر چل سکیں - مسلم خواتین پردہ نشین ہوتی ہیں - دوسری بات یہ ہے کہ ایک کونسلر کی شکایت پر کارپوریشن کو تحلیل کرسکتے ہیں - اسکے ساتھ ہی ساتھ یہ بھی سازش معلوم ہوتی ہے کہ آپ بلدیہ کے منتخبہ نمائندوں کو ختم کرنے کی کوشش کر رہے ہیں - اس بل کو ہم مسترد کرتے ہیں - سب سے پہلے شناختی کارڈ سے مسلم عورتوں کو مستثنیٰ رکھا جائے - نہیں تو ہم یہ بل منظور کرنے نہیں دینگے - ہماری جنگ یہاں پر ہی نہیں بلکہ گلی ، گلی کونچوں کونچوں میں این - ٹی - راما راؤ کے مقابلہ کرنے کے لئے تیار ہے - ہمارے میونسپل منسٹر صاحب ایک بھولا بھالا بچہ ہے - این - ٹی - راما راؤ صاحب سارے اختیارات اپنے پاس رکھنا چاہتے ہیں جیسے کہ اگر اسٹانڈنگ کمیٹی کا ایک ممبر بھی شکایت کرنے پر اسٹانڈنگ کمیٹی کو تحلیل کرسکتے ہیں - اس کمیٹی کو تحلیل کرنے کا آپ کو کوئی اختیار نہیں کیونکہ یہ منتخبہ نمائندہ ہوتے ہیں - یہ عوام کو اختیار ہے کمیٹی کو تحلیل کرنے کا - میں آپ سے مطالبہ کرتا ہوں کہ آپ جس رخ پر جارہے ہیں وہ جمہوریت کا راستہ نہیں ہے آپ سمجھیں جبکہ آندھرا پردیش کے عوام نے آپ کو ووٹ دیکر بھاری اکثریت سے جتایا - آپ کیوں ایسی حرکت کر رہے ہیں - میں پھر چیالنج کرتا ہوں کہ آندھرا پردیش میں جتنے بھی بڑے شہر ہیں جیسے حیدرآباد - وجئے واڑہ اور وشاکھا پٹنم وغیرہ وہاں کے لوگ آپ کو ووٹ نہیں دیتے آپ صرف دیہاتوں میں اپنے آپکو بھگوان کا بھیس ڈالکر جاہل لوگوں سے ووٹ حاصل کرسکتے ہیں - جدھر دیکھیں ادھر لوگوں میں آپ سے نفرت کی آگ پھیل رہی ہے پھیل رہی ہے - گرانی کا یہ عالم ہے کہ روز بروز بڑھتی ہی جارہی ہے - آپ بل پر بل لارہے ہیں اور کروڑھا روپیہ خرچ کر رہے ہیں - یہاں پر جو واقعات ہیں اس تعلق سے سختی سے عمل کرنا چاہئے اور مسلم خواتین کو شناختی کارڈ سے مستثنیٰ رکھنا چاہئے -

• శ్రీ అన్నాబత్తుల సత్యనారాయణ (తెనాలి) :—అధ్యక్షా, మునిసిపాలిటీ అధ్యక్షులను, కార్పొరేషను మేయర్సును ప్రజలు నుంచే ఎన్నుకునే పద్ధతి కొడుకూ శాస్త్రీ ప్రభుత్వం తీసుకొని వచ్చిన సవరణ బిల్లును నేను పూర్తిగా సమర్థిస్తున్నాను. గత కొన్ని సంవత్సరాలుగా మున్సిపాలిటీ పరిపాలనలో కాని కార్పొరేషన్సులోని పరిపాలనలోకాని జరిగే కార్యక్రమాలు మనం ఒకసారి ఆలోచిస్తే డైరక్టు ఎలక్షన్సు పెట్టాలా, వద్దా అనే విషయం తెలుస్తుంది. మున్సిపల్ చైర్మన్‌గా నాకు కూడా కొంత అనుభవం ఉంది మున్సిపల్ చైర్మన్‌గా ఎన్నిక అయిన తరువాత ౫ సంవత్సరాలు ఉండాలంటే ఆయన అసమర్థుడు అయినా అయి

ఉండాలి లేకపోతే కౌన్సిలర్లు చేసే కార్యక్రమాలకు అంగీకారం అయినా అయి ఉండాలి. ఈ రెండింటిలో ఏదో ఒకటి లేకపోతే అక్కడ ఎన్నికై 5 సంవత్సరాలు మున్సిపల్ చైర్మన్‌గా ఉండడానికి వీలులేని పరిస్థితి ఇదివరకు ఉండేది. ఈవేళ ప్రజలనుంచి ఎన్నికైన అధ్యక్షులు అయితే పట్టణాభివృద్ధి చేయాలని అంటే పట్టుదలగా కార్యక్రమం చేపట్టి ప్రజల డబ్బు దుర్వినియోగం కాకుండా చేయడానికి అవకాశం ఉంది. ఇది మంచి అవకాశం. ఈ అవకాశాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసినందుకు అభివందనములు తెలియజేస్తున్నాను. మున్సిపల్ కౌన్సిల్ అంటే దాదాపుగా 100 మంది కౌన్సిలర్లు ఉంటారు. వారు చిన్న చిన్న రింగు లీడర్స్. ఆయన చెప్పింది వినకపోతే ఆయనకు లుగురు, ఐదుగురు కౌన్సిలర్లను ప్రోగు చేయడం చైర్మన్ మీద అవిశ్వాస తీర్మానం పెట్టడానికి లేకపోతే మరొక రకంగా కుతంత్రాలు పన్నడం జరుగుతూ ఉండేది ఆ రకంగా మున్సిపల్ చైర్మన్‌గా చేసే వ్యక్తిని నానా ఇబ్బందులు పెట్టి అభివృద్ధి కార్యక్రమాలు కుంటుపడేటట్లు చేసిన కార్యక్రమాలు చాలా ఉన్నాయి

5-40 p m ఒక ఉదాహరణ చెప్తాను – మొన్న 80వ తేదీన మునిసిపల్ కౌన్సిల్ దిగిపోయిన తరువాత, మేము ఏగా తెనాలిలో ఒక పని స్పాట్‌లో వెళ్ళి చూశాము. ఎస్టిమేట్ క్వాటిటీతో చూస్తే రోడ్డుమీద తోంది వాలువ వంటు కూడా లేదు. దానికి లక్షా యాభయివేల రూపాయలను కౌన్సిల్‌నుండి తీసుకొన్నారు. ఇప్పుడు చైర్మన్‌కు డైరక్టు ఎలక్షన్ పెట్టడం ఎంతో సమర్థవంతమైన వరణ అనుకుంటాను. దానివల్ల పనులు బాగా జరుగుతాయి. ఇది చాలా మంచి విషయమని చెప్పడంలో సందేహం లేదు. ఇంకా కొన్ని మార్పులు తీసుకు రావలసిన అవసరం ఉంది. టౌన్ ప్లానింగ్‌లో ఒక నివాసగృహం నిర్మాణానికి ఒక ప్లానుకు అప్రూవల్ తీసుకుంటే, ఆ ప్లానుకు వ్యతిరేకంగా నిర్మాణం మొదలుపెట్టినప్పుడు, ఈ టౌన్ ప్లానింగ్ సెక్షనులోని వారు ఒక నోటీసు ఇచ్చి, ముడుపు తీసుకుని, మీరు కోర్టుకు వెళ్ళండి అపుచేస్తారు అని చెపుతున్నారు. కొంతమంది మైన్ రోడ్డు మీద భవనాలు కట్టుకుని వస్తున్నారు. ఈ విషయంలో టౌన్ ప్లానింగుకు అధికారాలు ఉన్నాయిగానీ ఎన్నికైన కౌన్సిలుకు లేదు. ఆటువంటి మార్పు తీసుకురావాలి. గుర్తింపుకార్డు పద్ధతి చాలా అవసరం. గుర్తింపు కార్డు లేకపోతే దౌర్జన్యంతో కొంతమంది ఓట్లు వేసుకునే పరిస్థితి ఉంది. ఎక్కడో కాదు హైదరాబాదు కార్పొరేషన్‌కు ఎన్నికలు జరిగినప్పుడు కొన్ని వార్తలలో చూశాము. కనుక ఈ గుర్తింపు కార్డులు చాలా అవసరం. ఒకే వార్డులో ఇద్దరు కౌన్సిలర్స్‌ను పెట్టడం అసమంజసమైన విషయం ఒక వార్డులో ఒక వ్యక్తి ఉంటేనే పని జరుగుతుంది. ఇద్దరు ఉంటే పనులు జరగవు. అందువల్ల ఒక వార్డుకు ఒకే కౌన్సిలర్‌గా ఉండాలని పెట్టారు. హౌస్ టేక్స్ 5 సంవత్సరాలకు ఒకసారి 10 సంవత్సరాలకు ఒకసారి పెంచడం జరుగుతున్నది. దానికి ఒక ఆఫీసర్‌ను పంపుతారు ఆ ఆఫీసర్, బిల్లు కలెక్టర్, రెవిన్యూ ఆఫీసర్ కలిసి – ఈ పెంచేది రు. 8 లక్షలు అవుతుంది. కానీ వీరు లంచంగా తీసుకునేది రు. 10 లక్షలు అవుతుంది. తెనాలిలో హౌస్ టేక్స్ పెంచడానికి

హైదరాబాదు ప్రతిపాదన పంపినప్పుడు – ఆయన, కమిషనర్, రెవిన్యూ ఆఫీసర్ అన్ని పీథులు శి – మునిసిపాలిటీ ఆదాయం రు. 3 లక్షలు వచ్చే దానిని రాకుండా చేస్తూ – నెలకు రు. 6 వేలు రెంటల్ వేల్యూటు రు. 1 వేయిగా ప్రాపాని లంచం తీసుకుని చేస్తున్నారు. కనుక చెక్స్ పెంచే విషయం గానీ తగ్గించే విషయం గానీ మునిసిపల్ చైర్మన్‌కు అధికారాలు ఇవ్వాలి. లేకపోతే మునిసిపాలిటీ ఆదాయం తగిపోతుంది. ఈ ఆఫీసర్లు చేసే

(Mr. Deputy Speaker in the chair)

కుతంత్రాలవల్ల మునిసిపాలిటీలకు సినిమా చెక్కు, హాలు చెక్కు సక్రమంగా రావడం లేదు. కౌన్సిల్ ఒక తీర్మానం చేసినప్పుడు దానికి వ్యతిరేకంగా ఒకరు ప్రభుత్వానికి రిపోర్టు చేసే దాని ఆపడానికి ప్రభుత్వానికి అధికారం ఉంది. తీర్మానాలు జరిగినప్పుడు మెజారిటీ తీర్మానం జరుగుతుంది. ప్రజలకు ఇబ్బంది కరమైన తీర్మానం గానీ ప్రజాధనం దుర్వినియోగం చేసే తీర్మానం మెజారిటీతో చేసినప్పుడు కౌన్సిల్‌లో ఉన్నవాళ్లలో నాలుగవ వంతు సభ్యులు ప్రభుత్వమునకు తెలిపితే చర్య తీసుకోవాలి గానీ ఏ ఒక్కరో రిపోర్టు చేస్తే దానిమీద చర్య తీసుకోవడం సబబు కాదు. దానిని కూడా మార్చాలి. గత ప్రభుత్వం పంచాయితీలకు మునిసిపాలిటీలకు డైరక్టు ఎలక్షన్లు పెట్టాలనుకున్నప్పుడు అప్పుడు అధికారంలో ఉన్న పార్టీకి మిగతా పార్టీలు వ్యతిరేకించడం జరిగింది. కాపిరాజుగారు సి. ఎమ్ కు కూడా డైరక్టు ఎలక్షను పెట్టాలన్నారు. డైరక్టు ఎలక్షను సి ఎమ్ కు పెడితే కొందరికి వస్తామనే ఆశ ఉండవచ్చు. 20 సంవత్సరాల తరువాత డైరక్టు ఎలక్షను పెట్టినా కూడా రామారావుగారే వస్తారు కనుక చీఫ్ మినిస్టర్‌కు డైరక్టు ఎలక్షను పెట్టవలసిన మంచిది కాదని మనవి చేస్తున్నాను.

శ్రీ సి. ఆనందరావు (కరీంనగర్) :—అధ్యక్షా, ఈ సవరణ బిల్లు తెచ్చినందుకు మంత్రిగారిని, ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. దీంట్లో కొన్ని సూచనలు మాత్రం నేను చేయదలచుకున్నాను. రిజర్వేషన్ పద్ధతి మునిసిపల్ ఎన్నికల్లో ప్రవేశపెట్టారు. బి. సి. లకు ఎవరి గురించి ఆర్టికల్ 15-4, 16-4 లలో చూపించబడిందో వారికి 20 శాతం రిజర్వేషను చేస్తున్నట్లు చెప్పారు. దానికి ఎవరికీ అభ్యంతరం ఉండకూడదు. 20 శాతం ఎందుకు 40 శాతం ఎందుకు పెట్టకూడదు అని కొందరు అన్నారు. ఒక విషయం నేను సభ దృష్టికి తీసుకు రాదలచుకున్నాను. రాజ్యాంగంలో ఎడ్యుకేషనల్లీ, సోషల్లీ బ్యాక్‌వర్డ్ అని అన్నారు. ఇది క్లాస్ కానీ క్యాస్ట్ కాదు. సుప్రీంకోర్టు క్యాస్ట్ వేరు క్లాస్ వేరు అని చెప్పినప్పటికి కూడా ఈ ముప్పయ్ సంవత్సరాలు పరిపాలించిన ప్రభుద్దులు క్లాస్‌కు క్యాస్ట్‌కు సంబంధం పెట్టి కొన్ని కులాల వారిని సంతృప్తిపరిచి వారి ఓట్లతో పరిపాలించే ప్రయత్నం చేశారు

5-50 p.m.

మొట్టమొదటిసారిగా ముఖ్యమంత్రిగారు ఎన్నికల సందర్భంగా యిచ్చిన వేళలలో ప్రస్తావించినప్పుడు నేను చూడడం జరిగింది. ఈనాడు స్టేట్ మెంటులో ఖచ్చితంగా చెప్పినారు. "It is my conviction that in the ultimate analysis it is economic criterian alone which provides a reliable, objective and fair guide for protective discrimination"

శ్రీ ఎన్ ఇంద్రసేనా రెడ్డి:—పాయింట్ ఆఫ్ ఆర్డర్ సార్. ముఖ్యమంత్రిగారు యీరోజే స్టేట్ మెంటు చేసినారో అది మురళీధరరావు కమీషన్ గురించి చేసినారు. అది యీ బిల్లు తర్వాత చేస్తే డిస్కషన్‌కు వస్తుంది దానిని యిప్పుడు కోట్ చేస్తే యెట్లా?

శ్రీ సి ఆనందరావు.— నేను చెప్పేది మీకు వినేదానికి ఓపిక లేకపోతే యెట్లా? ఆర్టికల్ 164 యీ యాక్టులో వచ్చినప్పుడు, సుప్రీంకోర్టు జడ్జిమెంటు యిచ్చినప్పుడు కులం ప్రాతిపదికగా కాకుండా యీ ఎకనమిక్ బేక్ వర్డ్‌ను క్రైటీరియాగా తీసుకోవాలని యెన్నో తీర్పులలో చెప్పింది. ఆ 164 ఆర్టికల్ యీ బిల్లులో కూడా ప్రతిపాదించబడింది. బి. సి. కి సంబంధించి రిజర్వేషన్ ముఖ్యమంత్రిగారు అక్కడ కోట్ చేసింది యిక్కడ కూడా అప్లయి అవుతుందని నేను చెప్పడం జరుగుతోంది. కనుక నేను చెప్పేది వారు వినాలని కోరుతున్నాను మురళీధరరావు కమిషన్ రిపోర్టు ఆధారంపై రూ. 12,000 లు ఆదాయం లిమిట్ విధించబడింది. భారతదేశంలో యే రాజకీయ నాయకుడు చేయని ధైర్యం, యిటువంటి విప్లవాత్మకమైన మార్పును మన ముఖ్యమంత్రిగారు తీసుకొని వచ్చినారు. దీనికేమంటారు? ప్రతిపక్షాల వారు యీ నాడు సోషల్లీ బేక్ వర్డు, కులం ప్రాతిపదికపైన డాక్టరు అయినా, లాయరు, ఐ.ఏ.ఎస్ ఆఫీసరు అయినా ఉన్నతాధికారి, కోటీశ్వరుడు వీరందరికీ సోషల్లీ బేక్ వర్డు అనే పదం వర్తిస్తుంది. రూ. 8,000 లోపు ఆదాయం వచ్చే వారికి ఎకనమికల్లీ బేక్ వర్డు అనే పదం వర్తిస్తున్నది.

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు:— పాయింట్ ఆఫ్ ఆర్డర్. ప్రతిపక్షాలు వారు సోషల్లీ బేక్ వర్డు అని అంటున్నారు.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:— వారేదో అలవాటు ప్రకారం అన్నారు..

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు:— వారు కామెంట్స్ చేస్తున్నారు. అది సరయినది కాదు. ప్రతిపక్షంలో ఉన్న వారందరూ సోషల్లీ బేక్ వర్డు అని అంటున్నారు. వారు మాట్లాడేదానికి, దీనికి సంబంధం లేదు. సోషల్లీ బేక్ వర్డ్ క్లాసెస్ విషయం మొత్తం రాష్ట్రం అంతటా విషయం మాట్లాడాలి కాని యిక్కడ యెన్నికయిన ఒక ఎం.ఎల్.ఏ ఎకనామికల్లీ ఫార్ వర్డ్ అయినంతమాత్రాన ఆ కులం అంతా ఎకనామికల్లీ ఫార్ వర్డ్ అయిపోతారా? దయచేసి మీరు అటువంటి వాటిలోనికి వెళ్లవద్దు You must confine yourself to the subject.

(శ్రీ) సి. ఆనందరావు:— ఎంత బాగా చెబితే అంత గట్టిగా మాట్లాడే అ కాశం ఉంటుంది. మనము యేమీ చదవవలసిన అవసరం లేదు. ఏ సుప్రీం కోర్టు జడ్జిమెంటు చదవవలసిన అవసరం లేదు. కులానికి, క్లాసెస్‌కు ముడివేసి. చాలామంచి పని చెస్తున్నామనేదానికి యీ 20 పర్సంటు ఓ. సి. కి తీసుకొని రావడం జరిగింది. దీనికి ప్రత్యేకంగా ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. దానికి ఎక్స్‌ప్లనేషన్ యిస్తే బాగుంటుంది. ఇది చాలా విప్లవాత్మకమైన మార్పు. భారత దేశం అంతటికి మనము మార్గదర్శకులము అవుతాము. కులంతో ప్రమేయం లేకుండా వేరే తరగతి కన్నా తక్కువ చదివితే వారు నిరుపేదలు అవుతారు కనుక వీరిని ఎడ్యుకేషనల్లీ బేక్‌వర్డు క్లాస్ అన్నాము.

(శ్రీ) ఎ. నరేంద్ర :— అధ్యక్షా, వారు రిజర్వేషన్ గురించి మాట్లాడుతున్నారా ? లేక మున్సిపల్ యాక్ట్ గురించి మాట్లాడుతున్నారా ? లేక మురళీధరరావు కమీషన్ రిపోర్టు గురించి మాట్లాడుతున్నారా ?...

(శ్రీ) సి. ఆనందరావు :— సోషల్లీ బేక్‌వర్డ్ అంటే కూడా మనము యాక్ట్‌లో నిర్వచించే వీలు ఉంది. రూ. 8,000 లు ఆదాయం ఉన్నవారు సోషల్లీ బేక్‌వర్డ్ అనే పద్ధతిలో నిర్వచనం దీనిలో యిచ్చి ఉంటే ప్రభుత్వానికి దెబ్బకొట్టినట్లు అవుతుంది. సుప్రీం కోర్టు భావం కూడా అదే. కులం ప్రాతిపదిక మీద రిజర్వేషన్ పెట్టి కులతత్వాన్ని పెంచాలని సుప్రీం కోర్టు యెప్పుడూ అనలేదు. రాజ్యాంగంలో వారేవి పొందపరచ లేదు. వారి జడ్జిమెంటులోనే చెప్పినారు. కులం వేరే, క్లాస్ వేరే అని, అనవసరంగా రాజకీయాల కోసం సమాజాన్ని కుల ప్రాతిపదిక మీద విభజించి అనవసరమైన అల్లర్లు లేవదీయకండి అని మనవిచేస్తున్నాను.

(శ్రీ) ఎ. నరేంద్ర :— పాయింట్ ఆఫ్ ఆర్డరు సార్. వారు సబ్జక్టుకు డివియేట్ కావడం మంచిది కాదు. మాకు కూడా రిజర్వేషన్ మీద ఆవేదన ఉంది. అనవసరమైన విషయాలు మాట్లాడ వద్దు అసలు విషయం మాట్లాడండి. Confine to the subject only. అనేది మేము యివ్వాలని కోరుతున్నాను.

(శ్రీ) సి. ఆనందరావు :— మిత్రులు సబ్జక్టు సంబంధం లేకుండా మాట్లాడుతున్నానని అనడం సరియైనది కాదు. సెక్షన్ 2—ఎ. లో సెక్షన్ 23 రిజర్వేషన్ టు బి సి. అని యివ్వబడింది, బేక్‌వర్డ్ క్లాస్ అంటే కేస్ట్‌కు క్లాస్‌కు సంబంధం పెట్టకూడదని, సోషల్లీ అండ్ ఎకనామి క్లీ బేక్‌వర్డ్ క్లాస్‌కు మనము దీనిలో ఎక్స్‌ప్లనేషన్ ద్వారా డెఫినిషన్ యివ్వాలని కోరినాను. ఈ యాక్టులో సంబంధం లేని యే విషయం కూడా మాట్లాడలేదని, సెక్షన్ 2 ఎ, సెక్షన్ 23 లో ఉన్న విషయం మాట్లాడడం జరిగిందని మనవి చేస్తున్నాను. మిత్రులు యింకా చాలా విషయాలు మాట్లాడినారు, ఐడెంటిటీ కార్డ్ విషయం వచ్చేప్పటికి యిది చాలా బాగా ఉందన్ని చాలామంది అన్నారు. ఒక అభ్యంతరం మాత్రం చెప్పినారు, తమ మనంలో ఉండే సిద్ధాంతం అంతా యేదో మునిగిపోతుందని

అన్నారు. అట్లాగయితే పాస్‌పోర్ట్ మీద ఫోటో జతపరచకుండా ఉంటున్నామా! అట్లాగే లాయర్ చదివిన వారు, డాక్టరు చదివిన వారు గవర్నమెంటు ఉద్యోగులుగా ఉండి బురఖా లేకుండా వెడితే వారిని కులం నుంచి బహిష్కరిస్తున్నామా? ఎన్నో ముస్లిం కంట్రీస్‌లో యీ ఐడింటిటీ అనేది ప్రపంచం అంతటా ఉంది. కనుక దీనిని మతానికి ముడిపెట్టడం మంచిది కాదు. మతానికి ఫోటోకు సంబంధం లేదు. కనుక యీ ఫోటో పద్ధతి సరియైనది కానడం సరియైనది కాదని మనవిచేస్తున్నాను.

Sri S. Ramachandra Reddy :— Point of order. You cannot proceed before giving me time. The Hon'ble Member is giving reply on behalf of the Government. He is not supposed to give. He is a learned Advocate Sir, a standard Lawyer. He is deviating from the procedure. He is not supposed to give answer. He is deviating inspite of full knowledge of law. Therefore, you correct him ; let him speak on the subject.

Dr. Vizarat Rasool Khan :—Inspite of full knowledge of law, that is a shameful act.

(శ్రీ వి. రాధూపాల్ చౌదరి :— అధ్యక్షా, యీ మున్సిపల్ డిమాండు పైన మాట్లాడేప్పుడు యెన్నో సందర్భాలలో డైరెక్ట్ ఎలక్షన్ ఉండాలని, ఐడింటిటీ కార్డ్ యిస్యూ చేయాలని డిమాండు చేయడం జరిగింది. చిట్టచివరకు ప్రభుత్వం దానికి ఒప్పుకున్నందుకు ఒక విధంగా సంతోషిస్తూ, యీ బిల్లులో ఉన్న లోపాలను ఎత్తి చూపవలసి ఉంది. ఈ నాడు మన రాష్ట్రంలో మున్సిపాలిటీస్ అక్కడ ఉద్యోగులకు యే విధంగా సెలరీస్ యివ్వలేని పరిస్థితిలో ఉన్నా యన్నది మనకు తెలిసిన విషయమే.

6-00 p.m.

I request through you that the Government should pay the salaries of municipal employees direct to them. మునిసిపాలిటీలకు పన్నుల ద్వారా వచ్చే డబ్బును అభివృద్ధి కార్యక్రమాలు చేసుకుంటే బాగుంటుంది. లేకపోతే అభివృద్ధి కార్యక్రమాలు కుంటుపడతాయి. మీగర్ ఎమౌంట్స్ యిస్తున్నటువంటి స్టేట్ గవర్నమెంటు డబ్బుతోను సెంట్రల్ గవర్నమెంటు యిస్తున్న ఎన్‌విరాన్‌మెంట్ స్కీము గురించి యిస్తున్నటువంటి డబ్బుతోను సరిగా జరగడం లేదనే విషయాన్ని మీ దృష్టికి తీసుకుని వస్తున్నాను అన్ని మునిసిపాలిటీలలో మెయిన్ ప్రాబ్లెము మంచినీటి సమస్య. దాని గురించి యుద్ధ ప్రాతిపదిక మీద చర్యలు తీసుకోవలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను. పబ్లిక్ హెల్త్ డిపార్టుమెంటును క్రియేట్ చేసి మునిసిపాలిటీ వ్యవహారాలలో చేర్చి యిబ్బంది చేస్తున్నారు. మునిసిపాలిటీలకు పబ్లిక్ హెల్త్ డిపార్టుమెంటుకు ఎక్కడా కోఆర్డినేషను ఉండడము లేదు. పబ్లిక్ హెల్త్ ఎక్కడికక్కడ గోపులు త్రవ్వి శానిటరీ ప్రాబ్లెమ్స్ క్రియేట్ చేస్తున్నది. పబ్లిక్ హెల్త్ డిపార్టుమెంటు చేసే వర్క్స్ మునిసిపాలిటీ ఇంజనీర్ల చేత చేయించితే మేలుగా ఉంటుంది. మునిసిపలు

ఇంజనీర్ల తోను పబ్లిక్ హెల్త్‌కు సంబంధించినటువంటి పనులు చేయించి వారిని ఉపయోగించుకోవాలని కోరుతున్నారు. Municipal Engineer is answerable to the council and not to Public Health Dept. ఆర్థిక వనర్లు లోపము ఉన్నది కాబట్టి ఇప్పుడు ప్రభుత్వము చెబుతున్న గ్రామాలలో కాళీ పథకాలకు యిస్తున్నమాదిరిగా, మునిసిపలు కార్పొరేషన్లకు మంచినీటి గురించి కూడా 50 పర్సంటు కంట్రిబ్యూట్ చేసి ప్రభుత్వము 50 పర్సంటు కంట్రిబ్యూట్ చేసి ఉంటే బాగుంటుంది. పట్టణాలలో మంచి నీటి సమస్య తీర్చుకోవాలంటే ఆర్థిక వనర్లు పరిష్కరించుకోవాలంటే కోట్ల రూపాయలలో క్రాంతి పథకాలు అమలు పరుస్తున్న తీరుగానే 50 పర్సంటు మునిసిపాలిటీలు కంట్రిబ్యూట్ చేసి ప్రభుత్వము 50 పర్సంటు కంట్రిబ్యూట్ చేస్తే బాగుంటుంది. ఇప్పుడైనా ఈ బిల్లుతో కంట్రిబ్యూట్ చేసే విధానానికి అనుమతించవలసిందిగా కోరుతున్నాను. ఇవ్వాడు ఉన్నటువంటి మునిసిపల్ కౌన్సిల్‌లో దాదాపు 25 టు 30 పర్సంటు ముస్లిము సోదరులు తెలంగాణా ఏరియాలోను, రాయలసీమలోను, ఆంధ్రలోను ఉన్నారు. 30 పర్సంటు వరకు ఉన్నటువంటి ఈ ముస్లిం పాప్యులేషను గురించి రిజర్వేషన్ క్రియేట్ చేస్తే బాగుంటుంది. డైరిసేజి సిస్టము గురించి మునిసిపాలిటీలలో చాలా యిబ్బందులు ఉన్నాయి. డైరిసేజి సిస్టము గురించి సర్వే చేయడానికి డైరిసేజి ఫీజు పే చేయాలి. చాలా పట్టణాలలో అట్లాంటి ఫీజు పే చేయలేని స్థితిలో మునిసిపాలిటీలు ఉన్నాయి. కాబట్టి ప్రభుత్వమే అట్లాంటి ఫీజ్ పే చేసి డైరిసేజి సిస్టము గురించి సర్వే చేయించాలని కోరుతున్నాను. ఆంధ్రప్రదేశ్‌లో 30 శాతము వరకు మునిసిపాలిటీలు డైరిసేజి సౌకర్యములు లేవు. ప్రభుత్వము దీని విషయములో శ్రద్ధ తీసుకోవాలని కోరుతున్నాను. కార్పొరేషన్ల విషయములో ప్రభుత్వము హైదరాబాదు కార్పొరేషనును సూపర్ సీడ్ చేయనని కేటగారికల్‌గా చెప్పవలసిన అవసరం ఉంది. యిప్పుడు ప్రభుత్వము చేస్తున్నటువంటి మార్పులు చూస్తూంటే ఈ ప్రకటన చేసినమని కోరుతున్నాను. ప్రభుత్వానికి ఎక్కడ సూపర్ సీడ్ చేద్దామనే ఆలోచన వస్తుందో అని అనుమానం ఉండి నేను ఈ విజ్ఞప్తి ప్రభుత్వానికి చేస్తున్నాను, రాష్ట్రములో ఉన్నటువంటి ఆర్థిక పరిస్థితులు మరుగు పరచాలని డైరక్టుగా ప్రభుత్వమే మునిసిపాలిటీలలో పని చేసే ఉద్యోగస్తులకు జీతాలు పే చేస్తే తప్ప లాభం లేదు అని మనవి చేస్తున్నాను.

శ్రీ యు. రామచంద్రరాజు (విజయవాడ–పడమర) :—అధ్యక్షా, ఇప్పుడు ఉన్నటువంటి చట్టాలలో ఉన్నటువంటి లోపాలు తొలగించి స్థానిక సంస్థలలో మునిసిపాలిటీలే కావచ్చు, మునిసిపల్ కార్పొరేషన్లే కావచ్చు; అందులో ఉన్న షెడ్యూల్ సమస్యలు పరిష్కరించడములో గాని కొన్నిలర్ను ఎదుర్కొంటున్న సమస్యల నివారణ చేయడం కోసము అవసరమైనటువంటి సవరణలు ఈ వేళ ప్రవేశపెట్టిన బిల్లులో ఎక్కడైనా ఉన్నాయా అంటే అట్లాంటి సవరణలు ఈ బిల్లులో ఎక్కడా కనపడలేదు. కార్పొరేషను చట్టము చేసినప్పుడు హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్టణం కార్పొరేషన్లు తీర్చాటు చేసినప్పుడు బిల్లులో

చాప్టరు-5 ఒకటి పెట్టారు. దాని ప్రకారముగా అంటే ఏదైనా 100 గజాలో, 200 గజాలో పబ్లిక్ అవసరాలకు రోడ్డు ఫార్మేషను గురించి ఎక్వీజిషను చేసే క్లాజు ఒకటి పెట్టారు. కార్పొరేషనే పొసిడింగుచే నిర్ణయం తీసుకోవచ్చు. అది హైదరాబాదు కార్పొరేషనుకే వర్తింప చేస్తున్నారు. కాని విజయవాడ, విశాఖపట్టణం మునిసిపాలిటీలకు చాప్టరు 5 వర్తింప చేయడం లేదు. ఈ చాప్టరు వర్తింప చేయని కారణముగా విజయవాడ, విశాఖపట్టణం మునిసిపల్ కార్పొరేషన్లు అనేక యిబ్బందులు ఎదుర్కొంటున్నది. ఈ చాప్టరును వర్తింప చేయాలని మెమోరాండములు యివ్వడం ప్రశ్నల రూపములో ప్రశ్నించడం ఈ సభలో జరిగితే పురపాలక శాఖామాత్యులు ఈ సభలో ఆ సవరణము తీసుకుని రాబోతున్నామని చెప్పారు. ఈ సవరణ తీసుకుని వచ్చి ఆ చాప్టరు వర్తింప చేసే సూచనలు ఏమీ ఈ బిల్లులో కనపడడం లేదు. బిల్లు ఉద్దేశ్యాలలో ముఖ్యంగా అభివృద్ధి కార్యక్రమాలు సంబంధించినంత వరకు అధ్యక్షుల స్థానము పటిష్టవంతము చేయడానికి అవిశ్వాస తీర్మానము ఎదుర్కోవడానికి పరోక్ష ఎన్నికలు పద్ధతి పెట్టామని చెప్పారు. స్థిరత్వము, అస్థిరత్వము ఏదైవప్పటికి మునిసిపాలిటీలు ప్రస్తుతం ఆర్థిక సమస్యలు ఎదుర్కొంటున్నవి. మునిసిపల్ కార్పొరేషన్లలో అనేక సభలు. మునిసిపాలిటీలలో అనేక సభలు జరిపి అనేక విషయాలు ప్రభుత్వ దృష్టికి, ముఖ్యమంత్రి గారి దృష్టికి, పురపాలక శాఖామాత్యుల దృష్టికి తీసుకుని వచ్చి పాసు చేసిన రిజల్యూషన్లు యివ్వడం జరిగింది. ఆ ఆర్థిక వనర్లు సమకూర్చడానికి సంబంధించిన అంశాలలో ఏ ఒక్క అంశమైనా వీటిలో చూస్తే మచ్చుకైనా కనపడవు. కార్పొరేషను చట్టాన్ని మునిసిపల్ చట్టాన్ని ప్రజాస్వామికంగా పని చేసే దానికి ఏదైనా సవరణలు వస్తాయా, మార్పులు వస్తాయా అని ఎదురుచూసి ఆశించిన వారికి ఏమీ కనపడలేదు. కాని ఈ చట్టములో చేసిన సవరణలు చూస్తే చాలా బాధ కలుగుతోంది. ఎందుకంటే పురపాలక శాఖా మాత్యులను అపహాస్యం చేస్తున్నటువంటి అంశాలు ఈ చట్టములో పొందుపరచబడ్డాయని మనవిచేస్తున్నాను. కార్పొరేషన్లు, మునిసిపాలిటీలు భాటి పరిధిలో వాటి ఆదాయాన్ని పెంచుకోవడానికి వనర్లు పెంచుకోవడానికి వీలుగా కావలసిన అంశాలు ఈ చట్టములో పొందుపరచాలి. కమర్షియల్ టాక్సెస్, మోటారు వెహికల్ టాక్సెస్ మొదలైన టాక్సెస్ నుంచి యింకా ఎక్కువ టాక్సెస్ సంపాదించడానికి రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల సంస్థల మీద పన్నులు విధించే అవకాశాన్ని కలుగచేసుకుని ఆర్థిక వనర్లు పెంచుకోవడానికి ఆర్థించేందుకు ప్రయత్నించినట్లుగా మాత్రము ఈ చట్టములో ఎక్కడా కన్పించదు. అలాగే కమిషనర్‌కు 50 వేల నుండి 2 లక్షల రూపాయల వరకు కాంపౌన్ చేసే అధికారము యిచ్చారు. వాస్తవములో కాస్టాఫ్ లివింగ్ పెరిగినందువల్ల, ఎస్టిమేట్స్‌కు అక్కడ ఇంజనీర్సు, ఎస్.ఇ లు, ఆ తరువాత ప్రభుత్వము యొక్క ఆమోదం-వీటన్నిటి ఆమోదాలు వచ్చేసరికి ఎస్టిమేట్స్ తారుమారవుతున్నాయి 50 లక్షల వరకు కార్పొరేషన్‌కు లిమిట్ పెట్టాలి, దానికి ఈ బిల్లులో స్థానం కల్పించాలి. ఇక్కడ కార్పొరేషన్‌తో గా

6-10 p.m.

లేక స్టాండింగ్ కమిటీతో గాని నిమిత్తం లేకుండా తాత్కాలికంగా కార్పొరేషన్ గతములో 50 వేలు ఖర్చు చేసే అవకాశం వున్నదానిని 2 లక్షల వరకు పెంచుతూ చేశారు. దానికి, తరువాత స్టాండింగ్ కమిటి వారికి, కార్పొరేషన్ వారికి 15 రోజులలో కంటిమెట్ చేయాలని అన్నారుతప్ప, ఎన్నుకోబడిన మేయర్‌కు, చైర్మన్‌కు ఏమైనా అధికారాలు ఇచ్చిందా అంటే లేదు. క్లిష్టమైన పరిస్థితులలో కనీసం 10 వేల రూపాయల ఖర్చును మేయరు కాంక్షన్ చేసే అవకాశం కల్పించాలని కోరుతూవుంటే, దానికి ఇక్కడ స్థానం కల్పించలేదు. మేయరు యొక్క స్థానాన్ని ఇక్కడ ప్రతిష్టమైన పేరుతో, ఇవ్వడం పెట్టిన ఒక ముఖ్యమైన అంశము ఏమంటే 679 (ఎ) టు (డి) విభాగము. ఇది చూస్తే ఎలా వుందంటే, చట్టములో వున్న అధికారాలను పెంచాలని, ప్రజాస్వామ్యయుతంగా పని చేయటానికి అవకాశము ఇవ్వాలని వుంది. కాని ఆ అధికారాలను ప్రజలచేత ఎన్నుకోబడిన మేయరుకు గాని, చైర్మన్‌కు గాని కల్పించకపోగా వున్నటువంటి అధికారాలను పరిష్కరము చేస్తున్నామనే పేరుతో ఏదో చెబుతున్నారు. అది ఎట్లుందంటే "తన పనికి అడ్డువచ్చిన, ఏ ప్రాణినైనా తెగటార్చవలయు, తథ్యంబిది సుమీ" అన్నట్లుగా వుంది.

మొల్ల తన రామాయణంలో కరాకుడు అనబడేవానిచేత ఈ మాటలు చెప్పిస్తుంది. అలాగే ఈవాళ ప్రవేశపెట్టిన 679 (ఎ) టు (డి) ప్రొవిజన్స్ "ఆ కరాకుడు" చెప్పిన వారసత్వపు మాటలవలె వున్నాయి తప్ప, ప్రజాస్వామికంగా లేదు. ఇక్కడ మేయర్‌ను, డిప్యూటి మేయరును తొలగించడానికి ఆవిధేయత చూపారని, తమ వదపని దుర్వినియోగము చేశారని ప్రభుత్వము భావించినట్లయితే, ఒక మాట చెప్పాలంటే, ప్రభుత్వ అభిప్రాయాలకు ఏదేని భిన్నంగా వుంటే, ఉదాహరణకు ఒక రోడ్డు ఫారమ్ చేయాలని చైర్మన్ తీర్మాణము చేస్తే, అది ప్రభుత్వము యొక్క అభిప్రాయానికి భిన్నంగా వుంటే, దానిని రద్దుచేసే అధికారాన్ని ప్రభుత్వము తన చేతుల్లో పెట్టుకొంది. పైగా దాన్ని అవిధేయతగా భావించి, కార్పొరేషన్ను కూడా రద్దు చేసే అధికారాన్ని పెట్టుకోవడం జరుగుతున్నది. ఇంతకు ముందు చెప్పినట్లుగా ఇది "కరాళ వారసత్వము". ఇలాంటి పరిస్థితులలో మేయర్ లేదా చైర్మన్ స్థానాలను ఏ విధంగా ముందుకు తీసుకొని పోతారో తెలియకుండా వుంది, అందువల్ల ఈ 679 (ఎ) టు (డి) అంశాలను పూర్తిగా తొలగించాలని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ వడ్డి రంగారావు (బందరు) :- అధ్యక్షా, ఈ ప్రభుత్వము రాబోయే సమస్యలను ఎదుర్కొనడానికి, జరగబోయే ఎన్నికలలో అధికార దుర్వినియోగం జరుగకుండా, వుండడం కోసమే మేయర్‌కు, చైర్మన్‌కు డైరెక్టు ఎలెక్షన్ పెట్టడం జరిగింది. అందుకు నేను ప్రత్యేకంగా మంత్రి గారిని, ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. ఇదివరకటి కాంగ్రెసు ప్రభుత్వాలు కూడా ఈ మునిసిపల్ బిల్లు వచ్చినపుడు, మొత్తము డైరెక్టు ఎలెక్షన్ పెట్టమని అడిగినపుడు, అప్పటి

ప్రభుత్వము కొంత భాగానికి అంటే 25 వేల జనాభా కలిగిన మునిసిపాలిటీలకు మాత్రమే డైరెక్టు ఎలెక్షన్ పెట్టి, మిగిలిన వాటికి పెట్టడానికి సాహసించలేక పోయాము. కాలక్రమేనా మార్పులు రచ్చే సంఘటనలను గమనించాలి. ఎప్పుడయినా గాని బిల్లులో లోపాలు గాని, కొరతలు గాని వుంటే తరువాత ఆ మార్పులు కూడా వస్తాయి. గత చరిత్ర చూచినపుడు, కావలసిన మార్పులు ప్రతి బిల్లులో ప్రతి అసెంబ్లీలో మనం చేస్తూవు డడం చూస్తున్నాము. ఇపుడు చేసిన ఈ మార్పులు ప్రోగ్రెసివ్‌గా జనాభాకు, ఉపయోగకరంగా, అవినీతికి తావు లేకుండా వున్నాయి. ఎన్నిక ఇండయిరెక్టుగా ఒక చైర్మన్‌ని ఎన్నుకోవలెనని అనుకొన్నప్పుడు ఇదివరలో చాలా సందర్భాలలో అవినీతికి లోబడి అనేక విధాలుగా ఎలెక్షన్స్ నడుపబడ్డాయి. దానియొక్క ప్రతిఫలమనకందరకు తెలుసు. దానిని దృష్టిలో వుంచుకుంటే, ఈ డైరెక్టు ఎలెక్షన్ విధానము కొనియాడతగింది. ఇందుకు ప్రభుత్వము యొక్క ధైర్యసాహసాలకు మెచ్చుకోవలెనని కోరుతున్నారు. ఈ సందర్భంగా కొన్ని సలహాలు చేయవలసి వుంది. ఆంధ్రప్రదేశ్‌లో మునిసిపాలిటీలు మురికి కూపాల్లాగా వున్నాయి. దీన్ని సవరించడానికి ఈ బిల్లులో తగిన అవకాశాలు కల్పించామా అంటే లేదని చెప్పడానికి ఏ మాత్రం జంకటంలేదు. ఏ విధంగా మనము ముందుకు పోవున్నామో, ఆ విధంగానే ఎన్నో మార్పులు, చెర్పులు చేసుకోవలసిన ఆవశ్యకత మనమీదుంది. రాజమండ్రి, మచిలీపట్టణం, ఏలూరు అక్కడ ఒక్కొక్క మునిసిపాలిటీ మాస్తూ పోతే ఏవిధంగా మురికి కూపాల్లాగా వున్నాయో, డ్రెయినేజీలు ఏ విధంగా లోపభూయిష్టంగా వున్నాయో, వాటిని పరిచేయటానికి కావలసిన పనులు ఈ మునిసిపాలిటీలు కలిసికట్టుగా సంపాదించుకొనే విధానాన్ని మనం ఏమాత్రం కోలేకపోయాము. కనుక దీనిని అధిగమించడానికి ఈ విధంగా మార్పు, తీసుకొని రావలసిన అవసరం వుందని మనవి చేస్తున్నాను. అది ఏమిటీద్వారా గాని, మరే విధంగానైనా, ప్రభుత్వం ఆలోచనచేసి, మునిసిపాలిటీల యొక్క ఆర్థిక వనరులు ఎక్కువ చేయటానికి సరియైన పంథాను ఆలోచించాలని ప్రభుత్వానికి ఒక సలహాగా గుర్తు చేస్తున్నాను.

కమీషనర్‌కు 2 లక్షల రూపాయల వరకు మంజూరు చేయటానికి అధికారమిచ్చారు. ప్రాజెక్టులకు సంబంధించినంత వరకు ఇదివరకు 5 లక్షల వరకు శాంక్షన్ చేయటకు కార్పొరేషన్‌కు పవర్ వుండగా ఇపుడు దానిని 10 లక్షల వరకు చేశారు ఇక్కడ చిన్న సూచన ఏమంటే, మీరు 2 లక్షలు కాదు దాన్ని 5 లక్షలు చేయండి. కాని ఒక హైపవర్ కమిటీని ఏర్పాటు చేయాలి. కమీషనర్, చైర్మన్, ఇంజనీరు ఈ ముగ్గురు కలిసినటువంటి ఒక కమిటీని ఏర్పాటు చేస్తే, ఆ కమిటీ నిర్ణయాలు తీసుకుంటుంది. వ్యక్తిగతంగా మీరు కమీషనర్‌కు యిచ్చినా, చైర్మన్‌కు యిచ్చినా ఇప్పుడది కొంత అక్రమం జరగడానికి వీలుంది. ప్రభుత్వ కాలాన్ని బట్టి అప్పుడు చేసిన తీర్మానంవల్ల మనము యిబ్బంది అవుతుంది కాబట్టి ముందుగా చేస్తున్నాము. ఒక హైపవర్ కమిటీని నేను చెప్పిన ముగ్గురితో ఏర్పాటు చేయవచ్చునని

ప్రభుత్వము అప్రూవల్ లేకుండా ఏమిటిదో తీర్మానము చేసి ట్టు చేసినట్టయితే బాగుంటుంది. కార్పొరేషన్‌లో 10 లక్షలు, 5 లక్షలు చాలవు. ఒకరోడ్డు వెడల్పు చేయాలంటే కోట్లు ఖర్చు అవుతున్నది. ఈ లక్షలు ఏవిధంగానూ ఉపయోగం వుండదు. ప్రజలు ఎన్నుకునే ప్రజాప్రతినిధుల మీద విశ్వాసాన్ని వుంచాలి నేను చెప్పిన పైపవర్ కమిటీని ఏర్పాటుచేసి, వారు చేసే నిర్ణయాలను అమలు పరచేటట్లు చేయాలి. మనలను మనం నమ్మాలి తరువాత అక్రమం జరిగితే దానిమీద విచారణ చేయవచ్చు, గద్దు కూడా చేయవచ్చు. ఈ విధంగా మార్చుకు పోవాలని కోరుతున్నాను. ఇది పోతే ఇక్కడ ఒక నవ్వులాట విషయం ఉంది. ఆది మార్చుకోవాలని అనుకుంటున్నాను ఎం.ఎల్.ఏ. గాని, ఎం.పి గాని మేయర్‌గా గాని, చైర్మన్‌గా గాని ఎలక్టు అయితే ఏదో ఒక దానిని వదలుకోడానికి ఆరు నెలలు టైము ఇచ్చారు. అది పొరపాటు అనుకుంటాను. ఆరు నెలలు అవసరం లేదు. అది మంచిది కాదు. 15 రోజులు టైము ఉంటే చాలు. అంత కన్న ఎక్కువ ఉండడం ఎవరికీ మంచిది కాదు, సిద్ధాంత రీత్యా కూడా మంచిది కాదు. తరువాత మేయరుగాను, కౌన్సిలర్‌గాను, చైర్మన్ గాను కౌన్సిలర్ గాను రెండిటికి నిలబడ కూడదు అని పెట్టారు. అట్లా అవసరం లేదు అతనికి వున్న ఫండమెంటల్ హక్కును మనం తీసివేయనక్కరలేదు. ఎం ఎల్ ఏ.లకు ఎం.పి.లకు ఆ సదుపాయం ఉన్నది. ఇక్కడ అది తీసివేయనవసరం లేదు. దానిని ఉంచడంవల్ల వచ్చే ప్రమాదం గాని నష్టంగాని మున్సిపాలిటీకి గాని కార్పొరేషన్‌కి గాని ఏమీ లేదు. ఇకపోతే గుర్తింపు కార్డులు ఇవ్వడం అనేది చాల పవిత్రమైనది అది నిజంగా మీ సిన్సియారిటీని రుజువు చేస్తున్నది. ఇప్పటికి రకు మనం చూస్తూనే ఉన్నాము. ఏ ఎలక్షనులో అయినా కూడా ఎవరో మనుషులు హంగు బలం ఉంటే వారు పోయి బోగస్ ఓటులను ఓటు చేయనీయకుండా అనేక మందిని ఓటు చేయనీయకుండా వారి ఓట్లను ఇతరులు వేసేయడం జరుగుతున్నది. దానివల్ల అందరికి గుర్తింపు కార్డులు ఉండి ఎవరిఓటు వారు వేసుకునే రోజు కొరకు ఎదురు చూసిన వారిలో నేను ఒకడిని. అటువంటి అవకాశాన్ని నీతిని నిజాయతీని ఈ బిల్లులో తీసుకువచ్చారు. దానికి నేరు వారికి ధన్యవాదాలు అందజేస్తున్నాను. కాబట్టి అది చాలా పవిత్రమైనది. ఒకరి ఓటు ఒకరు వేయడం అనే అపవిత్రత తగ్గుతుంది. కాబట్టి గుర్తింపు కార్డులు ఇవ్వడం పెట్టి నందుకు నేను అభినందిస్తున్నాను. 6-20 p.m.

శ్రీ జె. సి. దివాకరరెడ్డి (తాడిపత్రి) :—అధ్యక్షా, పరాయి దేశీయులైన బ్రిటిష్ వారు ఆనాడు వారు ఈ దేశంలో ప్రజాస్వామ్యాన్ని గుర్తించి ప్రజాస్వామ్యం వర్ధిల్లాలి ప్రజాస్వామ్యం కావాలి అన్న అభిప్రాయంతో ఆనాడు ఈ మున్సిపాలిటీలను వారి ప్రభుత్వం చేస్తే మరి ఈనాడు తెలుగుదేశం వారు ఆ ప్రజాస్వామ్యానికి తెబ్బ వాటిల్లే ఈ చట్టను తీసుకువచ్చారు. దీనిని ఉపసంహరించుకోవాలని మనవిచేస్తున్నాను. ఎందుకంటే అధ్యక్షా, క్లియర్ గా ఈ 879 ఎ. నుండి డి. వరకు ఉన్న ఈ సెక్షన్ వారు అధికార వికేంద్రీకరణానికి అలాగే వికేంద్రీకర

చానికి అలవాలమైటువంటి ఈ మున్సిపాలిటీలను నాశనము చేయడానికి ఇది పెట్టారేమో అని అనిపిస్తున్నది. ఏకేంద్రీకరణకు బదులు ఇక్కడ అధికార కేంద్రీకరణ జరుగుతోంది. ఎందుకంటే దీంట్లో ఒకే ఒక తీర్మానం ప్రభుత్వానికి ఇష్టము లేకుండా పోతే ఒకే ఒక పెన్‌స్ట్రోక్‌తో దానిని రద్దు చేయడానికి అవకాశం ఉంది. తెలుగుదేశం అధికారానికి వచ్చిన తరువాత కాంగ్రెస్ వారు ఎక్కువ ఉన్న మునిసిపాలిటీలను వారు రద్దు చేశారు. ఎలాగ చేశారంటే ఒకే ఒక ఉదాహరణ ఉన్నది తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ ఫోన్ యూజ్ చేశాడని నీటి కుళాయిల ప్రయారిటీ విషయంలో ప్రయారిటీ కాకుండా ఇచ్చారని చెప్పి ప్రభుత్వం రద్దుకి నోటీసు ఇస్తే ఆయన కోర్టుకి వెడితే కోర్టువారు ఏమీ తప్పు జరగలేదు అదే అభ్యర్థుని కంటిన్యూ చేయమని అనడం జరిగింది. అలాగే ఈ హైదరాబాద్ మునిసిపాలిటీలో మజ్లిస్ ఉన్నారని వారిని పదిలించుకోవాలని దానిని రద్దు చేసే ఉద్దేశంతో ఇది పెట్టారేమో ఏ పరిస్థితులలోను హైదరాబాదు మున్సిపాలిటీని రద్దు చేయము దాని పీరియడ్‌ని కంటిన్యూ చేస్తాము అని శేషగారికల్‌గా ఇప్పుడు చెప్పాలని మనవి చేస్తున్నాను. గుర్తింపు కార్డు సిస్టమ్ పెట్టారు. అది బాగానే ఉంది. కాని ఆ కార్డులకు ఫోటోలకు అయ్యే ఖర్చు ఎవరు ఎరిస్తారు? ఓటర్లు భరించాలి అంటే వీరు వారు ఉంటారు వారు 4, 5 రూపాయల ఖర్చు పెట్టుకోవాలి అంటే ఇబ్బంది అవుతుంది. మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు భరించాలి అంటే ఇప్పటికే ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న వీటికి ఈ 5, 6 లక్షల రూపాయలు ఖర్చు పెట్టగలిగిన శక్తి ఉందా? అది లేనప్పుడు ప్రభుత్వం వారు ఏదైనా గ్రాంటు ఇస్తారా? అట్లా గ్రాంటు ఇస్తే ఆభ్యంతరం లేదు. అటాగే మైనారిటీలలో ఉన్న ముస్లిమ్ స్త్రీలు ఫోటోలు తీసుకోడానికి ఇష్టపడరు. ఇప్పుడే జానిగారు చెప్పారు. ట్రాన్సుపోర్టు విషయంలోనే ముస్లిమ్ స్త్రీలు ఫోటోలు లేకుండా పెడుతున్నారని. మరి ఫోటో లేకపోతే వారికి ఓటు ఇవ్వరా? ఇవ్వనట్లయితే వారి ఓటు హక్కును రాజ్యాంగానికి విరుద్ధంగా రద్దు చేస్తున్నాగు. ఈ వేళ నాటికి 69, 70 మంది ముస్లిములు ఈ తెలుగుదేశం పార్టీకి వ్యతిరేకంగా ఉన్నారని అందరికి తెలిసినదే. కాబట్టి వారికి ఉన్న ఓటు హక్కును రద్దు చేయాలనే ఉద్దేశంతోనే ఇది పెట్టారని అనుకోవలసి వస్తున్నది. అలా కాకపోతే ముస్లిమ్ స్త్రీలకు అక్కడ ఉన్నవారు ఎవరైనా డెంటిఫై చేస్తే వారికి ఓటు ఇచ్చే హక్కు కలగజేయండి. ఈ ప్రభుత్వము దళిత వర్గాలకు, మైనారిటీలకు బి.సి.లకు మేము చాలా ఇచ్చాము చాలా సహాయం చేస్తున్నాము అని అంటున్నారు. వారిపై మాకు చాలా అభిమానం ఉంది అని చెప్పి మిగతా అన్నిటిలోను బి.సి.లకు 44 శాతం రిజర్వేషన్లు పెట్టి ఇక్కడకు వచ్చేసరికి వారికి 20 పెర్సంటు పెట్టారు. అంతేకాకుండా మైనారిటీలకు రిజర్వేషను పెట్టలేదు. వారికి రిజర్వేషనులు పెట్టకుండా చేయవలసిన అవసరం అగత్యం ఎందుకు పగ్గడి ది? ప్రభుత్వం ఈ పక్షని అడ్డము పెట్టుకుని తప్పకుండా హైదరాబాదు

కార్పొరేషనును రద్దు చేస్తారు. అదే ఉద్దేశంతో రద్దు చేసిన వెనువెంటనే ఎలక్షన్సు పెట్టకూడదు రెండు సంవత్సరాలు గాప్ ఉండాలి అని పెట్టారు. వెంటనే ఎలక్షన్సు పెట్టవచ్చు కదా? రెండు సంవత్సరాలు గాప్ ఎందుకు? 6-30 p.m.
గతసారి ఎసెంబ్లీ ఎలక్షన్స్ మన చీఫ్ మినిష్టరుగారు ఒక నెల గడువులోనే జరిపారు. అట్లాగే హైదరాబాదు మునిసిపల్ ఎలక్షన్స్ కూడా జరిపారు. అదే విధంగా యీ మునిసిపాలిటీలకు ఎలక్షన్స్ ముఖ్యమంత్రిగారు వెంటనే జరపవచ్చును. కాని ఎలక్షన్సును వాయిదా వేస్తున్నారు. కనీసం మూడు నెలలలో అయినా యీ ఎలక్షన్సు మునిసిపాలిటీలకు జరిపించాలని కోరుతున్నాను ఇపుడు మునిసిపాలిటీలలో చైర్మెన్‌కు డైరెక్టు ఎలక్షను పెట్టారు. అట్లాగే కార్పొరేషన్‌లో మేయర్‌కు కూడా డైరెక్టు ఎలక్షను పెట్టారు. అందుకు మాలో భిన్నాభిప్రాయము లేదు. కాని చైర్మెన్‌కు, మేయర్‌కు కౌన్సిల్ మెజారిటీ సభ్యులు లేనపుడు వారి పరిస్థితి ఏమిటి? నామమాత్రంగా ఆయన ఒక్కడూ ఉండి ఏమి చేయగలడు? ఇటువంటి లూప్‌హోల్స్ యీ బిల్లులో ఉన్నాయి కాబట్టి వాటిని సరిదిద్దాలి. అట్లా సరిదిద్దకుండా అర్జంటుగా యీ బిల్లును పాస్ చేయనక్కరలేదు. వీటిని పరిశీలించి యీ బిల్లును తీసుకోవాలని మునిసిపల్ శాఖామంత్రిగారిని కోరుతూ సెలవు తీసుకంటున్నాను.

శ్రీమతి ఎం. ఇందిర (షాద్‌నగర్) :—అధ్యక్షా, మునిసిపల్ శాఖామాత్యులు ఏ.పి. మునిసిపాలిటీస్ యాక్టు 1965 మరియు హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషన్ యాక్టు, 1955 కు సవరణ తెస్తూ ప్రవేశపెట్టిన బిల్లును నేను సమర్థిస్తున్నాను. ఎందుకంటే మొట్టమొదటిగా యీ ఓటర్ల అయిడెంటిఫికేషన్ కార్డులు ప్రవేశపెట్టి యీ మునిసిపల్ కార్పొరేషన్, మునిసిపాలిటీల ఎలక్షన్సును ప్రజాస్వామ్య పద్ధతిలో నడిపించడానికి వీలుకల్పించారు. అట్లా కాని పక్షంలో విద్యావంతులైన వారు తమ ఓటు హక్కు వినియోగించుకోలేకపోయేవారు. ఈనాడు యీ అయిడెంటిఫికేషన్ సిస్టమ్ పెట్టడంవల్ల విద్యావంతులైనవారు చెండరువోటు వేయవలసిన పరిస్థితిరాదు. ఈ హైదరాబాదు కార్పొరేషన్ ఎలక్షన్స్‌లో ఏ విధంగా అవకతవకలు జరిగాయో ఓటర్లు ఎన్ని యిబ్బందులకు గురి అయినారో మనందరమూ కళ్ళారా చూశాము. ఈనాడు ఎలక్షన్స్ శాంతియుతంగా లా అండ్ ఆర్డరు కంటోర్సిలు చేయడంలో ఓటర్లకు యిచ్చే అయిడెంటిటీ కార్డుల వల్ల ఉపయోగం ఉంటుంది. తరువాత మహిళలకు రిజర్వేషన్స్ పెట్టారు. ఈనాడు మొత్తం జనాభాలో 52 శాతం మహిళలే ఉన్నారు కాబట్టి నేను ప్రభుత్వమును కోరేది ఏమిటంటే హైదరాబాదు, విశాఖపట్నం, విజయవాడ కార్పొరేషన్స్ మేయర్స్‌లో ఒకటి మహిళకు రిజర్వు చేయాలని కోరుతున్నాను. ఇప్పుడు మన రాష్ట్రంలో విద్యావంతులైన మహిళలు చాలామంది ఉన్నారు. వారికి యీ మేయర్, మునిసిపల్ చైర్మెన్ పదవులలో కొన్నింటిని కేటాయించాలని మునిసిపల్ శాఖామంత్రి

గారిని కోరుతున్నాను. అప్పుడు బాగా చదువుకున్న యువకులు సమర్థవంతముగా రాజకీయాలను కూడా నిర్వర్తించే విధంగా ఉంటారని మనవిచేస్తున్నాను. ఇది వరకూ రిజర్వేషన్స్ ఉన్నా రాజకీయంగా తీసుకొని మునిసిపాలిటీలలో అభివృద్ధి కార్యక్రమాలు కూడా చేసే విధంగా చేసేవారు. ఈనాడు ఆ విధానాన్ని తొలగించి ఒక వార్డులో జనరల్ సీటు, రిజర్వేషన్ సీటు ఉండే విధానాన్ని తొలగించి రాజకీయంగా పలుకుబడి గలవారికి అవకాశం కలుగకుండా ప్రజాస్వామ్య పద్ధతిలో యీ ఎలక్షన్స్ కండక్టు చేయడానికి సీలుగా యీ బిల్లులో అవకాశం కలిగించి నందుకు మంత్రిగారిని అభినందిస్తున్నాను. తరువాత యీ బిల్లులో 28 బి.లో ఒక నిబంధన పెట్టారు దాని ప్రకారంగా ఒకే వ్యక్తి కౌన్సిలర్ గానూ, చైర్మెన్ గానూ కూడా మునిసిపాలిటీలలో ఎలక్షన్స్‌లో నిలబడడానికి అవకాశం కలిగించారు. ఎలక్షన్స్‌లో రెండు సీట్లలో ఒకే వ్యక్తి ఎన్నికయినపుడు, మరల మరొక సీటుకు ప్రభుత్వం ఎలక్షన్స్ పెట్టవలసివస్తుంది. అపుడు ప్రభుత్వానికి వ్యయము, భారము కూడా వుంటుందని మంత్రిగారికి మనవిచేస్తున్నాను. తరువాత ముఖ్యంగా మహబూబ్‌నగర్ జిల్లాలో గద్వాల్, నారాయణపేట, మహబూబ్‌నగర్ యీ మూడు మునిసిపాలిటీలలో వర్కుచేసే లేబర్‌కు ఇళ్ళ నిర్మాణం జరగలేదు. మునిసిపాలిటీలలో వైద్యముకాని, విద్యకాని ఏ విధమైన సదుపాయాలు యీ లేబర్‌కు లేవు. అందువల్ల మా జిల్లాలో లేబర్ చాలా విధాలుగా బాధలకు గురి అవుతూ జీవనాన్ని గడుపుతున్నారు. కాబట్టి మా జిల్లా మునిసిపాలిటీలలో యీ గృహనిర్మాణము లేబర్ కొరకు చేపట్టవల సిందిగా మునిసిపల్ శాఖామంత్రి గారిని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ సి.హెచ్. జయరాం బాబు :—అధ్యక్షా, ఈ రోజు మునిసిపల్ శాఖా మాత్యులు మునిసిపాలిటీ యాక్టుకు సవరణతో బిల్లును ప్రవేశపెట్టారు. ఈ బిల్లులో కొంత మంచి, కొంత చెడు వుంది. రాష్ట్ర ప్రభుత్వం యీ బిల్లు ద్వారా స్థానిక సంస్థలను తన గుప్పెట్లోకి గుత్తాధిపత్యముగా తీసుకొనే విధంగానూ, మునిసిపల్ చైర్మెన్‌ను బ్లాక్‌మెయిల్ చేసే విధంగానూ వుంది. ఇప్పుడు ఓటర్లకు యిచ్చే గుర్తింపు కార్డుల విషయం చూసుకుంటే అది మంచి విషయం. మునిసిపల్ చైర్మెన్‌కు ప్రత్యక్ష ఎన్నికలు జరిపినపుడు ప్రభుత్వం యిదివరకు చేసిన విధంగా కొన్ని మునిసిపల్ చైర్మెన్స్‌ను తీసివేయడం జరగదు. ఈ విషయంలో నేను ఆక్షేపిస్తున్నాను. ఇక మునిసిపాలిటీల ఆర్థిక పరిస్థితి విషయంలో యీ మునిసిపాలిటీలు కేవలం ఎన్.ఎం.ఆర్.లకు కూడా జీతాలు యివ్వలేని పరిస్థితిలో ఉన్నాయి. కాంట్రాక్టర్సుకు వారు చేసిన పనులకు బిల్స్ పే చేయలేక పోతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం మాత్రం యీ మునిసిపాలిటీలలో వచ్చే వెహికిల్స్ టాక్సు, 4 శాతం పెంచారు. అట్లాగే ఎంటర్‌టైన్‌మెంటు టాక్సులో కూడా ఎక్కువ భాగం ప్రభుత్వం తీసుకుంటున్నది, అందువల్ల ఈ మునిసిపాలిటీల ఆదాయాన్ని పెంచి వారి కాళ్ళమీద వారు నిలబడేట్లు యీ ప్రభుత్వం చూడాలి. యాక్షన్ ప్లాను ద్వారా వచ్చే డబ్బును తొందరగా క్లియరెన్సు యిచ్చినట్లయితే

మునిసిపాలిటీలకు చాలా లాభం వుంటుంది. ఈ బిల్లులో మునిసిపాలిటీలలో, కార్పొరేషన్స్‌లో స్థాయీ సంఘాలను రద్దుచేయడానికి బిల్లుగా యీ ప్రభుత్వం కొన్ని క్లాజులు పెట్టుకొంది. అందువల్ల కేవలం ఒక పార్టీవారు మునిసిపల్ కౌన్సిల్ నడిచే తీరుపై పిటిషన్ పెడితే చైర్‌మెన్‌ను తీసివేసే పరిస్థితులు యీ బిల్లు ద్వారా ఏర్పాటు చేసుకొన్నారు ఇపుడు హైదరాబాదు మేయర్ ప్రతిపక్షానికి చెందినవారు. ఈ చట్టము చేసిన తరువాత హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషన్ బడికి ముప్పు వచ్చేట్లు కనపడుతున్నది. అందువల్ల మొత్తం దీనికి సంబంధించిన రి క్లాజులు యీ బిల్లులో పెట్టినవి తొలగించాలని మంత్రిగారిని కోరుతున్నాను. అంతేకాకుండా సింగిల్ వార్డు సిస్టమ్‌ను కూడా యీ బిల్లు ద్వారా తీసుకురావాలని కోరుతున్నాను.

సింగిల్ వార్డు చేయడం కూడా చాలా మంచి విషయం. మునిసిపల్ 6-40 p. m.
చైర్‌మెన్‌కు పోటిచేసే వ్యక్తికి కౌన్సిలర్‌గా పోటీ చేయకూడదనీ, కౌన్సిలర్‌గా పోటీ చేసే వారిని చైర్‌మెన్‌గా పోటీచేయకూడదనే పద్ధు బాగానే ఉంది. ఎందుకంటే, రేపు పార్టీ పరంగా ఎన్నికలు జరుగుతున్నాయి. ఒకే పార్టీ మునిసిపల్ చైర్‌మెన్‌కు, మునిసిపల్ కౌన్సిలర్‌కు పోటీచేసే వారికి ఒకే వ్యక్తికి రెండు టికెట్లు ఇచ్చే వ్యవస్థ ఉండదు. కనుక, ఇండిపెండెంటుగా పోటీ చేసే వారి ఒత్తిడి తగ్గించితే బ్యాలెట్ పేపరు సూపర్ పేపరు మాదిరిగా కాకుండా చిన్నగా ఉంటుంది. స్థాయీ సంఘం వీటి యొక్క రిపోర్టుల మీద, మీరు మునిసిపాలిటీలను రద్దు చేసే నిర్ణయాలు మాత్రం రావద్దు అలాగే, మీరు మునిసిపాలిటీలను రద్దు చేసిన తరువాత ఇన్‌ఛార్జిగా ఒకరిని ఏర్పాటు చేసే విషయంలో ప్రభుత్వం వారికి వ్యతిరేకంగా వచ్చే మునిసిపాలిటీలలో బోర్డ్యం కల్గించుకుని అక్కడ తమ ఏజంట్లను, మునిసిపల్ ఇన్‌ఛార్జిగా వేసే ప్రమాదం ఉంది. కొన్ని కొన్ని విషయాలలో మాత్రం మంచి కంటే చెడు ఎక్కువగా ఉంది. ప్రత్యక్ష ఎన్నికలు విషయంలో ఓటర్లకు ఇచ్చే ఐడెంటిటీ కార్డ్సు విషయంలో మీతోబాటు ఏకీభవిస్తూ తక్కిన విషయాలను వ్యతిరేకిస్తూ ఈ అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

(శ్రీ ఎన్. గాధి లింగప్ప (గుత్తి):—అధ్యక్షా, ఈ రోజు పురపాలకశాఖా మాత్యులు ప్రవేశపెట్టిన ఈ బిల్లును నేను పూర్తిగా సమర్థిస్తున్నాను. గతంలో మున్సిపాలిటీల పరిస్థితి చూస్తే, చాలా అధ్వాన్నంగా ఉండేది. మునిసిపాలిటీలో కౌన్సిలర్‌గా ఎన్నికైన తరువాత చైర్‌మెన్‌గా ఎన్నుకోవాలంటే ఆ చైర్‌మెన్‌కు ఎన్నిక కావలసిన వ్యక్తి కౌన్సిలర్‌ను పోగు చేసుకోవాలంటే అతను ఎదుర్కోవలసిన పరిస్థితులను నేను చెప్పవలసిన అవసరం లేదు. ప్రతి ఒక్క సభ్యునికి తెలుసు. చైర్‌మెన్‌గా కౌన్సిలర్స్ యొక్క ఓటు వేయించుకుని గెలిస్తే కనీసం ఐదు సంవత్సరాలకు అయినా ఆ చైర్‌మెన్ సక్రమంగా ప్రజలకు సేవ చేయాలనే దృక్పథంతో చేయాలంటే ఒక సంవత్సరం జరగ్గానే మళ్ళీ ఎన్నుకోబడాలి. ఇలా సంవత్సరానికి ఒక పంట ఐదు సంవత్సరాలకు ఐదు పంటలు పండాలి.

కౌన్సిలర్‌ను చైర్‌మెన్‌గా ఆయన పోషించవలసిన పరిస్థితి ఉంది. ఈ రోజు ప్రభుత్వం ఈ మార్పు తేవడం చాలా మంచిదని కూడా నేను భావిస్తున్నాను. ప్రజలు చైర్‌మెన్‌ను డైరెక్టుగా ఓటు వేసి గెలిపించినట్లయితే ప్రజలకు సేవ చేయడానికి కొంతవరకు మంచిపద్ధతిలో పట్టణాలను అభివృద్ధి చేయడానికి అవకాశం ఉందని నేను భావిస్తున్నాను అదే విధంగా, మునిసిపల్ ఎలక్షన్స్‌లో పట్టణ ప్రాంతాల్లో ఓటర్లు ఒకరి ఓటు ఒకరు వేసుకోవడం జరుగుతున్నది. ఈ మధ్య జరిగిన కార్పొరేషన్ ఎలక్షన్స్ అయితేనేమి, పట్టణ ప్రాంతాల్లో ఏ ఎలక్షన్స్ జరిగినా కూడా ప్రజలు సరాసరి వచ్చి వారి ఓటు వారు వేసుకోవడానికి లేకుండా పోతున్నది. పొద్దున 10—11 గం. అయినప్పటికే వారి ఓటు లేకుండానే పోలింగు జరిగే పద్ధతి ఉన్నది. ఈ పద్ధతికి స్వస్తిచెప్పి ఫోటో పద్ధతి పెట్టినప్పుడు ఏ పార్టీ తరపున నిలబడిన అభ్యర్థిని అయినా ఎన్నుకోవడానికి వారికి చాలా అనుకూలంగా ఉంటుంది. ఈ బోగస్ ఓట్లు వేయడానికి అవకాశం ఉండదు. ఎవరికి అయితే ఓట్లు వేయాలనుకుంటారో వారికి ఓటు చేయడానికి మంచి అవకాశం ఉంటుంది. బి. సి. లకు 20 శాతం, ఎస్. సి. లకు 15 శాతం, ఎస్.టి.లకు 6 శాతం, మహిళలకు 9 శాతం ఈ విధంగా రిజర్వేషన్స్ కల్పించడం జరిగింది. గతంలో ఒక వార్డుకు జనరల్ క్యాండిడేటు రిజర్వుడ్ క్యాండిడేటు ఇద్దరు కూడా కౌన్సిలర్స్‌గా ఉండేవారు. ఆ ఇద్దరు కౌన్సిలర్స్ కూడా ఆ వార్డు అభివృద్ధి చేయడానికి గాని ఏదైనా చేయడానికి ఒకరికొకరు పోటీ పడడం వలన అక్కడ పనులు జరిగేవి కావు. ఒకే అభ్యర్థి మీద పూర్తిగా ప్రజల విశ్వాసం ఉండే విధంగా ఈరోజు ఉండాలనే పద్ధతిలో ఒకే అభ్యర్థి ఎన్నిక కావాలని ఈ బిల్లులో ప్రివేశపెట్టారు. ఆ విషయంలో నేను ప్రత్యేకంగా మంత్రిగారిని అభినందిస్తున్నాను. మంత్రిగారికి ముఖ్యంగా ఒక విషయం చెప్ప దలచుకున్నాను. ఈ రోజు మునిసిపాలిటీలకు నీటి కొరతను తీర్చడానికి నిధులు ఇవ్వవలసి ఉంది. అక్కడ పబ్లిక్ హెల్త్ ద్వారా ఇస్తున్నారు. వారి ద్వారా నిర్ణయం చేయడం జరుగుతున్నది. నీటి ఎద్దడి తీర్చడానికి అత్యవసర నిధులు కేటాయించవలసి ఉంటుంది. అక్కడ నీటి సమస్య తీర్చాలంటే, మునిసిపాలటీ చైర్‌మెన్ ప్రజాస్వామిక పద్ధతిలో కౌన్సిలర్స్, చైర్‌మెన్‌కు అక్కడున్న కమీషనర్‌కు ఇంజనీరుకు వీరికి అధికారం ఇవ్వవలసి ఉంటుంది. ఈ నిధులు కూడా పబ్లిక్ హెల్తు డిపార్టుమెంటుకు డైవర్టు చేస్తున్నారు. జాయింటుగా వచ్చి కొట్టు చేసి అక్కడ బోర్ పాయింట్స్ వేసే లోపల మళ్ళీ సంవత్సరం తిరిగి కరువు వస్తుంది. ఈ విధంగా మన రాష్ట్రంలో డ్రాట్ ఏరియాలలో నీటి సమస్య కొరకు నిధులు కేటాయించినప్పటికీ అక్కడ నీటి సమస్య తీరటం లేదు — అక్కడ సక్రమమైన పద్ధతిలో జరగడం లేదు. మీరు పాపింగు కాంట్రాక్టు పెద్ద పెద్ద వర్క్స్ కట్టాలంటే పి.డబ్ల్యు.డి. కి డైవర్టు చేయండి. నీటి అవసరం దృష్ట్యా కేటాయించిన నిధులు మాత్రం డైరెక్టుగా మున్సిపాలిటీస్‌కు ఇచ్చి సక్రమంగా నీటి సప్లయి చేయాలని మనవి చేస్తున్నాను.

ఎన్నికైన చైర్‌మెన్‌ను, చాయ్‌ఏదైనా పొరపాట్లు చేసినప్పుడు రద్దు చేయడానికి ప్రభుత్వానికి అధికారం ఉండే విధంగా ఈ బిల్లును ప్రవేశపెట్టడం జరిగింది. అందుకు మంత్రిగారిని అభినందిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

(శ్రీ జి. ఎ. సూర్యనారాయణ (శ్రీకాకుళం):—అధ్యక్షా, మునిసిపల్ శాఖామాత్యులు ప్రవేశపెట్టిన ఎమెండుమెంట్స్‌ను నేను బలపరుస్తున్నాను. ప్రస్తుతం ఉన్నటువంటి చట్టంలోని లూప్‌హోల్స్‌ను పరిశీలన చేసి తగిన విధంగా అవగాహన చేసుకుంటూ, ఈనాడు తీసుకువచ్చిన ఎమెండుమెంట్స్ చాలా చరిత్రాత్మకమైన ఎమెండుమెంటు అని మాత్రం మీ ద్వారా సభ్యులకు మనవి చేస్తున్నాను. స్వతంత్ర్యం వచ్చిన తరువాత పార్లమెంటు ఎలక్షన్స్‌గాని, స్టేట్‌లో అసెంబ్లీ ఎలక్షన్స్‌గాని అదే విధంగా కార్పొరేషన్ ఎలక్షన్స్‌గాని మునిసిపల్ ఎలక్షన్స్‌గాని, గ్రామాలలో ఉన్న పంచాయతీ ఎలక్షన్స్‌గాని అవి జరిగిన తరువాత నెక్స్ట్ డే పేపరులో వచ్చిన వార్తను చూస్తే సరిగా తమ తాలూకు ఓట్లను ఓటర్సు వేసుకోలేకపోయారని, అన్యాయం జరుగుతున్నదనే విషయం తెలుస్తున్నది. ఇపుడు యీ బిల్లులో తెచ్చిన మార్పు ఓటర్లు నిర్భయంగా తమ తాలూకు ఓట్లు వేసుకోవడానికి అవకాశం కలుగుతున్నది. ఈ ఐడెంటిటీ కార్డ్సు పద్ధతి ప్రవేశపెట్టడం ఒక చరిత్రాత్మకమైన నిర్ణయమని మనవిచేస్తున్నాను. ఇది నిజంగా చాలా నిర్భయంగా తీసుకున్న నిర్ణయం. ఎందుకంటే, ఇది ప్రజాస్వామ్యంలో చాలా విలువైన నిర్ణయమని మనవిచేస్తున్నాను. మునిసిపాలిటీస్‌కు డైరెక్టుగా ఎలక్షన్స్ పెట్టడం చాలా మంచి విషయమని మనవి చేస్తున్నాను కొంతమంది డైరెక్టు ఎలక్షన్స్ వల్ల ఎన్నిక కావడం చాలా కష్టం అంటున్నారు. నేను మునిసిపల్ కౌన్సిలర్‌గా ఎనిచేస్తున్నాను, వైస్ చైర్‌మెన్‌గా కూడా పని చేస్తున్నాను. అందులో అవకతవకలు ఉండడం జరుగుతుంది. అటువంటి పరిస్థితుల్లో ఈ డైరెక్టు ఎలక్షన్స్ ద్వారా చైర్‌మెన్‌ను ఎన్నుకోవడం వల్ల వారి కాలపరిమితిలో చాలా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడానికి అవకాశం ఏర్పడుతుందని మనవి చేస్తున్నాను. ఈనాడు మునిసిపాలిటీలలో అనేక చోట్ల నీటివసతులు లేవు. అటువంటి పరిస్థితుల్లో ఎక్కువ నిధులు కేటాయించడం జరుగుతుంది. అయినప్పటికీ కూడా ఈ నిధులు కేవలం మునిసిపాలిటీ వారు చేయడానికి అవకాశం లేకుండా పి.డబ్ల్యు.డి.కి ఇవ్వడంవల్ల చాలా వర్క్సు నిర్ణీత సమయంలో జరగడం లేదు. అటువంటి పరిస్థితుల్లో పి.డబ్ల్యు.డి. వారు ఆ సంవత్సరంలోనే అవి పూర్తి చేయడానికి చాలా చర్యలు తీసుకోవలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను. ఇంతవరకు రిజర్వేషన్స్ పద్ధతి మన కౌన్సిలర్స్‌లో ఉన్నప్పటికీ కూడా జనరల్ వార్డులో ఒక కౌన్సిలర్‌కు రాదు. ఒక స్త్రీ, మైనారిటీ క్యాండిడేట్ లేక అదే విధంగా ఎస్.సి. కాస్టులో ఉండే క్యాండిడేట్‌తో కలిసికట్టుగా ఇద్దరిని ఎలెక్టు చేసుకునేటటువంటి పద్ధతి ఉండేది. ఇప్పుడు అట్లా కాకుండా, కేవలం ఒక

రిజర్వేషన్ను పెట్టడంవల్ల స్త్రీలకు, ఎస్ సి కాస్టు వారికి వైర్బిల్కు సీటు ఇచ్చి వారిని ఉపయోగించుకోవడానికి అవకాశం ఉంటుంది. ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతున్నాను.

6-50 p. m.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి —ఇప్పుడు సభలో కొంతమంది మన ఎం ఐ.ఎం. సోదరులు ఐడెంటిటీకార్డుల సిస్టమ్ పెట్టడం సరయిన పద్ధతి కాదన్నారు. కానీ ఈ ఐడెంటిటీ కార్డు సిస్టమ్ మొత్తం ముస్లిం కంట్రీస్ అన్నిటిలో వున్నది. మనప్రక్కనున్న పాకిస్తాన్లో కూడా ఐడెంటిటీ కార్డు సిస్టమ్ ఉన్నది. ప్రవాసార్థులు పోయి ఐడెంటిటీకార్డు గుంజుకుంటే ఐడెంటిటీకార్డు లేకున్నా ఓటువేసే హక్కుందని అక్కడ నిరూపించారు. కాబట్టి ఇక్కడ కూడా ఈ సిస్టమ్ వుండడం ఎలన మనకు అభ్యంతరం ఏమి లేదు.

శ్రీ ఎ. దర్మారావు.—ఇది మునిసిపల్ బిల్లు కాబట్టి, ఈ బిల్లులో ప్రభుత్వము ఏ చర్య తీసుకొన్నప్పటికి ఒక అడుగు ముందుకు వేయడమో లేక రెండు అడుగులు వెనక్కు వేయడమో జరుగుతున్నది. ఈనాడు మునిసిపలు చట్టం పెట్టేటప్పుడు, ఎలక్షన్స్గురించి మనం మాట్లాడుకొన్నప్పుడు మునిసిపల్ బిల్లులో కౌన్సిలర్సిను, చైర్మన్లను లేకుండా వారిని తొలగించి వారి స్థానంలో స్పెషల్ ఆఫీసర్స్ను పెట్టడం, వారి ఆధ్వర్యంలో ఈ బిల్లు నిషేధించడం చాలా విచారకరమని నేను భావిస్తున్నాను. డెమక్రసీ మీద నమ్మకం వున్న ఏ ప్రభుత్వం అయినా ఈ సంస్థలను వృద్ధిచేస్తుంది. ఎలెక్టుఅయినసంస్థ మరొకఎలెక్టెడ్ బాడీకి చార్జి హాండోవర్ చేసే విధంగా వుండాలి. అలాగాకుండా మధ్యలో ఆ సంస్థను తప్పించి స్పెషల్ ఆఫీసర్స్ను పెట్టి వచ్చే ఎలక్షన్సులో అధికారపార్టీ దానిని వశపరచుకోవాలనే పద్ధతిలో వుపయోగించుకోవడం మాత్రం చాలా అన్యాయం. అలాంటి అవకాశం వుపయోగించుకోవడం కోసమే కౌన్సిలర్సిను కాలపరిమితి ఆగస్టు వరకు వున్నా కూడా అంతకంటేముందే వారిని తొలగించి స్పెషల్ ఆఫీసర్స్ చేతులలో అధికారం పెట్టారు ఆ స్పెషల్ ఆఫీసర్సెమో స్థానిక తెలుగుదేశం శాసన సభ్యులు. ఆ శాసనసభ్యులు లేనిచోట స్థానిక నాయకుల చెప్పుచేతులలో ఆపరేషన్ చేయమని ఇన్స్ట్రక్షన్స్ ఇచ్చారంటే చాలా దారుణమైన పరిస్థితి వున్నదని అర్థం. ముఖ్యంగా ఎన్.టి. రామారావు ప్రజాస్వామ్యం గురించి ఎంతగానో చెబుతూ వుంటారు. ప్రజాస్వామ్యం పరిఢవిల్లవలసిన అవసరం వుందని చెబుతూ వుంటారు. వారు శాసన సభను రద్దుచేసిన సమయములో కూడా తిరిగి ఎన్నికలు పెట్టమని కోరకపోయినప్పటికి కూడా ఆయన ఆధ్వర్యంలో, ఆయన అవధర్మ ప్రభుత్వాన్ని అట్టిపెట్టి తిరిగి ఎన్నికలు జరిపించడం జరిగింది. అలాంటి అనుభవం వున్న వ్యక్తి ప్రజాస్వామ్యాన్ని అనుభవించే వ్యక్తి ఆ అవకాశాన్ని వుపయోగించుకొన్న వ్యక్తి మునిసిపలు ఎన్నికలు జరిపేటప్పుడు కౌన్సిలర్సు కానీ చైర్మనులు కానీ వుండరాదని వారిని తొలగించి స్పెషల్ ఆఫీసర్స్ చేతులలో పెట్టడం అన్యాయం. ఈనాడు ఈ చట్టంలో ఆర్థిక వనరులు పెంచే పద్ధతి ఏమిలేదు. ఎన్ రోల్ మెంటు ఇంప్రూవ్ మెంట్ స్కీమ్సు క్రిందకానీ, ఇంటిగ్రేటెడ్ డెవలప్ మెంటల్ స్కూల్

అండ్ మార్జినల్ ఫార్మర్స్ కింద కానీ 50 శాతం ప్రభుత్వం గ్రాంటు ఇచ్చింది. ఆ గ్రాంటును కూడా సరిగ్గా సద్వినియోగం చేసుకోవడంలేదు. స్లమ్ క్లియరెన్స్ స్కీమ్స్ కూడా అమలుజరుపలేదు ఇది ఇలా వుండగా ఆంధ్రా ఏరియాలలో త్రాగునీరు ఒక పెద్ద సమస్యగా తయారయింది. డెల్టాప్రాంతాలలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ చాలా ఎసన్షియల్ ప్రాబ్లమ్. ఎప్పుడో 80 సంవత్సరాల క్రిందట ఒకటి, రెండు మున్సిపాలిటీలు మాత్రమే కొంతవరకు పని మొదలుపెట్టి తయారుచేసి అది అక్కడనే ఆగిపోయి వుండి తప్ప తిరిగి మొలుపెట్టడం జరగలేదు. ఈ డెవలప్‌మెంటల్ కార్యక్రమాలకు తగిన ఫండ్స్ అలాట్ చేయడానికి తగు శ్రద్ధతీసుకొంటారని ఆశిస్తున్నాను. డీసెంట్రలైజేషన్ కౌన్సిల్ ఆటానమి అని ప్రతినిత్యం చెబుతూనే వుంటాము. కానీ ఈ సెంట్రలైజేషన్‌కు ఎక్కువ దోహదం చేస్తూ వున్నదని చెప్పకతప్పదు. ఎందుచేతంటే ముఖ్యమంత్రిగారు తరచు మునిసిపాలిటీల గురించి స్వల్పభావం తనకు వున్నదని దాచుకోకుండా ఎక్స్‌ప్రెస్ చేస్తూవుంటారు. ఆ మధ్య కేంద్రపభుత్వం రాష్ట్రాన్ని చిన్నచూపు చూస్తున్నదని చెబుతూ మునిసిపాలిటీలను, అంత హీనంగా, హేయంగా భావించడము కూడా సబబు కాదని మనవి చేస్తున్నాను. ఈనాడు మునిసిపాలిటీలలో వున్న కౌన్సిలర్సుని టాప్‌లింగ్ చేయడానికి ఏవో ప్రయత్నాలు జరుగుతూ వుంటాయి. కరప్షన్ జరుగుతూ వుంటుంది. అంటేచేత ఏదో డైరెక్టరేట్సును పెట్టాము అంటున్నారు. డైరెక్టరేట్స్ ఈనాడు కనిపెట్టినది కాదు. కానీ గతంలో పంచాయతీలకు, మిత్తులకు పెట్టారు. చిన్న చిన్న మునిసిపాలిటీలకు కూడా పెట్టి వాటి ఎక్స్‌పరమెంట్స్ చూచి మేజర్ మునిసిపాలిటీలు, కార్పొరేషన్‌లు కూడా పెట్టాలనేది గతంలో వున్న ఆలోచనే. అది మంచి పద్ధతి. కానీ తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తరువాత ఈనాడు టాప్‌లింగ్‌ను గురించి, డీసెంట్రలైజేషన్ గురించి, కౌన్సిలర్సు లంచాల గురించి చెబుతున్నారు. తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తరువాత టూ థర్డ్సు మెజారిటీతో వైర్మన్‌ను తీసివేస్తూ తీరిపోగ్గు మెజారిటీతో దింపినచోట్లల్లా ఈ టాప్‌లింగ్ గేమ్ ద్వారా, డీసెంట్రలైజేషన్ గేమ్ ద్వారా రాజకీయ లబ్ధి పొందడానికి ప్రయత్నించింది. ఆ రకంగా ఇప్పటిదాకా అవినీతిని ఎక్కువగా ప్రోత్సహించిందని మనవి చేస్తున్నాను. ఏమయినా ఇప్పటికి ఇప్పుడయినా డైరెక్టు ఎలక్షన్స్ పెట్టడం హర్షించదగిన విషయమే. ఈ డైరెక్టు ఎలక్షన్స్‌తో పాటు ఐడెంటిటీ కార్డ్సు పెట్టడం కూడా హర్షించదగిన విషయమే కానీ ఒకటి మాత్రం మనవి చేస్తున్నాను. ఒక్కొక్క చిన్న ఇంటిలో రెండు మూడు ఓటర్లు మాత్రం కాపురాలు వుంటారు. కొన్ని వార్డ్‌లలో 200, 300 ఓట్లు వుండే మునిసిపాలిటీలు వున్నాయి. ముఖ్యంగా పెద్ద, పెద్ద వారు వున్న వార్డులలో, ఎం. ఎల్. ఎలున్న వార్డులలో కూడా వున్నాయి. ఓటర్ల లిస్టును రివైజ్ చేసి, కరెక్టు చేయ పోతే ఈ ఐడెంటిటీ కార్డులవల్ల కూడా ప్రయోజనం వుండదని మనవి చేస్తున్నాను. ఐడెంటిటీ కార్డు అనేది ఒక వ్యక్తికి ఒకే చోట వుండాలి తప్ప ఆ వ్యక్తికి మరొకచోట ఐడెంటీ కార్డు వుంటే అలాంటి వారికి సివియర్

ఫినిష్‌మెంట్ జరుగుతుందనే ప్రొవిజన్ పెట్టాలి. లేకపోతే ఒక్కొక్కరే 4, 5 ఐడెంటీ కార్డ్స్ సంపాదించుకొనే అవకాశం వున్నది అధికారపార్టీ వత్తాసు వుందని అలా మిస్‌చ్యూజ్ కాకుండా చూడాలని నేను మనవి చేస్తున్నాను. ఈ ప్రభుత్వం గత మూడు సంవత్సరాలలో మునిసిపాలిటీల వ్యవస్థలో సామాన్యంగా డీ సెంట్రలైజేషన్ పద్ధతి కాకుండా రిమూవల్ పద్ధతి పెట్టారు. డైరెక్టు ఎలక్షన్స్ నుంచి వచ్చిన చైర్మన్‌ను అంత సులువుగా రిమూవ్ చేసే పద్ధతి పెడితే ఇంక ప్రజాస్వామ్యానికి ఇచ్చే విలువ ఏమిటని అడుగుతున్నాను. చైర్మన్ మీద ప్రభుత్వం యొక్క సబ్జక్టు ఛార్జెస్ సాటిస్‌ఫాక్టరీ కాదు ఆ సబ్జక్టు రీజన్స్‌కు ఛార్జెస్ నిలవాలి. మిస్ అప్రోప్రియేషన్ వుంటే తప్ప డైరెక్టుగా ఎలక్టు అయిన చైర్మన్‌ను అంత తేలిగ్గా తొలగించకూడదని మనవి చేస్తున్నాను. గత మూడు సంవత్సరాల నుంచి మనం చూస్తున్న, ఆ గభవం ఏమిటంటే ఒక కౌన్సిలర్‌ను రద్దు చేయాలన్నా, ఒక చైర్మన్‌ను రిమూవ్ చేయాలన్నా ఒక సామెత వుంది. ఇఫ్ యు వాంట్ టు కిల్ ఎ డాగ్, కాల్ ఇట్ మ్యాడ్ అండ్ కిల్ ది డాగ్. మునిసిపాలిటీ రాజకీయంగా, వ్యతిరేకంగా వుందని రద్దు చేయాలంటే చైర్మన్‌ను రిమూవ్ చేయాలంటే ఏదో తప్పు చేశారని చెబుతూన వాటిని రద్దు చేయడం జరుగుతోంది అదే పద్ధతిలో యికముందు కొనసాగితే ప్రజాస్వామ్యానికి ద్రోహము, అన్యాయము చేసిన వారమవుతాము. మరి ఈ పరిస్థితిలో మునిసిపాలిటీల చైర్మన్‌ను దించాలంటే రూడ్ మిస్ అప్రోప్రియేషన్ లాంటిది అబ్జక్టు రీజన్‌కు స్టాండ్ అయ్యేటట్లు ఛార్జెస్ వుంటే తప్ప ఈ రిమూవల్ అనేది ఇంత తేలిగ్గా దీనిని ఇక ముందు యూజ్ చేయకూడదని మనవి చేస్తున్నాను. తెనాలి మునిసిపాలిటీలో గత మూడు సంవత్సరాల నుంచి పని జరగకుండా అక్కడ చైర్మన్ కాంగ్రెస్ పార్టీవాడని ఇక్కడ నుంచి స్టే ఆర్డరు తెచ్చి వర్క్స్ స్టాప్ చేయమని ఆర్డర్స్ వస్తున్నాయి. ఈ విషయాన్ని ప్రజలు అనేకసార్లు రిప్రజెంట్ చేయడమే కాదు, శాసన సభలో నేను ఇక్కడ మూడు సార్లు ప్రస్తావించాను. ముఖ్యమంత్రిగారికి మూడుసార్లు విన్నవించాను. ఓవర్ లెటిన్స్ ఇదివరకున్న వాటిని తీసివేసి వాటి స్థానంలో సెక్షిక్ లెటిన్స్ కట్టబోతూవుంటే మొదలు పెట్టిన తరువాత గత సంవత్సరం 22వ తారీఖున ప్రభుత్వం దగ్గరనుంచి స్టాప్ ది కన్‌స్ట్రక్షన్ అని టెలిగ్రామ్ వచ్చింది. ఎందుకు ఆ విధంగా ఇచ్చారో అంతు తెలియడం లేదు. రీజన్స్ అడిగితే క్రింది నుంచి వచ్చిన రిపోర్టులో తప్పనిసరిగా దానిని వెకేట్ చేయమని వచ్చిందని అప్పుడు అధికారులు వెకేట్ చేయడానికి వీలు లేదని గట్టిగా వ్రాసారు. ఆ పైన అది మంత్రిగారి దగ్గరకు వచ్చి కూడా నాలుగు మాసాలు అయినది. నాలుగు మాసాలనుంచి దానిని తడిపి పెట్టడం తప్ప ఆ లెటిన్స్ కన్‌స్ట్రక్షన్ చేయకుండా ఆపివేస్తున్నారు. అది కాంగ్రెస్ చైర్మన్ ప్రపోజ్ చేసినటువంటి కన్‌స్ట్రక్షన్ కాబట్టి ఆగి జరగకూడదని అట్లాగా పెట్టారు తప్ప వేరే ఏమీ ఇందులో లేదు. ఇంకొక ఆశ్చర్యకరమైన విషయం ఏమంటే ఇటీవల ఆ మంత్రిగారు వచ్చి ఇచ్చి మేము

వెంటబడగా కొట్టివేశారు. మరల రెండవసారి రెవిన్యూ మంత్రిగారు స్టే ఇప్పించారు. మరల మేము వెంటబడగా, వెంటబడగా ఆయన కూడా కొట్టి వేశారు. ఆయన కొట్టేసిన తరువాత మూడవసారి మళ్ళీ అదే మంత్రిగారి స్టే ఇచ్చారు. పిచ్చి తుగ్లక్ పరిపాలన రెండు సార్లు ఉంటుంది కాని మూడు సార్లు చేస్తున్నారు ఈ పాలనను, ఇంతకన్నా దారుణం ఏమి ఉంటుంది? అలాగే ఒక షాపింగ్ కాంప్లెక్స్ కనస్ట్రక్షన్ విషయంలో ఈ ప్రభుత్వం స్టే ఇచ్చి నిర్మాణము చేసి పని ముందుకు పోకుండా చేస్తోంది. అదేమిటంటే కాంట్రాక్టరు వారు ప్రపోజ్ చేసినది కాబట్టి అది నడవనియ్యమని స్థానిక ఎమ్.ఎల్.ఏ. బాహాటంగా చెప్పుతున్నాడు. ఇవి అభివృద్ధికి దోహదం చేసే కార్యక్రమాలా అని నేను మనవి చేస్తున్నాను, ఇది ఇట్లా ఉండగా పట్టణం నడిబొడ్డులో కాపురం ఉండే ఇండ్ల మధ్య రెసిడెన్షియల్ లొకేలిటీలో ఒక పెద్ద 50 హెచ్.పి. రైస్ మిల్లును ఒకదాన్ని తెలుగు దేశం ప్రముఖుడు నిర్మాణం చేస్తే దాని గురించి ప్రజలు కొన్ని వందల రిప్రజెంటేషన్స్ మంత్రి గారికి ఇచ్చారు. ముఖ్యమంత్రి గారికి ఇచ్చారు. అనేకసార్లు నేను రిప్రజెంటేషన్స్ ఇచ్చాను. మరి డెప్యుటేషన్ తీసుకువచ్చాను, శాసనసభలో కూడా ప్రస్తావించాను. అయినా కూడా వారికి తెలియనట్లుగా వారు విన్లుగా కళ్ళు మూసుకొని కూర్చుంది ఈ ప్రభుత్వం. సెక్షన్ 209 ప్రకారం తీసుకోవలసిన ప్లాన్ అప్రూవల్ లేదు సెక్షన్ 264 ప్రకారం తీసుకోవలసిన మెషినరీ ఇన్స్టలేషన్ పర్మిషన్ లేదు. అది రెసిడెన్షియల్ లొకేలిటీలో ఉన్నందువల్ల చుట్టూ ఉన్నటువంటి ప్రజల ఆరోగ్యానికి హానికరంగా ఉంది. అయినప్పటికీ దానిని ప్రభుత్వం సహించి ఊరుకోవడం, దాని మీద చర్య తీసుకోకుండా క్రింద ఉన్న అధికారులకు ఇనస్ట్రక్షన్స్ ఇస్తూ ఉంది. ఇటువంటి పరిపాలన జరుగుతోంది. నియంతృత్వముగా జరుగుతూ ఉంటే ఈ శాసనముల వల్ల ప్రయోజనం ఏమి ఉంటుందని నేను మనవి చేస్తున్నాను. ఇకముందయినా ఈ శాసనం వచ్చిన తరువాతయినా ఈ ప్రభుత్వము దృక్పథం మార్చుకోవాలని, ప్రజాస్వామ్యానికి విలువనివ్వాలని నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

7-00 p.m.

శ్రీ కె. కళా వెంకటరావు :—ఈ మున్సిపల్ కార్పొరేషన్స్ మరియు మునిసిపల్ కౌన్సిల్స్, బిల్లు గురించి సభలో 25 మంది వరకు వారివారి అభిప్రాయాలను వెలిబుచ్చారు. మున్సిపాలిటీలలో మరి ఏమి జరుగుతుందో దాని గురించి ప్రత్యేకంగా సభ్యులకు మనము విడమరచి చెప్పవక్కరలేదు. వారు చెప్పేటటువంటి విషయాలలో అయితేనేమి, పరిశీలించు వారు కాన్స్టిట్యూయన్సీకి వెళ్ళేటప్పుడు ఉండేటటువంటి విషయాలలో అయితేనేమి, అదే విధంగా గత సంవత్సరాలలో మున్సిపాలిటీలలో జరుగుతున్నటువంటి ఆరాజకీయ ఎత్తులు, వాటిని నిలువుకోడానికి తీసుకున్నటువంటి చర్యలు సభ్యులకు పూర్తిగా తెలుసు నని తమ ద్వారా మనవి చేస్తున్నాను. మరి అలాంటి మునిసిపాలిటీలు బాగా పని చేసే విధంగా, ప్రజలకు దగ్గరగా ఉండే విధంగా వారి సేవలను ప్రజలకు

చేయూ రే విధంగా చేయాలి. మరి చేయడానికి ప్రభుత్వం పూనుకున్నప్పుడు అక్కడ జరుగుతున్నటువంటి లోపాలు చాలా ప్రభుత్వం దృష్టిలోకి రావడం జరిగిందని తమ ద్వారా గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. మరి అనేక మైనటువంటి స్కీమ్స్ చేపట్టి, మున్సిపాలిటీలకు ఆర్థిక వనరులను చేకూర్చి తద్వారా ప్రజలకు ఏమైనా చేయాలనే తపనతో ప్రభుత్వం ప చర్యలు తీసుకున్నా అవి ప్రజలకు చేరేటటువంటి ఉపకారాలు ప్రస్తుతం ఈ రోజు కనిపిస్తూ ఉందని తమ ద్వారా గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. మరి ఇట్లాంటి స్కీమ్స్ అనేకమైనటువంటి తెలుగు దేశం ప్రభుత్వం వచ్చిన తరువాత చేపట్టడం జరిగిందని గౌరవ సభ్యులకు తమ ద్వారా మనవి చేస్తున్నాను. అలాంటి స్కీమ్స్‌లో సానిటేషన్, ఇంటి స్కీమ్స్, ఇనే కాకుండా స్కూల్ బిల్డింగ్స్ ప్రోగ్రామ్స్, అట్లాగే మంచి సిటి ప్రోగ్రామ్స్, ఎల్.ఐ.సి. ద్వారా తీసుకున్నటువంటి లోన్స్ అన్నిటిని పూర్తిగా మాఫీ చేసి మున్సిపాలిటీలు చెల్లించవలసిన ఆ లోన్ బకాయిలను ప్రభుత్వమే చెల్లించి ఒక ఇంటరెస్ట్ మాత్రము మున్సిపాలిటీలు చెల్లించే అవకాశం 1988లో తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తరువాత దీనిని ప్రవేశపెట్టడం జరిగింది. ఇంతవరకు దీనికిగాను పది కోట్ల రూపాయల పైచిలుకు మున్సిపాలిటీలు చెల్లించవలసిన బకాయిలు ఈ ప్రభుత్వం ఎల్.ఐ.సికి చెల్లించిందని తమ ద్వారా మనవి చేస్తున్నాను. అదే విధంగా ఈ మూడు సంవత్సరాలలో ఇరవై కోట్ల రూపాయల పైచిలుకు మంచి నీటి పథకాల కోసం మున్సిపాలిటీలకు ఇవ్వడం జరిగింది. మరి అవి సక్రమంగా వినియోగించడం జరిగింది. గత రోజులలో చేపట్టిన కొన్ని స్కీమ్స్ కానటువంటిని పూర్తి చేయడం కోసం కాస్త దగ్గరగా ఉండి తక్కువ డబ్బుతో చేపట్టవచ్చిన స్కీమ్స్‌ను కూడా చేపట్టమని వారికి సజెషన్స్ ఇవ్వడం జరిగింది. వాటిని అమలు పరచడానికి ప్రభుత్వం ఎంతో కష్ట పడవలసి వస్తోందని తమ ద్వారా మనవి చేస్తున్నాను. అదే విధంగా ప్లాంట్స్ కోసం రెండున్నర కోట్ల రూపాయల పైచిలుకు ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత ఖర్చుపెట్టడం జరిగింది. అదే విధంగా ఇంకా తీసుకుంటే మున్సిపాలిటీలు అన్నిటిలో కూడా పూర్తిగా ఒక వేషన్ ప్లాన్ ప్రవేటపెట్టడం, దాని ద్వారా కావలసినటువంటి ఎమెనిటిస్ కూడా ప్రజలకు చేరువలో ఉంచాలనే ఉద్దేశముతో ఈ వేషన్ ప్లాన్ చేపట్టడం జరిగింది. దీనికి కొన్ని టౌన్స్‌ను ఇంతవరకు సర్వే చేయడం జరిగింది ఆ టౌన్స్‌లో వచ్చేటటువంటి ఎమౌంట్‌ను బట్టి చూస్తే ఎస్టాబ్లిష్‌మెంట్ కోసం 50 శాతం చాటి, 60 శాతం చాటి 70 శాతం వరకు వెళ్ళేటటువంటి పరిస్థితులు ఉన్నాయని గౌరవ సభ్యులకు తమ ద్వారా మనవి చేస్తున్నాము దీనంతటికి కారణం ఏమిటంటే పూర్తిగా ఏదో ఒక కౌన్సిలర్‌ను పాటిష్‌పై చేయాలి, చైర్‌మేన్‌ను పాటిష్‌పై చేయాలి కౌన్సిలర్స్‌ను చైర్‌మేన్ కాని చైర్‌మేన్ నుంచి కౌన్సిలర్స్ ఏదో ఒకటి చేసుకొనే పద్ధతిలో అందరూ కలిసి తీసుకు వెళ్ళవలసిన బండి లాగించవలసిన పరిస్థితి. లేదంటే రేపు ఏమవుతామో అనుకునేటటువంటి పరిస్థితులలో భయాందోళనలతో వారు ఉండడం ఇట్లాగ మెయిన్‌టెన్ చేయవలసిన పరిస్థితి

వారికి ఏర్పడిందేమో? దాని వల్ల పదిమందిని అవసరం ఉన్నా లేకపోయినా వేసుకోవలసిన పరిస్థితి కల్పించబడిందని తమ ద్వారా గౌరవసభ్యులకు మనవి చేస్తున్నాను. ఈ ఏక్షన్ ప్లాన్‌లో ఉండేటటువంటి కౌన్స్ సర్వే చేస్తే రు. 45 కోట్లు వారి ఫండ్స్ మిగలేటటువంటి పరిస్థితి ఏర్పడిందని తమ ద్వారా గౌరవసభ్యులకు మనవి చేస్తున్నాను మనము చూసుకుంటే మన ప్రభుత్వం 1986–87 లో వీటి డాపేణా ఇచ్చిన నిధులు చూస్తే రు. 28 కోట్లు మొత్తం వాటికి చేర్చవచ్చు. అదే రు. 45 కోట్లు రు. 28 కోటు తీసుకుంటే మొత్తం రు. 80 కోట్లు ఈ ఏడాది ముఖ్యమైన పట్టణాలలో కొన్నిటిలో సర్వే చేసిన పట్టణాలలో వినియోగించడానికి అవకాశం ఉంటుంది. ఇలా ప్రభుత్వం గ్రాంట్స్ రూపేణా ఇచ్చే నిధులు అయితేనేమి, మునిసిపాలిటీలలో ఉన్న నిధులు అయితేనేమి పూర్తిగా, సత్వరంగా వాటికి లెక్కలు చూపించి ఖర్చుపెట్టి ప్రజలకు చేరువగా తీసుకు వెళ్ళాలి అంటే ప్రజాప్రతినిధులుగా ఎన్నికైనటువంటి వారికి స్వేచ్ఛ ఉండాలి, వారు ఏవైనా మంచి కార్యక్రమాలు అనుకుంటే రేపు ఏమౌతుందో అనేటటువంటి పరిస్థితి వారిలో ఉండకూడదు; ఆ భయాందోళనలను తొలగించడం కోసమే ఈ డైరక్ట్ ఎన్నికలు చేపట్టడం జరిగింది. తద్వారా ప్రజాప్రతినిధులకు ఎక్కువగా స్వేచ్ఛ ఉండి వారు ప్రజలకు చేరువగా ఉండే దానికోసం ఏవైతే చేస్తున్నారో ఆ కార్యక్రమాలు పూర్తి చేయడానికి వారికి అవకాశం కల్పించడం కోసం ఈ బిల్లులో అనేకమైనటువంటి మార్పులు చేపట్టడం జరిగిందని తమ ద్వారా గౌరవసభ్యులకు మనవి చేస్తున్నాను.

దీనిలో మరి మనము తీసుకుంటే పార్టీ ప్రాతిపదిక మీద ఎన్నికలు పార్టీ ప్రాతిపదిక మీద ఎన్నికలు జరగడం మరి పూర్తిగా పార్టీ వారికి అనుకూలంగా ఉండి అదే పార్టీలో ఉండవలసిన పరిస్థితి, కొనసాగవలసిన పరిస్థితి, పార్టీలు మారిపోతే ఏవ్యాభావం ప్రజలలో వస్తుందనే నమ్మకముతో వారు పార్టీ ఇచ్చిన సందేశాన్ని, పార్టీ ఇచ్చిన కార్యక్రమాలు ప్రజలకు ఉపయోగపడడానికి అవకాశం ఉంటుందని చెప్పి పార్టీ సింబల్స్ పెట్టడం జరిగిందని తమ ద్వారా గౌరవసభ్యులకు మనవి చేస్తున్నాను. అదే విధంగా రిజర్వేషన్స్. ఇంతకుముందు రిజర్వేషన్స్ లేవు ఈ రోజున ఎస్.టి.లకు 4 నుంచి 6 శాతం, అదేవిధంగా ఎస్ సి.లకు 15 నుంచి 16 శాతం మరి బి.సి.లకు కొత్తగా 20 శాతం, లేడీస్‌కి 9 శాతం పెట్టడం జరిగిందని చెప్పి తమ ద్వారా గౌరవసభ్యులకు మనవి చేస్తున్నాను. కొంతమంది గౌరవసభ్యులు మాట్లాడుతూ దీనిలో లేడీస్‌కి అన్నగారు అన్యాయం చేశారు మరి వారికి ఉండవలసిన సీట్స్‌ను తగ్గించేశారని చెప్పడం జరిగింది. ఇందులో అన్యాయమైన విషయం ఏమీ లేదని చెప్పి మనవి చేస్తున్నాను. హైదరాబాదు మున్సిపల్ కార్పొరేషన్ ఆక్టులో ఇంతకు ముందు ఉన్న డివిజన్ ఏమి చెబుతోంది ఒక్కొక్క నియోజకవర్గానికి సంబంధించి ఒక్కొక్క లేడీ కార్పొరేటర్‌ను పెట్టాలని అప్పుడు నిర్ణయం తీసుకోవడం జరిగింది. అదే విధంగా వైజాగ్‌లో చూస్తే రెండు కాంస్టిట్యూయన్సీస్ కాబట్టి ఇద్దరు లేడీ కార్పొరేటర్స్ విజయవాడ తీసుకుంటే

ఇద్దరు వస్తున్నారు. ఈ రోజున అన్నగారు ప్రవేశపెట్టిన 9 శాతం లేడీస్ రిజర్వేషన్ తీసుకుంటే వైజాగ్‌లో 6, అలాగే విజయవాడలో 6 రావచ్చు. ఇక్కడ ఏమో తొమ్మిది మంది వస్తున్నారు. ఇట్లా తీసుకుంటే మొత్తం మూడు కార్పొరేషన్స్‌లో కలిసి 24 దాకా సీట్స్ వస్తున్నాయి. అంతకు ముందు ప్రవేశపెట్టబడిన దాని ప్రకారం 19 మాత్రమే వస్తున్నాయి అని మనవి చేస్తున్నాను. ఐడింటిటీ కార్డుల విధానం ప్రవేశపెట్టబడింది. దీని ఖర్చును ఎవరు భరిస్తారని చాలా మంది అడిగారు ఈ పద్ధతి దేశంలోనే ఎక్కడా లేదు. మొదటి సారిగా ఈ ఫోటో ఐడింటిటీని, తెలుగుదేశం ప్రభుత్వం ప్రవేశపెట్టింది. ఇది తెలుగుదేశం ప్రభుత్వం, ముఖ్యమంత్రి రామారావుగారు చేసిన నిర్ణయం. దీనికి ఎంతో సత్తా ఉండాలని శ్రేయోభిలాషులు చెప్పారు. పూర్తిగా స్వేచ్ఛాయుత వాతావరణంలో ప్రజలు తమకు కావలసిన మనిషిని ఎన్నుకోడానికి, భయాందోళనలు లేకుండా వెళ్ళి, ఓటు వేయాలంటే, గుర్తింపు కార్డు ఎంతో అవసరం. దీనితో లోనికి వెళ్లిన తరువాత బయటనే చెక్ చెయ్యడం జరుగుతుంది. పోలింగ్ కేంద్రంలోని వెళ్ళిన తరువాత ఏ ఇబ్బంది రాకుండా మరొక బూతులో రిగ్గింగు చేసే అవకాశం లేకుండా చేయడం జరుగుతుంది. ఒక మహానికి సంబంధించిన స్త్రీల ఫోటోల విషయం ఎట్లా అన్నారు. పాస్‌పోర్టులకి ఎట్లా ఫోటో తీసి కొంటారో, అదేరకంగా ఉండే ఆచారం పాటించడం జరుగుతుంది. దీని ఖర్చు ఎవరు భరిస్తారు అన్నారు. మునిసిపాలిటీ తాలూకు ఫైనాన్షియల్ స్టేటస్ పట్ల సభ్యులు ఆందోళన వెలిబుచ్చారు. ఈ స్టేటస్‌ని పెంచాలనే ప్రభుత్వానికి కూడా ఉంది. అదనపు భారం ఎవరి మీద పడుతుంది? ప్రభుత్వం భరిస్తుందా? అంటే వారి మీద పడకుండా, ప్రభుత్వం ఆలోచించి నిర్ణయం తీసుకొంటుంది? ఎం.ఎల్.ఎ.లు, ఎం.పి. లు కంటెస్ట్ చేసేటప్పుడు, ఎం.ఎల్.ఎ. పదవికి కానీ, ఎం.పి. పదవికి కానీ, ఎన్నిక అయి, కౌన్సిలర్‌కి కానీ, చైర్మన్‌గా కానీ అయితే; ఆ పదవికి ఎన్నటిలోగా ఖాళీ చేయాలనేదానికి 15 రోజులలోగా ఖాళీ చేయాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది గత చట్టంలో చైర్మన్ అని ఉండేది. అట్లా కాకుండా చైర్మన్, చైర్ పర్సన్ అనిచూచ్చడం జరిగింది. లేడీస్ ఎలక్టు అయితే, చైర్మన్ అనడం కాకుండా, చైర్ పర్సన్ అంటే బాగుంటుందనే ఉద్దేశంతో మార్పు చేయడం జరిగింది. మునిసిపల్ కార్పొరేషన్‌కి డైరెక్టు ఎన్నికలు చేపట్టాలనే నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఏ ప్రొవిజన్స్‌ని మునిసిపల్ కౌన్సిల్‌లో పెడుతున్నామో, అవే కార్పొరేషన్‌లో కూడా తీసుకొని రావాలి. ఈ రెండింటికి అవినాభావ సంబంధం ఉంది కనుక చిన్న చిన్న మార్పులు ఒకే విధంగా ఉండేట్లు చేయడం జరిగింది. మేయరుకి కానీ, డెప్యూటీ మేయరుకి కానీ పవర్స్ విడివిడిగా ఉంటాయి. మునిసిపల్ కౌన్సిల్‌ని తీసుకొంటే, చైర్మన్ కానీ, కౌన్సిలర్ కానీ ఒక వద్ద కూర్చుని నిర్ణయాలు తీసుకొంటారు. ఇక్కడ మేయర్‌కి కొన్ని, డెప్యూటి మేయరుకి

7-10 p. m.

కొన్ని, స్టాండింగు కమిటీకు కొన్ని పవర్స్ ఉంటాయి. ఎప్పుడయినా డెప్యూటీ మేయరు మేయరయితే కొన్ని పవర్స్ వస్తాయి. కనుకనే మూడు విధాలా చెప్పడం జరిగింది.

హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషన్ ఎన్నికలకి సంబంధించి, గత సంవత్సరమే ఎన్నికలు జరిగాయి కనుక వచ్చే నాలుగు సంవత్సరాల వరకూ పాత పద్ధతే కొనసాగాలని అఫీషియల్ ఎమెండుమెంట్ తీసుకొని రావడం జరిగింది. ఈ విధంగా అనేక మైన మార్పులని ఎన్నికల విధానంలో తెచ్చి, తద్వారా కార్పొరేషన్, మునిసిపాలిటీలని సమర్థవంతంగా పటిష్టంగా పని చేయడానికి అవకాశం కల్పించడానికి వీలుగా మార్పులు వచ్చేట్లు ఈ బిల్లును ప్రవేశపెట్టడం జరిగింది. గౌరవ సభ్యులు చేసిన సూచనలు పూర్తిగా గురించి 3, 4 అఫీషియల్ ఎమెండ్ మెంట్స్ వరకూ తెచ్చారు. ఇంకా రెండు, మూడు మిగిలి ఉండవచ్చును. సభ్యులు చెప్పిన వాటిని చాలా వరకూ ఆమోదించి, వాటినికూడా ఇందులో చేర్చడం జరిగింది. కనుక సభ్యులు ఆమోదించాలని కోరుతున్నాను.

(శ్రీ ఎం. ఓంకార్ :—ఈ సంస్థలకి, ఆర్థిక వనరులు చేకూర్చే విషయంలో ఒక స్టేట్ లెవెల్‌లో సైనాన్షియల్ కమీషన్ ఏర్పాటు చేయాలనేది ఒక సూచన. అట్లాగే పీటి కుండే పవర్స్‌ని గురించి కమిటీ వేయాలని అనేది ఆలోచించమని అడిగాము. ప్రభుత్వ వైఖరి ఏమిటి? బిల్లులోని క్లాజ్ 2 లో కేవలం 1955 సంవత్సరపు మునిసిపల్ చట్టానికి మాత్రమే ఇది వర్తిస్తుంది. క్లాజ్ 3 కేవలం హైదరాబాదు కార్పొరేషన్‌కి మాత్రం వర్తిస్తుంది స్త్రీలకి ఉన్న రిజర్వేషన్ 9 మంది ఉండాలనేది 1955 మునిసిపల్ చట్టానికి చేశారు. హైదరాబాదు చట్టానికి ఆ రకమైన సవరణ తేలేదు. చట్టరీత్యా హైదరాబాదు కార్పొరేషన్‌కి ఇప్పుడున్న 15 మంది స్త్రీలు అలాగే ఉంటారు. ఆ 9 మంది మిగతా మునిసిపాలిటీలకు మాత్రమే వర్తిస్తుంది. పైగా, హైదరాబాదు కార్పొరేషన్ చట్టాన్ని విశాఖ, విజయవాడలకు వర్తింపచేస్తూ, క్లాజ్ 4 లో పెట్టారు. ఆటోమాటిక్‌గా 15 మంది అనేది వాటికి కూడా వర్తిస్తుంది. మంత్రి గారు చెప్పిన ప్రకారం హైదరాబాదుకి కూడా 15 నుంచి 9 కి తగ్గుతుంది. మిగతా చోట్ల అదే విధంగా ఉంటుంది అన్నారు. చట్టరీత్యా ఇది ఎట్లా జరుగుతుంది.

(శ్రీ కె. కళా వెంకటరావు: — గౌరవ సభ్యులు అడిగినది అఫిసియల్ ఎమెండుమెంటులో తెచ్చాము. రిజర్వేషన్ ఏ పార్టీవదిక మీద తీసుకోవడం జరుగుతుందనేదది ఉంది. కనుక విశాఖపట్టణంలో 9 శాతం, హైదరాబాదులో 9 శాతం, విజయవాడలో 9 శాతం అక్కడున్న సీట్లని బట్టి చేయడం జరుగుతుంది.

(Mr. Speaker in the Chair)

(శ్రీ ఎం. ఓంకార్ :— అధ్యక్షా, "కొండ నాలికకు మందేస్తే, ఉన్న నాలుక పోయినట్లు" ఉంది. ఉన్న హక్కులకు భంగం వర్చడకూడదు. క్రొత్తవి ఇస్తే మంచిది.

(శ్రీ) కె. కళావెంకటరావు :— 15 శాతం రిజర్వేషన్ కాదు. నియోజక వర్గానికి ఒకటి పెట్టుకోవాలనే ఆ రోజున నిర్ణయం తీసుకోవడం జరిగింది. అట్లా అయితే హైదరాబాదుకి 12, విశాఖకు 2, విజయవాడకు 2 మొత్తం 16 అవుతాయి. ఈ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వలన, ఇప్పుడు డీలిమిటేషన్స్‌ని బట్టి చూస్తే, హైదరాబాదుకి 9, విశాఖకు 5, విజయవాడకు 5 మొత్తం 19 పెరుగుతుంది. 5 సీట్లు పెరుగుతాయి.

(శ్రీ) ఎం. ఓంకార్ :— హైదరాబాదు గురించి అడిగితే, విశాఖ, విజయవాడ లెక్క చెబితే ఎట్లా? హైదరాబాదు చట్టంలోని సెక్షన్ 5, సబ్ సెక్షన్ 3 క్లాజు ఎ మరియు బి క్రింద హైదరాబాదుకి 12, సికింద్రాబాద్ 3 మొత్తం 15 ఉన్నాయి. వీటి లెక్క అడిగితే వేరే వాటి గురించి చెబితే ఎట్లా? ఈ విషయం చెప్పండి.

(శ్రీ) ఎ. నరేంద్ర :— నియోజక వర్గానికి ఒకటి అనే నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. సిటీలో 12 మంది. ఒకటి కంటోన్‌మెంట్‌లో మొత్తం 13 ఉన్నాయి. ఏ బేసిస్ మీద చేశారు? ఆనాడు కౌన్సిల్‌లో సరోజినీ పుల్లారెడ్డి గారు మునిసిపల్ శాఖ మంత్రిగా ఉన్నప్పుడు నిర్ణయం తీసుకొన్నారు. ఎందరో డిమాండ్ చేశారు. 15 సీట్లు లేడీస్‌కి కేటాయించాలని. ఉన్నది తీసేయడం ఏమిటి? కనుక నియోజక వర్గానికి ఒకటి అనడం కరెక్టు కాదు సవరించుకోవాలి.

(శ్రీ) కె. కళావెంకటరావు :— ఇంతకు ముందు చట్టంలో పర్సంటేజీ లేదు. హైదరాబాదు కార్పొరేషన్‌కి సంబంధించినంత వరకూ అప్పటి ప్రభుత్వం నియోజక వర్గానికి ఒకటైనా ఉండాలని నిర్ణయం చేశారు. ఈ రోజు కూడా స్టేట్‌ని ఒక యూనిట్‌గా తీసుకొని 50 శాతం రిజర్వేషన్స్‌లో 20 బి.సి.లకి, 15 ఎస్. సి. లకి, 6 ఎస్. టి. లకి, 9 స్త్రీలకి చేయడం జరిగింది. 5 కార్పొరేషన్లలో కలిపి లేడీస్‌కి 19 వస్తాయి. 15 శాతం ఎస్. సి. లకు, 6 శాతం ఎస్. టి. లకు, 9 శాతం స్త్రీలకు ఇస్తే, స్టేట్ యాజ్ ఏ యూనిట్‌గా తీసుకొన్నందువల్ల, కార్పొరేషన్‌లో స్త్రీలకు మూడు ఇచ్చినందువల్ల, ఈ రోజు రిజర్వేషన్స్‌లో మూడు కార్పొరేషన్స్‌కు కలిపి 19 వస్తున్నాయి. అదే విధంగా గౌరవ సభ్యులకు నేను మనవి చేసేది–పూర్తిగా మిగతా పర్సంటేజ్‌లో స్త్రీలు కాంపిట్ చేయకూడదు అని నిబంధనలో ఏమీ లేదు. మాటికి మాటు 50 శాతం పోటీ చేయడానికి అవకాశం ఉంది. అయితే అలా వారు ముందుకు రావడం లేదని స్టేట్ యాజ్ ఏ యూనిట్‌గా తీసుకొని 9 శాతం పెట్టడం జరిగిందని మనవి చేస్తున్నాను. 7-20 p. m.

(శ్రీ) ఎం. ఓంకార్ :— అధ్యక్షా, ఆర్థిక వనరులపై, వాటికి ఇచ్చే అధికారాల విషయమై రెండు కమిటీలు వేరు వేరుగా వేయమని నేను సూచించాను. దానికి ప్రభుత్వ వైఖరి ఏమిటి?

(శ్రీ) కె. కళావెంకటరావు :— అధ్యక్షా, 1955 యాక్టులో రు. 50 వేలకు కమిషనర్‌కు పవర్స్ ఉంటే 1986లో దానిని రు. 2 లక్షలకు చేయడం జరిగింది. అదే నిధంగా రు. 2 లక్షల గురించి గౌరవ సభ్యులు కమిటీ వేయమంటున్నారు.

(శ్రీ ఎం. ఓంకార్ :— లోకల్ బాడీస్‌కు ఆర్థిక వనరులు సమకూర్చే విషయంపై ఆస్ట్రేలియా లెవెల్‌లో ఏ రకంగా అయితే రాష్ట్రాలకు ఆర్థిక వనరులు సమకూర్చడానికి కేంద్రం నుంచి ఏ నాటా ఎంత ఇవ్వాలనే దానికి ఫైనాన్స్ కమిషన్ ఉన్నట్లు, స్టేట్ లెవెల్లో కూడా ఫైనాన్షియల్ కమిషన్ లోకల్ బాడీస్‌కు వేయండి అని ఒక సూచన చేశాను. వీటికి అధికారాల విషయంలో ఏమేమి ఉండాలి అనే దానికి అఫీషియల్స్‌తో కానీ, లేకపోతే ఎం. ఎల్. ఏ. లతో కాని ఒక కమిటీ వేయమని చెప్పాను. ఈ రెండిటి గురించి ప్రభుత్వ వైఖరి ఏమిటి?

(శ్రీ కె. కళా వెంకటరావు :— అధ్యక్షా, గౌరవ సభ్యులకు చెప్పాను. మొదటి విషయానికి వస్తే ఇప్పుడు చూస్తున్న క్యాబినెట్ సబ్ కమిటీ దీనికి ఫైనాన్షియల్ రిసోర్సెస్ మునిసిపాలిటీలకు ఏ విధంగా పెంచాలనే ఆలోచనతో ఒక టెక్నికల్ ఎక్స్‌పర్ట్ కమిటీని ఒపీనియన్ ఇవ్వమని అడగడం జరిగింది. అది వచ్చిన తరువాత క్యాబినెట్ సబ్‌కమిటీ దానిని పరిశీలించి, క్యాబినెట్‌కు సమర్పిస్తుందని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. అధికారాల గురించి వారు చెప్పారు. అధికారాల గురించి చెప్పేటప్పుడు ఒక విషయం చెప్పాలి. నేను మంత్రి అయిన తరువాత ఈ మూడు కార్పొరేషన్లు చూశాను. అలాగే కొన్ని మునిసిపాలిటీలు చూసాను. దీని గురించి ప్రజాప్రతినిధులు కాస్త బాగా వర్క్ చెయడానికి, వారు ముందుకు పోవడానికి ఎక్కడయితే అవకాశం ఉందో, దానికి ప్రత్యేక అధికారాలు ఇచ్చి చేలాయించాలని, పూర్తి సంకల్పంతో పని చేయండి, తప్పకుండా వనరులు చేకూరుతాయి అని చెప్పడం జరిగింది. ఉన్నటు వంటి అధికారులతో పని చేయించే అధికారం ఉన్న యాక్టులో ఉంది. దానిని పూర్తిగా ఉపయోగించినట్లయితే సక్సెస్ అవుతారని చెప్పడం జరిగింది. ఈ ఎడాది ఒక కార్పొరేషన్‌లో పేరు చెప్పను కాని అక్కడ రు. 7 కోట్లు అధికంగా వున్న యాక్టు ప్రకారం వాళ్లు రిసోర్సెస్ ఒక సంవత్సరంలో పెంచుకోవడంలో జరిగిందని మనవి చేస్తున్నాను.

Sri Mohd Mukarramuddin:—Sir, Will the Government consider to appoint an independent Commission, on the lines of the Election Commission of India, to hold elections for various local bodies like Municipalities and Panchayats so that the conduct of elections are ensured?

(శ్రీ కె కళా వెంకటరావు:—అధ్యక్షా, కమీషన్ను వేయడం అనేది ఎలక్షన్ను జరపడం కోసం. లోకల్ బాడీస్ కంప్లీట్‌గా స్టేట్ సబ్జెక్టు కాబట్టి ఈ ఐడెంటిటీ కార్డ్సు వాడే సిస్టం. మనకు సంబంధించిన సబ్జక్టు అవుతుందని మనవి చేస్తున్నాను.

Sri Mohd. Mukarramuddin:—There should be an independent body to ensure impartial elections. Will the Government consider it?

శ్రీ ఎం. వి చౌహాన్ (దేవరకొండ) :— అధ్యక్షా, మునిసిపల్ శాఖా మాత్యులు మునిసిపాలిటీ బిల్‌కు సంబంధించిన దానిలో మూడవ పేజీలో లాస్టు లైన్‌లో 15 శాతం సీట్లను ఎస్.సి. లకు అని ఉంటే, మంత్రిగారు 15 నుంచి 16కు పొడిగించడం జరిగింది అన్నారు కానీ ఈ 16 జనరల్ రిజర్వేషన్‌లోవి. కానీ ఒక దానిలో ముఖ్య మంత్రిగారి బొమ్మలతో ఉన్న దానిలో 15 నుంచి 16కు విస్తరింప చేసామని ఉంది కానీ బిల్లులో 5 శాతం అని ఉంది. 15 నుంచి 16 కు ఇవ్వబడిందని ఒకటి చెప్పారు. రాంగ్ ఇన్ఫర్మేషన్ ఇచ్చారు. ఎస్.టి. లకు 4 నుంచి 6 శాతానికి పెంచామన్నారు. అది ఈ ప్రభుత్వం కల్పిస్తున్నది అన్నారు. సెంట్రల్ గవర్నమెంటు ఆల్ డిపార్టుమెంట్సులో, ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్‌లో స్టూడెంట్లకు, టీచింగు స్టాఫ్‌కు 6 శాతం రిజర్వేషన్సు ఇవ్వాలని కేంద్రం వారు మొదటి నుంచి ఇస్తున్నారు. మన రాష్ట్రంలో 4 శాతం మొన్నటి వరకూ ఇచ్చారు. ఈ ప్రభుత్వం చేసింది అనే దానిని, చేసినందుకు సంతోషిస్తాము కానీ ముందుగా మీరేమీ చేయలేదు. కేంద్రం వాళ్లు కూడా చేసారు. దీనిని గురించి మీరు లేని దానిని చేసినట్లుగా చెప్పారు. మీరు చేసిన దానిని మీరు చెప్పుకోండి. నా మొదటి పాయింటుకు క్లారిఫికేషన్ కావాలి. ఈ 15 శాతం బిల్లులో ఉన్న దానిని విశ్వసించాలా? లేదా ముఖ్యమంత్రిగారి బొమ్మలతో ఉన్న దానిలో 16 శాతం దానిని విశ్వసించాలా? మంత్రిగారు 16 శాతం అన్నారు. ఈ రెండింటిలో ఏది నిజం అనుకోవాలి?

శ్రీ కె. కళా వెంకటరావు:—అధ్యక్షా, నేను అప్పుడు 15 అనబోయి 16 అని వెంటనే కరక్టు చేసుకొన్నాను. 14 నుంచి 15 చేసామని, 4 నుంచి 6 చేసామనీ నేను చెప్పాను. గౌరవ సభ్యులకు తమరి ద్వారా మళ్లీ చెబుతున్నాను.

శ్రీ ఎన్. అమరనాథరెడ్డి:—అధ్యక్షా, ఈ గుర్తింపు కార్డును ఓటర్స్‌కు ఇస్తామని మంత్రిగారు చెప్పారు. గుర్తింపు కార్డులలో ఫోటో తప్పని సరి అని చెప్పారు. మామూలు కార్మికుడు, పేదవాడు ఫోటో స్వంతంగా వేసుకోవాలంటే ఇబ్బంది వస్తుంది. పొలిటికల్ పార్టీస్ తీసి ఇవ్వాలంటే వాళ్లకు అబ్లిగేషన్ అవుతుంది. అది కాకుండా ప్రభుత్వమే ఐడెంటిటీ కార్డులతో పాటు ఫోటో వేసి — మరలా దానికి కాన్వాసింగ్ లా లేకుండా — రొటీన్ ఓటర్స్ లిస్టుతో ఎన్‌రోల్ మెంటుతోపాటు ఈ ఫోటో ఖర్చు కూడా ప్రభుత్వమే భరించే కార్యక్రమం పరిపూర్ణంగా చేసి, ఇబ్బంది లేకుండా చేస్తుందా?

శ్రీ కె. కళా వెంకటరావు.—అధ్యక్షా, మొదటే గౌరవ సభ్యులకు మనవి చేసేటప్పుడు హౌసులో చెప్పడం జరిగింది. ఫోటో ఐడెంటిటీ కార్డులు సప్లయి చేస్తామన్నాము. ఫోటోతో ఐడెంటిటీ కార్డు సప్లయి చేస్తాము. ఓటు వేయడానికి ఓటరుని నీవే ఫోటో తెచ్చుకో అని అడగడం జాగుండదు. నేను ముందుగానే డిస్‌కస్ చేయడం జరిగింది.

(శ్రీ) ఎం. రామకృష్ణారావు:—అధ్యక్షా, ఇందులో మునిసిపల్ కౌన్సిలర్ గా పోటీ చేసే వాళ్లు అధ్యక్షులుగా పోటీ చేయకూడదు, అధ్యక్షుడు నేరుగా పోటీ చేయాలని చెప్పారు. దాని విషయంలో అడిగాము. ఏమీ చెప్పలేదు. కౌన్సిలర్ అధ్యక్షుడిగా నేరుగా ఉన్నవాడు పోటీ చేయకూడదా? అది పరిగా లేదు.

(శ్రీ) కె. కళా వెంకటరావు :—అధ్యక్షా, ఒకే వ్యక్తి, ఒక పట్టణానికి చెందిన వ్యక్తి అదే కౌన్సిల్‌లో, కౌన్సిలర్‌గా, మరలా చైర్మన్‌గా లేదా రెండింటికి పోటీ చేయకూడదు. కౌన్సిలర్ గా నిలబడి, మరలా 15 రోజులలో ఎలక్షన్ను పెట్టడం కష్టం. మునిసిపల్ కౌన్సిల్, కార్పొరేషన్‌కు, గవర్న మెంటుకు అది చిన్న కొనుకు సంబంధించినదయితే ఫైనాన్షియల్ బర్డెన్ ఎక్కువ అవుతుంది. వీటో ఒక దానికి పోటీ చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకొంది.

شری محمد امان اللہ خان :— جناب اسپیکر صاحب - فوٹوس کے تعلق سے منسٹر صاحب نے اپنے جواب میں یہ کہا کہ پاسپورٹ بناتے وقت لیڈیس اپنے فوٹو لگاتے ہیں - منسٹر صاحب کو معلوم ہونا چاہئے کہ زیادہ سے زیادہ ۱۰ فیصد لیڈیس فوٹو لگاتے ہیں لیکن جب حج کو جاتے ہیں اسوقت بھی مسلم عورتوں کو اس سے مستثنیٰ دیا گیا ہے - جبکہ دستور ہند میں ہم کو اپنے مذہب پر چلنے کی اجازت دی گئی ہے لیکن یہ ہمارے مذہب میں مداخلت ہوگی - اب رہا دوسرے ملکوں میں اس پر عمل نہیں ہو رہا ہے تو ہمیں کیا - اگر کوئی مسلم اسلامی اصولوں پر عمل نہیں کر رہا ہے تو اسکا مطلب یہ نہیں کہ مسلمانوں کے اجتماعی مفادات پر دکھا پہونچے - شناختی کارڈ کا جو عورتوں پر بھی لزوم کیا گیا اس سے ہمارے مسلم عورتوں کو مستثنیٰ رکھا جانا چاہئے -

(శ్రీ) కె. కళా వెంకటరావు :— అధ్యక్షా, గౌరవ సభ్యులకు మనవిచేసేది 7-30 p.m.
ఇందులో పర్సనల్ లాలో ఇన్వాల్వ్‌మెంట్ ఏమీ వుండదు. మరి దానికి ఆమ గుణంగానే ఈ ఫోటో ఐడెంటిటీ కార్డులు తీసుకోవడానికి ముస్లిం లేడీస్‌ను అక్కడ వుంచడం జరుగుతుంది. చెకింగ్ చేయడానికి కూడా ముస్లిం లేడీస్ నే వుంచడం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

شری محمد امان اللہ خان :— فوٹو لینے کا سوال ہی پیدا نہیں ہوتا - جبکہ ہم کو دستور ہند میں ہمیں اس بات کا تیقن دیا گیا ہے کہ ہم ہمارے مذہب پر چلنے کا اختیار دیا ہے - مسلم خواتین کو شناختی کارڈ سے مستثنیٰ کردیا جائے یا اس مسئلہ کو الکشن آف انڈیا سے رجوع کیا جائے -

(శ్రీ) ఎన్. ఇంద్రసేనారెడ్డి :— మేయర్‌ను తీసి వేసిన ఒక సంవత్సరం తరువాత అ ఖాళీ ప్లేసన్‌లో తీసుకోడానికి మరల రెండు సంవత్సరములు అన్నారు. దానిని తగ్గించాలని సభ్యులందరు కోరారు. మేయర్ రెండు

సంవత్సరముల వరకు పదవిలో వుండవచ్చని ఎందుకొరకు చెప్పలేదు ? హైదరాబాద్, విశాఖపట్టణం, విజయవాడ ఈ మూడింటిని మునిసిపల్ యాక్ట్ క్రింద తీసుకరావాలని చూస్తున్నారు. ఇక్కడ వుండే ఎలక్ట్రిసిటీ, వాటర్ వర్క్సు మునిసిపాలిటీ క్రింద తీసుకోకుండా ప్రైవేట్‌కు పెట్టారు కాబట్టి అది కూడా మునిసిపల్ లిమిట్స్‌లోకి తీసుకువస్తారా ? అదే రకంగా ఐడెంటిటీ కార్డ్స్ సిస్టమ్ ముస్లిం కంట్రీస్‌లో వున్నది కాబట్టి అక్కడ కూడా మనకు అభ్యంతరం వుండకూడదని నా సలహా.

شری محمد امان اللہ خان :۔ مسلم پرسنل لا میں طلاق کا مسئلہ ہوگا لیکن سارے ممالکوں میں پرسنل لا کا مسئلہ ہی نہیں ہے۔ یہاں پر اگر کوئی اسلامی اصولوں پر عمل پیرا نہیں ہے تو اس کا مطلب یہ نہیں کہ مسلم پرسنل لا میں مداخلت نہیں ہوگی۔

(శ్రీ కె. కళా వెంకటరావు :— అధ్యక్షా, ఏదయినా మేయర్ ఎలక్షను ఖాళీ ఏర్పడితే రెండు సంవత్సరములు వరకు క్లైమ్ ఎందుకని వారు చెప్పడం జరిగింది. పరోక్షంగా ఎన్నికలు జరిగేటప్పుడు కనీసం ఆరు మాసాలయినా పడుతుంది. ఆరు మాసాలలో ఏదయినా అవకాశం లేనప్పుడు మాగ్జిమమ్ రెండు సంవత్సరాలని పెట్టడం జరిగింది. కాని రెండు మాసాలలోనో, మూడు మాసాలలోనో జరపకూడదనే విషయం అక్కడ లేదు. మాగ్జిమమ్ రెండు సంవత్సరాలని మాత్రమే చెప్పడం జరిగిందని మనవి చేస్తున్నాను.

مسٹر اسپیکر :۔ آج یہ مسئلہ یہاں ختم ہونے والا نہیں ہے۔

شری محمد امان اللہ خان :۔ کیا ہمیں حق نہیں ہے ایسا ہونگا تو ضرور ہمارے پرسنل لا میں مداخلت ہوگی۔

مسٹر اسپیکر :۔ یہ مسئلہ یہاں ختم ہونے والا نہیں ہے یہ مسئلہ اور آگے بڑھنے والا ہے۔

شری محمد امان اللہ خان :۔ جناب اسپیکر صاحب۔ آپ تو ہمارا تحفظ کیجئے اس مسئلہ کو الکشن کمیشن آف انڈیا سے رجوع کرنے کیلئے کہیں۔

ڈاکٹر وزارت رسول خان :۔ آپ خود بھی واقف ہیں۔ آپ کے خود کئی مسلم دوست ہیں۔

(శ్రీ వి. రామభూపాల్ చౌదరి:—మెజారిటీ ఆఫ్ కౌన్సిలర్స్ వేరే పార్టీకి సంబంధించినప్పుడు మరి చైర్మన్, కౌన్సిలర్స్ మధ్యన కోఆర్డినేషన్ ఎలా వుంటుందో వివరిస్తారా? లేక మెజారిటీ ఆఫ్ కౌన్సిలర్స్ వేరే పార్టీకి సంబంధించినప్పుడు ఆ చైర్మన్‌ను ఏమన్నా సూపర్‌సీట్ చేస్తారా ? డైరెక్ట్ ఎలక్షన్స్ కాబట్టి ముఖ్యంగా మేయర్ ఎలక్షన్స్ ఎంతో ఖర్చుతో కూడినవి కాబట్టి ప్రభుత్వం ఏమయినా ఈ ఎలక్షన్ ఎక్స్‌పెండిచర్‌ను భరిస్తుందా ?

شری محمد امان اللہ خان :۔ اگر حکومت عددی طاقت پر اس بل کو کرنا چاہینگی تو یہ مسئلہ سڑکوں پر آجائیگا ۔

مسٹر اسپیکر :۔ یہ مسئلہ سڑکوں پر نہیں آنا چاہئے ۔

شری محمد امان اللہ خان :۔ اگر حکومت سمجھتی ہے کہ یہ ہمارے مذہب میں مداخلت نہیں ہے تو ہم احتجاج کرینگے ایسا نہیں ہونا چاہئے کیونکہ ہندوستان میں جمہوریت ہے ۔

مسٹر اسپیکر :۔ یہاں جمہوریت ہے آپ کو اگر تشفی نہیں ہو رہی ہے تو کیا یا دو گھنٹہ میں یہ مسئلہ حل ہونے والا نہیں ہے ۔ اگر یہ قانون پاس بھی ہو جائے اور قانون دستور ہند کے خلاف ہو تو آپ پر لاگو نہیں ہوگا ۔ آپ عدالت سے رجوع ہوسکتے ہیں ۔

ڈاکٹر وزارت رسول خان :۔ جناب اسپیکر صاحب آپ کا مطلب یہ ہے کہ اگر یہ قانون بن جائے اور یہ قانون دستور ہند کے خلاف ہو تو ہم عدالت کے ذریعہ اپنا حق حاصل کریں ۔

شری محمد امان اللہ خان :۔ مسلم پرسنل لا میں مداخلت ہو رہی ہے ہم یہاں پر بیٹھ کر کیا کہیں سراسر یہ تو ظلم ہو رہا ہے ۔ جناب اسپیکر صاحب آپکا ضمیر خود محسوس کر رہا ہے کہ مسلم پرسنل لا میں مداخلت ہو رہی ہے ۔ آپ عددی طاقت پر مسلم پرسنل لا میں مداخلت کر رہے ہیں ۔ جناب اسپیکر صاحب اس بل کو معطل کیا جائے ۔

مسٹر اسپیکر :۔ جب ایک سپریم کورٹ کے فیصلہ کے باوجود پارلیمنٹ نے ایک قانون بل کے ذریعہ پاس کیا ۔ جہاں بھی گورنمنٹ ایسا محسوس کرتی ہے بل کے ذریعہ قانون پاس کرتی ہے ۔ یہ بل پاس ہونے سے دنیا ختم ہونے والی نہیں ہے ۔ کوئی آسمان ٹوٹنے والا نہیں ہے ۔ جمہوریت کے کچھ اصول ہوتے ہیں اسی اصول پر بل پاس کئے جاتے ہیں ۔

شری محمد امان اللہ خان :۔ یہ ہمارے بنیادی حقوق ہیں ۔

مسٹر اسپیکر :۔ اس سے بڑھ کر منسٹر صاحب اور کچھ بھی نہیں کہہ سکتے ۔

مسٹر اسپیکر :۔ اس ملک میں جتنے حصہ دار ہم ہیں اتنے ہی آپ بھی ہیں ۔ یہاں پر کسی کو ٹھیپ لگانا یا ڈک پھونچانا کا مطلب نہیں ہوتا ۔ یہاں پر جمہوریت ہے ۔

شری محمد امان اللہ خان :۔ منسٹر صاحب کو چاہئے کہ ایسا نہ کہیں اسپیکر صاحب آپ نے جو اپنے خیالات ظاہر کئے ہیں بہت ہی اچھے ہیں ۔ میں کہنے کا مطلب یہ ہے کہ اس مسئلہ کو سلکٹ کمیٹی سے رجوع کیا جائے یا الکشن کمیشن سے رجوع کیا جائے تاکہ اس پر غور ہوسکے ۔

مسٹر اسپیکر :۔ میں آپ کے احساسات سے واقف ہوں ۔ یہاں کسی کو مجاز نہیں کہ کسی کو ٹھیس پہونچانے کا ۔ آپ کو چاہئے کہ جتنے بھی لوگوں کو ٹھیس پہونچائے اتنے ہی لوگوں کو سمجھانا پڑیگا ۔ شناختی کارڈ جو جاری کرنے والے ہیں اس پر ببلک کے خیالات کو بھی ملحوظ رکھنا پڑھتا ہے ۔ اور یہ بھی دیکھنا پڑھا ہے کہ اس شناختی کارڈ کے کیا مضر اثرات ہونے والے ہیں ۔

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :— పాయింట్ ఆఫ్ ఆర్డర్ సార్. ఇప్పుడు రిప్లయి పూర్తి అయిన తరువాత మా యొక్క క్లారిఫికేషన్స్ కూడా పూర్తి అయిన తరువాత అమెండ్‌మెంట్‌లు తీసుకొన్నప్పుడు మాట్లాడుకోవచ్చు.

మిష్టర్ స్పీకర్ :— రామభూపాల్ చౌదరిగారు ఏదయితే చెప్పినారో....

శ్రీ కె. కళా వెంకటరావు:—అధ్యక్షా, ఎలక్ట్రిసిటీ ఛార్జెస్‌కు సంబంధించి నంతవరకు మునిసిపాలిటీలు, కార్పొరేషన్‌లు ఇంతవరకు బేర్ చేస్తున్నాయి. మెట్రోవాటర్ వర్క్స్‌కు సంబంధించినంతవరకు అది చూసుకొంటుంది. డైరెక్ట్‌గా దానికి మునిసిపాలిటీతో సంబంధం లేదు.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :— వేమ అడిగింది చార్జెస్ గురించి కాదు.

మిష్టర్ స్పీకర్ :— ఈ రెండు వ్యవస్థలను మునిసిపాలిటీలకు అప్పజెబు తారా లేదా అనే విషయం చెప్పాలి.

శ్రీ కె. కళా వెంకటరావు :—వాటర్‌కు సంబంధించినది, ఎలక్ట్రిసిటీకి సంబంధించినది మునిసిపాలిటీలే చూసుకొంటున్నాయి.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :—మరలా ఒకసారి క్లారిఫై చేస్తాను. ఇప్పుడు విజయవాడ, విశాఖపట్టణం కార్పొరేషన్ లిమిట్స్‌లో వాటర్ వర్క్స్, ఎలక్ట్రిసిటీ వర్క్స్ అడ్మినిస్ట్రేషన్స్ వున్నాయి. ఇప్పుడు హైదరాబాద్‌లో మాత్రం ఆ రకంగా కాకుండా సపరేట్‌గా వున్నాయి. ఏదయినా వాటర్ గురించి కాని, ఎలక్ట్రిసిటి పోల్స్ గురించి కానీ వుంటే అది మునిసిపల్ కార్పొరేషన్‌తో సంబంధం లేదు: మేయర్‌కు కాని, జనరల్ బాడీకి కానీ, కమిషనర్‌కు కాని సంబంధం లేదు. కాబట్టి యిబ్బంది కలుగుతున్నది. ఈ రెండు యింతకుముందు మునిసిపల్ కార్పొరేషన్‌లో వుండేవి. వాటిని వేరే చేశారు ఈ రెండింటిని కూడా దీనిలో తీసుకువచ్చే ఆలోచన చేస్తే బాగుంటుంది.

శ్రీ కె. కళా వెంకటరావు :—అధ్యక్షా, వారు చెప్పిన సజషన్‌ను పరిశీలించడం జరుగుతుందని మనవిచేస్తున్నాను.

శ్రీ వి. రామభూపాల్ చౌదరి :—మంత్రిగారిని నేను అడిగిన దానికి సమాధానం చెప్పమనండి. సమన్వయం ఏ విధంగా చేస్తారు. చైర్మన్ ఒక పార్టీకి సంబంధించి, మెజారిటీ ఆఫ్ ది కౌన్సిలర్స్ వేరే పార్టీకి సంబంధించినప్పుడు ఆ సమన్వయం ఏమిటి? ప్రభుత్వం యొక్క స్టాండ్ ఏమిటి?

శ్రీ కె. కళా వెంకటరావు :—ఉన్న యాక్టులోని ప్రొవిజన్స్ ప్రకారం 7-40 p.m.
కౌన్సిల్‌లో మెజారిటీ డెసిషన్ అమలుజరపడం జరుగుతుందని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎం. భాగారెడ్డి :—మిస్టర్ స్పీకర్, సర్, గౌ. సభ్యులు అడిగింది తమరు అర్థం చేసుకున్నారు. వారు క్లియర్‌గా అడిగారు. విజయవాడలోగాని, వైజాగ్‌లోగాని ఏ పద్ధతి అయితే అవలంబించారో, అదే యిక్కడ కూడా ఎక్స్‌టెండ్ చేస్తారా? అని వారు అడిగారు. మూడు కార్పొరేషన్సులోను ఒకే సిస్టమ్ వుండడం మంచిది. ఇక్కడ సిటీ నుంచి ఎలెక్ట్ అయిన వారికి ఇక్కడ వున్న సమస్యలు బాగా తెలుసు, ఎలక్ట్రిసిటీగాని, నీటి సరఫరా విషయం గాని, ఒక యిబ్బంది వచ్చినప్పుడు ఒక సిటిజెన్ కార్పొరేషన్ వద్దకు పోతే, వారు మాకు సంబంధం లేదంటే, ఇంకొక డిపార్టుమెంటుకు, ఇంకొక డిపార్టుమెంటుకు, తిరగకుండా-అక్కడ ఒక సిస్టం, ఇక్కడ ఒక సిస్టం గాకుండా, అక్కడ వున్న పద్ధతి ఇక్కడకూడా ప్రవేశపెడితే, హైదరాబాద్ పౌరులకు సౌకర్యం కలుగుతుంది, దానిపై, ఆలోచిస్తామంటున్నారు, ఇందులో ఆలోచించవలసినదేమీ లేదు. మంత్రిగారు యిప్పుడే అక్కడ ఉన్న సిస్టమ్ యిక్కడ కూడా ఎక్స్‌టెండ్ చేస్తామని చెబితే సరిపోతుంది. లేక, యిక్కడ వున్న సిస్టమ్ అక్కడికి ఎక్స్‌టెండ్ చేస్తారా? అదయినా చెప్పండి, నిజానికి, విజయవాడ పట్టణానికి ఒక పద్ధతి, వైజాగ్‌కు ఒక పద్ధతి, హైదరాబాద్‌కు మరొక పద్ధతి గాకుండా రాష్ట్రమంతటా ఒకే పద్ధతి వుండాలి, ఒకే రూల్సు ఉండాలి.

మిస్టర్ స్పీకర్ :—ఇది యీ బిల్లుకు సంబంధించింది కాకపోయినా, ఒక సజెషన్‌గా దీనిని ప్రభుత్వం పరిశీలించవచ్చు.

శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు :—అధ్యక్షా, కార్పొరేషన్‌లో మేయరు అందరికంటే వున్నతమైన వారు. ఎందుకంటే—డైరెక్టుగా ఎన్నుకోబడివా, ఇన్‌డైరెక్టుగా ఎన్నుకోబడినా, ప్రజలచేత ఎన్నుకోబడిన ఉన్నతమైన వ్యక్తి, ప్రజలచే, అత్యధిక జనాభాచే ఎన్నుకోబడిన మేయరుగారికి సరియైన న్యాయం జరగాలి; ఆయనశక్తి సామర్థ్యాలను సరిగా ఉపయోగించుకోవాలంటే కమీషనర్ కంటె పెచ్చుగా ఎగ్జిక్యూటివ్ అధికారాలు వారికి యివ్వాలి. అప్పుడే డెమొక్రసి సార్థకమవుతుంది. ఎక్కువ ఓట్లు కాదు; ఎక్కువ అధికారాలు యివ్వాలి. కమీషనర్‌కంటె ఎక్కువ ఎగ్జిక్యూటివ్ అధికారాలు యివ్వాలి. అది యీ బిల్లులో లేదు. దాని గురించి ఏమి ఆలోచిస్తున్నారు? అలాగే,

అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ, మునిసిపల్ కార్పొరేషన్ రెంటి యొక్క పరిధులు పరస్పరం ఘర్షణలోకి రావడంవల్ల భవిష్యత్తులో కార్యక్రమాలు దెబ్బతింటాయని చెప్పాము, దాని గురించి కూడా బిల్లులో స్పష్టంగా లేదు. మంత్రిగారు వాటి గురించి చెప్పాలి.

శ్రీ కె. కళా వెంకటరావు:— అధ్యక్షా, ఆల్ ఇండియా లెవెల్‌లో మేయర్లు అందరికీ పవర్స్ ఒకే విధంగా వున్నాయని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా, మినిస్ట్రీ ఆఫ్ వర్క్స్ అండ్ హౌసింగ్ వారు మేయర్స్ కాన్‌ఫరెన్స్ పెట్టడం జరిగింది వారు వేసిన బుక్ మేము పరిశీలించడం జరిగింది. ఆలిండియా లెవెల్‌లో మేయర్లు అందరికి పవర్స్ ఒకే విధంగా వున్నాయి.

శ్రీ సి.హెచ్. రాజేశ్వర రావు:— ఆలిండియా లెవెల్‌లో ఒకే విధంగా వున్నా, ఆ విషయంలో మన రాష్ట్రం ముందంజ వేయవచ్చు, మన రాష్ట్రం ఆదర్శాభిప్రాయంగా ముందుకు పోవచ్చు. మీరు మేయరును లక్షల జనాభాతో డైరెక్ట్‌గా ఎన్నిక చేస్తున్నప్పుడు, ఆయనకు ఎగ్జిక్యూటివ్ అధికారాలు యిచ్చి ఆయన సర్వీసెస్ వుపయోగించుకోవచ్చుగదా ఎందుకని ఆ విషయంలో చొరవ తీసుకోవడం లేదు?

శ్రీ కె. కళా వెంకటరావు:— తప్పకుండా ఆలోచించి ఆ విషయంలో చర్యలు తీసుకుంటామని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎ. నరేంద్ర:—అధ్యక్షా, ఇప్పుడు ఓటర్సు లిస్ట్సు తయారు చేస్తున్నామంటున్నారు, ఫోటోస్‌తో. దానికి ఎంత ఖర్చు అవుతుందో ప్రభుత్వం ఆలోచించిందా? ఎంత ఖర్చవుతుంది? ఆ ఖర్చు ప్రభుత్వం ఎక్కడ నుంచి కేటాయిస్తుంది? కార్పొరేషన్ ద్వారానా, లేక ప్రభుత్వమే చేస్తుందా? చెప్పాలి. అట్లాగే, ఆ ఓటర్సు లిస్టు ముందుగా పొలిటికల్ పార్టీస్‌కు యిస్తారా; అదంతా కన్‌ఫర్మ్ అయిన తరువాతనే పబ్లిష్ చేస్తారా? తరువాత, కౌన్సిల్ వున్నప్పుడు 'కౌన్సిలర్' అంటున్నారు, ఇప్పుడు కార్పొరేషన్ వుంది: అందుకని 'కార్పొరేటర్' అని పెట్టాలి. అట్లా పెట్టడానికి మీకేమైనా అభ్యంతరముందా?

శ్రీ కె. కళా వెంకట రావు:—ఎగ్జిస్టింగ్ యాక్టులో కౌన్సిలర్ అని సంబోధించడం జరిగింది, అందువల్ల అట్లాగే వుంచడం జరిగింది.

శ్రీ ఎ. నరేంద్ర:— యాక్టులో అమెండుమెంటు తీసుకువస్తున్నారు, కౌన్సిలర్ కు బదులు 'కార్పొరేటర్' అని పెడితే బాగుండేది గదా. మక్కికి మక్కి చొప్పించడంగాక, మార్పు తీసుకువస్తున్నప్పుడు అవి సరిగా మార్పు చేస్తే గుంచిది గదా, కౌన్సిల్ వున్నప్పుడు కౌన్సిలర్ అనవచ్చు, కార్పొరేషన్ వున్నప్పుడు కార్పొరేటర్ అని వుండాలిగాని, కౌన్సిలర్ అని అనడంలో అర్థమేమిటి....

శ్రీ పాలచోల్ల విద్యాసాగర రావు:— కార్పొరేషన్‌కు మార్చాలంటే అని పెట్టాలి, ఎక్కడయినా అదే విధంగా వుంటుంది, అక్కడ దీనిని మార్చవల్ల సమస్యేమీ లేదు.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి:— లేకపోతే — 'తెలుగు కార్పొరేటర్' అని పెట్టండి, మాకు అభ్యంతరం లేదు.

శ్రీ ఎ. నరేంద్ర —సవరణ తీసుకువచ్చినప్పుడు అన్నీ సమగ్రంగా సవరించుకోవడం అవసరం...

శ్రీ కె. కళా వెంకటరావు — 'కౌన్సిలర్' కు 'కార్పొరేటర్'కు డిఫరెన్స్ ఏమీ లేదు, సవరణ అంగీకరిస్తే దానిని మార్చడానికి అభ్యంతరమేమీ లేదని తమ ద్వారా మనవిచేస్తున్నాను.

Sri A. Narendra:— This is the appropriate stage where you can substitute the word 'corporator' for 'councillor'.

శ్రీ మహమ్మద్ జానీ:— అధ్యక్షా, 6–78 (ఎ) క్రింద మెజారిటీ కౌన్సిల్ చేసిన తీర్మానాన్ని కమిషనర్...

మిస్టర్ స్పీకర్ :— ఆ విషయాలు అమెండుమెంట్సు వచ్చినప్పుడు పరిశీలిద్దాం.

శ్రీ సి. నర్సిరెడ్డి:— అధ్యక్షా, ఒక విషయం మీద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకురావాలి. బిల్లు డ్రాఫ్ట్ చేసి, శాసనసభ ముందు ప్రవేశపెడుతున్నప్పుడు సరిగా చూస్తున్నారో, లేదో అర్థం కావడం లేదు. చాలా తొట్రుపాట్లతో బిల్లు ప్రవేశపెడుతున్నారు. సరియైన సమయం తీసుకుని, బాగా ఆలోచించి, సరిగా వుందో లేదో పరిశీలించి, సరిగానే వుందనుకున్న తరువాత ప్రవేశపెడితే బాగుంటుంది. కౌన్సిలర్, కార్పొరేటర్ వంటి చిన్నచిన్న తప్పులు కూడా దొర్లుతున్నాయి. ఇకముందయినా ఇటువంటి తప్పులు చెయ్యకుండా బిల్లును జాగ్రత్తగా చూసి ప్రవేశపెట్టమని చెబుతున్నాను.

శ్రీ కె. కళా వెంకటరావు:— కౌన్సిలర్, కార్పొరేటర్ అది తప్పు కాదు, ప్రభుత్వ ఉద్దేశం ముందే మనవిచేశాను....

మిస్టర్ స్పీకర్:— జనరల్‌గా హేస్టి డ్రాఫ్టింగ్ ఎవాయిడ్ చెయ్యమని చెబుతున్నారు

శ్రీ కె. కళా వెంకటరావు:— ఆ సూచనను ఒప్పుకున్నామని చెప్పాను. అది తప్పు క్రింపకు రాదు.

శ్రీ నాయని నరసింహారెడ్డి:— అధ్యక్షా, ఐడెంటిటీ కార్డుల ఎలక్షన్లకు పదిహేను రోజులు ముందు — 15 డేస్ బిఫోర్ ఎలక్షన్సు– యిస్తామని అన్నారు. ఆ సమయం సరిపోదు. కనీసం నెల రోజుల ముందయినా యిచ్చే కార్యక్రమం ఆలోచిస్తారా?

(శ్రీ) కె. కళా వెంకటరావు:— పదిహేను రోజులకు ముందు యివ్వవచ్చునడం అంటే అంతకుముందు, నెలరోజులముందు యివ్వకూడదని పెట్టలేదు? అందువలన తగు చర్యలు తీసుకుని, ఏ విధమైన లోటుపాట్లు లేకుండా చెయ్యడం జరుగుతుంది.

(శ్రీ) బి. బాల్ రెడ్డి:— అధ్యక్షా, ఈ రోజు మనం మునిసిపల్, కార్పొరేషన్లను సవరణ బిల్లులు పాస్ చేసుకుంటున్నాం. ఇదే సందర్భంలో మునిసిపల్ ఎలక్షన్లు, కార్పొరేషన్ ఎలక్షన్లు ఎప్పుడు పెడతారో చెప్పవలసిందిగా మీద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

(శ్రీ) కె. కళా వెంకటరావు:— ఈ విషయం తప్పకుండా పరిశీలించి, త్వరితంగా యాక్షన్ తీసుకోవడం జరుగుతుంది మనవిచేస్తున్నాను.

Mr. Speaker:—The question is:

The Andhra Pradesh Municipal Laws (Amendment) Bill, 1986, be taken into consideration.

The motion was adopted and the Bill was considered.

CLAUSE 2

Mr. Speaker :—There are three official amendments to Clause 2.

Sri K. Kala Venkata Rao :—Sir, I move :

In clause 2, after sub-clause (8) insert the following :

"(9) for section 20, the following section shall be substituted namely :

Term of office of Councillors and filling of seats

20. (1) (a) The term of office of elected councillors shall, save as otherwise expressly provided in this Act, be five years from the date appointed by the election authority for the first meeting of the Council :

Provided that the Government may, by notification for sufficient cause which shall be stated therein, direct that the said term of five years, be extended upto such date as may be specified in the notification, such date being not later than three months from the date on which such term expires under this clause ; so however that the term of office shall not in the aggregate exceed five years and three months; and the Government may, from time to time, by notification alter such date and fix another date instead, within the period of three months aforesaid ;

(b) An ex–officio Councillor shall hold office so long as he continues to be the member of the respective House of Legislature of the State as the case may be, of the House of the People.

(2) Ordinary vacancies in the offices of Councillors shall be filled at ordinary elections which shall be fixed by the election authority to take place on such dates, as may be specified by the election authority ;

(3) A Councillor elected at an ordinary election held after the occurence of a vacancy shall enter upon office forthwith but shall hold office only so long as he would have been entitled to hold office if he had been elected before the occurence of the vacancy" ;

Mr. Speaker :—Amendment moved.

The question is :

In clause 2, after sub-clause (8) insert the following :

"(9) for section 20 in the following section shall be substituted, namely :

Term of office of Councillors and filling of seats	20. (1) (a) The term of office of elected councillors shall, save as otherwise expressly provided in this Act,

be five years from the date appointed by the election authority for the first meeting of the Council :

Provided that the Government may, by notification for sufficient cause which shall be stated therein, direct that the said term of five years, be extended upto such date as may be specified in the notification, such date being not later than three months from the date on which such term expires under this clause ; so however that the term of office shall not in the aggregate exceed five years and three months; and the Government may, from time to time, by notification, alter such date and fix another date instead, within the period of three months aforesaid ;

(b) An ex–officio councillor shall hold office so long as he continues to be the member of the respective House of Legislature of the State as the case may be, of the House of the People.

(2) Ordinary vacancies in the office of Councillors shall be filled at ordinary elections which shall be fixed by the election authority to take place on such dates, as may be specified by the election authority ;

(3) A councillor elected at an ordinary election held after the occurence of a vacancy shall enter upon office forthwith but shall hold office only so long as he would have been entitled to hold office if he had been elected before the occurence of the vacancy" ;

(Pause)

The amendment was carried.

Sri K. Kala Venkata Rao :—Sir, I move :

re-number sub-clause (9) and (10) as sub-clause (10) and (11) ;

Mr. Speaker :—Amendment moved.

(Pause)

The question is :

re-number sub-clause (9) and (10) as sub-clause (10) and (11) ;

The amendment was carried.

Sri K. Kala Venkata Rao :—Sir, I move :

In sub-clause (11) as so re-numbered in the new section 23.

(i) In sub-clause (b) of sub-section (1), delete first, second and third provisos and in the fourth proviso for "within six months" in the two places where they occur, substitute, "within fifteen days" ;

(ii) in sub-section (3) for "five years beginning and expiring at noon on the first day of July", substitute "five years from the date appointed by the election authority for the first meeting of the Council" ;

Mr. Speaker :—Amendment moved.

(Pause)

The question is :

In sub-clause (11) as so re-numbered, in the new section 23,—

(i) in sub-clause (b) of sub-section (1) delete first, second and third proviso and in the fourth proviso for "within six months" in the two places where they occur, substitute "within fifteen day" ;

(ii) in sub-section (3), for "five years beginning and expiring at noon on the first day of July", substitute "five years from the date appointed by the election authority for the first meeting of the Council" ;

(Pause)

The amendment was carried.

Sri Ch. Rajeswara Rao :—Sir, I move :

In sub-clause (5) of Clause 2, in sub-section (1) (c) of section 8 for "twenty per cent", substitute "forty-four per cent".

Mr. Speaker :—Amendment moved.

(శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు :— బి. సి. గురించి ఇవాళ్టి తీర్పులో నిమిత్తం లేకుండా చెప్పవలసివస్తుంది. విద్యా, ఉద్యోగాలలో బి. సి. లకు 44 శాతం రిజర్వేషన్ కల్పించడం పొలిటికల్ రిప్రజెంటేషన్‌లో 20 శాతమే పెట్టడానికి గల ఔచిత్యము అర్థము కావడం లేదు. ఒకసారి 44 శాతం సిద్ధాంతమును అంగీకరించినప్పుడు వారి జనాభాకు దామాషాగా పొలిటికల్ రిప్రజెంటేషన్‌లో కూడా 20 శాతాన్ని మార్చి 44 శాతం పెట్టాలనేసూచన లాజికల్‌గా ఉంటుంది. వాస్తవంగా వుంటుంది పంచాయతీలు, మండలాలు, జిల్లా పరిషత్తులు, మునిసిపాలిటీలలో వారు సముచితమైన స్థానాన్ని సంపాదించుకొని సంఘములో తమ వంతు కర్తవ్యాన్ని నిర్వహించడానికి అవకాశం ఉంటుంది. కాబట్టి 20 శాతాన్ని 44 శాతం చేయాలని కోరుతున్నాం. 7-50 p. m.

(శ్రీ ఎ. నరేంద్ర :—బి.సి. లకు ఇప్పుడున్న వారి జనాభాను చూసినప్పుడు వారికి రావలసిన శాతాన్ని తగ్గించివేస్తున్నాం. వారికి 50 శాతం పంచాయతీలు ఎక్కువ ఆటోమేటిక్‌గా వస్తుంది. పొలిటికల్ రిప్రజెంటేషన్‌లో రిజర్వేషన్ యిస్తున్నామని చెప్పుకోనక్కరలేదు. మురళీధరరావు కమీషన్ రిపోర్టు ఆధారంగా విద్య, ఉద్యోగాలలో 44 శాతం రిజర్వేషన్ యిచ్చినపుడు పొలిటికల్ రిప్రజెంటేషన్‌లో ఏ బేసిస్ మీద 20 శాతమని నిర్ణయించారు ? నిజముగా బి. సి. వారిని రాజకీయంగా పైకి తీసుకురావాలనే చిత్తశుద్ధి వుంటే 44 శాతం వుండాలని మేమిచ్చిన సవరణను ప్రభుత్వం అంగీకరించాలని కోరుతున్నాను.

(శ్రీ కె. కళా వెంకటరావు :—అధ్యక్షా, నిన్నటి దినం పంచాయతీరాజ్ బిల్లును ఆమోదించడం జరిగింది. పంచాయతీరాజ్ సంస్థలలో అయితేనేమి, మునిసిపల్ సంస్థలలో అయితేనేమి 50 శాతం మొత్తం రిజర్వేషన్ తీసుకొనడం జరిగింది. బి. సి. లకు 20 శాతం తీసుకొనడం జరిగింది. ఇక్కడ కూడా అదే విధంగా పాటించడానికి సభ్యులు సహకరించాలని కోరుతున్నాను.

(శ్రీ ఎ. నరేంద్ర :—ఏ బేసిస్‌మీద 20 శాతం నిర్ణయించారు ? బేసిస్ లేకుండా పెట్టారని మా వాదన. నిన్న పాస్ చేశారు. ఇవాళ కూడా పాస్ చేయాలనడం అర్థంలేని విషయం. 20 శాతం ఏ బేసిస్ ప్రకారం పెట్టారు ?

(శ్రీ కె. కళా వెంకటరావు :—అది పాలసీ డెసిషన్. 20 శాతం బి. సి. లకు అవకాశం కల్పించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది. కమీషన్ రిపోర్టు బేసిస్‌గా ఇప్పటికి 20 పెర్సంటు ఉచితమని ప్రభుత్వం నిర్ణయం తీసుకొనడం జరిగింది.

శ్రీ ఎ. నరేంద్ర :—వి. సి.లకు యిచ్చిన 20 శాతం రిజర్వేషన్ కూడా తీసివేయండి. లేకపోతే 44 శాతం చేయండి. 44 శాతం కోర్టులో ఏమైనది ? తగాదాలో పడకుండా వుండాలని సలహా యిస్తున్నాం.

Mr. Speaker :—The question is :

In sub-clause (5) of clause 2, in sub-section (1) (c) of section 8 for "twenty per cent" substitute "forty-four per cent".

The amendment was negatived.

Sri A. Narendra :—Sir, I move :

"In sub-clause (8) of Clause 2, in sub-section (2) of section 12 add at the end the words "and compared the person with respect Identity Card".

Mr. Speaker :—Amendment moved.

శ్రీ వి. బాల్ రెడ్డి :—ఓటరుకు సరఫరా చేసిన గుర్తింపు కార్డు చూపిస్తేనే తప్ప బ్యాలెట్ పత్రము జారీ చేయబడదు అన్నారు. గుర్తింపు కార్డును వెరిఫై చేసి నిర్ధారణ చేసుకొన్న తరువాతనే ఓటు చేసే అవకాశం కల్పించాలని చెబుతున్నాము. నిర్ధారణ అనేది జోడించాలని మా అభిప్రాయము.

మిస్టర్ స్పీకర్ :—ఐడెంటిటీ కార్డు అన్నప్పుడు ప్రత్యేకంగా చెప్పవలసిన అవసరం లేదు.

శ్రీ వి. బాల్ రెడ్డి :—ఓటు వేయడానికి పోయినపుడు అభ్యంతరం చెబితే నిర్ధారణ కావలసి వుంటుంది.

శ్రీ సిహెచ్. విద్యాసాగర రావు :—ముస్లిమ్ సోదరీమణులు బురఖా వేసుకొని వస్తారు. ఐడెంటిటీ కార్డు చూపిస్తారు. ఎట్లా వెరిఫై చేయడం ?

8-00 p.m.

శ్రీ కె. కళా వెంకటరావు:—ఫోటో పెట్టి ఐడెంటిటీ కార్డు ఇవ్వడం జరుగుతుంది. వారు చెప్పింది ఇక్కడ ఎవ్వరయి కాదు కనుక వారిని ఈ ఎమెండ్‌మెంట్ విత్‌డ్రా చేసుకోవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ వి. బాల్ రెడ్డి:—'నిర్ధారణ చేసుకున్న తరువాత' అని వుండాలని చెబుతున్నాము.

నోరిప్లయి.

Mr. Speaker:—Now the question is:

"That in sub-clause (8) of clause 2, in sub-section (2) of section 12 add at the end the words "and compared the person with respect Identity Card".

(Pause)

The Amendment was negatived.

Sri Ch. Rajeswara Rao:—I beg to move the following amendment.

"In sub-clause (9) of Clause 2 in the proviso to section 21 (a) for the words "one year" substitute the words "six months".

Mr. Speaker:—Amendment moved.

(శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు:—అధ్యక్షా, ఈ బిల్లులో "Notwithstanding anything in this Act, or the rules made thereunder, it shall be lawful for the Government to postpone, from time to time by general or special order, and for reasons specified therein any election to fill a casual vacancy in the office of a Chairman or a Councellor of a Municipality" అన్నారు. అరు మాసాల కంటే మించకుండా చేయడం మంచిది. క్యాజువల్ లీవ్ కనుక అరు మాసాల లోపు చేయడం మంచిది.

మిస్టర్ స్పీకర్:—ఆరు నెలలలోపు చేయవచ్చు కదా.

(శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు:— అందుకేమాగ్జిమం ఆరు నెలల లోపు అని అంటున్నాము.

(శ్రీ కె. కళా వెంకటరావు:—మాగ్జిమం ఒక సంవత్సరం అని పెట్టాము. రోజుల్లోనైనా చేసుకోవచ్చు, నెల్లో అయినా చేసుకోవచ్చు, మాగ్జిమం ఒక సంవత్సరం అంటే సంవత్సరం ఉపయోగించుకుంటామని కాదు కనుక సభ్యులు తమ ఎమెండ్ మెంట్ విత్ డ్రా చేసుకోవాలని కోరుతున్నాను.

Mr. Speaker:—Now the question is :

That in sub-clause (9) of Clause 2 in the proviso to section 21 (a) for the words "one year" substitute the words "six months."

(Pause)

The Amendment was negatived.

Sri A. Dharma Rao:—Sir, my amendment No. 2 is about extension of time for one year. There are other amendments which the Hon'ble Minister may consider, though not to delete the whole clause, atleast to reduce the time. What we have been seeing in these amendments now-a-days is- either to postpone the elections or to nominate persons there. Postponing and nominations are very frequently occuring in places of elections. Therefore the Hon'ble Minister may kindly consider to reduce the time.

(శ్రీ కె. కళా వెంకటరావు :—దీనిలో ప్రత్యేకంగా యాడ్ చేయవలసింది లేదు కనుక గౌరవ సభ్యులను ఎమెండ్ మెంట్ విత్ డ్రా చేసుకోవలసిందిగా కోరుతున్నాను.

Sri A. Dharma Rao :—I am not moving the amendment No 2.

Sri B. Venkateswara Rao :—Sir, I beg to move the following amendment.

"In sub-clause (9) of clause 2 in new section 21–A in the proviso for the words "one year" substitute "three months and the election shall be held before the expiry of this period."

Mr. Speaker :—Amendment moved.

శ్రీ బి. వెంకటేశ్వరరావు :— మూడు నెలలకు మించరాదని మా సవరణ.

మిస్టర్ స్పీకర్ :—ఆరు నెలలకే ఒప్పుకోలేదు, మూడు నెలలకు ఎక్కడ ఒప్పుకొంటారు ?

(నవ్వు)

Mr. Speaker :— The Question is:

"That in-sub-Clause (9) of clause 2 in new section 21–A in the proviso for the words " one year" substitute "three months and the election shall be held before the expiry of this period"

(Pause)

The Amendment was negatived.

Sri Mohd. Mukarramuddin.– Sir, I beg to move the following amendment.

" In Sub-Clause (9) of clause 2, add the following proviso to new section 12—A.

" Provided that this section shall apply only of the Election Commission of India takes a decision for issue of identity cards in elections throughout India."

Mr. Speaker :— Amendment moved.

Sri Mohd. Mukarramuddin:—Sir, instead of 21–A, it should be 12–A. There are two submissions I have to make. Here, "the Election Commission shall 15 days before each ordinary elections" it means, once the identify cards are issued, they have to be subsequently issued even for a fresh time–not as if being issued to an official vacancy and even after subsequent elections. That is one defect, which I am submitting.

The second thing is I have pointed that the authority is not independent. The Government also said that under the Ruling Party they only conduct the elections. Therefore if they issue bogus cards,

we do not have any right to check Then for certain persons who have not been issued with the Identify cards, we do not have any remedy to be provided. This is not made uniformly for all in the entire State. This is only limited to Municipalities and Municipal Corporations. Through India, it is not he practice. Therefore what my submission is-let there be a National Policy. Let the Election Commission issue cards and we can follow. Therefore my proposed amendment is that this Clause will apply only after the Election Commission decided or at least there should be an independent agency.

(శ్రీ కె. కళా వెంకటరావు:— కౌన్సిల్‌కు గాని, కార్పొరేషన్‌కు గాని ఎన్నికలు జరిపించడానికి చాలా మినహాయింపులు ఉంటున్నాయి. దీనికి ప్రత్యేకంగా కమిషన్‌ను ఏర్పాటు చేయడం సాధ్యం కాదు కనుక సభ్యులు తమ అమెండ్‌మెంట్‌ను విత్‌డ్రా చేసుకోవాలని కోరుతున్నాను.

Mr. Speaker :— The question is :

"That in-sub Clause (9) of clause 2, add the following proviso to new section. 12—A.

"Provided that this section shall apply only if the election Commission of India takes a decision for issue of identity card in elections throughout India."

(Pause)

The amendment was negatived.

Sri B. Venkateswara Rao:—I beg to move the following amendment.

"In sub-clause (10) of Clause 2, delete the this proviso to section 23 (1) (b)"

Mr. Speaker:—Amendment moved.

(శ్రీ బి. వెంకటేశ్వరరావు—కౌన్సిలర్‌గా నిలబడ్డవాడు అధ్యక్షునిగా ఎన్నిక కావడానికి నిలబడటానికి అర్హుడు కాదు అని వుండటం సరయింది కాదు. ఎవరయినా ఎసెంబ్లీకి, పార్లమెంటుకు కూడా నిలబడవచ్చు. ఎసెంబ్లీకి రెండు స్థానాల నుండి పోటీ చేయవచ్చు. కనుక ఇక్కడ కూడా రెండింటికి పోటీ చేయవచ్చు. రెండూ గెలిస్తే ఒకదానికి రాజీనామా చేస్తారు. అతనికి పోటీ చేసే హక్కు తీసేయడం ఫండమెంటల్ రైటును తిరస్కరించినట్లు అవుతుంది కనుక దానిని తీసివేయాలని కోరుతున్నాను.

(శ్రీ) ఎం రామకృష్ణారావు -మూడు, నాలుగు వార్డులనుండి కూడా నిలబడతాడు. మరొక చోటనుండి అభ్యర్థుడుగా నిలబడతాడు. ఎటువంటి ఆబ్జెక్షన్ వుండకూడదు.

(శ్రీ) ఎన్. ఇంద్రసేనారెడ్డి —ముఖ్యమంత్రిగారు మూడుచోట్ల నుండి నిలబడ్డారు. మన్నిచోట్లనుండి గెలిచారు. ఎన్నిచోట్లనుండి అయినా నిలబడవచ్చు. దానికి అభ్యంతరం వుండకూడదు.

(శ్రీ) ఎమ్. వి. చౌహాన్:— పట్టణంలో వుండే ఒక పౌరుడు తనకు ఎక్కడ బేస్ వుంటుందో ఆ వార్డులో ఓటరు కాకపోయినా ఆ పట్టణవాసి అయితే చాలు ఎక్కడ్నుంచి అయినా పోటీచేసే అవకాశం వుండాలని నా అభిప్రాయం.

మిస్టర్ స్పీకర్:— కౌన్సిలర్ గా గాని, కార్పొరేటర్ గా గాని కంటెస్ట్ చేయాలంటే ఆవార్డ్ లో ఓటర్ గా వుండాలా, అక్కరలేదా?

(శ్రీ) ఎమ్ రామకృష్ణారావు:—ఆ వార్డులోనే ఓటరు అయి వుండాలని లేదు. ఆ టౌన్ లో ఓటర్ అయితే చాలు.

(శ్రీ) ఎన్. ఇంద్రసేనారెడ్డి:—అధ్యక్షా, ఒకవేళ నేను వున్నటువంటి పరియా రిజర్వు అయి వుంటే నేను వేరే ప్లేస్ నుండి పోటీ చేయవచ్చు. ఈ దేశములో ఓటరు అయితే పార్లమెంటుకు ఎక్కడ నుండి అయినా పోటీ చేయవచ్చు.

8-10 p.m.

మిస్టరు స్పీకరు:—వామినేషనుకుడేట్ ఫిక్స్ చేస్తారు. ఆరోజు ఎంత మంది నామినేషన్లు వస్తాయో అని యాక్సెప్టు చేస్తారుగదా. At that stage you have no machinery to reject. You cannot disqualify a person on that account.

(శ్రీ) కె. కళా వెంకటరావు: —స్క్రుటినీలో తీయడం జరుగుతుంది.

Mr. Speaker:— It is a point to think it over. That is a legal aspect. How do you know that he has already filed?

(శ్రీ) కె. కళా వెంకటరావు:—ఓటర్ల లిస్టులు వుంటాయిగదా.

Mr. Speaker:—Whether it will stand to the test of Judiciary when you are prohibiting persons from contesting from other places. are you justifiing in doing so.

(శ్రీ) కె. కళా వెంకటరావు:—ఇంతకు ముందు వున్న పాత సిస్టమే.

(శ్రీ) ఎన్. ఇంద్రసేనారెడ్డి:—మొన్నటి హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషను ఎలక్షన్సులో ఒకతను అయిదు నియోజకవర్గముల నుండి నామినేషన్లను వేశాడు, కావాలంటే అతని పేరు చెప్పగలను ఇక్కడ అటువంటిది ఏమీ బార్ లేదు.

(ఇంటర్ప్లన్స్)

(శ్రీ) కె. కళా వెంకటరావు:—ఒక వ్యక్తి కార్పొరేటరుగా చైర్మన్‌గా కంటెస్టు చేయకూడదని వుంది. ఒక వార్డు నుండి యింకొక వార్డు నుండి చేయకూడదనేది ఇక్కడ ఏమీలేదు.

(శ్రీ) యం. ఓంకార్:—ఒక వ్యక్తి ఒక నియోజకవర్గములో కౌన్సిలరుగా గాని కార్పొరేటరుగా గాని ఒకే సీటుకు పోటీ చేయాలని చెప్పడం అసంగతమైన విషయము. కౌన్సిలరు చైర్మన్ పదవికి కార్పొరేటరు మేయరు పదవికి పోటీ చేయకూడదని చెప్పడం అసంగతం అవుతుంది. చట్టరీత్యా చెల్లదు. ప్రతిష్టగా తీసుకోకుండా అంగీకరించడం మంచిది.

డాక్టరు సజ్జా చంద్రమౌళి(చీరాల):—రెండు సెట్ల పైలు చేయవలసిన అవసరం లేదు. పైలు చేస్తే క్యాన్సల్ అవుతుంది నామినేషను వేసేప్పుడు ఒకే సెట్ పైల్ చేయాలి.

(శ్రీ) పి. జగార్ధవరెడ్డి:—నిజంగా వారు హైదరాబాదులో నామినేషను వేస్తారు. హైదరాబాదులో 100 డివిజన్లు వుంటే ఏ డివిజనులో అయినా కంటెస్టు చేయడానికి అవకాశం యిచ్చారు. మునిసిపల్ కౌన్సిలరు మేయరుగా ఎన్నిక అయినప్పుడు ఆరునెలల్లో ఒకదానికి రాజీనామా చేయవచ్చు. యం. పి. గాని యం. ఎల్. ఎ. గాని మేయరు అయితే ఆరు నెలల్లో రాజీనామా చేసి ఒకదానిని పుంచుకోవచ్చుగదా.

(శ్రీ) బి. వెంకటేశ్వరరావు:—దీని మీద ప్రశాంతంగా ఆలోచించాలి.

(శ్రీ) పి. వెంకటపతి:—ఇదివరలో చైర్మన్‌కు, మేయరుకు డైరక్టు ఎన్నిక అనేది ఉన్నప్పుడు కాలేదు. ఇప్పుడు పెడుతున్నారు ఈ రెండు వేరువేరు పదవులకు కార్పొరేటరు, మేయరు—కౌన్సిలర్, చైర్మన్—ఏక కాలములో పోటీ చేసినందు వల్ల నష్టం ఏమీ లేదు. ఏక కాలములో రెండు పదవులను నిర్వహించడం అంటే కష్టమైన విషయం. కాని రెండింటికి ఎన్నిక అయితే ఒకదానికి రాజీనామా చేస్తాడుగదా. కార్పొరేటరు మేయరు, యీ రెండు పదవులకు ఎన్నిక అయితే మేయరు పదవికి రాజీనామా చేయడుగదా. చిన్న పదవికి రాజీనామా చేస్తాడు.

మిన్టరు స్పీకరు:—ప్రొవిజోస్ వున్నవి. No persons who stand for election as Councillor shall be eligible to stand for election for Chairman-provided that further that a person who stands for election as Chairman shall not be eligible to stand as a Councillor-provided also that no Councillor shall be eligible to stand for election as Chairman-" What about this?

(శ్రీ) కె. కళా వెంకటరావు:—చైర్మన్‌గా కౌన్సిలరుగా కంటెస్టు చేయడానికి అంగీకరించామని తెలియజేస్తున్నాను.

(శ్రీ) యం. ఓంకార్:—ఈ మూడింటిని డిలిట్ చేయాలి.

మిస్టర్ స్పీకరు :—అమెండుమెంట్ యూజ్ విత్‌డ్రాన్. మీరు మళ్ళీ మూవ్ చేయండి.

(శ్రీ బి. వెంకటేశ్వర రావు :—15 డేస్ కు అఫిషియల్ అమెండుమెంటు తీసుకొచ్చాము

Sri B. Venkateswara Rao :—Sir, I beg to move :

"that leave be granted to withdraw the following amendment".

"In Sub-clause (10) of Clause 2, delete the proviso to section 23 (1) (b)".

(The Amendment by leave of the House was withdrawn.)

Sri A. Dharma Rao :—Sir, my amendment No. 6 relates to the time for resignation of the Legislators if they are elected as Corporations.

(శ్రీ ఎ. ధర్మా రావు :—అఫిషియల్ ఎమెండ్‌మెంట్ తీసుకు వచ్చాము.

Sri A. Dharma Rao :—I thank the Hon'ble Minister. He has accepted and brought an official amendment. So, I am not moving this amendment.

Sri Ch. Rajeswara Rao :—Sir, I am not moving the amendment No. 23.

(శ్రీ చ. రాజేశ్వర రావు :—15 డేస్ కు అఫిషియల్ అమెండ్‌మెంటు తీసుకువచ్చాం.

8-20 a.m. Sri Ch Rajeswara Rao :—Sir, I am not moving my amendment No. 24.

Sri P. Jaradhan Reddy :—Sir, I am not moving amendments No. 25, 26 and 27.

Sri N. Raghava Reddy :—Sir, I am not moving amendments No. 37, 38 and 39.

Sri A. Dharma Rao :—Sir, since amendment No. 7 is accepted by the Government, I am not moving the same.

Mr. Speaker :— Now, amendments No. 8 and 9 to be moved.

Sri A. Dharma Rao :—Sir, I beg to move the following two amendments (8 and 9)

"In sub-clause (10) of Clause 2, in the proviso, to section 23 (3) delete the words "The Government may from time to time.... three months aforesaid."

"In sub-clause (10) of Clause 2, in the proviso to section 23 (3) for "The Government may from time to time....elected Councillors" substitute "elections shall be conducted before expiry of the above period."

Mr. Speaker :—Amendments moved.

Sri A. Dharma Rao :—Sir, the amendments are for extension of time for three months. And in that extension also they may again reduce the term. That is why let them take a decision once, and having taken a decision once, they should not alter the decision. That is the amendment Sir. The Government can extend for three months. There also, they cannot alter it. Here, they have also got the authority to alter if in three months, once again. They cannot change it according to their whims and fancies Sir.

శ్రీ కె. కళా వెంకట్రావు:—వారు చెప్పినదానిలో ఆఫీషియల్ అమెండుమెంటు తీసుకొనివచ్చి కొన్ని మార్పులు చేసాము. కనుక వారు ఇచ్చిన అమెండుమెంటును విత్ డ్రా చేసుకోవాలని కోరుతున్నాను.

Mr. Speaker:— The question is:

